

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల
ముఖ్యమైన పరిణామాలు

సామాజిక, ఆర్థిక, రాజకీయ
పుస్తక సమీక్షలు

ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో
ఒక పూర్తి పేజీ



epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

గుంటూరు : fb.com/vaartha

PUBLISHED FROM GUNTUR, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, TADEPALLIGUDEM,SRIKAKULAM

15-4-2023 శనివారం సంపుటి : 29 సంచిక : 74, పేజీలు : 12 వెల : 6.50


## వచ్చే పదేళ్లలో మరో కొవిడ్ తరహా మహమ్మారి

## పత్తి ఫ్యాక్టరీలో భారీ అగ్ని ప్రమాదం

# అడుగుజాడ అంబేద్కర్‌ది



హైదరాబాద్‌లో శుక్రవారం ఆవిష్కరించిన 125 అడుగుల అంబేద్కర్ మహావిగ్రహం

## అంబేద్కర్ ఆశయాలు పాటించడమే
# మనం ఇచ్చే ఘన నివాళి

### ప్రకాశ్ అంబేద్కర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,ఏప్రిల్14:** దేశానికి రెండో రాజధానిగా హైదరాబాద్‌లోనే ఉండాలనే బిఆర్ అంబేద్కర్ ఆశయం నెరవేరలేదని ఆయన మనవడు ప్రకాశ్ అంబేద్కర్ తెలిపారు. హుస్సేన్‌సాగర్ వద్ద నెలకొల్పిన 125 అడుగుల బిఆర్ అంబేద్కర్ విగ్రహావిష్కరణకు ముఖ్యఅతిధిగా పాల్గొన్న ఆయన రాజ్యాంగ నిర్మాత ఆశయాలు, కీర్తిని గురించి ప్రసంగించారు. ≫2



శుక్రవారం అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న సిఎం జగన్, తదితరులు

## దేశాన్ని శక్తిమంతం చేసిన రాజ్యాంగం ఆయనిచ్చినదే
## అంబేద్కర్ స్ఫూర్తితోనే పేదరిక నిర్మూలన చర్యలు చేపట్టాం
## 132వ జయంతి సందర్భంగా ఘనంగా నివాళులర్పించిన సిఎం జగన్

**విజయవాడ, ఏప్రిల్14, ప్రభాతవార్త ప్రతినిధి:**భారత దేశాన్ని విశ్వ వ్యాప్తంగా అత్యంత శక్తివంతంగా ఎదిగేందుకు రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చర్యలు తీసుకున్నారని ఆంధ్రప్రదేశ్ ముఖ్య మంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి అన్నారు.రాజ్యాంగ రచనల్లో ఆయన ఆయా ప్రాధాన్యతారంగాల అభివృద్ధికి సూచించిన మార్గదర్శకాలు దేశం అభివృద్ధి చెందటానికి దోహదం చేసాయన్నారు.కులరహిత సమాజాన్ని తన రాజ్యాంగరచన ద్వారా దేశంలో నెలకోల్పేందుకు బాబా సాహేబ్ స్ఫూర్తిదాయకంగా నిలిచారన్నారు.ఆయన స్ఫూర్తితోనే పేదరికం అంతిమ లక్ష్యంగా తమ ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. విశ్వవ్యాప్తంగా గుర్తింపు పొందే దిశలో ఈ ఏడాది జూలై నాటికి విజయవాడలో బాబాసాహేబ్ అంబేద్కర్ 125 అడుగుల విగ్రహ నిర్మాణం పూర్తి చేస్తామన్నారు.భారతరత్న బిఆర్ అంబేద్కర్ 132వ జయంతి సందర్భంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి శుక్రవారం తన వ్యక్తిగత కార్యాలయంలో అంబేద్కర్ చిత్రపటానికి విగ్రహనికి పూల మాలలు వేసి పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి జగన్ మాట్లాడుతూ భారత రాజ్యాంగం ప్రపంచ దేశాలన్ని ఆదర్శనీయంగా తీసుకున్నాయన్నారు.రాష్ట్రం అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా ఎస్సీ,ఎస్టీ, బీసీ, మైనార్టీల కోసం ప్రత్యేకంగా ≫2



## ప్రభుత్వ బంగ్లా ఖాళీ చేసిన రాహుల్
### సామాన్లు సోనియా నివాసానికి తరలింపు

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 14:** కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ తన ఎంపి పదవిపై అనర్హత వేటుపడటంతో ఢిల్లీలోని ప్రభుత్వ బంగ్లాను శుక్రవారం ఖాళీ చేశారు. ఏప్రిల్ 22లోగా ఆయన తన బంగ్లాను ఖాళీ చేయాలని లోక్ సభ హౌజింగ్ కమిటీ ఇప్పటికే నోటీస్ జారీ చేసింది. ఈ నేపథ్యంలో రాహుల్ తనకు కేటాయించిన ప్రభుత్వ బంగ్లాను ఖాళీ చేశారు. ఢిల్లీలోని 12తుగ్లక్ లేన్‌లోని ప్రభుత్వబంగ్లాలో ఉన్న సామానును శుక్రవారం ట్రక్కుల ద్వారా తరలించారు. ఢిల్లీలోని 10 జనపథ్‌లోని సోనియాగాంధీ నివాసానికి సామాన్లనుతరలించారు.రాహుల్‌గాంధీ 2004 నుంచి వరుసగా నాలుగుసార్లు లోక్ సభకు ఎన్నికయ్యారు.తొలిసారి ఎన్నికైననాటి నుంచి ఆయన ఢిల్లీలోని తుగ్లక్ లేన్ లోని భవనంలోనే ఉంటున్నారు. ≫2

# ఉక్కు ప్రై'వేటు' ఆగదు..
## వైజాగ్ స్టీల్‌ప్లాంట్ నుంచి పెట్టుబడుల ఉపసంహరణ కొనసాగుతుందన్న కేంద్రం

**విజయవాడ,ఏప్రిల్14,ప్రభాతవార్తప్రతినిధి:** వైజాగ్ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ ఆపేది లేదని కేంద్రం స్పష్టం చేసింది. రాష్ట్రీయ ఇస్పాత్ నిగమ్ లిమిటెడ్(ఆర్ఐఎన్)లో పెట్టుబడుల ఉపసంహరణ ప్రక్రియను నిలుపదల చేయలేదని తెలిపింది.ఈ ప్రక్రియను నిలుపుదల చేసినట్లు వస్తున్న వార్తలను కేంద్ర ఉక్కుమంత్రిత్వ శాఖ తీవ్రంగా ఖండించింది. స్టీల్‌ప్లాంట్‌లో పెట్టుబడుల ఉపసంహరణ ప్రక్రియ కొనసాగుతొందని స్పష్టం చేసింది. స్టీల్‌ప్లాంట్ పనితీరు మెరుగుకు ప్రభుత్వం,రాష్ట్రీయ ఇస్పాత్ నిగమ్ లిమిటెడ్ తన వంతు కృషి చేస్తున్నాయంటూ ఈ మేరకు ఉక్కుమంత్రిత్వ శాఖ ఓ ప్రకటనలో స్పష్టం చేసింది.ఇప్పటికిప్పుడు స్టీల్ ప్లాంట్ ప్రైవేటుపరం చేయాలని కేంద్రం అనుకోవడం లేదని, ప్లాంటును బలోపేతం చేసే ప్రయత్నాలు చేస్తున్నామంటూ కేంద్రమంత్రి పగ్గన్ సింగ్ నిన్న ప్రకటించారు.

ఈ విషయంలో ఉక్కు యాజమాన్యం, కార్మిక సంఘాలతో ప్రత్యేకంగా చర్చిస్తామని తెలిపారు.మంత్రి కేంద్రమంత్రి పగ్గన్ సింగ్ ప్రకటన గమనించినప్పుడు ఆయన వైజాగ్ స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణ తాత్కాలిక ఆగుతుందనే విషయం స్పష్టమవుతుంది.ఈ రోజు ఉక్కు మంత్రిత్వ శాఖ ఇదే విషయాన్ని ప్రస్తావిస్తూ ప్రైవేటీకరణ ప్రకటన కొనసాగుతుంది. ఇందుకు సంబంధించిన సాంకేతికంశాలను వివరించింది.

## విద్యుదాఘాతానికి నలుగురు మృతి

2లో



## జనసేన ప్రధాన కార్యదర్శిగా నాగబాబు

**విజయవాడ,ఏప్రిల్14,ప్రభాతవార్తప్రతినిధి:** జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శిగా కొణిదెల నాగబాబును నియమిస్తూ పార్టీ అధ్యక్షుడు పవన్ కల్యాణ్ ఆదేశాలు జారీ చేసారు.నాగబాబు ప్రస్తుతం జనసేన రాజకీయ వ్యవహారాల కమిటీ సభ్యుడిగా ఉన్నారు. ఆయన సేవలు పార్టీకి మరింత ఉపయోగపడే విధంగా కీలక బాధ్యతలను అప్పగించారు. పార్టీ పరంగా కొన్ని కీలకనిర్ణయాలను తీసుకునే అవకాశం ప్రధాన కార్యదర్శికి ఉంటుంది.నాగబాబు ఇకపై పార్టీకార్యకలపాలను పూర్తి స్థాయిలో చూస్తారు. ఆయన వివిధ ప్రాంతాల్లో పార్టీ క్యాడర్‌ను పటిష్టం చేసేందుకు ఎక్కువగా దృష్టి పెడతారు. విదేశాల్లో ఉన్న జనసేన పార్టీ ప్రతినిధులు,అభిమానాల్ని సమన్వయ పరిచే బాధ్యతల్ని కూడా నాగబాబు నిర్వర్తిస్తారు. ఎన్ఆర్ఐల సేవలను పార్టీ కోసం ఉపయోగించుకోనన్నారు. నెల్లూరుకు చెందిన వేములపాటి అజయ్‌కుమార్‌ను ≫2

## వివేకా హత్యకేసు
# ఉదయ్‌కుమార్ రెడ్డి అరెస్టు
### గతంలో అవినాష్‌కు వ్యక్తిగత కార్యదర్శిగా పనిచేసిన ఉదయ్
### మరో 15మందికి త్వరలో నోటీసులు!

**పులివెందుల, ఏప్రిల్ 14, ప్రభాతవార్త :**మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్యకేసులో సీబీఐ అధికారులు వేముల మండలం గొల్లలగూడూరు గ్రామానికి చెందిన గజ్జల ఉదయ్‌కుమార్‌రెడ్డి అనే వ్యక్తిని శుక్రవారం అరెస్టు చేసి మరోసారి దూకుడు పెంచారు. ఉదయ్‌కుమార్‌రెడ్డి తండ్రి ప్రకాష్‌రెడ్డి సీఎం జగన్‌మోహన్‌రెడ్డి మామకు చెందిన దినేష్‌నర్సింగ్ హోంనందు చాలా ఏళ్లుగా పనిచేస్తూ వారి కుటుంబానికి నమ్మకస్తుడిగా ఉన్నారు. వైఎస్ అవినాష్‌రెడ్డి ఎంపీ అయిన తరువాత ప్రకాష్‌రెడ్డి కొడుకు అయిన ఉదయ్‌కుమార్‌రెడ్డి కొంతకాలం వ్యక్తిగత కార్యదర్శిగా పనిచేశారు. ఉదయ్‌కుమార్‌రెడ్డి యురేనియం కర్మాగారంలో ఉద్యోగం చేస్తున్నారు. వివేకా హత్య జరిగిన రోజు ఉదయ్‌కుమార్‌రెడ్డికి కూడా ఎక్కువ ఫోన్‌కాల్స్ వెళ్లినట్లు, హత్య సంఘటనలో ఆధారాలను తుడిచిన విషయంలో పాత్ర ఉందని సీబీఐ అధికారులు గుర్తించారు. ఈ కేసులో పలుమార్లు ఇప్పటికే విచారించారు. ఈ మధ్యకాలంలోనే సీబీఐ



ఉదయ్‌కుమార్ రెడ్డి

విచారణను ఏప్రిల్ చివరికల్లా పూర్తి చేయాలని దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు సూచించడంతో సీబీఐ అధికారులు విచారణను వేగవంతం చేశారు. ఇందులో భాగంగానే ఉదయ్‌కుమార్‌రెడ్డిని సీబీఐ అధికారులు అరెస్టు చేసినట్లు తెలుస్తోంది. దీంతో పులివెందుల నియోజకవర్గంతో పాటు కడపజిల్లా వ్యాప్తంగా ఉదయ్‌కుమార్ ≫2

## ఒక్కరోజులోనే 11,109 కేసులు
### విజృంభిస్తున్న కరోనా
### కరోనాతో 29 మంది మృతి

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 14:** భారత్‌లోకరోనా కొత్తకేసులు రోజురోజుకూ పెరుగుతున్నాయి. గడచిన 24 గంటల్లో 11,109 కేసులు నమోదయితే 29 మంది మృతిచెందారు. దీనితో క్రియాశీలకేసులు 50వేలకు చేరువగా ఉన్నాయి. మొత్తం 49,622కి పెరిగినట్లు కేంద్ర ఆరోగ్యశాఖ వెల్లడించింది. చనిపోయిన వారిలో ముగ్గురు చొప్పున ఢిల్లీ, రాజస్థాన్ లోను ఛత్తీస్‌ఘర్, పంజాబ్‌లలో ఇద్దరు చొప్పున, హిమాచల్, కర్ణాటక, కేరళ, మధ్యప్రదేశ్; మహారాష్ట్ర, ఒడిశా, పుదుచ్చేరి, తమిళనాడు, ఉత్తరాఖండ్, ఉత్తరప్రదేశ్‌లలో ఒక్కొక్కరుచొప్పున మరణించారు. వీరితోపాటు మరో తొమ్మిది మంది ఉన్నట్లు కేరళ వెల్లడించింది. గత 24గంటల్లో 6456 మందిరోగులు కోలుకున్నారు.మొత్తం రికవరీలు 4,42,16,583కి పెరిగింది. జాతీయ స్థాయిలో కరోనా రికవరీరేటు 98.71శాతంగా ఉంది. మరణాల రేటు 1.19శాతంగా ఉన్నట్లు తేలింది. రోజు వారి పాజిటివిటీరేటు 5.01శాతంగా ఉంటే వారం ప్రాతిపదికన పాజిటివిటీరేటు 4.29శాతంగా ఉంది. గత 24 గంటల్లో కేవలం 467డోసులు మాత్రమే టీకాలు వేసామని ఆరోగ్యశాఖ ప్రకటించింది. దేశవ్యాప్తంగా ఇప్పటివరకూ 220.66కోట్ల టీకాలు వేసారు. 95.21కోట్లు రెండో డోసు, ≫2

## హిందూరాజ్యం కోసం
# ప్రధాని మోడీ కుట్రలు



### సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యుడు ప్రకాష్ కరత్

**విజయవాడ,ఏప్రిల్14,ప్రభాతవార్తప్రతినిధి:** దేశంలో హిందూరాజ్యంను అమలులోకి తీసుకుని వచ్చేందుకు ప్రధాని నరేంద్రమోడీ కుట్రలు పన్నుతున్నారని సీపీఎం పొలిట్‌బ్యూరో సభ్యులు ప్రకాష్ కారత్ అన్నారు.ప్రజా వ్యతిరేక నిరంకుశ మతోన్మాద భారతీయ జనతా పార్టీని,ప్రధాని నరేంద్ర మోడీని సాగనంపుదామం,దేశాన్ని కాపాడుదమంటూ విజయవాడలో సీపీఎం,సీపీఐ సంయుక్తంగా "ప్రచారభేరీ"ని నిర్వహించారు.ఈ సందర్భంగా జరిగిన సభలో ప్రకాశ్‌కారత్ మాట్లాడుతూ ఇప్పుడు మన దేశాన్ని పాలిస్తున్న వారు స్వతంత్ర సంగ్రామంలో ఎన్నడు పాల్గొనలేదన్నారు.ఆర్ఎస్ఎస్ రాజ్యాంగాన్ని పాశ్యాత్య వైఖరిలో కాకుండా మనుస్మృతి అనుసరించాలని చెప్పుకొచ్చిందన్నారు. ఆర్ఎస్ఎస్ బ్రిటిష్ వాళ్ళకు వ్యతిరేకంగా పోరాడలేదన్నారు. వాళ్ళు ముస్లింలకు వ్యతిరేకంగా పోరాడారని తెలిపారు.మోడీ రాజ్యాంగంపై ప్రమాణం చేసి ఆ రాజ్యాంగాన్ని వమ్ముచేసి హిందు రాజ్యం ఏర్పాటుకు ప్రయత్నం చేస్తున్నారని ధ్వజమెత్తారు.పార్లమెంట్‌లో ప్రతిపక్షాలు నోరు ఎత్తడానికి లేదన్నారు. కేంద్ర ప్రభుత్వం ఏజెన్సీలను ఉపయోగించి ప్రతిపక్ష నాయకులను భయపెడుతున్నారన్నారు.మోడీ ప్రభుత్వం హిందుత్వ సిద్ధాంతం తెచ్చేందుకు ప్రయత్నం చేస్తోందని విమర్శించారు. ముస్లింలు, మైనార్టీల లవ్‌జిహద్, గోహత్య అంటూ కొత్త చట్టాలు తెస్తూ కేసు పెడుతున్నారన్నారు.

2014లో అదాని ఆస్తి రూ.50వేల కోట్లు నుంచి 2022 నాటికి రూ.10,50లక్షల కోట్లుకు చేరిందని తెలిపారు.మోడీ ప్రభుత్వంలలో అసమానతలు పెరిగిపోయాయన్నారు.సాధారణ ప్రజలు ఈ సమయంలో ధరలు పెరుగుదల వల్ల ఎంతో ఇబ్బంది పడుతున్నారని తెలిపారు.మోదీ ప్రభుత్వం పెట్టుబడిదారులపై సంపదపన్ను,క్యాపిటల్‌గేన్స్ టాక్స్,ఇతర టాక్స్‌లు వేయడం లేదన్నారు.దీనితో సాధారణ ప్రజలు ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. మోడీ ప్రభుత్వం పెట్టుబడిదారులపై సంపద పన్ను, క్యాపిటల్‌గేన్స్ టాక్స్,ఇతర ట్యాక్స్‌లు వేయడం లేదన్నారు.దీనితో సాధారణ ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. చిన్న తరహా పరిశ్రమలు ఉద్యోగాల కల్పన ≫2



## ఢిల్లీ సిఎం కేజ్రీవాల్‌కు
# సిబిఐ నోటీసులు
### లిక్కర్ స్కాంలో రేపు విచారణ

**హైదరాబాద్, ఏప్రిల్ 14, ప్రభాతవార్త:** దేశ వ్యాప్తంగా సంచలనం రేపిన ఢిల్లీ మద్యం కుంభకోణం కేసులో సిబిఐ అధికారులు ఢిల్లీ సిఎం అరవింద్ కేజ్రీవాల్‌ను టార్గెట్ చేశారు. ఇప్పటివరకు ఆప్ పార్టీకి చెందిన ముఖ్య నేత ఢిల్లీ మాజీ ఉపముఖ్యమంత్రి మనీష్ సిసోడియా సహా పలువురిని విచారించడంతో అరెస్టు చేసిన సిబిఐ తాజాగా ఇదేకేసులో సిఎం కేజ్రీవాల్‌కు శుక్రవారం నాడు నోటీసులు జారీచేసింది. ఈ నెల 16వ తేదీన విచారణకు రావాలని ఆ నోటీసులో ఆదేశించారు. ఢిల్లీలోని సిబిఐ ప్రధానకార్యాలయంలో ఈ విచారణ జరిగే వీలుంది.కాగా ఈ నోటీసులపై కేజ్రీవాల్ ≫2




శుక్రవారం అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న చంద్రబాబు

## జగన్ హయాంలో
# దళితులపై దమనకాండ
### అంబేద్కర్ దేవుడితో సమానం: చంద్రబాబు

**గుడివాడ, ఏప్రిల్ 14 ప్రభాతవార్త:** వైస్.జగన్మోహన్‌రెడ్డి పాలనలో దళితులపై దమనకాండ జరుగుతుందని తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు విమర్శించారు. కృష్ణాజిల్లా, గుడివాడ వికెఆర్ అండ్ విఎన్‌బి ఇంజనీరింగ్ కళాశాలలో శుక్రవారం అంబేద్కర్ జయంతి ఉత్సవాలలో ఆయన పాల్గొన్నారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా కేక్ కట్ చేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ జగన్ పాలనలో దళితులపై 6వేలకు పైగా దారుణాలు జరిగాయన్నారు. జగన్ లాంటి పాలకులు దళితుల్ని, ప్రజల్ని వేధిస్తారన్న విషయం మహానుభావుడు అంబేద్కర్‌కు తెలిసుంటే రాజ్యాంగం ద్వారానే ఇటువంటివారు అధికారంలోకి రాకుండా చేసేవారన్నారు. బాబా సాహెబ్ అంబేద ్కర్ భారతదేశ ఆస్తి అని, ఆయన పూర్తిగా ప్రజల మనిషి, ఆయన ఏ వర్గానికో ప్రాంతానికో పరిమితం కాదని, ఆయన రాసిన రాజ్యాంగాన్ని నిజంగా అమలు చేయడమంటే సమాజంలో ఆర్థిక అస మానతలు లేకుండా చేయడమేనన్నారు. ఎన్డీఏ కన్వీనర్‌గా నాడు కెఆర్.నారాయణన్‌ను రాష్ట్రపతిగా ప్రతిపాదించానన్నారు. ప్రతిభాభారతి, జిఎంసి బాలయోగిలను శాసనసభ, లోక్‌సభ స్వీకర్లను చేసింది తెలుగుదేశం పార్టీయేనన్నారు. జస్టిస్ పున్నయ్య కమిషన్ వేసి అది ఇచ్చిన 42ప్రతిపాదనలను ఆమోదించి అంటరానితనం నిరూ ్మలనకు టిడిపి ఎనలేని కృషి చేసిందన్నారు.

డాక్టర్ భీమ్‌రావ్ అంబేద్కర్ గురించి నేటి యువత తెలుసుకోవాలన్నారు. సాధారణ కుటుంబంలో పుట్టి అసా ధారణ శక్తిగా ఎదిగిన మహానుభావుడు అంబేద్కరన్నారు. ఆయన చరిత్రతోపాటు ప్రజాహితం కోసం పనిచే సిన గొప్పవాళ్ళ గురించి యువత ఖచ్చితంగా తెలుసుకోవాలని సూచించారు. బడుగు బలహీనవర్గాలు, దళి తుల్ని ఆర్థికంగా, సామాజికంగా చైతన్యవంతుల్ని చేయడానికి, వారిలో ధైర్యం నూరుపోయడానికి తాను అం బేద్కర్ మార్గాన్నే ఎంచుకొని, ఆయన చూపిన బాటలోనే నడిచానని స్వర్గీయ ఎన్టీఆర్ ఒక సందర్భంలో చెప్పారన్నారు. ఆర్థికంగా, సామాజికంగా వెనుకబడి సమాజంలో చిన్నచూపుకు గురవుతున్న వర్గాలనుఆదుకోవడానికి వారికి అంబేద్కర్ ≫2



అంబేద్కర్ జయంతి సందర్భంగా శుక్రవారం న్యూఢిల్లీలో విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న రాష్ట్రపతి ముర్ము, ఉపరాష్ట్రపతి ధన్‌ఖడ్, ప్రధాని మోదీ, సోనియాగాంధీ తదితరులు

# జగన్ హయాంలో దళితులపై దమనకాండ

రిజర్వేషన్లు కల్పించారన్నారు. అంబేద్కర్ మహాశయుడు కేవలం ఎస్సీ, ఎస్టీ వర్గాలకు చెందిన వాడనే దురాభిప్రాయాన్ని వీడాలన్నారు. రాజ్యాంగం రచన తరువాత అంబేద్కర్ నెహ్రూ కేబినెట్లో మంత్రిగా చేరారన్నారు. ఆ సమయంలో మహిళలకు ఆస్తిలో సమాన హక్కులు ఇవ్వాలని ప్రతిపాదించారని, కానీ ఆనాడు ఆ బిల్లు చట్టసభల్లో పాస్ కాలేదన్నారు. ఆనాటి అంబేద్కర్ కలను ఎన్టీఆర్ నిజం చేశారన్నారు. ఎన్టీఆర్ ముఖ్యమంత్రి అయ్యాక మహిళలకు ఆస్తిలో సమాన హక్కు కల్పించి, అంబేద్కర్‌కు నిజమైన వారసుడిగా పేరుపొందారన్నారు. వారసులు అంటే మహానుభావుల ఆశయాల్ని నిజంచేసే వారి సిద్ధాంతాల్ని ఆచరణలో అమలు చేసేవారన్నారు. ఎన్టీఆర్ నేషనల్ ఫ్రంట్ ఛైర్మన్ అయ్యాక అంబేద్కర్ భారతరత్న వచ్చే విధంగా కృషి చేశారన్నారు. అంబేద్కర్ విగ్రహాన్ని పార్లమెంట్‌లో ప్రతిష్ఠించేందుకు తెలుగుదేశం పార్టీ ఎనలేని కృషి చేసిందన్నారు. ఇళ్ల నిర్మాణంలో నూటికి 50శాతం రిజర్వేషన్లు ఎస్సీ, ఎస్టీలకు అమలుచేసిన ఘనత, ఎస్సీ ఎస్టీలకు నాణ్యమైన ఉచితవిద్య అందించేందుకు రెసిడెన్షియల్, గురుకుల పాఠశాలలతో సంక్షేమ విద్యా వ్యవస్థకు శ్రీకారం చుట్టింది ఎన్టీఆరేనన్నారు. 125అడుగుల అంబేద్కర్ విగ్రహాన్ని ప్రతిష్ఠించి, అమరావతిలోని స్మృతివనం నిర్మాణానికి అంకురార్పణ చేశామన్నారు. టీడీపీ ప్రభుత్వం అమరావతిలో ప్రారంభించిన స్మృతివనం ప్రాజెక్టును వైసీపీ ప్రభుత్వం పూర్తిగా అటకెక్కించిందన్నారు. రివర్స్ పాలనపల్ల 15ఎకరాల్లో రూ.100కోట్లతో నిర్మించ తలపెట్టిన అంబేద్కర్ స్మృతివనం ప్రాజెక్టు జగన్ ప్రభుత్వం తిలోదకాలు ఇచ్చిందన్నారు. సబ్‌ప్లాన్ ప్రకారం ఎస్సీలకు నిధులు కేటాయించి, ఆ సొమ్మును వారి సంక్షేమానికి వినియోగించాలి. చట్టపరంగా ఎస్సీలకు దక్కాల్సిన హక్కులు, న్యాయాన్ని కూడా లేకుండా చేశారని విమర్శించారు. ఒక్కఛాన్స్ అని అధికారంలోకి వచ్చి ఎస్సీలను తీరని ద్రోహం చేసిన వ్యక్తిగా జగన్ చరిత్రలో నిలిచిపోతాడన్నారు. ఎస్సీ కులం జాబుల్లో ఎంతమంది చదువుకుని పిల్లలు ఉంటే అందర్నీ ఉన్నత విద్యావంతుల్ని చేసింది టీడీపీ అన్నారు. ఒక కుటుంబంలో ఇద్దరు పిల్లలుంటే జగన్ అమ్మఒడి ఒక్కరికే ఇస్తూ, మరొకరి చదువుకు అడ్డు పడుతున్నాడన్నారు. టీడీపీ హయాంలో ఎస్సీల కోసం 27 ప్రత్యేక పథకాలు అమలు చేవామన్నారు. జగన్ ముఖ్యమంత్రి కాగానే వాటన్నింటిని రద్దు చేశారన్నారు. ఆర్థికంగా వెనుకబడిన వారిని కులాలకు అతీతంగా ఆదుకుంటేనే ఆర్థిక అసమానతలు తగ్గుతాయన్నారు. రూ.33వేలకోట్ల సబ్‌ప్లాన్ నిధుల్ని జగన్ ప్రభుత్వం రద్దు చేసిందన్నారు. అంబేద్కర్ విదేశీ విద్య, బెస్ట్ అవైలబుల్ స్కూల్స్, కులాంతర వివాహం చేసుకునే వారికి ఇచ్చే ఆర్థిక ప్రోత్సాహం వంటివాటిని రద్దుచేశారన్నారు. నేను ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఎస్సీలకు 150యూనిట్ల ఉచిత విద్యుత్ అందించామన్నారు. దాన్ని కూడా జగన్ ప్రభుత్వం రద్దు చేసిందన్నారు. 4ఏళ్లలో విద్యుత్ ఛార్జీలు దారుణంగా పెంచారన్నారు. విద్యుత్ ఎక్కువ వాడుతున్నారని పింఛన్లు, రేషన్‌కార్డులు తీసేస్తున్నారన్నారు. చరిత్రలో ఎప్పుడూలేని విధంగా జగన్ ప్రభుత్వంలోనే దళితులపై దాడులు ఎక్కువయ్యాయన్నారు.తెలుగుదేశంపార్టీ తెలుగుదేశంకోసం, తెలుగుజాతి కోసం, పేదలకోసమే పనిచేసు ందని, పేదరికమే లేని సమాజమే తెలుగుదేశం లక్ష్యమన్నారు. అంబేద్కర్ మహాశయుడి స్ఫూర్తితో, ఎన్టీఆర్ బాటలో తెలుగుదేశం పార్టీ పేదల సేవలోనే తరిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో రావి వెంకటేశ్వరరావు, వెనిగండ్ల రాము, మాజీ ఎంపి కొనకళ్ళ నారాయణ, మాజీ మంత్రులు దేవినేని ఉమామహేశ్వరరావు, కొల్లు రవీంద్ర, పిన్నమనేని వెంకటేశ్వరరావు, పోలిట్‌బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య, మాజీ ఎమ్మెల్యేలు నల్లగట్ల స్వామిదాసు, బూరగడ్డ వేదవ్యాస్, బోడే ప్రసాద్, మాజీ ఎమ్మెల్సీ వైవిబి.రాజేంద్రప్రసాద్, నాయకులు పట్టాభి రామారావు తదితరులు పాల్గొన్నారు.

# అడుగుజాడ అంబేద్కర్‌ది

సంక్షేమ కార్యక్రమాలను చేపట్టామన్నారు. మహిళలకు అన్ని విధాలుగా ప్రయోజనం చేకూర్చే కార్యక్రమాలను అమలు చేస్తున్నామన్నారు. అంబేద్కర్ స్ఫూర్తిగా రాష్ట్ర ప్రభుత్వంఎస్సీ,ఎస్టీ వర్గాల హక్కులను కాలరాయడానికి ప్రయత్నించే ఆరాచకశక్తులపై అత్యంత కఠినంగా చర్యలు తీసుకుంటుందని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు. దళిత,ఆదివాసీ వర్గాలకు వ్యతిరేకంగా నేరాలకు పాల్పడే వారు ఎవ్వరైనప్పటికీ ఉపేక్షించేది లేదని తెల్చిచెప్పారు. ఎస్సీ,ఎస్టీ చట్టానికి సంబంధించి రాష్ట్ర చరిత్రలో తొలిసారిగా పోలీసుశాఖ కఠిన నిర్ణయాలు తీసుకుందన్నారు. తప్పుచేసిన వారు తమ వారైనా సరే.సంబంధిత పోలీసు అధికారులపై ఆ శాఖ అత్యంత కఠినంగా చర్యలు తీసుకుందన్నారు. అణగారిన వర్గాలు పోలీసుల దగ్గరయ్యే విధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఎస్సీ,ఎస్టీ అత్యాచారం,హత్యకు గురైన వారి కుటుంబాలకు ప్రభుత్వ ఉద్యోగం కల్పిస్తున్నామన్నారు. గడిచిన ఆరేళ్లతో పోలిస్తే రాష్ట్రంలో 2020లో ఎస్సీ,ఎస్టీ అత్యాచార నిరోధక చట్టపరిధిలో భారీగా కేసులు తగ్గాయన్నారు. తమ ప్రభుత్వం అణగారిన వర్గాలకు అండగా నిలుస్తోందన్నారు. ఎస్సీలపై హద్దులు మీరి ప్రవర్తించడమే కాకుండా. నిర్లక్ష్యంగా వ్యవహరించిన ఎస్సైలు. సీఐలపై తీవ్రస్థాయిలో చర్యలు తీసుకున్నామన్నారు. వేధింపులకు గురైన కేసుల్లో బాధితులకు ఆర్థిక సహాయాన్ని ఎప్పటికప్పుడు అందిస్తున్నామన్నారు. గత ప్రభుత్వాలు ఎస్సీ,ఎస్టీల ఆత్మగౌరవానికి భంగం కలిగించే రీతిలో వ్యవహరించాయన్నారు, వారి కనీస హక్కులకు భంగం కలుగుతున్నా,నిమ్మకు నీరెత్తిన రీతిలో వ్యవహరించాయన్నారు. ఎస్సీ,ఎస్టీ చట్టం అమలుపై క్రమం తప్పకుండా సమీక్ష జరగాల్సి వుండగా 2013 తరువాత ఇప్పటి వరకు రాష్ట్రంలో ఎస్సీ,ఎస్టీల అభ్యున్నతి,వారి హక్కులకు సంబంధించి ఎస్సీ,ఎస్టీలపై వేధింపుల నిరోధక చట్టం అమలుపై రా ష్ట్ర స్థాయి హైపవర్ విజిలెన్స్,మానిటరింగ్ కమిటీ సమావేశం జరగలేదన్నారు. చట్టం అమలులో గత ప్రభుత్వం దృష్టి పెట్టలేదన్నారు. అత్యంత దుర్మార్గంగా వ్యవహరించిందన్నారు. ఉన్నత స్థాయిలో ఎన్నడు ఎస్సీ,ఎస్టీల సంక్షేమంపైన దృష్టి పెట్టలేదన్నారు. అయితే తమ ప్రభుత్వం ఇకపై ఈ కోవలేయ పరిస్థితులుండవన్నారు. జరిగిందేదో జరిగిపోయిందన్నారు. ఇప్పుడు మనం ప్రత్యేక దృష్టి పెడుతున్నామన్నారు. వారానికి ఒకసారి జిల్లా కలెక్టరు, జిల్లా ఎస్పీలు కలిసి ఎస్సీ,ఎస్టీ కాలనీల్లోకి వెళ్ళాలన్నారు. ఎస్సీ,ఎస్టీ కేసుల్లో అత్యాచారాలు, హత్యకు గురైన కుటుంబాలకు ఉద్యోగావకాశాలు, రూ.10లక్షల వరకు నష్టపరిహారం అందిస్తామన్నారు. జిల్లాస్థాయిలో హైపవర్ విజిలెన్స్, మానిటరింగ్ కమిటీలు మూడు నెలలకు ఒకసారి సమావేశ: కావాలన్నారు. ఎస్సీ,ఎస్టీ అత్యాచార నిరోధక చట్టం పరిధిలో కేసులపై జరిగే సమీక్షలో పాల్గొనాలన్నారు. ఎస్సీ,ఎస్టీ చట్టం అమలుకు సంబంధించి కమిటీలో ఉన్న సభ్యులు తమ సలహాలు, సూచనలపై తీసుకోవాల్సిన చర్యలపై అధికారులు మేధోమథనం చేయాలన్నారు. తదుపరి దీనిపై కార్యాచరణకు దిగాలన్నారు. అధికారులతో కమిటీ సభ్యులు సమావేశమై, వీటిపై మరోసారి చర్చించాలన్నారు. ప్రత్యేక కోర్టులపైనా, ప్రత్యేకంగా న్యాయవాదుల నియామకంపైనా, బాధితులకు అందాల్సిన సహాయంపైన దృష్టి పెట్టాలన్నారు. అణగారిన వర్గాలకు మంచి జరగాలన్నారు. ఆ ఉద్దేశంతో హోంమంత్రి, విద్యాశాఖ మంత్రి పదవులను ఎస్సీలకు, డిజీపీ ఎస్సీ వర్గానికి చెందిన వారన్నారు. అణగారిన వర్గాలకు అన్యాయం జరుగకూడదనే ఉద్దేశంతోనే, వారికి కంచర్ల అవ్వడానికి ఈ నిర్ణయం తీసుకున్నామన్నారు. విజయవాడ నగరంలో 125 అడుగుల అంబేద్కర్ విగ్రహాన్ని, స్మృతి వనాన్ని, అధ్యయన కేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నామన్నారు. అంతర్జాతీయ పర్యాటక ప్రాంతంగా ఈ ప్రదేశాన్ని తీర్చిదిద్దుతున్నట్లు వివరించారు. కార్యక్రమంలో మంత్రులు ఆదిమూలపు సురేష్, పినిపే విశ్వరూప్, బాపట్లఎంపీ నందిగం సురేష్, పాముర్రు ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్, సామాజిక న్యాయంశాఖకు సంబంధించి ప్రభుత్వ సలహాదారులు జూపూడి ప్రభాకర్‌రావు పాల్గొన్నారు.

# ఢిల్లీ సిఎం కేజ్రీవాల్‌కు సిబిఐ నోటీసులు

ఇంతవరకు స్పందించలేదు. ఆయన సిబిఐ విచారణకు వెళతారా...? ఏదైనా కారణాలు చూపి గైర్హాజర్ అవుతారా...? అనేది ఇంకా తెలియరాలేదు. ఇదే విషయమై ఆప్ నేతలు కూడా ఇంకా స్పందించలేదు. ఢిల్లీ లిక్కర్ స్కాంలో ఆప్ ముఖ్య నేతల్లో ఒకరైనా వున్న మనీష్ సిసోడియాను సిబిఐ, ఈడీ వర్గాలు పలుమార్లు విచారించిన మీదట విచారణ ఫిబ్రవరి 28వ తేదీన ఈడీ అరెస్ట్ చేయడం తెలిసిందే. ఆ తరువాత ముందు ఆప్ నేతలతో సంబంధాలు కలిగివున్న సత్యేంద్ర జైన్, విజయ్ నాయర్ సహా పలువురిని సిబిఐ అరెస్టు చేయడం విదితమే. సిసోడియా సహా వీరంతా ఇంకా తీహార్ జైల్లోనే వుండడం గమనార్హం. కాగా ఇదే కేసులో బిఆర్‌ఎస్ ఎంఎల్సి, తెలంగాణ సిఎం కెసిఆర్ తనయ కవితను ఈడీ అధికారులు మూడుసార్లు విచారణ చేయడం తెలిసిందే. ఒక దశలో కవితను అరెస్టు చేస్తారని వార్తలు వచ్చినా విచారణకే ఈడీ అధికారులు పరిమితం చేశారు. ఇదే కేసులో మిస్టర్ 420గా వున్న ఇడా మోసగాడు సుఖేష్ చంద్రశేఖర్ తాను ఆప్ నేతలతో పాటు బిఆర్ఎస్ నేతలకు కూడా కోట్లాది రూపాయలు నిధులు ఇచ్చినట్లు ఆరోపించడం రాజకీయంగా సంచలనం రేపింది. దీంతో పాటు తాను కవిత సహా పలువురితో చాటింగ్ చేసినట్లు ఆతను తీహార్ జైలు నుంచి లేఖలు విడుదల చేయడం మరింత దుమారం రేపింది. సుఖేష్ ఆరోప ణలను కవిత సహా ఆప్ నేతలు ఖండించారు.

**పోస్టర్ల వ్యవహారంపై కేజ్రీవాల్‌కు గోవా పోలీసుల తాఖీదులు:** ఇదిలావుండగా మద్యం కుంభకోణం కేసులో సిబిఐ నుంచి తాఖీదులు అందుకున్న ఢిల్లీ సిఎం అరవింద్ కేజ్రీవాల్‌కు గోవా పోలీసులు పోస్టర్ల వ్యవహారంలో నోటీసు లు జారీ చేయడం కలకలం రేపింది. గత ఏడాది జరిగిన గోవాలో అసెంబ్లీ ఎన్నికల సమయంలో పబ్లిక్ ప్రాపర్టీస్‌పై అక్రమంగా ఆప్ పార్టీకి చెందిన పోస్టర్లను అంటించారని, ఇది గోవా చట్టాల ప్రకారం నేరమని, ఈ కేసు లో ఏప్రిల్ 27వ తేదీలోగా విచారణకు రావాలని గోవా పోలీసులు కేజ్రీవాల్‌ను ఆదేశించారు. దీనిపై స్పంద ించిన కేజ్రీవాల్ తాను గోవాకు తప్పకుండా వెళతానని, అక్కడి పోలీసుల విచారణ కు హాజరవుతానని, ఆప్ పార్టీపై మోపిన అభియోగాలకు సమాధానం ఇస్తానని తెలిపారు. సిబిఐ నోటీసులు ఇచ్చే అవకాశాలు ఉన్నట్లు సమాచారం.

# ఉదయ్‌కుమార్ రెడ్డి అరెస్టు

రెడ్డి అరెస్టు వ్యవహారం కలవరం రేపుతోంది. వివేకా హత్యకేసులో నిజానిజాలు ఒక కొలిక్కి వచ్చినట్లు, త్వరలో విచారణను బయటపెట్టే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. సుప్రీంకోర్టు ఆదేశాలతో సీబీఐ విచార ణాధికారులను మార్చిన తరువాత మొట్టమొద టిసారిగా సీబీఐ పులివెందులకు వచ్చి ఉదయ్‌కుమార్‌రెడ్డిని అరెస్టు చేయడం చూస్తూ ఉంటే సుప్రీం కోర్టు ఇచ్చిన గడువులోపు ఈ కేసును పూర్తి చేస్తా రని తెలుస్తోంది. అలాగే త్వరలో 15మందికి పైగా

# జనసేన ప్రధాన కార్యదర్శిగా నాగబాబు

జాతీయ మీడియాకూ పార్టీ తరఫున అధికార ప్రతినిధిగా నియమించారు. రాజకీయ శిక్షణా తరగతులు, బూత్‌స్థాయి పర్యవేక్షణ, పార్టీ అంతర్గత క్రమశిక్షణ బాధ్యతలన్నీ కూడా అప్పగించారు. వీరిద్దరూ పార్టీకి మేలైన సేవలు అందిస్తారని పవన్ కల్యాణ్ విశ్వాసం వ్యక్తం చేశారు. నాగబాబు, అజయ్‌కు ఆయన అభినందనలు తెలిపారు.



# గుంటూరురేంజ్ డిఐజి గా పాల్‌రాజు బాధ్యతల స్వీకారం

**గుంటూరు, ఏప్రిల్ 14, ప్రభాతవార్త :** గుంటూరు రేంజ్ డిఐజీగా పాల్‌రాజు బాధ్యతలు చేపట్టారు. శుక్రవారం ఉదయం స్థానిక డిఐజీ కార్యాలయంలో డిఐజిగా పాల్‌రాజు బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా నూతన డిఐజిని పలువురు పోలీస్ అధికారులు మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు.

# హిందూరాజ్యం కోసం ప్రధాని మోడీ కుట్రలు

ఎక్కువగా చేస్తాయన్నారు. వాటిని మోదీ ప్రభుత్వం వాటిని ప్రోత్స హించడం లేదని విమర్శించారు. వ్యవసాయ సంక్షోభానికి మోదీ ప్రభుత్వమే కారణమన్నారు. మూడు నల్లచట్టాలు చేసారన్నారు. రైతులు ఏడాది పోరాటం చేసి తిప్పికొట్టారన్నారు. ఏపీలో బీజేపీభాగస్వామ్యం లేని ప్రభుత్వం ఉందన్నారు, తెలంగాణ, కేరళ, తమిళనాడు కేంద్రానికి వ్యతిరేకంగా పోరాటం చేస్తున్నాయన్నారు, అక్కడ బిజెపి యేతర ప్రభుత్వాలు ఉన్నాయన్నారు, ఏపీలో ఉన్న జగన్ ప్రభుత్వం బిజెపికి అనుకూలరీతిలో వ్యవ హరిస్తోందన్నారు. సీపీఐ జాతీయ కార్యదర్శి బినయ్ విశ్వం మాట్లాడుతూ ప్రధాని నరేంద్రమోడీ నిరం కుశ విధానాలకు వ్యతిరేకంగా సీపీఐ, సీపీఎంలు కలిసి పోటీ చేస్తున్నాయన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలు పూర్తిగా కేంద్రం మార్గదర్శనంలో జరుగుతున్నాయన్నారు.

# ప్రభుత్వ బంగ్లా ఖాళీ చేసిన రాహుల్

రాహుల్‌పై దాఖలైన ఓ పరువు నష్టం కేసులో ఇటీవల సూరత్ కోర్టు ఇచ్చిన తీర్పు వల్ల ఆయన ఎంపి పదవిని కోల్పోయారు. ఆ కేసులో ఆయనకు రెండేళ్ల జైలుశిక్ష విధిస్తూ తీర్పు రావడంతో లోక్‌సభ సెక్రటేరియట్ ఆయన ఎంపి పదవిని రద్దు చేసిన విషయం తెలిసిందే. తనకు విధించిన రెండేళ్ల జైలు శిక్షను నిలిపివేయాలంటూ సూరత్ సెషన్స్ కోర్టులో రాహుల్ వేసిన పిటిషన్ ఈ నెల 20న విచారణకు రానున్నది. ఒకవేళ శిక్షను నిలిపివేస్తూ తీర్పు వస్తే రాహుల్ ఎంపిపదవిని పునరుద్ధరించే వీలుంటుంది.

# ఒక్కరోజులోనే 11,109 కేసులు

22.87 కోట్లు ప్రికాషన్‌డోసులు వేసామని వివరించింది. దేశంలో ఇప్పటివరకూ 92.32 కోట్ల మందికిపరీక్షలునిర్వహించామని, గత 24 గంటల్లో 2,21,725 మందికి పరీక్షలునిర్వహిస్తే 11,109 కేసులకు పాజిటివ్ వచ్చిందని కేంద్రం తన బులిటెన్‌లోప్రకటించింది.

## వారం - వర్జ్యం

15-4-2023 శనివారం
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం
చైత్ర మాసం, కృష్ణ పక్షం, కారి అశ్వని
దశమి రా.07-24; శ్రవణం ఉ.06-26
తదుపరి ధనిష్ఠ తె.04-47
వర్జ్యం ఉ.10-09 ల 1-38
రా.కా.ఉ.9-00-10.30 వ
యమగండం మ.1-30 ల 3-00 వ
దుర్ముహూర్తం ఉ.6-00 ల 7-36 వ

SINGAM KUIL ORANGE FRIDAY
DrawDate on:14/04/23

DAY - SINGAM SERIES Dr No:182
1st Prize Rs.100000/- 329756
2nd Prize Rs.7000/- 91871
3rd Prize Rs.3500/-
00897 12814 17249 26907 35097
41252 68016 71548 87670 91064
4th Prize Rs.200/-
1398 2390 3507 6097 6979 7507 7705
8462 8707 9988
5th Prize Rs.100/-
0236 1282 2267 2646 2725 7885 8357
8386 8495 8876
6th Prize Rs.50/-
0218 1448 2627 4644 6078 7504 8570
0420 1492 2804 5014 6112 7558 8612
0527 1599 3014 5050 6242 7566 8845
0616 1651 3235 5060 6444 7666 9116
0782 1654 3434 5205 6531 7669 9313
0822 1680 3658 5397 6561 7721 9409
0892 1873 3808 5467 6857 7859 9413
1024 2000 3910 5510 6940 7879 9455
1075 2163 3981 5544 7005 7900 9680
1076 2170 4158 5564 7093 7930 9782
1084 2210 4278 5595 7141 7948
1221 2249 4444 5668 7162 7978
1268 2302 4459 5796 7203 8003
1326 2358 4540 5919 7417 8352
1333 2425 4623 6051 7435 8397

DAY - KUIL SERIES Dr No:182
1st Prize Rs.100000/- 619824
2nd Prize Rs.7000/- 41850
3rd Prize Rs.3500/-
01419 11657 34496 42830 46270
49835 51793 54286 76883 83227
4th Prize Rs.200/-
0085 0696 1391 3960 5522 5990 6438
6688 6784 7207
5th Prize Rs.100/-
1123 1749 1974 2181 5092 5891 6055
7308 9762 9860
6th Prize Rs.50/-
0157 2026 3592 5182 6860 7793 9089
0362 2046 3622 5197 6973 7959 9401
0471 2056 3723 5208 7108 8132 9419
0807 2203 3758 5320 7167 8208 9490
0998 2253 3844 5421 7170 8221 9557
1010 2690 3891 5587 7241 8338 9629
1042 2719 4000 5679 7290 8364 9689
1413 2766 4118 5827 7310 8381 9755
1479 2883 4229 5874 7373 8498 9756
1541 3045 4454 6081 7459 8694 9871
1786 3340 4648 6579 7512 8724
1820 3391 4686 6607 7637 8735
1873 3420 4908 6744 7701 8859
1929 3496 4933 6817 7708 8876
1934 3530 4957 6855 7782 9019

ROSA DEAR GOLD FRIDAY
DrawDate on:14/04/23

DAY - ROSA SERIES Dr No:182
1st Prize Rs.100000/- 945183
2nd Prize Rs.7000/- 76745
3rd Prize Rs.3500/-
06654 13824 20314 27726 28599
32354 58868 62583 70034 70303
4th Prize Rs.200/-
0361 0443 0581 1221 2536 5807 6727
7319 7608 8228
5th Prize Rs.100/-
0731 0818 1058 3299 4053 5868 7144
7396 8912 9069
6th Prize Rs.50/-
0044 1496 2932 5044 6672 8162 9456
0252 1734 2991 5278 6747 8214 9571
0367 1842 3069 5317 6811 8297 9656
0400 1903 3224 5434 6848 8313 9702
0497 1905 3259 5623 6900 8392 9758
0536 2089 3606 5660 7254 8405 9784
0597 2141 3684 5791 7390 8517 9797
0845 2283 3886 5848 7641 8707 9819
0883 2299 3952 6141 7701 8732 9980
0980 2475 4029 6271 7824 8794 9993
1178 2488 4261 6348 7851 8843
1301 2593 4377 6482 7938 8856
1347 2658 4444 6508 7943 9221
1348 2802 4463 6583 7950 9307
1407 2898 4738 6624 8076 9432

DAY - DEAR SERIES Dr No:182
1st Prize Rs.100000/- 752965
2nd Prize Rs.7000/- 55397
3rd Prize Rs.3500/-
08196 11183 29543 30436 37228
49594 59569 65054 73367 93213
4th Prize Rs.200/-
0970 1593 2734 3580 3982 4482 5270
6229 6355 9218
5th Prize Rs.100/-
0094 0676 1896 4247 4593 4693 5775
6797 6933 8526
6th Prize Rs.50/-
0041 1422 3194 4470 5769 7431 9541
0099 1618 3373 4601 5908 7784 9544
0122 1790 3454 4704 6007 8005 9597
0349 1918 3590 4705 6011 8061 9627
0379 1945 3610 4913 6493 8274 9638
0384 2040 3854 5011 6527 8306 9666
0722 2048 3867 5032 6568 8503 9750
0757 2259 3902 5041 6684 8689 9786
0865 2281 3906 5076 6825 8711 9846
1054 2493 3938 5214 6877 8988 9954
1078 2532 4000 5440 6920 9037
1111 2654 4051 5510 6931 9106
1134 2678 4244 5518 6997 9236
1311 2752 4416 5599 7208 9264
1330 2960 4417 5756 7326 9421

THANGAM VAIRAM CHARM FRIDAY
DrawDate on:14/04/23

DAY - THANGAM SERIES Dr No:182
1st Prize Rs.100000/- 327749
2nd Prize Rs.7000/- 37688
3rd Prize Rs.3500/-
03339 17262 19981 23549 28917
48905 49643 51267 51587 76736
4th Prize Rs.200/-
0848 1698 3442 3735 4058 6099 6292
7218 7443 8324
5th Prize Rs.100/-
2231 3453 3595 3940 5175 5880 6608
7032 7071 7710
6th Prize Rs.50/-
0016 0867 2942 4593 5533 7280 9054
0026 0901 2993 4599 5774 7417 9058
0078 1359 3169 4601 5803 7459 9081
0103 1559 3247 4701 5923 7634 9159
0224 1773 3430 4742 6314 7689 9440
0343 1794 3650 4753 6385 7719 9577
0483 2002 3753 4801 6473 7736 9595
0526 2119 3969 4815 6511 7876 9748
0591 2281 4070 4820 6519 7939 9807
0607 2517 4150 5005 6601 7943 9980
0625 2559 4314 5013 6654 7980
0681 2679 4322 5073 6763 8307
0733 2695 4441 5356 7026 8395
0750 2758 4543 5461 7131 8587
0832 2830 4584 5511 7134 8656

DAY - VAIRAM SERIES Dr No:41
1st Prize Rs.50000/- 158967
2nd Prize Rs.7000/- 68125
3rd Prize Rs.3500/-
03819 15781 22847 35160 36319
54954 60303 63031 68211 96236
4th Prize Rs.200/-
1540 1694 1965 2695 5420 5975 6095
8457 9204 9285
5th Prize Rs.100/-
0405 1025 1316 1833 1902 5754 6466
6974 7426 9373
6th Prize Rs.50/-
0055 0887 2668 4106 5897 7582 8596
0078 1034 2767 4146 5931 7604 8724
0204 1151 3065 4254 6066 7701 8726
0208 1175 3089 4262 6136 7923 8858
0227 1410 3198 4349 6158 7962 9107
0235 1425 3228 4741 6349 8012 9126
0354 1482 3236 4828 6385 8080 9304
0425 1524 3273 4862 6585 8157 9414
0458 1602 3289 4931 6691 8260 9916
0514 1670 3359 5329 6781 8265 9972
0521 1847 3392 5375 6834 8292
0651 2043 3732 5538 7052 8338
0721 2275 3886 5695 7204 8374
0736 2349 3950 5802 7249 8437
0833 2665 4058 5828 7543 8533

NALLANERAM MANI CHARM FRIDAY
DrawDate on:14/04/23

DAY - NALLANERAM SERIES Dr No:182
1st Prize Rs.50000/- 742930
2nd Prize Rs.7000/- 27589
3rd Prize Rs.3500/-
29666 30265 46213 54398 60798
61604 71139 81212 86651 91284
4th Prize Rs.200/-
1853 1923 2103 2388 3149 3956 5326
5586 7443 8501
5th Prize Rs.100/-
1140 1997 3017 3148 4304 4370 4985
7168 8318 8605
6th Prize Rs.50/-
0104 1421 2764 3932 5577 7356 8985
0314 1422 2765 4070 5590 7379 9249
0365 1497 2843 4122 5776 7432 9265
0428 1889 2931 4212 5815 7513 9531
0512 2175 2980 4449 6136 7689 9546
0711 2178 3063 4483 6222 7767 9556
0722 2235 3152 4606 6500 7830 9765
0744 2249 3220 4634 6581 7945 9860
0754 2256 3342 4647 6600 7984 9907
0845 2366 3371 5106 6709 8042 9933
0857 2530 3411 5244 6744 8085
1039 2599 3441 5276 6789 8225
1124 2601 3610 5308 6931 8310
1339 2639 3747 5331 7269 8628
1350 2756 3793 5442 7322 8869

DAY - MANI SERIES Dr No:41
1st Prize Rs.50000/- 583312
2nd Prize Rs.7000/- 00603
3rd Prize Rs.3500/-
11516 21513 23919 36098 47452
49679 62123 86702 89334 91639
4th Prize Rs.200/-
2012 2691 3768 4827 5848 7581 7763
7947 8620 9307
5th Prize Rs.100/-
0662 2710 4011 4563 4985 5081 6114
6474 7022 7288
6th Prize Rs.50/-
0080 1321 3077 4728 6265 7875 9252
0091 1332 3097 4865 6359 7938 9261
0106 1349 3265 4901 6525 7941 9464
0323 1356 3428 4934 6661 7962 9553
0507 1541 3511 5120 6744 8076 9659
0674 1593 3667 5138 6813 8077 9764
0724 1607 3726 5197 6947 8181 9837
0748 1678 3999 5228 6980 8224 9870
0798 1890 4150 5267 7060 8349 9969
0900 1900 4214 5316 7351 8491 9975
0997 1912 4316 5347 7509 8537
1025 2103 4344 5473 7553 8574
1117 2234 4555 5881 7592 8768
1127 2609 4686 6107 7687 8783
1186 2997 4696 6253 7696 8784

KUMARAN VISHNU STORM FRIDAY
DrawDate on:14/04/23

DAY - KUMARAN SERIES Dr No:182
1st Prize Rs.50000/- 959813
2nd Prize Rs.7000/- 57276
3rd Prize Rs.3500/-
00559 05548 09370 15585 42763
43124 55276 56409 66948 79124
4th Prize Rs.200/-
0816 1658 1739 3232 4152 4698 4753
7277 9681 9893
5th Prize Rs.100/-
0716 3683 4077 4798 5377 6606 7445
7626 8997 9903
6th Prize Rs.50/-
0237 1787 3108 4662 6368 7591 9224
0282 1975 3202 4703 6523 7660 9231
0336 2009 3233 4724 6529 7760 9251
0343 2125 3236 4772 6615 7818 9400
0369 2163 3476 5071 6654 7859 9560
0445 2172 3967 5116 6716 7880 9617
0782 2317 3975 5255 6839 7932 9806
0866 2408 3983 5286 6878 7999 9855
0867 2582 4376 5539 6897 8066 9963
1062 2603 4400 5596 7059 8489 9996
1297 2637 4405 5889 7117 8642
1346 2664 4546 5898 7139 8648
1525 2754 4553 5922 7384 8927
1724 2759 4592 6005 7406 8971
1735 2810 4594 6142 7578 9061

DAY - VISHNU SERIES Dr No:182
1st Prize Rs.50000/- 736694
2nd Prize Rs.7000/- 48400
3rd Prize Rs.3500/-
10416 24556 37980 38676 42803
50237 57140 59011 80143 92975
4th Prize Rs.200/-
1054 1635 1785 4872 6388 6455 6840
8173 8489 9076
5th Prize Rs.100/-
0485 0648 1300 2548 2820 3775 4668
5109 5364 7382
6th Prize Rs.50/-
0042 1238 2109 3678 4996 7204 8827
0108 1240 2222 3688 5210 7316 8901
0231 1314 2437 3699 5214 7409 8953
0339 1315 2509 3720 5653 7619 9342
0418 1418 2544 3812 5852 8041 9689
0419 1458 2565 3863 5930 8068 9719
0430 1484 2569 4266 5979 8071 9858
0583 1524 2594 4352 6026 8320 9926
0625 1696 2617 4447 6178 8408 9976
0724 1752 2826 4452 6198 8461 9998
0938 1866 3058 4501 6216 8520
0989 2050 3071 4662 6270 8625
1103 2058 3355 4748 6333 8732
1105 2081 3422 4793 6846 8771
1152 2106 3524 4910 7162 8789

SWARNALAXMI LION DIAMOND FRIDAY
DrawDate on:14/04/23

SWARNALAXMI SERIES Dr No:182
1st Prize Rs.50000/- 532341
2nd Prize Rs.7000/- 98907
3rd Prize Rs.3500/-
17371 21651 32844 43234 54718
65313 65902 76433 87509 98104
4th Prize Rs.200/-
1333 1398 1496 2299 3377 3551 4059
4135 4698 5287
5th Prize Rs.100/-
0440 2082 2318 3403 4372 5795 7163
7416 7712 8926
6th Prize Rs.50/-
0013 1786 3503 4604 5836 6972 8784
0023 1976 3504 4714 5879 7015 8785
0037 2168 3516 4894 5981 7067 8807
0049 2230 3536 4940 6073 7106 8870
0050 2287 3645 5063 6144 7492 8960
0490 2582 3665 5142 6274 7558 9294
0500 2605 3737 5265 6326 7647 9527
0783 2996 3803 5273 6386 7757 9563
0793 3082 3864 5423 6452 7809 9575
0981 3199 3908 5455 6466 7865 9581
1238 3208 4091 5563 6516 8066
1264 3259 4149 5602 6546 8218
1559 3282 4255 5635 6719 8248
1750 3301 4264 5778 6746 8385
1759 3406 4601 5787 6861 8447

DAY - LION SERIES Dr No:41
1st Prize Rs.50000/- 742825
2nd Prize Rs.7000/- 75944
3rd Prize Rs.3500/-
18758 29166 29984 31634 42433
53370 64390 64882 86633 97779
4th Prize Rs.200/-
1573 1913 2807 3013 3984 4769 6294
6691 6734 9127
5th Prize Rs.100/-
0325 2323 2501 3653 3675 3676 5721
9410 9836 9852
6th Prize Rs.50/-
0008 1618 2790 4183 5134 7049 8320
0038 1657 2817 4344 5388 7089 8361
0299 1685 2859 4360 5416 7191 8673
0582 1705 2989 4418 5537 7253 8926
0971 1853 3135 4522 5632 7354 9198
1003 1867 3181 4638 5726 7394 9214
1096 1897 3222 4685 5819 7591 9372
1177 1959 3254 4702 5892 7665 9620
1181 2052 3524 4790 5963 7679 9785
1321 2096 3583 4872 6102 7821 9833
1365 2244 3709 4934 6181 7870
1418 2367 3931 4983 6182 7946
1441 2677 4078 5039 6210 8121
1469 2762 4113 5071 6331 8246
1547 2765 4157 5124 6402 8275

శుక్రవారం హైదరాబాద్‌లో అంబేద్కర్ మహావిగ్రహావిష్కరణ దృశ్యం



# మనం ఇచ్చే ఘన నివాళి

ఈ వేడుకల్లో తెలంగాణ సిఎం కెసిఆర్, మంత్రులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. బిఆర్ అంబేద్కర్ భారీ విగ్రహం ఏర్పాటు చేసినందుకు సిఎం కెసిఆర్ ముందుగా శుభాకాంక్షలు తెలుపుతున్నానని ప్రకాశ్ అంబేద్కర్ పేర్కొన్నారు. సమాజంలో మార్పు కోసం ఆయన భావజాలం ఎంతో అవసరమని తన ఆదర్శాలను పాటించడమే మనం అందరం ఇచ్చే నిజమైన నివాళి అని తెలిపారు. స్వాతంత్ర్యం రాక ముందు ఆంగ్లేయులు భారతావనిని ఏ విధంగా దోచుకున్నారో గ్రహించి... 1923లోనే రూపాయి సమస్యపై ఒక పరిశోధన పత్రాన్ని రాశారని కొనియాడారు. అంటరాని తనాన్ని పారద్రోలడానికి బిఆర్ అంబేద్కర్ ఎంతగానో కృషి చేశారని అంబేద్కర్ వివరించారు. నవ భారతంలో కొన్ని అతిచిన్న కులాలు ఎన్నో సమస్యలు ఎదుర్కొంటున్నాయని వెల్లడించారు. ఆర్థిక దుర్భలత్వంపై పోరాడేందుకు ఇక్కడి సిఎం కృషి చేస్తున్నారని కొనియాడారు. అలాగే రాజ్యాంగ నిర్మాత ఆశయాలను కూడా కెసిఆర్ ముందుకు తీసుకెళుతున్నారని ఆనందం వ్యక్తం చేశారు.

**హైదరాబాద్ గురించి ఆనాడే చెప్పిన రాజ్యాంగ రూపశిల్పి:** చిన్న రాష్ట్రాల ప్రతిపాదనకు ముందుగా అంబేద్కర్ మద్దతి ఇచ్చారని ఆయన మనువడు గుర్తు చేశారు. ఆంధ్రప్రదేశ్ ఏర్పాటు కోసం పొట్టి శ్రీరాములు ప్రాణత్యాగం చేశారని, ఆయన ప్రాణ త్యాగం చేసేవరకు సమస్య పరిష్కరించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ కోసం కూడా ఎంతో పోరాటం జరిగిందని పేర్కొన్నారు. రూపాయి బలోపేతం... దాని ఆవశ్యకతను ఆనాడే అంబేద్కర్ నొక్కి చెప్పారని తెలియజేశారు. దేశానికి రక్షణ సమస్య వస్తే మరో రాజధాని అవసరమని అందుకు హైదరాబాద్‌నే సరైందని చెప్పారని పేర్కొన్నారు. ఎందుకటే పాక్, చైనా నుంచి భాగ్యనగరం ఎంతో దూరంలో ఉందని భావించి... ఆనాడే ఎంతో దూరదృష్టితో ఆలోచించారని తెలిపారు.

**తెలంగాణ దేశానికి కొత్త దారి చూపింది:** ప్రస్తుతం దేశంలో జాతీయ నాయకులు కరువయ్యారని, వాజ్‌పేయి వంటి జాతీయ నాయకులు కనిపించట్లేదని ఆవేదన చెందారు. అభివృద్ధిలో తెలంగాణ దేశానికి కొత్తదారి చూపించిందన్నారు. జాతి, ధర్మాలకు అతీతంగా రాజకీయాలు ఉండాలని బిఆర్ అంబేద్కర్ మనవడు ప్రకాశ్ అంబేద్కర్ కోరారు. దళితబంధును ప్రారంభించినందుకు సిఎం కెసిఆర్‌కు ధన్యవాదాలు, ఆర్థిక దుర్భలత్వంపై ఎలా పోరాడాలో దేశానికి ఒక మార్గం చూపారని తెలిపారు. పేదరిక నిర్మూలన కోసం ఉద్దేశించిన ఈ కార్యక్రమం కొత్త దిశ చూపిందన్నారు. అంబేద్కర్ జయంతి రోజు ఆయన ఆర్థిక అశయాలను ముందుకు తీసుకెళ్తున్నందుకు కెసిఆర్‌కు మరోసారి కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు ప్రకటించారు.

# విద్యుదాఘాతానికి నలుగురు మృతి
## పలువురికి తీవ్రగాయాలు

**పెద్దతిప్ప సముద్రం, ఏప్రిల్ 14 ప్రభాతవార్త :** బంధుమిత్రుతో సుఖ సంతోషాలతో ఓ శుభకార్యం జరుగుతున్న తరుణంలో శుభకార్యానికి వచ్చిన వారు ఒక్కసారిగా దు:ఖసాగరంలో మునిగిపోయారు. విద్యుత్ ఘాతకానికి నలుగురు చనిపోగా పలువురు తీవ్ర గాయాలు కావడంతో ప్రథమ చికిత్స కోసం ఆసుపత్రులలకు తరలించారు. ఈ విషాద సంఘటన అన్నమయ్య జిల్లా తంబళ్లపల్లి నియోజకవర్గంలోని పెద్ద తిప్ప సముద్రం మండలంలోని సంపతి కోట గ్రామ పంచాయతీకి చెందిన కానుకమాకులపల్లి గ్రామంలో చోటు చేసుకుంది. పోలీసులు కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. శుక్రవారం పీటియం మండలంలోని కానుక మాకులపల్లె గ్రామంలో గృహప్రవేశ కార్యక్రమానికి విచ్చేసిన బంధువులు కార్యక్రమం అనంతరం అక్కడికి చేరిన బంధువులంతా సంతోషంతో కలసి భోజనం తినడానికి సిద్ధంగా ఉన్న సమయంలో ఒక్కసారిగా గాలి జోరుగా విచడంతో ఇంటి ముందు ఏర్పాటు చేసిన షేమియా షెడ్ పక్కనే ఉన్న విద్యుత్ తీగలపై పడడంతో ఆ ప్రాంతమంతా విద్యుత్ ప్రవహించడంతో ప్రమాదం ప్రవహించి పలువురు మృతి చెందగా మరికొంత మందికి తీవ్ర గాయాలయ్యాయి.

మృతి చెందిన వారిలలో బి. కొత్తకోట మండలంలోని కొత్తపల్లి గ్రామానికి చెం దిన లక్ష్మమ్మ (70), విజయ ప్రశాంత్ (25) ఇద్దరూ అక్కడిక్కడే మృతి చెందారు. వడిగల వారి పల్లెకు చెందిన లక్ష్మణ (53), బి. కొత్తకోటలో ప్రియా మ్యూజికల్స్ షాప్ యజమానిని బి. కొత్తకోట ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గ మద్యలో మృతి చెందాడు, శాంతి కుమారి (38) పరిస్థితి విషమంగా ఉండడంతో కర్నాటక బట్లపల్లి ఆసుపత్రికి తరలించి చికిత్స పోందుతూ మృతి చెందింది. ఈ సంఘటనా స్థలానికి డిఎస్పీ కేశప్ప చేరుకొని ప్రమాదానికి గల కారణాలపై ఆరా తీసి స్థలాన్ని పరిశీలించారు. జరిగిన సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్.ఐ. మధు రామ చంద్రుడు తెలిపారు.

## వార్తాఫలం

**మేషం:** సాహస యాత్రలు చేస్తారు. కుటుంబంలో ఐకమత్యం ఏర్పడుతుంది.

**వృషభం:** కుటుంబంలో మనస్పర్థలకు ఆస్కారం. ఆరోగ్య సమస్యలుంటాయి.

**మిథునం:** ధార్మిక కార్యక్రమాల్లో పాల్గొంటారు. సామాన్య ధన లాభం.

**కర్కాటకం:** ఉద్యోగులకు స్థాన చలనం. కుటుంబంలో కలతలకు అవకాశం.

**సింహం:** మిత్రులను కలుసుకుంటారు. శుభ కార్యాల్లో పాల్గొంటారు.

**కన్య:** సామాన్య ధన లాభం. అకారణ మంగా మానసికంగా ఆందోళన చెందుతారు.

**తుల:** ఆర్థికంగా బాగుంటుంది. ఉత్సా హంగా గడుస్తుంది.

**వృశ్చికం:** వృత్తి ఉద్యోగాల్లో వున్నవారికి బాగుంటుంది. ప్రయాణ సూచనలున్నాయి.

**ధనుస్సు:** బంధు, మిత్రులతో స్వల్ప మనస్పర్థలకు అవకాశాలున్నాయి.

**మకరం:** ధార్మిక కార్యక్రమాలు నిర్వహిస్తారు. క్రయ-విక్రయాలు సామాన్యం.

**కుంభం:** రుణాలు లభిస్తాయి. క్రయ-విక్రయాలు సామాన్యం.

**మీనం:** ఖర్చులు అధికం. అనుకున్నది సాధించలేకపోవచ్చు. చర్చలు వాయిదా.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

# అంబేద్కర్ అత్యుత్తమ ప్రజాస్వామ్య వ్యవస్థ రూపశిల్పి

## గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్



శుక్రవారం అంబేద్కర్‌కు నివాళులర్పిస్తున్న గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్

**విజయవాడ,ఏప్రిల్14,ప్రభాతవార్తప్రతినిధి:** భారత రాజ్యాంగరచనను చేయడంతో పాటుగా, అత్యుమ ప్రజాస్వామ్యవ్యవస్థకు రూపశిల్పిగా బాబా సాహెబ్ అంబేద్కర్ ఆధునిక ప్రపంచ చరిత్ర లో చిరస్థాయిగా నిలిచివుంటారని ఏపీ గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ శ్లాఘించారు. అంబేద్కర్ దళిత, బహుజన వర్గాల ఆత్మగౌరవాన్ని నిలపడమే కాకుండా, వారిని సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా బలపడటానికి చక్కటి ప్రణాళికతో రాజ్యాంగాన్ని రూపొందించారన్నారు. విజయవాడలో శుక్రవారం రాజభవన్‌లోని దర్బార్ హాలులో అంబేద్కర్ 132వజయంతి వేడుకలు ఘనంగా జరిగాయి, వేడుకల్లో పాల్గొన్న గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్, ఆయన సతీమణి సమీరా నజీర్‌లు కలిసి అంబేద్కర్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జస్టిస్ అబ్దుల్ నజీర్ మాట్లాడుతూ సామాజిక వ్యవస్థలో ఉన్న అసమానతలకు వ్యతిరేకంగా తన వాణిని విన్పించడమే కాకుండా, బలమైన ఉద్యమ నిర్మాణాన్ని అంబేద్కర్ చేసారన్నారు. ఆయన మంచి విద్యావేత్తగా, రాజకీయవేత్తగా, న్యాయవాదిగా, సామాజిక సంస్కర్తగా ఆయన అనితర సాధ్యమైన ప్రతిభను కనబరిచారన్నారు.

భావ ప్రకటనా స్వేచ్ఛను ఆయన రాజ్యాంగపరంగాఅన్నిసామాజికవర్గాలకు కల్పించారన్నారు. పౌరులందరికి సమాన చట్ట రక్షణను కల్పిం చారన్నారు. అణగారిన సామాజిక వర్గాలు ఎదుర్కొంటున్నఅన్యాయం. వివక్ష, అసమానతలలకు వ్యతిరేకంగా అంబేద్కర్ తన గళం విన్పించారన్నారు. ఆయన రాజ్యాంగపరంగా ప్రజలందరికి వ్యవస్థలో సమానహక్కులు కల్పించారన్నారు. ప్రశ్నించే అవకాశాన్ని కల్పించారన్నారు. అంబేద్కర్ స్ఫూర్తితో అసమానతలకు తావులేని మంచి వ్యవస్థను నిర్మించే దిశలో ప్రజలంతా భాగస్వాములు కావాలన్నారు. పవిత్రమైన రాజ్యాంగాన్ని గౌరవిం చాలన్నారు.

# కులరహిత సమాజమే అంబేద్కర్ ఆశయం

## మంత్రులు మేరుగు నాగార్జున, ఆదిమూలపు సురేష్



అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న మంత్రులు నాగార్జున,సురేష్ తదితరులు

**విజయవాడ, ఏప్రిల్14, ప్రభాతవార్త ప్రతినిధి:** కుల రహిత సమాజం కోసమే బాబా సాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగాన్ని రచించారని ఏపీ సీఎం సాంఘిక సంక్షేమశాఖమంత్రి మెరుగ నాగార్జున, పట్టణాభివృద్ధి శాఖా మంత్రి ఆదిమూలపు సురేష్ అన్నారు. భారత దేశాన్ని విశ్వవ్యాప్తంగా అత్యంత శక్తివంతంగా ఎదిగేందుకు రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చర్యలు తీసుకు న్నారన్నారు. రాజ్యాంగ రచనల్లో ఆయన ఆయా ప్రాధాన్యతారంగాల అభివృద్ధికి సూచించిన మార్గదర్శకాలు దేశం అభివృద్ధి చెందటానికి దోహదం చేసాయన్నారు. అందరికి సమాన అవకాశాలు, హక్కులు కల్పించేందుకు బాబా సాహెబ్‌ను స్ఫూర్తి దాయకంగా సంక్షేమాన్ని సీఎం జగన్ అమలు చేస్తున్నారు.. ఆయన ఆశించిన పేదరిక నిర్మూలన అంతిమ లక్ష్యంగా సీఎం జగన్ నాయకత్వంలో ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. దేశంలోని ఎక్కడాలేని రీతిలో సంక్షేమ పథకాలు ఏపీ సీఎం జగన్ ఆధ్వర్యంలో జరుగుతున్నాయన్నారు. భారతరత్న బిఆర్ అంబేద్కర్ 132వ జయంతి సందర్భంగా శ్రీతుమ్మలపల్లి క్షేత్రయ్య కళాక్షేత్రం సమీపంలోని బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి మంత్రులు నాగార్జున, ఆదిమూలపు సురేష్, వైకాం గ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు, ఎంఎల్‌సీ డాక్టర్ మొండితోక అరుణ్‌కుమార్, ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు మల్లాది విష్ణువర్ధన్, ఎంపీ నందిగం సురేష్, ప్రభుత్వ సలహాదారులు జుపూడి ప్రభాకరరావు, మాదిగ సంక్షేమ సంస్థ అధ్యక్షుడు కొమ్మూరి కనకారావు, కవి రచయిత కత్తి పద్మారావు, విజయవాడ నగర మేయర్ తది తరులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కళాక్షేత్రంలో జరిగిన అంబేద్కర్ జయంతి సభలో మంత్రులు నాగార్జున, సురేష్ మాట్లాడుతూ ప్రపంచ దేశాలకు ఆదర్శంగా అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగం నిలిచిందన్నారు. ఆ రాజ్యాంగం ఇచ్చిన శక్తితో సీఎం జగన్ ఆధ్వర్యంలోని తమ ప్రభుత్వం పేదలకు అండగా నిలుస్తుందన్నారు. విద్యా, వైద్యం, ఆర్థిక చేయూతను అందిస్తోందన్నారు. మహిళా సాధికారతకు పెద్ద పీట వేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కత్తి పద్మారావు రచనలకు ప్రోత్సహంగా రూ.లక్షను మంత్రులు నాగార్జున, ఆదిమూలపు సురేష్ అందించారు. పలు కార్పొరేషన్ల చైర్మన్లు వద్దాది మధుసూధనరావు, పి.గౌతమ్‌రెడ్డి, తోలేటి శ్రీకాంత్, కూరపాటి గీతాంజలిదేవి, బండి శివశక్తి పుణ్యశీల, అడపా శేషగిరి, టి.జమల పూర్ణమ్మ, సంపత్ విజాత, విజయవాడ నగర డిప్యూటీ మేయర్లు బెల్లం దుర్గ, అవుతూ శైలజారెడ్డి, సాంఘిక సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శి జయలక్ష్మి, డైరెక్టర్ హర్షవర్ధన్, ఎన్టీఆర జిల్లా కలెక్టరు ఢిల్లీరావు తదితరులు పాల్గొన్నారు.

# దేశ గమనాన్నే మార్చిన గొప్ప వ్యక్తి అంబేద్కర్

## సంస్థకు మంచిపేరు తెచ్చేలా అంబేద్కర్ బాటలో పయనిద్దాం: టిటిడి ఇఒ ధర్మారెడ్డి

**తిరుమల,ఏప్రిల్ 14ప్రభాతవార్తప్రతినిధి:** విదేశాలకు వెళ్ళి సంపాదించిన జ్ఞానంతో దేశ గమనాన్నే మార్చిన గొప్ప వ్యక్తి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అని టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి చెప్పారు. అంబేద్కర్ గొప్ప సంఘ సంస్కర్త, రాజకీయనాయకుడు, పోరాట యోధుడని కొనియాడారు. టిటిడి ఉద్యోగులు అంబేద్కర్ చూపిన మార్గంలో మరింత కష్టపడి పనిచేసి సంస్థకు మంచిపేరు తేవాలని ఇఒ పిలుపునిచ్చారు. డాక్టర్ అంబేద్కర్ 132వ జయంతిని మహతి కళాక్షేత్రంలో టిటిడి ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఇఒ ధర్మారెడ్డి మాట్లాడుతూ ప్రతికూలపరిస్థితులకు భయపడి వెనకడుగు వేయకుండా వాటిని తనకు అనుకూలంగా మార్చుకుని అనుకున్నది సాధించిన డాక్టర్ అంబేద్కర్ పట్టుదల అందరికీ ఆచరణీయమని ఆయన కొనియాడారు. ఆర్థిక సమస్యలు, అడుగడుగునా అంటరానితనం, కుల వివక్ష ఎదుర్కొన్న అంబేద్కర్ వీటికి భయపడి లక్ష్యసాధన నుండి పారిపోలేదని చెప్పారు. అంబేద్కర్ పట్టుదల ప్రతి ఒక్కరూ ఆచరణీయమన్నారు. టిటిడి జెఇఒ వీరబ్రహ్మం మాట్లాడుతూ దేశంలో నేడు అన్ని వ్యవస్థలు క్రమపద్ధతిలో నడుస్తున్నాయంటే డాక్టర్ బిఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగమే కారణమన్నారు. ఆయన జీవితం అందరికీ ఆదర్శమన్నారు. గత నాలుగేళ్ళుగా టిటిడిలో గతంలో ఎన్నడూలేని విధంగా చైర్మన్, ఇఒ ఉద్యోగుల సమస్యలను మానవతాహృదయంతో పరిష్కరిస్తున్నారని అన్నారు. భారత్ ఆధార్ ప్రాజెక్టు మాజీ అసిస్టెంట్ డైరెక్టర్ జనరల్



పిఎస్ఎన్ మూర్తి మాట్లాడుతూ భారత ప్రజలను ఛాందసవాదులుగా ,మూర్ఖులుగా ,బానసిలుగా బతకవద్దని అంబేద్కర్ సూచించారని తెలిపారు. చదువు ద్వారానే జ్ఞానం లభిస్తుందని, తద్వారా హక్కులు సాధించుకోవచ్చని ఆయన బలంగా నమ్మారన్నారు. ఈ కారణంగానే పలు అంశాల్లో ఆయన పిహెచ్‌డిలు చేశారని చెప్పారు. వీరు మూడేళ్ళ వ్యవధిలో అర్థశాస్త్రం, న్యాయశాస్త్రంలో పిహెచ్‌డిలు పొందడం గొప్ప విషయమాన్నారు. కొలంబియా వర్సిటీలో ఉన్న సమయంలో ప్రాచీన భారత వాణిజ్యం లండన్ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్‌లో ఉన్న సమయంలో ది ప్రాబ్లం ఆఫ్ రూపీ ఇట్ ఆరిజన్ సొల్యూషన్ అనే గ్రంధాలు రచించారని తెలిపారు. ఇంకా ఈ సమావేశంలో ఎస్వీయూనివర్సిటీ విశ్రాంత ఉపకులపతి ,పద్మశ్రీ ఆచార్య కొలకలూరి ఇనాక్, టిటిడి సివిఎస్ఒ నరసింహకిశోర్, యోగి వేమన యూనివర్సిటీ అధ్యాపకురాలు ఆచార్య వినోదిని, విజయవాడకుచెందిన సుప్రసిద్ధ విమర్శకులు జి, లక్ష్మీనరసయ్య మాట్లాడుతూ సాంఘిక ప్రజాస్వామ్యంతోనే రాజకీయ ప్రజాస్వామ్యం సాధ్యమవుతుందన్నారు. ఈ సందర్భంగా గుంటూరుకు చెందిన ప్రజాకవి డాక్టర్ జైబీమ్ బాలకృష్, ఉదయ్ బృందం అంబేద్కర్ పై ఆలపించిన గీతం సభను ఉర్రూతలూగించింది. టిటిడిలో విధులు నిర్వహిస్తున్న 45మంది ఉద్యో గులకు కమ్యూనల్ అవార్డులు అందజేశారు. వీరికి ఐదుగ్రాముల వెండి డాలర్, అంబేద్కర్ చిత్రపటం అందజేశారు. డిప్యూటీ ఇఒలు వెంకటయ్య, దేవేంద్రబాబు, సుబ్రమణ్యం, ఎఇఒలు ఎస్. మణి, నిర్మల, సత్రేనాయక్, ముని రత్నం తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో టిటిడి డిఇఒ భాస్కర్‌రెడ్డి, పిఆర్ఒ డాక్టర్ తలారి రవి, డిప్యూటీ ఇఒలు గోవిందరాజన్, ఆనం దరాజు, స్నేహలత, నాగరత్న, జగదీశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# భావితరాలకు మార్గదర్శకమైన రాజ్యాంగాన్ని రచించిన మహనీయుడు అంబేద్కర్

## ఆర్టీసీ హౌస్‌లో ఘనంగా అంబేద్కర్ 132వ జయంతి

### ఆర్టీసీ మేనేజింగ్ డైరెక్టర్ ద్వారకా తిరుమలరావు

**సచివాలయం. ఏప్రిల్ 14,ప్రభాతవార్త:** భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డా.బి.ఆర్.అంబేద్కర్ 132వ జయంతి వేడుకలను పురస్కరించుకొని ఆర్టీసీ హౌస్‌లో అంబేద్కర్ చిత్రపటానికి ఆర్టీసీ మేనేజింగ్ డైరెక్టర్ ద్వారకా తిరుమలరావు మరియు సిబ్బంది పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆర్టీసీ ఎండి తిరుమలరావు మాట్లాడుతూ భావి తరాలకు మార్గదర్శకమైన రాజ్యాంగాన్ని రచించిన మహనీయుడు డా.బి.ఆర్.అంబేద్కర్ అని కొనియాడారు. ముఖ్యంగా ప్రతి ఒక రికి ఓటు అనే గొప్ప ఆయుధాన్ని అందించారని, స్వేచ్ఛ, సమానత్వం కోసం పరితపించిన మహోన్నతుడు అంబేద్కర్ అని కీర్తించారు. ప్రపంచ దేశాల్లో మన రాజ్యాంగానికి చాలా ప్రాముఖ్యత ఉన్నదన్నారు. దేశానికి దిశానిర్దేశం చేసిన ఘనత అంబేద్కర్‌దే అన్నారు. విద్య యొక్క గొప్పతనం తెలుసుకుని అక్షరాన్ని ఆయుధంగా మార్చుకుని, రెండు సంవత్సరాల పాటు ఎంతో శ్రమించి రాజ్యాంగాన్ని రచించడం, అది ప్రపంచ దేశాలకు సైతం స్ఫూర్తిగా నిలవడం, అటువంటి మహానుభావుడైన అంబేద్కర్ మన దేశంలో జన్మించడం నిజంగా మనందరికీ గర్వకారణమని కొనియాడారు. ప్రతి ఒక్కరూ సామాజి కంగా, ఆర్థికంగా, రాజకీయంగా బలోపేతమవ్వాలని, అందరికీ ప్రాథమిక హకు క్కులు కల్పించాలని, వివక్ష లేకుండా సమన్యాయం జరగాలనే ముఖ్య ఉద్దేశంతో అంబేద్కర్ రాజ్యాంగాన్ని రచించారన్నారు. భవిష్యత్ తరాల కోసం తన జీవితాన్ని తా ్యగం చేసిన మహనీయుడు అంబేద్కర్ అన్నారు. అంబేద్కర్ గొప్పతనానికి నిదర్శనంగా రాష్ట్ర ప్రభుత్వం కోనసీమ జిల్లాకు ఆయన పేరు పెట్టడం జరిగిందన్నారు. డా.బి.ఆర్.అంబేద్కర్ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని ముందుకెళ్ళడం, ఆ విధంగా నడుచుకోవడమే మహనీ యులకు మనం ఇచ్చే నిజమైన నివాళని ఆర్టీసీ మేనేజింగ్ డైరెక్టర్ ద్వారకా తిరుమలరావు అన్నారు. ఈ కార్య క్రమంలో ఆర్టీసీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (ఏ) ఏ.కోటేశ్వరరావు, హెడ్డాఫీస్. పి.ఒ (హెచ్.ఆర్.డి) శ్రీమతి మాణిక్యం, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (ఇ) పి.కృష్ణమోహన్, ఎ.డి.(విజిలెన్స్ అండ్ సెక్యూరిటీ) శ్రీమతి శోభామంజరి, సిటిఎం నాగేం ద్ర ప్రసాదు, సి.ఇ.ఐటి వి.సుధాకర్, వివిధ అసోసియేషన్ ప్రతినిధులు, అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.



# మార్కెటింగ్ కొనుగోళ్లకు ప్రాధాన్యత!

## అన్నమయ్యకాలిబాట మార్గం అభివృద్ధికి అడుగులు

### నేడు టిటిడి బోర్డు సమావేశం

**తిరుమల,ఏప్రిల్ 14ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండలి సమావేశం శనివారం ఉదయం తిరుమలలోని అన్నమయ్యభవనంలో జరగనుంది. ఈ సమావేశంలో కీలకంగా పలు అంశాలతో బాటు మార్కెటింగ్ కొనుగోళ్ళు, అన్నమయ్యకాలిబాట మార్గం అభివృద్ధికి అడుగులు, ఉద్యోగుల నగదు రహిత వైద్యసాయం పెంపు, ఉద్యోగుల ఇళ్ళస్థలాలు సమస్యపై చర్చించి నిర్ణయాలు తీసుకునే దిశగా చూడనున్నారు. పద్మావతి చిన్నపిల్లల సూపర్‌స్పెషాలిటీ ఆస్పత్రి నిర్మాణం పనులు, మరిన్ని అభివృద్ధి పనులు చేపట్టేందుకు, అలాగే నవీముంబైలోని ఉల్వేలో వెంకన్న ఆలయ నిర్మాణానికి భూమిపూజ, వకుళమాత ఆలయం వరకు రోడ్డునిర్మాణం తదితర అంశాలు చర్చకు రానున్నాయి.

# తెలుగురాష్ట్రాల్లోని 59 ఆలయాల్లో ప్రతి పౌర్ణమికి సత్యనారాయణస్వామి వ్రతం

## ఆదర్శగురుకుల విద్యపునఃప్రారంభం

### ఉత్తరభారతదేశంలోనూ వేదవిశ్వవిద్యాలయం సేవలు

**తిరుమల,ఏప్రిల్ 14ప్రభాతవార్తప్రతినిధి:** సనాతన హిందూ ధర్మప్రచారంలో భాగంగా నేటి యువతకు, ప్రజలకు భగవంతుని ఖ్యాతి మరింత ఇనుమడింపజేసేలా, తెలుగురాష్ట్రాల్లోని 59 ముఖ్యమైన ఆలయాల్లో ప్రతినెలా



పౌర్ణమిరోజు సత్యనారాయణస్వామివ్రతం చేయాలని నిర్ణయించారు. వేదవిశ్వవిద్యాలయం ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్, హిందూ ధర్మప్రచారపరిషత్ ఎగ్జిక్యూటివ్ కమిటీ సమావేశం శుక్రవారం సాయంత్రం పద్మావతి విశ్రాంతి భవనంలో టిటిడి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి అధ్యక్షతన జరిగాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో యుజిసి గుర్తింపు ఉన్న ఏకైక వేదవిశ్వవిద్యాలయం శ్రీవేంకటేశ్వర వేదవిశ్వవిద్యాలయమన్నారు. ఈ వేదవిశ్వవిద్యాలయం సేవలు ఉత్తరభారత దేశంలోనూ విస్తరించాలని నిర్ణయించినట్లు ఛైర్మన్ సుబ్బారెడ్డి తెలిపారు. ఈనెల 28న వేదవిశ్వవిద్యాలయం స్నాతకోత్సవం నిర్వహించనున్నారు. రుషికేశ్‌లో వేదవిద్యాలయం సేవలుప్రారంభించాలని నిర్ణయం తీసుకున్నామన్నారు. ఇప్పటికే ఉన్న వేదపాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెంచడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని నిర్ణయించామన్నారు. వేదవర్సిటీలో పురాణప్రవచనం, యోగ, ధ్యానం అంశాల్లో ప్రత్యేకంగా సర్టిఫికెట్ కోర్సులుప్రారంభించాలని నిర్ణయించామని సుబ్బారెడ్డి వివరించారు. కరోనా కారణంగా వర్సిటీలో నిలచిపోయిన ఆదర్శ గురుకుల విద్యను పున:ప్రారంభించనున్నామన్నారు. టిటిడి ఉద్యోగులలాగా వేదిక్‌వర్సిటీ శాశ్వత ఉద్యోగులకు హెల్త్ స్కీమ్ అమలుచేయనున్నట్లు చెప్పారు. ఈ విద్యాసంవత్సరంలో 40మంది విద్యార్థులకు పిహెచ్‌డి ప్రవేశాలు కల్పించడానికి అనుమతించామన్నారు. ఈ సమావేశంలో టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి, జెఇఒ సదాభార్గవి, టిటిడి బోర్డు సభ్యులు రాములు, మల్లేశ్వరి, వేదవర్సిటీ ఉపకులపతి ఆచార్య రాణిసదాశివమూర్తి, టిటిడి సివిఎస్ఓ నరసింహకిశోర్, ధార్మికప్రాజెక్టుల ప్రోగ్రామింగ్ అధికారి రాజగోపాల్, డిఇఒ భాస్కర్‌రెడ్డి, పిఆర్ఒ డాక్టర్ తలారి రవి ,డిపిపి కార్యదర్శి శ్రీనివాసులు పాల్గొన్నారు.

# జగన్‌పై దాడి నా సొంత ఆలోచనే: నిందితుడు శ్రీనివాసరావు

## కోడికత్తి కేసులో సంచలన విషయాలు వెల్లడించిన ఎన్ఐఎ, జరిగిన దానికి సిఎం జగన్, నా తల్లిదండ్రులకు క్షమాపణ చెబుతున్నా



సీఎం జగన్‌పై విశాఖలో దాడిచేసిన నిందితుడు శ్రీను, పక్కన దాడి ఘటనలో గాయపడిన సీఎం జగన్(ఫైల్)

**విజయవాడ,ఏప్రిల్14, ప్రభాతవార్తప్రతినిధి:** సీఎం జగన్ విపక్షనేతగా ఉన్న సందర్భంలో ఆయ నపై కోడికత్తితో హత్యాయత్నం కేసులో సంచలన విషయాలు ఎన్ఐఏ వెల్లడించింది. ఈ కేసులో తప్పుగా ఆలోచించి, జగన్‌పై కోడికత్తితో దాడి చేసానని, ఇందుకు ఆయనకు, తన తల్లి దండ్రులకు క్షమాపణ చేబుతున్నానని నిందితుడు జనిపల్లి శ్రీనివాసరావు ఇచ్చిన వాంగ్మూలాన్ని ఎన్ఐఏ కోర్టుకు దాఖలు చేసిన కౌంటర్ ఫైల్‌కు జతపర్చింది. జగన్‌పై కోడికత్తితో హత్యాయత్నం కేసులో కుట్ర కోణం లేదని నిన్నవిచారణ సంస్థ ఎన్ఐఏ స్పష్టం చేసింది. ఈ కేసులో కుట్రను వెలికి తీసేలా దర్యాప్తు చేయాలంటూ ముఖ్య మంత్రి జగన్ విజయవాడ ఎన్ఐఏ కోర్టులో పిటిషన్లు దాఖలు చేసారు. వీటిపై ఎన్ఐఏ కౌంటర్ వేస్తూ సీఎం జగన్ దాఖలు చేసిన పిటిషన్‌ను కొట్టివేయాలని కోర్టును కోరింది. విచారణ సమయంలో నిందితుడు శ్రీని వాసరావు చెప్పిన వివరాలను కూడా కోర్టుకు అందజేసింది. విచారణలో శ్రీనివాసరావు జగన్ అంటే తనకు చాలా ఇష్టమని స్పష్టం చేసాడు. జగన్ అధికారంలోకి రావాలని కోరుకున్నా నన్నాడు. మీడియా ద్వారా జగన్‌కు సానుభూతి వచ్చేందుకే కోడికత్తితో దాడి చేసానని పేర్కొన్నాడు. జగన్‌ను పొడిచిన కోడికత్తిని రెండు సార్లు స్టెరిలైజ్ చేసానని తెలిపాడు. ఎయిర్‌పోర్టులో జగన్‌కు టీ ఇచ్చేం దుకు వెళ్ళానన్నాడు. మీరు 160 సీట్లుతో గెలుస్తారని ఆయనకు చెప్పానన్నాడు. దానికి ఆయన చిరునవ్వు నవ్వారన్నారు. జగన్‌ను పొడిచిన వెంటనే వైకాంగ్రెస్‌పార్టీ వాళ్ళు నన్ను బాగా కొట్టారన్నారు. పోలీసులు వారి బారి నుంచి నన్నుకాపాడి ఒక గదిలో బంధించారన్నాడు. ఆ తరువాత నన్ను పోలీసులు స్టేషన్‌కు తీసుకుని వెళ్ళారన్నాడు. విచారణ సందర్భంలో ఏపీ పోలీసులు నన్ను బాగా కొట్టారన్నాడు. నా సొంత ఆలోచన మేరకే జగన్‌పై దాడి చేసానని తాను తెలిపినట్లు నిందితుడు శ్రీనివాసరావు తన వాంగ్మూలంలో పేర్కొన్నాడు, ఒక పార్టీకి అనుకూలరీతిలోను, వ్యతిరేక రీతిలో చెప్పాలని పోలీసులు నాపై ఒత్తిడి తీసుకురాలేదన్నాడు. అందు వలనే జడ్జి వద్ద పోలీసులపై తాను ఒక్క ఆరోపణ కుడా చేయలేదని స్పష్టం చేసాడు, జగన్ అధికారంలోకి వస్తే ప్రజలు సమస్యలు తీరుతాయని భావించినట్లు తెలిపాడు, జగన్‌కు, నా తల్లిదండ్రులకు క్షమాణలు చెపుతున్నాడన్నాడు. ఇదే అంశంపై జైలులో ఉండగా 24 పుస్తకం రాసానన్నారు. అయితే పోలీసులు పుస్తకాన్ని జైలుల్లోనే లాగేసుకున్నారన్నాడు. శ్రీనివాసరావు వాంగ్మూలాన్ని రాత పూర్వకంగాను, రికార్డు చేసి న ఆధారాన్ని ఎన్ఐఏ కోర్టుకు అప్పగించింది.

# అంతరిక్ష కేంద్రంలో అంబేద్కర్‌కి నివాళి

**శ్రీహరికోట (తడ), ఏప్రిల్ 14 ప్రభాతవార్త:** బాబాసాహెబ్ అంబేద్కర్ 132వ జయంతి సందర్భంగా శ్రీహరికోటలోని సతీష్‌ధవన్ అంతరిక్ష కేంద్రంలో పలుచోట్ల కార్యక్రమాలు నిర్వహించారు. శుక్రవారం స్థానిక బ్రహ్మప్రకాష్ హాలులో జరిగిన కార్యక్రమంలో పలువురు షార్ అధికారులు, శాస్త్రవేత్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అంబేద్కర్ జాతికి చేసిన సేవలను కొనియాడారు. అధికారికంగా శ్రీహరికోటలో జరిగిన కార్య



అంబేద్కర్ విగ్రహానికి నివాళి అర్పిస్తున్న గోపీకృష్ణ

క్రమంలో ఎస్ఎంసి మెంబర్లు, అసోసియేట్ డైరెక్టర్ ఆర్.వెంకట్రామన్, కంట్రోలర్ ఎం.శ్రీనివాసులురెడ్డి, డిప్యూటీ డైరెక్టర్లు ఆర్.సెంథిల్ కుమార్, జి.రమేష్‌బాబు, సయ్యద్ హమీద్, ఎస్.ముత్తుచెలియన్, ఎస్. సునీల్, సిజిఎం ఎస్.శంకరన్, హెడ్ పిజిఏ గోపీకృష్ణ తదితరులు పాల్గొన్నారు. షార్‌లోనిపలుచోట్ల అంబేద్కర్‌జయంతిని ఘనంగా నిర్వహించారు. పలువురు ఉద్యోగసంఘాల నాయకులు కూడా ఈ కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

# ఊరి బాగుకోసమే సచివాలయ వ్యవస్థ

## సంక్షేమంలో తండ్రిని మించిన తనయుడు జగన్

### రాష్ట్ర విద్యాశాఖమంత్రి బొత్స సత్యనారాయణ

### పల్లెగంద్రేడు సచివాలయ భవనం ప్రారంభం

**విజయనగరం (గుర్ల), ఏప్రిల్14 ప్రభాతవార్త :** ఊరి బాగు కోసం, ప్రజలందరికీ మేలు చేయడం కోసం ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహనరెడ్డి సచివాలయ వ్యవస్థను ప్రవేశపెట్టారని, రాష్ట్ర విద్యాశాఖామంత్రి బొత్స సత్యనారాయణ అన్నారు. సంక్షేమంలో ముఖ్యమంత్రి జగన్ మోహనరెడ్డి తండ్రిని మించిన తనయుడని కొనియాడారు. గుర్ల మండలం పల్లె గంద్రేడు గ్రామం వద్ద సుమారు రూ.40 లక్షలతో నిర్మించిన సచివాలయ భవనాన్ని ఆయన శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మంత్రి బొత్స మాట్లాడుతూ గతంలో గ్రామాల్లో ప్రజలకు సేవలు అందించేందుకు ఒకరో ఇద్దరో ప్రభుత్వ సిబ్బంది ఉండేవారని, కాని ఇప్పుడు సచివాలయ వ్యవస్థ ద్వారా అత్యున్నత విద్యార్హతలతో కూడిన పదిమంది సచివాలయ కార్యదర్శులు అందుబాటులోకి వచ్చారన్నారు. అభివృద్ధి, ఆరోగ్యం, సంక్షేమాన్ని ప్రజలకు అందించడం, ప్రభుత్వ సేవలను ప్రజలముంగిటకే చేర్చడం వీరి విధులని పేర్కొన్నారు. ఇచ్చిన ప్రతీ ఒక్క హామీని అమలు చేయడం, సంక్షేమ కార్యక్రమాల ద్వారా, ముఖ్యమంత్రి జగన్ మోహనరెడ్డి కొత్త చరిత్ర సృష్టించారని, ఆయన తండ్రి వైఎస్ రాజశేఖరరెడ్డిని మించిన తనయుడని అనిపించుకున్నారని పేర్కొన్నారు. తండ్రి కంటే కొడుకు పాలన ప్రజలకు రెట్టింపు ధైర్యాన్ని ఇచ్చిందని కొనియాడారు. అవినీతి, లంచగొండితనం లేని ఆదర్శ పాలనను అందిస్తూ, అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలను ప్రజలకు చేరుస్తున్నారన్నారు. పేదల ఆకలితో రాజకీయాలు చేయబోమని, అర్హతే ప్రామాణికంగా పార్టీలకు అతీతంగా పథకాలను అందిస్తున్నామన్నారు. గ్రామంలో సంక్షేమ పథకాల అమలు తీరును తెలుసుకున్నారు. గ్రామానికి త్రీఫేస్ విద్యుత్ సరఫరా చేస్తామని, రాజులపేట వరకు రోడ్డు, ఎస్‌సి కాలనీలో సిసి రోడ్లను నిర్మిస్తామని మంత్రి హామీ ఇచ్చారు. జిల్లా పరిషత్ ఛైర్మన్ మజ్జి శ్రీనివాసరావు మాట్లాడుతూ అర్హత ఉన్న ప్రతీ ఒక్కరికీ నేరుగా సంక్షేమ పథకాలను అందిస్తున్నామని చెప్పారు. ఒక్క పల్లె గంద్రేడు గ్రామంలోనే గత నాలుగేళ్లలో వివిధ సంక్షేమ పథకాల ద్వారా ప్రజలకు సుమారు రూ.8.5 కోట్లను అందజేశామని చెప్పారు. గ్రామానికి సాగునీరు అందించామని, జలజీవన్ మిషన్ ద్వారా ఇంటింటికీ త్రాగునీటిని సరఫరా చేస్తున్నామని చెప్పారు. అర్హులైన ప్రతీ ఒక్కరికీ సంక్షేమ పథకాలను అందిస్తున్నామన్నారు. గతానికీ, ఇప్పటి ప్రభుత్వానికి తేడా చూడాలని కోరారు. ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్ మోహనరెడ్డి రాష్ట్రానికి ఆశాదీపమని, ఆయనకు ప్రజలంతా అండగా నిలవాలని విజ్ఞప్తి చేశారు. ఎంపీ బెల్లాన చంద్రశేఖర్ మాట్లాడుతూ అన్ని సంక్షేమ పథకాల్లో మహిళలకు పెద్దపీట వేయడం జరుగుతోందన్నారు.



శుక్రవారం గంద్రేడు గ్రామం వద్ద సచివాలయ భవనాన్ని ప్రారంభిస్తున్న మంత్రి బొత్స సత్యనారాయణ తదితరులు

అర్హులందరికీ పథకాలు అందిస్తున్నా మని చెప్పారు. చేయూత, ఆశరా, అమ్మఒడి, విద్యాకా నుక, విద్యా దీవెన, వసతి దీవెన తదితర పథకాలను వివరించారు. విజయనగరంలో ప్రభుత్వ వైద్య కళాశాలను నిర్మిస్తున్నారని, దీనివల్ల ఆధునిక వైద్య సేవలు జిల్లాలోనే అందుబాటులోకి వస్తాయని చెప్పారు. త్వరలో భోగాపురం విమానాశ్రయానికి ముఖ్యమంత్రి శంకుస్థాపన చేస్తారన్నారు. ఒకవైపు సంక్షేమంతోపాటు, మరోవైపు పెద్ద ఎత్తున అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయని చెప్పారు. గ్రామంలో నాలుగు విద్యుత్ స్థంభాలు, త్రాగు నీటి బోరు నిర్మాణానికి ఎంపీ నిధులను కేటాయిస్తున్నట్లు ప్రకటించారు. కార్యక్రమంలో జెడ్‌పిటిసి శీర అప్పలనాయుడు, ఎంపిపి పొట్నూరు ప్రమీల, జెడ్‌పి సిఇఓ ఎం. అశోక్‌కుమార్, డిఎల్‌డిఓ లక్ష్మణరావు, ఆర్‌డిఓ ఎం.వి. సూర్యకళ, కె.వి.సూర్యనారాయణరాజు, పొట్నూరు సన్యాసినాయుడు, ఎంపిటిసిలు, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

# స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసే ఆలోచన లేదు

## మాజీ మంత్రి డి.ఎల్. రవీంద్రారెడ్డి

**ఖాజీపేట, ఏప్రిల్ 14 ప్రభాతవార్త :** భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న బడుగు బల హీన వర్గా ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్. అం బేద్కర్ 132వ జయంతి సందర్భంగా ఖా జీపేట మండల కేంద్రమైన స్థానిక అంబేద్కర సర్కిల్ నందుగల అంబేద్కర్ విగ్రహా నికి డి.ఎల్.రవీంద్రారెడ్డి పూలమాల వేసి ఘనంగా నివాళుల ర్పించారు. అనంతరం ఆయన తన స్వగృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్



రాష్ట్రంలో భారత రాజ్యాంగం నడవలే దని భారతి రాజ్యాంగం నడుస్తున్నదని గతంలో ప్రశాంత్ కిషోర్ సలహాతో కోడి కత్తి కేసు, వివేకానందరెడ్డి మర్డర్ కేసులతో ప్రజల్లో సానుభూమి సంపాదించుకొని జగన్ ముఖ్యమంత్రి పదవి పొందారని ఇప్పుడు మరలా ప్రశాంత్ కిషోర్ సలహా మేరకు వై.ఎస్. కుటుంబంలోని తన తల్లిని చెల్లిలని కూడా అధికారం కోసం చంపడానికి వెనుకాడడని డి.ఎల్ అన్నారు. విలేకరులు అడిగిన ప్రశ్నకు సమా ధానంగా మైదుకూరులో స్వతంత్ర్య అభ్యర్థిగా పోటీ చేసే ఆలోచన లేదన్నారు. తెలుగుదేశం కాని ఇటు జనసేనగాని గెలిచే వారికే టికెట్లు ఇవ్వాలని డి.ఎల్. అన్నారు. కార్యక్రమంలో డిటి మురళీ మోహన్ రెడ్డి, న్యాయవాది పి.వి.నారా యణ రెడ్డి, డి.ఎల్.అనుచరులు పాల్గొన్నారు.

వార్త


ప్రతీకార చర్యతో ప్రజ్వరిల్లే వారి గాయాలు ఎప్పుడూ మందుతూనే ఉంటాయి.

-ఫ్రాన్సిస్ బేకన్

# విద్యార్థుల జీవితాలతో వ్యాపారాలొద్దు!

గంటె బరువైతే వంట బాగావస్తుందా? మోత బరువుతప్ప. అందరికి నాణ్యమైన విద్యాబోధన సౌకర్యం కల్పించేందుకు స్వాతంత్య్రం వచ్చినప్పటి నుంచి లక్షలాదికోట్ల రూపాయలు వెచ్చించారు, వెచ్చిస్తున్నారు. అధికారుల మీద అధికారులను నియమిస్తున్నారు. వివిధ పథకాల పేరుతో దేశవ్యాప్తంగా లక్షలాది కోట్లు గుమ్మరించారు. కానీ ప్రకటనలు ఇచ్చే విషయంలో పథకాలు ప్రవేశపెట్టే దాంట్లో ఉన్న ఉత్సాహం ఆచరణలో కన్పించడంలేదు. ప్రధానంగా మితిమీరిన నిర్లక్ష్యం, అంతకుమించిన అవినీతి వల్లనే ఆశించిన ఫలితాలు రావడం లేదు. అసలు విద్య ఒకవ్యాపారంగా రూపాంతరం చెందిన తర్వాత పరిస్థితి మరింతగా దిగజారిపోయింది. దీనికితోడు ఇతర రంగాల్లాగానే కొందరు రాజకీయ నాయకులు ఈ విద్యావ్యాపారంలో ప్రవేశించడంతో పరిస్థితి అదుపుతప్పింది. తెలుగు రాష్ట్రాల్లోనేకాదు దేశవ్యాప్తంగా పరిస్థితి ఇలాగానే ఉంది. ఎంతో మంది విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఎంతటి మానసిక ఒత్తిడికి గురవుతున్నారో వర్ణించలేం. ముఖ్యంగా ఇంటర్మీడియేట్ కోర్సు ఎంతో కీలకమైంది. ఉన్నత విద్యకు పునాది వంటిది. విద్యార్థుల భవిష్యత్తుకు బాటలుపడే కీలక దశ అదే. అందుకే ఆ స్థాయిలో అటు విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఎంతో జాగ్రత్తలు తీసుకుంటారు. పిల్లలకు నాణ్యమైన చదువు చెప్పించేందుకు తలతాకట్టు పెట్టి లక్షలాది రూపాయలు వెచ్చిస్తున్నారు. విద్యార్థులు కూడా ఇళ్లుఒళ్లు పట్టించుకోకుండా తపస్సు మాదిరి ఈ రెండేళ్లపాటు అహర్నిశలు కష్టపడి చదువుతున్నారు. శక్తికి మించిన శ్రమ చేస్తున్నారు. ఈచదువుల కోసమే ఆరోగ్యాన్ని కూడా పణంగా పెడుతున్న విద్యార్థులు ఎందరో ఉన్నారు. ఈ పోటీలో కారణాలు ఏమైనా, కారకులు ఎవరైనా, ఇంటర్ విద్య బోధనను పరీక్షల నిర్వహణను పర్యవేక్షించాల్సిన సంబంధిత అధికారుల నిర్వాకంతో విద్యార్థులు వారి తల్లిదండ్రులు పడుతున్న ఇబ్బందులు అన్నీఇన్నీకావు. ప్రభుత్వరంగంలో నడుస్తున్న జూనియర్ కళాశాలల్లో విద్యాప్రమాణాలు రోజురోజుకు పడిపోతున్నాయి. ప్రభుత్వరంగంలో ప్రమాణాలు ఏస్థాయిలో పడిపోతున్నాయో అంతకురెట్టింపు స్థాయిలో ప్రైవేట్ రంగం నాణ్యత పెంచినట్లు రకరకాల విన్యాసాలతో నమ్మించి, కోట్లాది రూపాయలు సొమ్ముచేసుకుంటున్నారు. ప్రభుత్వ కళాశాలల్లో వేలాది అధ్యాపకుల పోస్టులు ఖాళీగా ఉన్నాయి. తాత్కాలిక అధ్యాపకులతో నడుస్తున్న కాలేజీలు మరికొన్ని ప్రైవేట్ కళాశాల యాజమాన్యాలతో ఏర్పడిన అవినాభావ సంబంధమో మరే కారణమోకానీ వారిని ప్రోత్సహించేందుకు ప్రభుత్వ కళాశాలలను ఒక వ్యూహం ప్రకారం దెబ్బతీస్తున్నారనే భావన కలిగేలా పరిస్థితి దర్శనమిస్తున్నది. పాలకుల చేతకానితనాన్ని చాటుతూ ఇంటర్మీడియేట్ స్థాయిలోనే విద్యావ్యాపారం మూడు పువ్వులు, ఆరుకాయలుగా వర్ధిలుతున్నది. రెండు తెలుగు రాష్ట్రాల్లో పరిశీలించినా దాదాపు ఇరవైవేల కోట్లకుపైగా చేరుకున్నట్లు అంచనా. ఈనాడు అన్ని వ్యాపారాల్లో కల్లా విద్యావ్యాపారం అనూహ్యమైన లాభాలు తెచ్చిపెడుతున్నది. కొన్ని కార్పొరేట్ యాజమాన్యాలు అయితే ప్రభుత్వాన్ని శాసించే స్థాయికి ఎదిగిపోయాయి. ప్రభుత్వ ఆదేశాలు తమని ఏమీచేయలేవనే ధీమా కొందరు ప్రైవేట్ యాజమాన్యాలకు పెరిగిపోయింది. నిర్దిష్టమైన ఫీజులు వసూలు చేయాలనే ప్రభుత్వ ఉత్తర్వులను అధికశాతం యాజమాన్యాలు పట్టించుకోవడం లేదు. కళాశాలల్లో ఉండాల్సిన క్రీడామైదానాలు, సైన్సు ల్యాబ్‌లు, లైబ్రరీలు మరుగుదొడ్లు, సరిపడ వెలుతురు, గాలివుండేలా నిబంధనలను రూపొందించి, వీటిని పాటించేవారికే అనుతులు ఇవ్వాలని చట్టం స్పష్టంగా చెబుతున్నా పట్టించుకోవడం లేదు. ఆటస్థలాలు సంగతి దేవుడెరుగు. కాలుమోపడానికి ఖాళీస్థలం కూడా లేని కళాశాలలు ఎన్నోఉన్నాయి. అసలు అనుమతిలేకుండా నడుస్తున్న కాలేజీలు కూడా ఉన్నాయంటే అధికారయంత్రాంగం ఏమేరకు సమర్థవంతంగా పర్యవేక్షణ చేస్తున్నదో అర్థమవుతున్నది. చివరి నిమిషంలో ఆ విద్యార్థులను మరో గుర్తింపు కలిగిన కాలేజీ పేరుపై పరీక్షలు రాసేందుకు అనుమతిస్తున్నారు. వీటిని నిరోధించడానికి నెలనెలా వేలాది రూపాయలు ప్రజాధనాన్ని జీతభత్యాల రూపేణ తీసుకుంటున్న సంబంధిత అధికారులు ఎందుకు చేతులుకట్టుకొని కూర్చుంటున్నారో అర్థంకాకపోవడానికి అదేమి బ్రహ్మరహస్యంకాదు. ఇక పరీక్షల నిర్వహణలో లోపాల గూర్చి ఎంత తక్కువగా చర్చించితే అంత మంచిదేమో. ఎంసెట్ పరీక్షాపత్రాలు ఇన్నేళ్లుగా ఒక్కసారి కూడా తప్పులు లేకుండా ఇవ్వలేకపోయారంటే అర్థం చేసుకోవచ్చు. చాలావిషయాలు బయటకు పొక్కనివ్వడం లేదు. ఒకవేళ తెలుసుకున్నా ఆధారాలు దొరకకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. తమ చేతికి మట్టి అంటకుండా పక్కమనిషికి కూడా అనుమానం రాకుండా రహస్యంగా పనిచేసి పెట్టడంలో కొందరు అధికారులు ఆరితేరిపోయారు. కాలేజీలను విద్యార్థులతోసహా అమ్మకాలకు పెడుతున్నారంటే పరిస్థితి ఏస్థాయికి దిగజారిందో అర్థం చేసుకోవచ్చు. చదివే జీవన్మరణ సమస్యగా రాత్రింబవళ్లు కృషిచేస్తున్న విద్యార్థుల భవిష్యత్ గురించి ఆలోచిస్తే ఆవేదన కలగకతప్పదు. అందరూ ఇలా చేస్తున్నారని చెప్పడం లేదు. వారిలో కూడా కొందరు ఇప్పటికీ విద్యాబోధనే పరమావధిగా భావించేవారు ఉన్నారు. ఇలాంటి వారు తగ్గిపోతున్నారు. విద్యను వ్యాపారంగా మార్చే వారిని విమర్శించేకంటే నెలనెలా వేలాది రూపాయలు ప్రజాసొమ్మును జీతాల రూపేణ తీసుకుంటున్న అధికారగణాన్ని తప్పుపట్టాలి.

ఒర నుంచి తీసిన కత్తివంటి శత్రువు కంటే, మంచిగా ఉంటూ హానిచేసే బంధువు ప్రమాదకారి.



తిరుక్కురళ్

ప్రార్థన ఏమాత్రం వ్యర్థం కాదు. కాని అది ఎప్పుడెలాంటి ఫలితాన్నిస్తుందో మనకు అర్థంకాదు.



గాంధీజీ

## ప్రజావాక్కు



### చలువ పందిర్లు ఏర్పాటు చేయాలి

తెలంగాణలో ఎండలు దంచి కొడుతున్నాయి. ఉదయం 11 నుంచి సాయంత్రం నాలుగు వరకు వేడి తీవ్రత ఎక్కువగా ఉంటోంది. రాష్ట్రంలోని మారుమూల ప్రాంతాలు, హైదరాబాద్ మహానగరంలో చాలా చోట్ల బస్టాండ్‌ల వద్ద నిలువ నీడలేక ప్రయాణికులు, విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా చంటిపిల్లల తల్లులు, వృద్ధులు ఆర్టీసీ బస్సుల కోసం ఎదురుచూసే సమయాల్లో ఇదికన్పిస్తుంది. జిహెచ్ఎంసిలో గతంలో ఉన్న బస్టాండ్లను తొలగించారు. వాటి స్థానంలో కొత్తవి నిర్మించలేదు. వేసవి తీవ్రత నుంచి ప్రజలకు ఉపశమనంకలిగేలా చలువపందిర్లు ఏర్పాటుచేయాలి. అదేవిధంగా చలివేంద్రాలుఅందుబాటులో ఉండేలా ఆర్టీసీచర్యలు చేపట్టాలి. తద్వారా జనం, ప్రయాణికులకు వేసవి తాపం నుంచి ఉపశమనం కలిగించవచ్చు. చలివేంద్రాలతో దాహార్తి తీర్చవచ్చు. ప్రయాణికుల సంక్షేమానికి ఆర్టీసీ ఇలా చేస్తే బాగుంటుంది.

-తలారి గణేష్, వెల్లంకి, యాదాద్రిజిల్లా

### అసత్య ప్రచారం అనర్ధదాయకం!

ముఖ్యమంత్రి ఇటీవల కాలంలో తనకు ఇల్లు, వాకిలి లేదని, ఆస్తిపాస్తులు లేవని, మీడియా సంస్థలు కూడా లేవని అధికార వేదికలపై నుంచి ప్రకటనలు చేస్తున్నారు. అయితే ఈ రోజు దినపత్రికల్లో ఆయన దేశంలోనే అత్యంత ధనిక సిఎం అని ఎన్నికలసంఘంవారి వద్దనుంచి సేకరించిన వివరాలు ప్రచురించాయి. ముఖ్యమంత్రిస్థాయిలోఉన్నవారు ఇలా నిస్సిగ్గుగా ప్రజలకు అబద్దాలుచెప్పడం ప్రజలను నమ్మించవచ్చునన్న ధీమాగా భావించాలి. ఇప్పుడు వాస్తవాలు తెలిసాయి. కనుక ప్రజలు నిజాయితీ లేని వారికి తగు సమయంలో గుణపాఠం చెప్పాలి.

-జి.భారతీదేవి, ఏలూరు జిల్లా

### ప్రమాదంలో ప్రజాస్వామ్యం

ప్రతిపక్ష పార్టీఎన్నికల్లో గెలుపొందితే ఓర్వలేరు. మంచి పేరుతెచ్చుకుంటూ రాజకీయంగా ఎదుగుతున్నవారిపై దర్యాప్తు సంస్థలను ఉసిగొల్పుతారు. వారిని నానా రకాలుగా వేధించి అరెస్టు చేయిస్తారు. తమ నేతను చిన్నమాట అన్నాఇలానే చేస్తారు. ఆయనపై వ్యతిరేక వార్తలను ప్రసారం చేసే ఛానల్స్‌ని వార్తా సంస్థలని మూయించేస్తారు. ఇలాచేయడం సమంజసమేనా? ప్రజాస్వామ్యవాదులు ఇలా చేస్తారా? రాజకీయాలలో విమర్శలు, ప్రతివిమర్శలు, గెలుపోటములు, సహజమని బిజెపి పాలకులకు తెలియదా? ఎమర్జెన్సీ అమలు చేసి ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసారని విరుచుకుపడే నేటి నాయకులు ఇప్పుడు చేస్తున్నదేమిటి?

-ఎం.శ్రీనివాస్, హైదరాబాద్

### డిప్యూటీ ముఖ్యమంత్రా లేక డిప్యూటీ మంత్రా?

కళత్తూరు నారాయణస్వామి మన రాష్ట్రానికి ఒకడిప్యూటీ (ఉప) ముఖ్యమంత్రి. సామాజిక న్యాయంలో భాగంగాదళిత సామాజిక వర్గానికి చెందిన వారికి ఆ పదవి దక్కింది. అయితే గత ఎన్నికల సందర్భంలో ఓట్ల కోసం ఒక గ్రామానికి రోడ్డు వేయిస్తానని వాగ్దానం చేశారు. నాలుగు సంవత్సరాలు గడిచినారోడ్డు వేయించలేకపోయారు. మరల ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ఆ గ్రామానికి వెళ్లగా, గ్రామస్తులు రోడ్డు గురించి మొరపెట్టుకుంటే ముఖ్యమంత్రి, అదే జిల్లాకు చెందిన మరో మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి దృష్టికి తీసుకువెళ్లినా రోడ్డు వేయించలేకపోయానని నీళ్లు నమిలారు! ఈ పరిణామాలను విశ్లేషిస్తే పెత్తందార్లు ఎవరు? సామాజిక న్యాయం అర్థం ఏమిటి? వాగ్దానం అమలు కాకపోయినా ఆ గ్రామంలో ఇళ్లకు స్టిక్కర్లు వేస్తారా? ఇది ప్రజారంజక పాలనా లేక పెత్తందార్ల రాజ్యమా?

-జి.కృష్ణ, ముస్తాబాద, కృష్ణాజిల్లా

### ప్రజాస్వామ్యంలోనే ఉన్నామా?

ప్రజాస్వామ్యంలో నూటికి నూరు ఎవరికీ రావు అని ప్రభుత్వ సలహాదారు సజ్జలగారు సెలవిచ్చారు. ముఖ్యమంత్రి గారు మాత్రం 175కు175 అసెంబ్లీ స్థానాలు గెలుస్తాం అని ప్రభుత్వ వేదికలమీదనుంచే సవాల్ విసురుతున్నారు. ముఖ్యమంత్రిగారి మాటలు విశ్వాసంలోకి తీసుకున్నా, వాస్తవ పరిస్థితులను పరిశీలించినామనం ప్రజాస్వామ్యంలోనే ఉన్నామా అన్న సందేహం కలుగుతుంది. సలహాదారులు పాలకులకు సమస్యలు సృష్టించకూడదు. సజ్జలగారు తన వ్యాఖ్యలను ఉపసంహరించుకుంటే ముఖ్యమంత్రి గారు మరింత ధైర్యంగా ముందుకు పోగలరు.

-జి.రామకృష్ణా, ఏలూరు, ఏలూరు జిల్లా

### ప్రపంచ శాంతి కావాలి

ఇటీవల కాలంలో ప్రపంచంలో అగ్రరాజ్యాలు కాకుండా చిన్నదేశాలుకూడా అణ్వాయుధాలు తయారు చేస్తున్నాయి. ముఖ్యంగా ఉత్తరకొరియా, పాకిస్థాన్ లాంటి దేశాల దగ్గర అణ్వాయుధాలు ఉన్నాయి. ఇందువలన ప్రపంచానికి పెను ప్రమాదం ఏర్పడుతుంది. ఉత్తరకొరియా అధ్యక్షుడు కిమ్ మంచివ్యక్తికాదు. ఎప్పుడుఅమెరికాతో కయ్యానికిసై అంటాడు. పాకిస్థాన్ తీవ్రవాదదేశం. అణ్వాయుధాలు తీవ్రవాదుల చేతులో పడితే పెనుప్రమాదం. ముఖ్యంగా భారత్‌కు పెను ముప్పు. రష్యా, ఉక్రెయిన్‌పై యుద్ధం ఇంకా కొనసాగిస్తుంది. ఈ విషయాలు గమనిస్తే ప్రపంచ శాంతికి విఘాతం కలిగే అవకాశంఉంది. కావున అగ్రరాజ్యాలు సహనం పాటించాలి. ప్రపంచశాంతి విషయంలో భారత్ చొరవ చూపాలి.

-సరికొండ రవిప్రకాశ్‌రాజు, సూర్యాపేటజిల్లా

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# క్రమశిక్షణారాహిత్యమే కాంగ్రెస్‌కు శాపం!

*దశాబ్దాలపాటు జెండామోస్తున్న కార్యకర్తలు తీవ్ర నిరాశానిస్పృహలకు లోనవుతున్నారు. ఎంతకాలం ఈ కంచిగరుడ సేవ అనేభావంతో పక్కపార్టీలవైపు చూస్తున్నారు. ఇతరపార్టీల్లో ఈ జాడ్యం ఉన్నా ఈ స్థాయిలో లేదు. ఇంతకాలం కాంగ్రెస్‌ను అట్టిపెట్టుకున్న వర్గాలు క్రమేపీ దూరమైపోతున్నాయి. ఇప్పటికైనా అధిష్టానవర్గం ఆలోచించాలి. పనిచేసే కార్యకర్తలకు, ప్రజాభిమానం ఉన్నవారికి కీలకబాధ్యతలు అప్పగించాలి. ప్రజాదరణ, ప్రజావిశ్వాసం అనేవి చాలాసున్నితమైనవి. కానీ అదే సమయంలో అవి చాలా చెంచలమైనవికూడా. ఒకసారి విశ్వాసం, నమ్మకం సన్నగిల్లితే గట్టెక్కించడం ఎవరితరంకాదు.*

**దామెర్ల సాయిబాబ**

కష్టకాలంలో కలిసి ఉండడం, కలిసి ఉంచడం అందరివల్ల అయ్యేపనికాదు. చెరువులోకి నీరు చేరినప్పుడు కప్పలు చేరుకుంటున్నట్లే అధికారం కలిగిన నాడు వందిమాగధులు చకచక చేరు కుంటారు. నీరుపోగానే కప్పలు ఎలా వెళ్లిపోతాయో వీరు కూడా అలానే అదృశ్యం కావడం సహజం. అలాగే అధికారం పరిస్థితి అందుకు భిన్నంగా ఉండదు. ఒకసారి అధికారహోదాను అనుభ వించి ఆ తర్వాత పదవి లేకుండా సాధారణ వ్యక్తులుగా జీవనం సాగించడం అందరు అంత సులభంగా జీర్ణించుకోలేరు. అందుకే 'అధికారమంతమందు చూడవలె ఆ అయ్యా సౌభాగ్యముల్...' అన్నారు పెద్దలు. రాజకీయాల్లో పదవులు లేనివారి పరిస్థితి ఎంత దయనీయంగా ఉంటుందో, వారు అంతకుముందు పదవుల్లో ఉన్నప్పుడు ఎలా ఒకవెలుగు వెలిగారో బేరీజు వేసుకుంటే ఆశ్చర్యం కలగకతప్పదు. అధికారం లేనప్పుడు అందరిని ఐక్యంగా గీటుదాటకుండా ఉంచడమనేది ఎంతో కష్టతరమైన పని. అందులోనూ పార్టీ రాజకీయ పరిస్థితి ఆశాజనకంగా లేనప్పుడు కనుచూపు మేరలో మెరుగుపడే అవకాశాలు కన్పించనప్పుడు కప్పదాట్లు ఆపడం సామాన్య విషయం కాదు. సిద్ధాంతాలు, క్రమశిక్షణ, నైతిక విలువలు, జవాబుదారీతనం మృగ్యమైపోతున్న ఈ దుర దృష్టకర రోజుల్లో పార్టీలోని సభ్యులను, శ్రేణులను కట్టడి చేయ డం సాధ్యమయ్యే పనికాదని చెప్పొచ్చు. తెలుగు రాష్ట్రాల్లో కాంగ్రెస్‌పార్టీ ఈ పరిస్థితిని ఎదుర్కొంటున్నదేమో ననిపిస్తున్నది. ఆంధ్రప్రదేశ్‌లో గత ఎన్నికల్లో అవమానకర ఘోరపరాజయం తర్వాత కూడా ఇప్పటికీ ఆ పార్టీ పరిస్థితి ఏమాత్రం మెరుగు పడలేదని చెప్పొచ్చు. కొమ్ములు తిరిగిన నాయకులమని చెప్పుకునే పెద్దలను ఎన్నికల్లో ఆంధ్రప్రదేశ్ ప్రజలు మూలన కూర్చోబెట్టారు. ఈ పార్టీలో ఉంటే భవిష్యత్ లేదని అధికశాతం నేతలు ఇతర పార్టీల్లోకి వెళ్లిపోయారు. అయితే తెలంగాణలో పరిస్థితి వేరు. గత ఎన్నికల్లో వ్యూహాత్మకమైన పొరపాట్లు, తప్పులతో పరా జయంపాలైన తర్వాత కూడా పార్టీ నేతల్లో కనువిప్పుకలగక పోవడం దురదృష్టకరం. వాస్తవంగా ఓటమి అనేది భవిష్యత్‌లో సాధించే విజయానికి నిచ్చెనలాగా ఉపయోగపడాలి. చేసిన పొరపాట్లను, తప్పు ఒప్పులను సమీ క్షించుకొని, ఆత్మపరిశీలన చేసుకొని సరిదిద్దుకొని ముందుకు అడుగువేస్తే ఆ ఓటమి మళ్లీ ఎదిగేందుకు మెట్టులాగా ఉపయోగ పడుతుంది. కానీ కాంగ్రెస్ పార్టీలో ఆ పరిస్థితి కన్పించడం లేదు. అయితే ఒకమాట నిజం కావొచ్చు. కాలం ఎవరికీ ఒకేవిధంగా ఉండదు. కాలం కలిసివచ్చినప్పుడు పరిస్థితులు వాటంతట అవే ఎంత అనుకూలంగా తోసుకు వస్తాయో కలిసిరానప్పుడు ఒక్కొక్కటి వికటిస్తుంటాయి. కలిసి వచ్చినప్పుడు అంతా తమగొప్ప అన్నట్లుగా ఆనందోత్సవాలతో విర్రవీగడం, కలిసిరాన ప్పుడు పరనిందలతో నిర్వేదంతో మునిగితేలడం మానవ నైజం. ఈ జయాపజయాలకు మూల కారణం మానవ ప్రయత్నం అనేది కాదనలేని వాస్తవం. కాలం కలిసిరానప్పుడు అన్ని తప్పటడుగులే పడతాయని వేదాం తుల వాదన. ఏదిఏమైనా కలిసివచ్చినకాలంలో అవకాశాలు ఉపయోగించుకొని గర్వంతో విర్రవీగకుండా మంచి కార్యక్రమాలతో ప్రజలకు, పార్టీకి సేవలు అందించిన నేతలకు చిరకాలం ప్రజల హృదయాల్లో చోటు దక్కుతుంది. అదే అధికార గర్వంతో కన్నుమిన్ను కానక ప్రజాభీష్టానికి వ్యతిరేకంగా వ్యవహరించి ప్రజల సొమ్మును ఇష్టానుసారంగా భోంచేసి లక్ష్మీపుత్రులైతే అప్పటికప్పుడు తాత్కాలికంగా సంతృప్తి చెందినా ఆతర్వాత వాటి పరిణామాలు, ప్రభావాలు ఆ నేతలు, పార్టీలపైన, పడకతప్పదు. ప్రస్తుతం తెలుగు రాష్ట్రాల్లోనే కాదు కాంగ్రెస్ పార్టీ దేశవ్యాప్తంగా అలాంటి పరిస్థితి ఎదుర్కొంటున్నదేమోననిపిస్తున్నది. పరాజయా లకు గల కారణాలు, కారకులను లోతుగా అధ్యయనం చేసి ఆత్మ పరిశీలన చేసుకొని ఓటమికి జరిగిన పొరపాట్లను సరిదిద్దుకొని భవిష్యత్‌లో విజయానికి ఒక మెట్టుగా ఉపయోగించుకోవాల్సిన పెద్దలు ఆ వైపు అడుగులు వేయడం లేదు. సమీక్షలు, సమావేశాలకు కొరత లేదు. అయితే క్షేత్రస్థాయిలో జరుగుతున్న పరిస్థితులను తెలుసుకోవడంలో హస్తినపెద్దలు విఫలమవుతున్నారేమోన నిపిస్తున్నది. ముఠాలు, గ్రూపులు, అంతర్గత విభేదాలు, ఒకటేమిటి ఎన్ని అవలక్షణాలు ఉండాలో అన్నీ పార్టీని కోలుకోలేకుండా చేస్తు

**ఒక్క మాట**

న్నాయి. క్రమశిక్షణారాహిత్యమే కాంగ్రెస్‌కు శాపంగా పరిణమిస్తున్నది. గత ఎన్నికల్లో కూడా ఈ అంతర్గత కుమ్ములాటల ఫలితంగానే కాంగ్రెస్ పార్టీ ఎన్నో స్థానాల్లో ఓటమి పాలైంది. ప్రకటించిన మేనిఫెస్టోలోని అంశాలను ప్రజల్లోకి తీసుకువెళ్లడంలో విఫలమయ్యారు. ఇలాంటి ఎన్నో వ్యూహాత్మకమైన పొరపాట్లు జరిగాయి. ప్రతిచిన్న విషయానికి ఢిల్లీ ప్రదక్షిణలు తప్పలేదు. ఎంతటి తీవ్ర విషయాన్ని అయినా ఎన్ని రోజులైనా నాంచ్చి నాంచ్చి ఎదురుచూసి, ఎదురుచూసి కళ్లుకాయలు కాచేలా చేయడంలో కాంగ్రెస్ అధిష్టానవర్గం పెద్దలకు మించినవారు లేరని చెప్పొచ్చు. కాలమే కొన్ని సమస్యలకు పరిష్కారం ఇస్తుందన్న మాట వాస్తవమే కావొచ్చు. తొందరపాటు పనికిరాదనేది నిజమే కావొచ్చు. కానీ ఆలస్యంతో అమృతంకూడా విషమవుతుందనే సూక్తిని కాంగ్రెస్ పెద్దలు విస్మరిస్తున్నారేమో. గతంలో ఎన్నో అనుభవాలు చవిచూసిన తర్వాత కూడా కాంగ్రెస్ పార్టీ పెద్దలు ఈ జాడ్యాన్ని వదిలిపెట్టలేకపోతున్నారు. హైకమాండ్ నిర్ణయాన్ని బాహాటంగా వ్యతిరేకించే సాహస చేయలేకపోయినా పక్కచూపులు చూడడమేకాదు ప్రత్యర్థి పార్టీలతో లోపాయికారీగా ఒప్పందాలు కుదుర్చుకుంటున్నవారు కూడా లేకపోలేరు. ఇక తెలంగాణ ప్రదేశ్‌కాంగ్రెస్ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి మంచివక్త. వ్యూహాత్మకంగా వ్యవహరించగలుగుతున్నారు. తన ఉపన్యాసాలతో ముఖ్యంగా యువతను ఆకర్షించగలుగుతున్నారు. ఒక్కమాటలో చెప్పాలంటే ఠక్కుటమార గజకర్ణ, గోకర్ణ విద్యల్లో ఆరితేరినవారు. అయితే పార్టీలోని అన్నివర్గాలను, ముఠాలను సమైక్యంగా ముందుకు నడిపించలేకపోతున్నారు. తాను నడవడం కాదు పార్టీని ముందుకు నడపాలనే విషయాన్ని అంతగా పట్టించుకున్నట్లు కన్పించడం లేదు. దీనికితోడు రాష్ట్ర పరిస్థితి పట్ల అవగాహనలేని వారు పార్టీ భవిష్యత్ గురించి పట్టించుకోని కొందరు నాయకులు హస్తిన చుట్టూ ప్రదక్షిణలు చేస్తూ అధిష్టానపెద్దల చెవుల్లో ఇల్లు కట్టుకొని లేనిపోని మాటలు చెప్పుండడం, ఇందుకు ఆ పెద్దలు కూడా సహకరిస్తుండడంతో పార్టీకి ఈ పరిస్థితి దాపురిస్తుందనేది కాంగ్రెస్ వాదుల ఆవేదన. దీనికితోడు పురుషుల్లో పుణ్యపురుషులువేరయా అన్నట్లు నాయకులు అనేక రకాలు బయలుదేరారు. మేధా సంపత్తితో తమ ప్రజ్ఞాపాటవాలతో నాయకులయ్యేవారు కొందరు అయితే, కుల, ధన బలంతో నాయకత్వం సంపాదించుకునేవారు మరికొందరు. ఈ తరగతులు కాగా గత ఒకటి, రెండు దశాబ్దాలుగా కొత్తరకం బయలుదేరింది. ప్రజల ముక్కుముఖం తెలియని వారు వెలుగులోకి రావడమేకాదు అత్యంత ప్రచారం పొందుతున్నారు. నాయకులుగా చెలామణి అవుతున్నారు. అందుకు వారిని తప్పుపట్టి ప్రయోజనం లేదు. వారి గత చరిత్ర ఏమిటో, వారి స్థాయి ఏమిటో, వారిపట్ల ప్రజల్లో ఉన్న అభిప్రాయం ఏమిటో తెలియకుండా, తెలుసుకునే ప్రయత్నం చేయకుండా ఏదో పార్టీ పదవి కట్టబెట్టి పంపే అధిష్టానం అనాలోచిత చర్యను తప్పుపట్టాలి. కాంగ్రెస్ పార్టీపట్ల విశ్వాసం, విధేయత, చిత్తశుద్ధి ఉన్న కార్యకర్తలు తగ్గిపోతున్నారు. క్రమశిక్షణ అనేది మరిచిపోయి ఎంతోకాలమైంది. కష్టం కలిగినప్పుడు వెళ్లవచ్చు. ఇష్టం ఉన్నప్పుడు రావొచ్చు అన్నట్లు తయారైంది. పార్టీని మార్చడం చొక్కాలు మార్చేంతగా సులభతరమైంది. మొన్నటి ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ టిక్కెట్‌పై గెలిచిన డజను మంది పార్టీ మార్చేశారు. ఇలాంటి మూకుమ్మడి కప్పదాట్లు ప్రజల్లో కూడా పార్టీపట్ల విశ్వాసం తగ్గిపోతున్నది. కాంగ్రెస్ పార్టీకి ఓట్లేసి గెలిపించినా, వారు పార్టీ మారిపోతారు కనుక మనమే ప్రత్యర్థి పార్టీకే ఓట్లు వేస్తే సరిపోతుందనే నమ్మకం ప్రజల్లో రానురాను పెరుగుతున్నది. ఇక యువతకు, మహిళలకు ప్రాధాన్యత ఇస్తామంటే తమ కుటుంబ సభ్యులను తీసుకొచ్చి ముందుపెడుతున్నారు. దీంతో దశాబ్దాలపాటు జెండామోస్తున్న కార్యకర్తలు తీవ్ర నిరాశానిస్పృహలకు లోనవుతున్నారు. ఎంతకాలం ఈ కంచిగరుడ సేవ అనే భావంతో పక్కపార్టీల వైపు చూస్తున్నారు. ఇతర పార్టీల్లో ఈ జాడ్యం ఉన్నా ఈ స్థాయిలో లేదు. ఇంతకాలం కాంగ్రెస్‌ను అట్టిపెట్టుకున్న వర్గాలు క్రమేపీ దూరమైపోతున్నాయి. ఇప్పటికైనా అధిష్టానవర్గం ఆలోచించాలి. పనిచేసే కార్యకర్తలకు, ప్రజాభిమానం ఉన్నవారికి కీలక బాధ్యతలు అప్పగించాలి. ప్రజాదరణ, ప్రజావిశ్వాసం అనేవి చాలా సున్నితమైనవి. కానీ అదే సమయంలో అవి చాలా చెంచలమైనవికూడా. ఒకసారి విశ్వాసం, నమ్మకం సన్నగిల్లితే గట్టెక్కించడం ఎవరితరం కాదు. ●

# ఉక్కు సంకల్పంలో 'యూటర్న్' వెనుక!

**వరిగొండ కాశీ విశ్వేశ్వరరావు**

ఎత్తుగడ ఎవరిదైనా విశాఖపట్నం ఉక్కు కర్మాగారం ప్రైవేటీకరణ అంశంపై కేంద్రం వెనుకడుగు వేసినట్లే కనపడుతోంది. ప్రత్యేకించి ఎవరూ ఏ ప్రయత్నమూ చేయకుండానే కేంద్రం వెనుకడుగు వేసిందా? లేక తెరవెనుక నేతల మధ్య ఏదైనా ఒప్పందాల మధ్య ఈ నిర్ణయం జరిగిందా అన్న విషయం మరికొన్ని రోజులు గడిస్తేనే కానీ తెలియదు. ఒకపక్క తెలంగాణ ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్ రావు ఆంధ్రప్రదేశ్ ప్రజల కోసం ఉక్కు కర్మాగారాన్ని వేలం బిడ్‌లో పాల్గొని తెలంగాణ ప్రభుత్వమే తీసుకుంటుందని సవాల్ విసిరారు. ఈ విషయమై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి నోరు విప్పింది లేదు. ఇటీవల కాలంలో జగన్ ప్రధాని మోడీతో చాలాసార్లు ఆఘమేఘాల మీద రాజధానికి వెళ్లి కలిసివచ్చారు. ఈ నేపథ్యంలో వారి మధ్య సయోధ్య గురించి ఎన్నో కథనాలు వెలువడ్డాయి. బిజెపి, వైఎస్సార్సీపీ రాజకీయంగా కలిసిపోయినట్లేనని, అందుకు ప్రతిగా కర్ణాటక ఎన్నికలలో కొన్ని నియోజక వర్గాల గెలుపు బాధ్యత, ఖర్చు జగన్ మోయనున్నారని ఆ కథనాల సారాంశం. ఈ ఒప్పందంలో భాగంగానే విశాఖ ఉక్కు విషయంలో జగంది పై చేయి అయిందా, లేక కెసిఆర్ ప్రతిపాదన తర్వాత కేంద్రం తోక ముడిచిందా అన్న విషయం తెలియాల్సి ఉంది. ప్రస్తుతానికైతే కేంద్రమంత్రి ఫగ్గన్ సింగ్ కులస్తే వెల్లడించిన సమాచారం మేరకు విశాఖ ఉక్కు ప్రైవేటీకరణపై ముందుకు వెళ్లడంలేదన్న విషయం అవగతమవుతుంది. బిడ్ వేస్తామని తెలంగాణ సిఎం కెసిఆర్ ప్రకటించడం, ఆ వెంటనే విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ సందర్శనకు సింగరేణి ప్రతినిధుల బృందం వెళ్లడం ఆఘమేఘాల మీద జరిగిపోయింది. విశాఖ స్టీల్ ప్లాంట్‌ను ప్రైవేటీకరించే ఉద్దేశ్యంతోఉన్నట్లు కేంద్రం



ఏనాడో ప్రకటించింది. దానిపై రాష్ట్ర ప్రభుత్వం అభ్యంతరం వ్యక్తం చేసినప్పటికీ ప్రత్యేక ఆందోళన కార్యక్రమాలు ఏవీ చేపట్టలేదు. స్టీల్ ప్లాంట్ ఉద్యోగ సంఘాలు మాత్రం ఆందోళనా కార్యక్రమాలు చేపట్టారు. అయినప్పటికీ కేంద్రం తన వైఖరిని మార్చుకునేందుకు ససేమిరా అంది. ఎట్టి పరిస్థితుల్లోనూ కేంద్రాన్ని ఒప్పించలేమని రాష్ట్ర ప్రభుత్వం చేతులెత్తేసింది. ఇంత జరుగుతున్నా, ప్రజలోంచి ఆందోళన వచ్చినప్పటికీ రాష్ట్రప్రభుత్వ అధికారులు కానీ, పెద్దలు కానీ కేంద్రప్రభుత్వ నిర్ణయంపై ఎటువంటి వ్యాఖ్యలు చేయలేదు. కేంద్రప్రభుత్వ పెద్దలకు ఆగ్రహం తెప్పించకూడదనే ఉద్దేశ్యంతోనే రాష్ట్ర ప్రభుత్వం కిక్కురుమనకుండా ఊరుకుందని ప్రజలు నిర్ణయించుకున్నారు. ఈ విషయమై రాష్ట్ర ప్రభుత్వంపై ఇప్పటికే ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వ్యక్తమైంది. ఇటీవల విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ కోసం మూలధన సేకరణకోసం కేంద్రం బిడ్‌లను ఆహ్వానించింది. కేవలం అదానీకి సకల సౌకర్యాలతో విశాఖఉక్కు ఫ్యాక్టరీని కట్టబెట్టాలని ఉద్దేశంతో ప్రధాని మోడీ ఉన్నారని ఆరోపిస్తూ కెసిఆర్ విశాఖ ఉక్కును తామే దక్కించుకుంటామని ప్రకటించారు. ఇటీవలే కెసిఆర్ తన పార్టీని భారత దేశానికి చెందిన పార్టీగా మార్చి తెరాస అన్నపేరును భారాసగా అన్నీ రాష్ట్రాలకు పార్టీని వ్యాపింపచేసే పనిలోపడ్డారు. ఉక్కు ఫ్యాక్టరీ విషయంలో కెసిఆర్ ప్రకటనకు కంగుతిన్నందునే కేంద్రం మాట మార్చిందని ఈ యూటర్న్ చెబుతోంది. అయితే కేంద్రంనిర్ణయం వెనుక ఎవరు ఉన్నారు? కేంద్ర యూటర్న్ నిర్ణయం ఎవరి ప్రతిభాపాటవాలు ఖాతాలో వేసుకుంటారో నాలుగు రోజులు ఆగితే కానీ తెలియదు. ఇప్పటికైతే కథ సుఖాంతమే కానీ ఎన్నికలయ్యాక మరి ఎన్ని యూటర్న్‌లు ఉంటాయన్నదీ ఎవరూ చెప్పలేం. ప్రస్తుతానికైతే కెసిఆర్ రంగంలోకి దిగబట్టే ఎట్టకేలకు కేంద్రం దిగివచ్చిందన్న భావన ఆంధ్రా ప్రజల్లో నాటుకుంది. ●

(రచయిత: అనుభవ పాత్రికేయులు)

# ధరల భారాన్ని తగ్గించలేరా?

**మోటె చిరంజీవి**

ఒకటి కాదు రెండు కాదు ఏకంగా అన్ని రకాల ధరలు పెరిగిపోతున్నాయి. ఎండలు పెరిగినట్టే ధరలు కూడా పెరిగిపోతుండడంతో సామాన్యుల బాధలు చెప్పలేని పరిస్థితి. సంపాదన అంతంత మాత్రమే ఉండడం ధరలు పెరిగిపోవడంతో ఇబ్బందికర పరిస్థితులు నెలకొన్నాయి. ఏం కొనేటట్టు లేదు ఏం తినేటట్టు లేదు అనే చందంగా ఉంది. మధ్యతరగతి బతుకుల జీవితాలు. రెక్కలు ముక్కలు చేసుకొని కుటుంబానికి మూడు పూటలా భోజనం పెట్టే పరిస్థితులు కనిపించడం లేదు. ఇప్పుడు మళ్లీ కరోనా కేసులు బయటపడుతున్నాయి. కేసులు బాగా పెరిగితే మళ్లీ లాక్‌డౌన్ తప్పదు. దేశంలో ధరల మోత మోగుతుంది. పాల నుంచి వంట గ్యాస్ వరకు, పన్నుల నుంచి వైద్య ఖర్చుల వరకు అన్ని ఖర్చులు భారీగా పెరిగిపోవడంతో సామాన్య, మధ్య తరగతి ప్రజలు అనేక ఇబ్బందులకు గురవుతున్నారు. పెరిగిన ఖర్చులకు అనుకూలంగా ఆదాయాలు లేకపోవడంతో నెలనెల భారం పెరుగుతూనే ఉంది. కడుపునిండా తినడానికి కూడా భయపడే రోజులు తెచ్చింది కేంద్ర ప్రభుత్వం. వంటింటి సరుకుల ధరలు భగ్గుమనిపించేలా చేసింది. గతంలో నెలవారి సరుకులు ఒకసారి తెచ్చుకుంటే ఇప్పుడు వారినికోసారి తెచ్చుకోవడమే అతి కష్టంగా ఉంది. జేబులో వెయ్యి రూపాయలు తీసుకొని వెళ్తే అరకొర సరుకులే వస్తున్నాయి. ఖర్చు లెక్కకు మించి అవుతుంది. చుట్టాలు వచ్చిన టీ ఇవ్వలేని దుస్థితి దాపురించింది. పెరిగిన ఖర్చులకు అనుకూలంగా ఆదాయాలు లేకపోవడంతో నెలనెల భారం పెరుగుతుంది. పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలతోపాటు ఇంటిఅద్దెలు, విద్యుత్ ఛార్జీలు, సొంతిల్లు కలిగిన వారికి ఆస్తి పన్నులు, విద్యవైద్యంలో పెరిగిన ఖర్చులు, కూరగాయలు, పాలు ఇతర నిత్యావసర ధరలతో అన్ని తరగతుల ప్రజలు ఇబ్బందిపడుతున్నారు. కుటుంబ పోషణ కోసమే ఇబ్బందులు పడుతున్న పరిస్థితులు ఏర్పడుతున్నాయి. కూరగాయధరలు ఆకాశాన్ని అంటుతున్నాయి. ఐదుగురు కుటుంబ సభ్యులు ఉన్న ఇంటికి రోజుకు కేవలం కూరగాయలకే వందకుపైగా ఖర్చు అవుతుంది. వీటితో పాటు వంటనూనె లీటరుకు రూ.170 నుంచి రూ.190కి పెరిగింది. మేలురకం బియ్యం కిలో 50నుంచి 60వరకు పెరిగింది. ఇవి ఇలావుంటే కందిపప్పు, మినపప్పు, పెసరపప్పు ధరలు పెరిగాయి. కీలకమైన వంట గ్యాస్ ధరను భరించలేనంతగా మోడీ ప్రభుత్వం పెంచుకుంటూపోతుంది. ప్రస్తుతం ఒక గ్యాస్ రిఫిల్ సిలిండర్ ధర రూ.1,152 ఉంది. డెలివరీ ఖర్చు కలుపుకుంటే రూ.1200వరకు తీసుకుంటున్నారు. పెట్రోలు, డీజిల్ ధరలు కూడా రోజురోజుకు పెరుగుతూ జనానికి భారంగా మారుతున్నాయి. ఎన్నికలు ఉన్న సమయంలోనే పెట్రోల్,



డీజిల్‌ధరలు కేంద్రం కొంత తగ్గించి ఎన్నికలు అయిపోగానే ఆయా రాష్ట్రాల్లో దానికి రెట్టింపుగా పెంచుతూ ఉంది. దవాఖానాలోని మందులు కొనాలంటే కూడా ప్రజలు ఇబ్బందిపడుతున్నారు. షుగర్ బిపిలకు సంబంధించిన మందుల ధరలు ఇటీవల కాలంలో రెట్టింపు అయ్యాయి. యాంటీబయాటిక్స్ మందుల ధరలు కూడా పెరుగుతూ ఉన్నాయి. ఇక విద్యుత్ ఛార్జీలు ఎడాపెడా పెంచుతూ, కస్టమర్, ఫిక్స్, ఓవర్‌లోడ్, ట్రూ అప్ ఛార్జీల పేరుతో రెండు నెలలకొకసారి ఏదో ఒక రూపంలో భారీగా వసూలు చేస్తున్నారు. దీంతో ప్రైవేట్ రంగంలో పనిచేసే ఉద్యోగులే కాకుండా ప్రభుత్వంలో పనిచేసే చిరుద్యోగుల జీవన ప్రమాణాలు కూడా ఇటీవల కాలంలో దారుణంగా తయారై కుటుంబ పోషణ కోసం అప్పులు చేయాల్సినటువంటి పరిస్థితి ఏర్పడడంతో అప్పులు కట్టలేక ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. కేంద్ర ప్రభుత్వం ధరల నియంత్రణపై ప్రత్యేక దృష్టి పెట్టవలసిన అవసరం ఉంది. గత తొమ్మిదేళ్ల పాలనలో 60 శాతం నుంచి 75శాతం వరకు నిత్యావసర ధరలు పెరిగాయి. ఇంటి ఖర్చులు డబుల్ అయ్యాయి. పేద, మధ్యతరగతి మీదనే ఎక్కువ పడుతుంది. ఫలితంగా సగటు పౌరుడు రోజురోజుకు పేదరికంలోకి నెట్టివేయబడుతున్నాడని కేంద్ర వాణిజ్య, వ్యవహారాల శాఖ, కేంద్ర ఆర్థికశాఖ, కేంద్ర కార్మిక, ఉపాధి మంత్రిత్వశాఖ, తదితర శాఖలు వెల్లడిస్తున్న గణాంకాలే తెలుపుతున్నాయి. దేశ జనాభాలో మధ్యతరగతి జనాభా 29శాతం, జాతీయ ఆదాయంలో వారిది 79 శాతం వాటా, దేశీయ వస్తు ఉత్పత్తుల వినియోగదారుల్లో 70 శాతం వారే ఉన్నారు. అంటే దేశ ప్రగతిలో వారి పాత్ర ఎంత కీలకమో అర్థం చేసుకోవచ్చు. కేంద్ర ప్రభుత్వ అసమర్థ విధానాల ఫలితంగా ఇప్పుడు దేశంలోని మధ్యతరగతి కొనుగోలు శక్తి నానాటికీ దిగజారిపోతుంది. నలుగురి కుటుంబ సభ్యుల సగటు ఖర్చు ఈ తొమ్మిదేళ్లలో రెండింతలు అయింది. నిత్యావసర సరుకులు రవాణా ఖర్చులు, విద్య, వైద్యం అద్దె ఇలా అన్నీ కూడా విపరీతంగా పెరిగిపోయాయి. సంవత్సరంలో ధరలను రెండు నుండి మూడుసార్లు పెంచుతూ వస్తుంది. కన్స్యూమర్ ఎలక్ట్రానిక్ కంపెనీలు ఇప్పటికే ఎలక్ట్రానిక్ వస్తువుల ధరలను మూడు నుంచి ఐదు శాతం పెంచాయి. అసలే వేసవికాలం. వేసవికాలంలో ఎండలు ఎలా మండుతాయో ఫ్రిడ్జ్ వాషింగ్ మిషన్, ఎయిర్ కండిషన్ ధరలు కూడా అలాగే పెరుగుతున్నాయి. వీటి ధర ఇంతకు ముందు ధర కంటే పదిశాతం పెరగవచ్చని తెలుస్తుంది. ద్రవ్యోల్బణ ప్రభావం కూడా ఆటోరంగంపై కనిపిస్తుంది. ఆటో కంపెనీలు పలుమార్లు వాహనాల ధరలను పెంచాయి. చిన్నారుల పోషణకు అందించే ఉత్పత్తి ధరలు కూడా పెరిగిపోయాయి. గత రెండు ఏళ్లలో రిజర్వ్‌బ్యాంకు ఆఫ్ ఇండియా వడ్డీ రేటు పెంచడంతో రుణగ్రహీతలపై ఈఎంఐ భారం పెరిగింది. ఇలా అన్ని వర్గాల వారు, ప్రభుత్వ, ప్రైవేట్ ఉద్యోగస్తులు, కూలి చేసుకొని బతికే కార్మిక కర్షక వర్గాల ధరల పెరుగుదలతో బతుకుబరువై, భారమైపోతుందని చెప్తున్నారు. ●

# గుంటూరు రేంజ్ నూతన ఐజిగా పాలరాజు బాధ్యతల స్వీకారం

**గుంటూరు కలెక్టరేట్, ఏప్రిల్ 14, ప్రభాతవార్త :** గుంటూరు రేంజ్ నూతన ఐజిగా పాలరాజు శుక్రవారం స్థానిక రేంజ్ కార్యాలయంలో పదవీ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా రేంజ్ కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ గుంటూరు రేంజ్ యొక్క గురుతరమైన బాధ్యతలను అప్పగించిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి, డిజిపి కె.వి.రాజేంద్రనాథ్ రెడ్డిలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. రేంజ్ కార్యాలయంలో పోలీసు సిబ్బంది ద్వారా గౌరవ వందనం స్వీకరించారు. గతంలో నెల్లూరు జిల్లా విజిలెన్స్ ఎస్పీగా పనిచేశాను అని రేంజ్ పరిధిలో శాంతిభద్రతలపై ప్రత్యేక దృష్టి పెట్టి, రేంజ్ పరిదిలో ఉన్న జిల్లా ఎస్పీల సమన్వయంతో పనిచేయడం జరుగుతుందని తెలిపారు. అదేవిధంగా గుంటూరు రేంజ్ పరిధిలోని ఎస్పీలు, సిబ్బందిని సమన్వయం చేసుకొని ఎలాంటి శాంతి భద్రతల సమస్యలు తలెత్తకుండా పటిష్టమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. అంతేకాకుండా దిశా కేసులకు సంబందించి ఇనాచార్జిగా ఉన్నానని ముఖ్యంగా మహిళలు, మైనర్ బాలికలపై భద్రతకు ప్రాధాన్యతగా పనిచేస్తానని అలాంటి కేసులకు సంబంధించి ముందస్తు చర్యలు చేపడతామని, అంతేకాకుండా నేరాలు జరిగాయ త్వరితగతిన బాధితులకు న్యాయం జరిగేలా నిందితుల అరెస్టు మొదలు శిక్షలు పడేంతవరకు కృషిచేస్తానని తెలిపారు. వీటితో పాటు రేంజ్ పరిధిలో ఉన్న సిబ్బంది సంక్షేమం ముఖ్యం అని ఏమైనా సమస్యలను పరిష్కరించే దిశగా చర్యలు చేపడతామని, సాధ్యం అయినంత వరకు సమస్యలు పరిష్కారానికి కృషిచేస్తాను అని తెలిపారు. అనంతరం రేంజ్ పరిధిలో ఉన్న జిల్లా ఎస్పీలు, ముఖ్యఅధికారులు గౌరవ ఐజిని మర్యాదపూర్వకంగా పుష్పగుచ్ఛంతో కలసి అభినందనలు తెలియజేశారు.





# బి.ఆర్.అంబేడ్కర్ చూపిన బాటలో నడుద్దాం

## -జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బత్తుల

**గుంటూరు కలెక్టరేట్, ఏప్రిల్ 14, ప్రభాతవార్త :**

డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ చూపిన బాటలో నడవాలని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బత్తుల దేవానంద్ ఆధ్వర్యంలో పూలమాలలు వేసి ఎంతో ఘనంగా నివాళులర్పించారు. అనంతరం చైర్మన్ బత్తుల దేవానంద్ మాట్లాడుతూ దేశం అభివృద్ధి చెందడం అంటే అద్దాల మేడలు, రంగుల గోడలు కాదు. పౌరుని నైతికాభివృద్ధే నిజమైన దేశాభివృద్ధి అని భారతరత్న డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ అని కొనియాడారు. కార్యదర్శి కె.ఝాన్సీ లక్ష్మి మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాతగా భారతదేశ ఔన్నత్యాన్ని ప్రజాస్వామ్య స్ఫూర్తిని విశ్వవ్యాపితం చేసిన మహోన్నత కీర్తి శిఖరం డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ అని తెలిపారు. కార్యక్రమంలోసీనియర్ సహాయకులు ఎం.సీతారామయ్య, లైబ్రేరియన్స్ ఐ.వి.దుర్గారెడ్డి, ఎన్.నాగిరెడ్డి, ఎం.సంజయ్, జె.పర్వన్ సుల్తానా, పి.కోటేశ్వరీ, పి.సుబ్బారావు, ఎం.వెంకట్రావు, జి.కళ్యాణి, జి.అచ్చమ్మ, తదితరులు పాల్గొన్నారు.



# సిరిపురంలో అంబేడ్కర్ జయంతి వేడుకలు

**మేడికొండూరు, ఏప్రిల్ 14, ప్రభాతవార్త :** మండల పరిధిలోని సిరిపురం గ్రామంలో శుక్రవారం రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ జయంతి వేడుకలు అంబేడ్కర్ యూత్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో సిఐ దాసరి బాలయ్య హాజరయ్యారు. తొలుత అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో భాగంగా దాసరి బాలయ్య మాట్లాడుతూ అంటరానితనం, కుల నిర్మూలన కోసం ఎంతో కృషిచేసిన వ్యక్తి డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ అని ఆ మహనీయుడి జన్మదిన ఎంతో సంతోషదాయకమని అన్నారు. లండన్ విశ్వవిద్యాలయం నుండి డాక్టరేట్ పట్టాలను పొంది చాలా అరుదైన గౌరవాన్ని అంబేడ్కర్ సంపాదించాడని బాలయ్య అన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను అంబేడ్కర్ యొక్క జీవిత విధానాలను తెలియజేస్తూ పిల్లలను విలువలతో కూడిన విద్యకతో చదివించుకోవాలని ఆయన తల్లిదండ్రులకు తెలిపారు. కార్యక్రమంలో జీవిం సంక్షేమ సమితి అధ్యక్షులు పిల్లి రాజు, సాల్మన్‌రాజు, గుడిపూడి శంకర్, సుమన్, ప్రదీప్, లామ్ రవి పాల్గొన్నారు.



# ప్రకృతి వ్యవసాయంపై అవగాహన

**మేడికొండూరు, ఏప్రిల్ 14, ప్రభాతవార్త :** మండల పరిధిలోని సిరిపురం గ్రామంలో ప్రకృతి వ్యవసాయంపై ప్రొఫెషనల్ రీసోర్స్ పర్సన్ రామకృష్ణ ఆధ్వర్యంలో శుక్రవారం రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మేడికొండూరు మండలం సిరిపురం గ్రామంలో డాక్టర్ అంబేడ్కర్ జయంతి సందర్భంగా నవధాన్యాలపై ప్రకృతి వ్యవసాయంలో రైతులు ఆచరించాల్సిన పద్ధతులపై ప్రకృతి వ్యవసాయపద్దతుల్లో 30రకాల నవధాన్యాలు, పిఎండిఎస్ వివిధ రకాల విత్తనాలతో భూములను సాగుచేసుకొని భూసారం పెంచే విషయం రైతులకు రామకృష్ణ క్షుణ్ణంగా వివరించారు. కార్యక్రమంలో తిరుపతిరావు, కొప్పుల జోసెఫ్, వాణి, మేరీ, ఐసిఆర్పిలు, రైతులు పాల్గొన్నారు.

# అంబేడ్కర్ ఆశయాల మార్గంలో సిఎం జగన్

**గుంటూరు కలెక్టరేట్, ఏప్రిల్ 14, ప్రభాతవార్త :**

భిన్నత్వంలో ఏకత్వం గల భారతదేశం, అంబేడ్కర్ రచించిన రాజ్యాంగం కారణంగా ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంగా విరాజిల్లుతున్నట్లు రాష్ట్ర సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ మేరుగ నాగార్జున వెల్లడించారు. ప్రపంచ దేశాల్లో అగ్రగామి దేశంగా నిలబడటానికి ప్రధాన కారణం మన రాజ్యాంగమేనని ఆయన స్పష్టంచేశారు. భారతరత్న, డాక్టర్ బాబా సాహెబ్ అంబేడ్కర్ జయంతి వేడుకలు గుంటూరులో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా నల్లచెరువు కమ్యూనిస్టు బొమ్మల సెంటర్‌లో స్థానిక పార్టీ నేతల యాదాల చిన్న ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్సీ లేళ్ళ అప్పిరెడ్డి తో కలసి మంత్రి మేరుగ నాగార్జున అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం మంత్రిమేరుగ మీడియాతో మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ చూపించిన బాట అందరికీ ఆదర్శనీయమన్నారు. వర్ణవివక్ష, కులవివక్షలను రూపుమాపేందుకు అంబేడ్కర్ రాజ్యాంగం రూపంలో మన దేశానికి ఒక తారకమంత్రం ఇచ్చారన్నారు. గత పాలకులు అంబేడ్కర్ రాజ్యాంగాన్ని పూర్తిగా అపహాస్యం చేసే రీతిలో పరిపాలన కొనసాగించారని మంత్రి ఆరోపించారు. ఎమ్మెల్సీ లేళ్ళ అప్పిరెడ్డి మాట్లాడుతూ వైసీపీ డిఎన్ఏలోనే అంబేడ్కర్ భావజాలం ఉన్నట్లు ప్రకటించారు. రాష్ట్రంలో వైఎస్ జగన్ నేతృత్వంలో ఇటు వైసీపీ అటు ప్రభుత్వం అంబేడ్కర్ ఆలోచనా విధానానికి అనుగుణంగా సమానత్వాన్ని సాధించేందుకు ఎంతగానో కృషి చేస్తున్నాయనేది అందరూ గమనిస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో గుంటూరు నగర మేయర్ కావటి మనోహర్, మిర్చియార్డు చైర్మన్ మద్దిరెడ్డి సుధాకర్‌రెడ్డి, డిప్యూటీ మేయర్ షేక్ సజీల, నూరి ఫాతిమా, రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ అధ్యక్షులు మందపాటి శేషగిరిరావు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బత్తుల దేవానంద్, వైసీపీ విద్యార్థి విభాగం రాష్ట్ర అధ్యక్షులు పానుగంటి చైతన్య, కార్పొరేటర్లు చిష్టి, ఫర్జానా, వేముల జ్యోతి, ఖాజా, టెంట్‌హౌస్ బాబు, నాయకులు యాదాల చెన్నకృష్ణ, యాదాల రాము, అనూప్, కూరపాటి రామరాజు, బండ్లమూడి శ్రీను, లింగాబత్తిన కొండలరావు, దాసరి వెంకట్రావు, హన్ను, సలీం, సాగర్ తదితరులు పాల్గొన్నారు.



**మిర్చి యార్డు నందు ........**

స్వేచ్ఛ, సమానత్వాన్ని జీవిత సూత్రాలుగా గుర్తించిన రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ సామాజిక ప్రజాస్వామ్యాన్ని ఆకాంక్షించారని మిర్చి యార్డు చైర్మన్ మద్దిరెడ్డి సుధాకర్‌రెడ్డి పేర్కొన్నారు. అంబేడ్కర్ 132వ జయంతి సందర్భంగా మిర్చి యార్డు నందు అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత సమాజాన్ని నిరంతరం నడిపిస్తుంది డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ అని, ఆయన భావాలకు మరణం లేదని మిర్చి యార్డు చైర్మన్ మద్దిరెడ్డి సుధాకర్‌రెడ్డి కొనియాడారు. కార్యక్రమంలో మిర్చి యార్డు డైరెక్టర్ ఐ.వెంకటేశ్వరరెడ్డి, సెక్షన్ గ్రేడ్ సెక్రటరీ, కె.శివారెడ్డి, మిర్చి యార్డు ఇన్‌చార్జి డి.సుబ్రహ్మణ్యం గ్రేడ్ 2 సెక్రటరీ, పి.శ్రీకాంత్ అసిస్టెంట్ సెక్రటరీ ఆఫీస్ సిబ్బంది, ఎగుమతి దిగుమతుల యాజమాన్యం, వైసీపీ అభిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# గుంటూరు వార్త



## ప్రతిపౌరుడు స్వేచ్ఛగా, సమానత్వంతో జీవించే రాజ్యాంగాన్ని అందించిన మహనీయుడు

# అంబేడ్కర్

**గుంటూరు, ఏప్రిల్ 14, ప్రభాతవార్త ప్రతినిధి:**

దేశంలో ప్రతిపౌరుడు స్వేచ్ఛగా, సమానత్వంతో జీవించేందుకు అమూల్యమైన రాజ్యాంగాన్ని అందించిన మహనీయుడు డాక్టర్ బి.ఆర్ అంబేడ్కర్ అని జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి కొనియాడారు. శుక్రవారం శ్రీ వెంకటేశ్వర విజ్ఞాన మందిరంలో జిల్లా సాంఘిక సంక్షేమశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన అంబేడ్కర్ 132వ జయంతి సభలో ఆయన ప్రసంగించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యేలు చంద్రగిరి ఏసురత్నం, మేయర్ కావటి మనోహర్‌నాయుడు, ఎమ్మెల్యే మద్దాళి గిరిధర్, రాష్ట్ర మానవహక్కుల కమిషన్ సభ్యులు డాక్టర్ గోచిపాత శ్రీనివాసరావు, రాష్ట్ర ఎస్సీ కమిషన్ సభ్యులు కట్టెపోగు బసవరావు, సంయుక్త కలెక్టర్ జి.రాజకుమారి, అసిస్టెంట్ కలెక్టర్ శివనారాయణ శర్మ, రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ చైర్మన్ మందపాటి శేషగిరిరావు తదితరులు పాల్గొన్నారు. డాక్టర్ అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాల వేసి జ్యోతి వెలిగించి ఘనంగా నివాళులర్పించారు. కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ, ఆనాటి సమాజంలోనే వివక్షతలను ఎదుర్కొని ఉన్నత చదువులు అభ్యసించి దేశానికి ఎనలేని సేవ చేసిన అబేడ్కర్ యావత్తు ప్రపంచానికి ఆదర్శనీయులని తెలిపారు. అవరోధాలను అవకాశాలుగా మార్చుకొన్ని విచక్షణతో ఆత్మస్థైర్యాన్ని కోల్పోకుండా సమాజంలో వివక్షతలు రూపుమాపటానికి , అన్నివర్గాల ప్రజలు దేశంలో హక్కులు , బాధ్యతలతో జీవించటానికి ఎంతోకష్టపడి రాజ్యాంగాన్ని రచించిన డాక్టర్ అంబేడ్కర్‌కు మనస్ఫూర్తిగా నివాళులర్పిస్తున్నామన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే చంద్రగిరి ఏసురత్నం మాట్లాడుతూ, అంబేడ్కర్ దేశానికి అందించిన రాజ్యాంగం ప్రపంచ దేశాలకు ఆదర్శంగా నిలిచిందన్నారు. మేయర్ కావటి మనోహర్ నాయుడు మాట్లాడుతూ, దేశంలోని ప్రజలందరికీ సమాన హక్కులు , అణగారిన అన్నిరంగాల్లో అవకాశాలు, సమాజంలో సమానత్వం డాక్టర్ అంబేడ్కర్ అందించిన రాజ్యాంగం వనలే సాధ్యమైందన్నారు. రాష్ట్రంలో డాక్టర్ అంబేడ్కర్ ఆశయాలను, ఆలోచనలను నూటికి నూరుశాతం సిఎం జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్నారని పేర్కొన్నారు. అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందిస్తున్నారని అన్నారు. గుంటూరు సిటీలోని ప్రజాప్రతినిధులు, అధికారులు, నగరపాలక సంస్థ పాలకవర్గం సహకారంతో అమరావతి రోడ్డులోని డాక్టర్ బి.ఆర్ అంబేడ్కర్ విగ్రహం ఐలాండ్‌ను ఆధునీకరించటంతోపాటు ఆ సెంటర్‌కు డాక్టర్ బి.ఆర్ అంబేడ్కర్ సర్కిల్‌గా నామకరణం చేయటం జరిగిందన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే మద్దాళి గిరిధర్, రాష్ట్ర మానవహక్కుల కమిషన్ సభ్యుడు డాక్టర్ గోచిపాత శ్రీనివాసరావు, రాష్ట్ర ఎస్సీ కమిషన్ సభ్యుడు కట్టెపోగు బసవరావు, జెసి రాజకుమారి, రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ చైర్మన్ మందపాటి శేషగిరిరావు, దళిత నాయకులు బుల్లా రవి, జాతీయ మాలమహానాడు అధ్యక్షుడు ఈమని చంద్రశేఖర్, డిఎంసి మాజీ సభ్యురాలు ప్రశాంతి, డిఆర్బీసి డైరెక్టర్ సాంబశివరావు, డిఎంసి మాజీ సభ్యులు జొన్నలగడ్డ శ్రీకాంత్, అంబేడ్కర్ యువజన సంఘం నాయకులు బత్తుల వీరాస్వామి, రాష్ట్ర మాలదాసుల హక్కుల పోరాట సమితి వ్యవస్థాపకులు శివదాసు, యానాది సంఘం రాష్ట్ర నాయకులు ఏసుబాబు, రాష్ట్ర మాలమహానాడు వ్యవస్థాకులు బత్తుల అనిల్‌బాబు, మాజీ అసిస్టెంట్ రిజిస్ట్రార్ లాం ప్రకాష్‌రావు, సంగారాభేరి సేవాలాల్ సమితి అధ్యక్షుడు రమావత్ కృష్ణానాయక్, ఎంఆర్పీఎస్ రాష్ట్ర నాయకులు గండి కోటేశ్వరరావు, మాలమహానాడు జాతీయ అధ్యక్షుడు గోళ్ల అరుణ్‌కుమార్, దళిత నాయకులు గుండెమెడ బాలస్వామి తదితరులు మాట్లాడారు. అడవి తక్కెళ్లపాడులోని అంబేడ్కర్ గురుకుల పాఠశాలలో విద్యను అభ్యసించి మద్రాసు ఐఐటిలో ఇంజనీరింగ్ సీటు పొందిన పి.ఆదిత్యాను, హిమాలయ పర్వాతాలు అధిరోహించిన తిప్పబత్తిని చరణ్యను, న్‌సిసిలో బెస్ట్ షూటర్ అవార్డు పొందిన కళ్యాణి ని జిల్లా కలెక్టర్ వేణగోపాల్‌రెడ్డి తదితరులు ఘనంగా సన్మానించారు.. రెవెన్యూ ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన పోటీలోలన విజేతలకు బహుమతులు అందజేశారు. విభిన్న ప్రతిభావంతుల సహాయక కార్పొరేషన్ చైర్‌పర్సన్ ముంతాజ్ పఠాన్, రాష్ట్ర కుమ్మరి శాలిహాన కార్పొరేషన్ చైర్మన్ మండేపూడి పురుషోత్తం, సాంఘిక సంక్షేమ శాఖ ఉప సంచాలకులు మధుసూదనరావు, దళిత నాయకులు, జిల్లా అధికారులు, విద్యార్థులు పాల్గొన్నారు.







# తాడికొండ వైకాపాలో ముదురుతున్న వర్గపోరు

**తుళ్లూరు, ఏప్రిల్14, ప్రభాతవార్త:** రాజధాని అమరావతి నియోజవకర్గమైన తాడికొండ నియోజకవర్గంలో శుక్రవారం జరిగిన అంబేడ్కర్ జయంతి కార్యక్రమాలతో అధికార వైఎస్సార్ సీపీలో అంతర్గత విభేదాలు మరోసారి బహిర్గతమయ్యాయి. తాడికొండ నియోజవర్గం వ్యవహారం అధికార వైసీపీకి మరోసారి తలనొప్పిగా మారింది. తొలి నుంచే తాడికొండ నియోజకవర్గంలో గ్రూపుల గోల ఉంది. ముఖ్యంగా వైఎస్సార్ సీపీ అధికారంలోకి వచ్చాక ఆ పార్టీలో వర్గపోరు మరింత ముదిరింది. పార్టీ ఆవిర్భావం నుంచి కష్ట పడ్డ వారిని ఎమ్మెల్యే శ్రీదేవి దూరంపెట్టిందని అదిష్టానానికి ఫిర్యాదులు వెల్లువెత్తాయి. అదిష్టానం కూడా పలుమార్లు చూసీ చూసీ.. సీనియర్ నేత, మాజీ మంత్రి డొక్కా మాణిక్యవరప్రసాద్‌ను అదనపు సమన్వయకర్తగా నియమించారు. ఎమ్మెల్యే శ్రీదేవి వర్గం నిరసనలు తెలపడం వలనో.. డొక్కాపై కూడా అదిష్టానానికి పలు ఫిర్యాదులు వెలడం వలనో నెలల వ్యవధిలోనే కత్తెర సురేష్ కుమార్‌ను అదనపు సమన్వయకర్తగా, డొక్కాను గుంటూరు జిల్లా అధ్యక్షుడిగా నియమిస్తున్నట్టు.. వైఎస్సార్ సీపీ అదిష్టానం మరో ప్రకటన చేసింది. ఇదే సమయంలో ఎమ్మెల్యే శ్రీదేవి క్రాస్ ఓటింగ్ చేసిందనే ఆరోపణలతో అదిష్టానం ఆమెను పార్టీ నుంచి సస్పెండ్ చేయడం, డొక్కా మాణిక్యవరప్రసాద్‌కు ఎమ్మెల్సీ పదవీ కాలం ముగిసినా ఆయనకు ప్రభుత్వం తరపున ఎటువంటి పదవి ఇవ్వకపోవడంతో నియోజకవర్గంలో కత్తెర సురేష్ హవాకు దాదాపుగా లైన్ క్లియర్ ఆయింది. దీంతో కత్తెర సురేష్‌కుమార్ నియోజకవర్గంలో పూర్తి స్థాయి పట్టు సాధించడంతో పాటు కార్యకర్తలను, నాయకులను ఒకే తాటిపై నడిపిస్తారని అదిష్టానం ఆశించింది. కానీ నియోజకవర్గంలో ఆయనకు వ్యతిరేకంగా మరో వర్గం పోటాపోటీ కార్యక్రమాలు చేస్తుండడం అదిష్టానానికి తలనొప్పిగా మారింది. కత్తెర సురేష్ వ్యవహార శైలిపై అదిష్టానానికి, పార్టీ ముఖ్యనేతలకు ఇప్పటికే పలుమార్లు ఫిర్యాదులు చేశామని వైఎస్సార్ సీపీలోని మరో వర్గం నేతలు బహిరంగంగానే విమర్శిస్తున్నారు. ఆయనతో కలిసి పనిచేయడానికి తాము సిద్ధంగా ఉన్నామని.. కానీ కార్యక్రమాల సమాచారం, పార్టీ వ్యవహారాల సమాచారం సమన్వయకర్త కార్యాలయం నుంచి తమకు రావడం లేదని ఆరోపిస్తున్నారు. నియోజకవర్గంలో గడపగడపకు మన ప్రభుత్వం నిర్వహిస్తుంటే సమన్వయకర్త పక్కన నాయకులు, కార్యకర్తలు లేక వెలవెలబోతుందంటున్నారు. ఇదిలా ఉంటే తుళ్లూరు మండల పరిధిలో ఇళ్ల స్థలాల రీ వెరిఫికేషన్ అంటూ దాదాపు 800 మంది లబ్ధిదారులను తొలగించేశారు. ఈ అంశం రాజధానిలో ప్రస్తుతం చర్చానీయాంశంగా మారింది. దీనిపై వైఎస్సార్ సీపీ గుంటూరు జిల్లా కార్యదర్శి నాయుడు నాగేశ్వరరావు(తుళ్లూరు మండల వైఎస్సార్ సీపీ నేత) మాట్లాడుతూ తుళ్లూరు మండల పరిధిలో 800 మంది లబ్ధిదారులను అధికారులు తొలగిస్తే నియోజకవర్గంలో ప్రజల తరపున ప్రశ్నించే నేత కరువయ్యాడన్నారు. 800 మంది కూడా వైఎస్సార్ సీపీ సానుభూతిపరులే అని.. రానున్న రోజుల్లో వారి ఇళ్ల వద్దకు వెళ్లి ఓట్లు అడిగే పరిస్థితి ఉంటుందా అన్నారు. టీడీపీ హయాంలో టీడీపీ కార్యకర్తలకు టిడ్కో ఇళ్ల పేరుతో లబ్ధి జరిగిందని.. వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో వైఎస్సార్ సీపీ సానుభూతిపరుల పేర్లను తొలగిస్తున్నా చూస్తూ ఉండడం తప్ప ఏం చేయలేని పరిస్థితి దాపురించిందన్నారు. ఈ విషయాలన్నింటిని అదిష్టానం దృష్టిలో పెడతామని తెలిపారు. ఏదేమైనా రాజధాని సీటు వైఎస్సార్ సీపీ మరోసారి కొట్టాలంటే నియోజకవర్గంలోని నేతలందరూ ఒకేతాటిపై ఉంటే తప్ప టీడీపీని ఢీకొనే పరిస్థితి లేదు.



# బిపి మండల్ కమీషన్ సిఫారసులు అమలుచేయాలి

**గుంటూరు విద్య, ఏప్రిల్ 14, ప్రభాతవార్త :** బిపీ మండల్ వర్ధంతి సందర్భంగా బిపి మండల్ స్టడీ సర్కిల్ ఆధ్వర్యంలో శ్రీనగర్ 3వలైనులో స్టడీ సర్కిల్ డైరెక్టర్ తోట కోటేశ్వరరావు అధ్యక్షతన నివాళి కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా బిపి మండల్ విగ్రహానికి తోట కోటేశ్వరరావు, ఓబిసి సంఘం జాతీయ అధ్యక్షులు అంగిరేకుల వరప్రసాద్ యాదవ్, బిసీ నేతలు వైకే, బిసీ చైతన్య సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిరుతగట్ల వాసు, బిసీ ఉద్యోగుల సంఘం నేత పరమేశ్వరరావు, బిసి ఉద్యోగుల సంఘం రాష్ట్ర గౌరవాధ్యక్షులు పివి రమణయ్య, డాక్టర్ ఆలా వెంకటేశ్వర్లు, జూపూడి శ్రీనివాసరావు, కారసాల రమేష్, బి.వీరాస్వామి, దొంత సురేష్ తదితరులు పాల్గొని బిపి మండల్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమగ్ర కులగణనలో బిసి జనగణన చేపట్టాలని రాష్ట్రప్రభుత్వం వేంటనే దీనికి సంబంధించి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఓబిసిల అభ్యున్నతికి ఉపయోగపడే విధంగా బిపి మండల్ కమీషన్ సిఫార్సు చేసిన 40సిఫార్సులను ఇప్పటివరకు ఏ ప్రభుత్వం కూడా అమలు చేయడానికి ముందుకు రావడం లేదని ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బిపి మండల్ కమీషన్ సిఫార్సులను అన్నిటిని అమలుచేసే విధంగా కృషిచేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బిసి నాయకులు గంటా ప్రసాద్, సాంబశివరావు, సత్యనారాయణ, మేకల సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

**గుంటూరు విద్య, ఏప్రిల్ 14, ప్రభాతవార్త :**

స్థానిక రైలుపేట కన్నా ఇంగ్లీషు మీడియం పాఠశాల్లో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ 139వ జయంతిని ఘనంగా నిర్వహించారు. విద్యార్థులకు వ్యాసరచన వకృత్వ, క్రీడలు, క్విజ్ తదితర అంశాల్లో అంబేడ్కర్ జీవితంపై పోటీలు నిర్వహించి ముఖ్యఅతిధి శాసనమండలి సభ్యులు డొక్కా మాణిక్య వరప్రసాద్ చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అతి పేదరికం నుండి విద్య ద్వారా ప్రపంచ మేధావిగా, నేతగా ఎదిగిన డాక్టర్ అంబేడ్కర్ జీవితాన్ని విద్యార్థులు ఆదర్శంగా తీసుకోవాలని కోరారు. భారతీయ సమాజంలో ఉన్న కుల ఆర్థిక సామాజిక అసమానతలను పారద్రోలే క్రమంలో విద్యార్థులు యువత రాజ్యాంగ స్ఫూర్తితో ఎదగాలని తెలియజేశారు. పాఠశాల డైరెక్టర్ కన్నా మాట్లాడుతూ పాఠశాల విద్యతోపాటు సామాజిక అవగాహన కలిగి కార్యక్రమాల్లో భాగంగా రాజ్యాంగం యొక్క ప్రాధాన్యతను విద్యార్థులకు తెలిసేలా పోటీలు నిర్వహించామని బహుమతులు అంబేడ్కర్ ఆలోచనలను పుణికి పుచ్చుకున్న నాయకుడు మాణిక్య వరప్రసాద్ చేతుల మీదుగా అందివ్వడం విద్యార్థులకు స్ఫూర్తివంతంగా ఉందని వివరించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కె.శ్రీదేవి, ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# బడుగు,బలహీన వర్గాల అశా జ్యోతి అంబేడ్కర్

**పెదకాకాని, ఏప్రిల్14, ప్రభాతవార్త:** పెదకాకాని సెంటర్‌లో డా.బి.ఆర్.అంబేడ్కర్ విగ్రహవద్ద 132వజయంతి వేడుకలను ఘనంగా తెలుగుదేశం పార్టి నాయకులు నిర్వహించారు. జయంతి సందర్భంగా మండల తెలుగుదేశం కార్యలయంలో అంబేడ్కర్ చిత్రపటానికి, పెదకాకానిగ్రామంలో గల లూదర్‌గిరికాలనీ, వెంగళరావు నగర్ వద్ద వున్న అంబేడ్కర్ విగ్రహలకు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించిన్నారు, ఈసందర్భంగా మండల అధ్యక్షుడు వలివేటి మురళి మాట్లాడుతూ బడుగు బలహీనవర్గాల అభ్యున్నతికి ఎనలేని కృషి చేసిన వ్యక్తి, అసమానతలు, అంటరానితనంపై అలుపెరుగని పోరాటం చేసిన మహవ్యక్తిడా.బి.ఆర్.అంబేడ్కర్ అని తెలిపారు. యువత ఆ మహనీయుని సేవలను స్మరించుకొవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశంపార్టి రాష్ట్ర, జిల్లా, నియోజవర్గం, మండల. గ్రామనాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు. అభిమానులు పాల్గొన్నారు.



# ప్రపంచ మేధావి భారతరత్న డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్

**గుంటూరు విద్య, ఏప్రిల్ 14, ప్రభాతవార్త :** ప్రపంచ మేధావి భారతరత్న డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ 132వ జయంతి సందర్భంగా నల్లపాడు ఎస్సీ కాలనీలో సమాజ చైతన్య సంఘం ఆధ్వర్యంలో అంబేడ్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా నల్లపాడు ఎస్సీ కాలనీలో కమ్యూనిటిహాల్ దగ్గర అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి, విగ్రహ నిర్మాణం కొరకు శంకుస్థాపన చేశారు. 132వ జయంతిని పురస్కరించుకొని యువత ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమానికి సమాజ చైతన్య సంఘం రాష్ట్ర అధ్యక్షులు గుంటూరు పరిశుద్ధరావు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతరత్న ప్రపంచ మేధావి డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్‌ను ఆదర్శంగా తీసుకొని ప్రతి ఒక్కరూ చదువులో ముందుండాలని, అలాగే ఆయన ఆశయాలను కొనసాగిస్తూ ప్రతి ఒక్కరూ వారు చేసే రంగాల్లో అభివృద్ధి చెందుతూ మన ప్రాంతాభివృద్ధికి చేయూత నందించాలని కోరారు. నల్లపాడు ఎస్సీ కాలనీలో అంబేడ్కర్ విగ్రహానికి శంకుస్థాపన చేయడం ఎంతో సంతోషకరం అని మాల మహానాడు రాష్ట్ర నాయకులు సొంగ వెంకట రమణ, యువత కొనియాడారు. నీచు పాపయ్య, నీచు వినోద్, సొంగరాజు, యనమల కోటయ్య, తురక పున్నయ్య, కొమెర్లశ్రీను, తురక వివేక్, అంకం శౌరీబాబు, ఎస్సీ కాలని ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



# తెలుగుదేశం పార్టీలో చేరికలు

**-రాష్ట్రంలో అరాచక వైసిపి పాలనతో ప్రజలు విరక్తి చెందారు**



**బాపట్ల,ఏప్రియల్14,ప్రభాతవార్త :** రాష్ట్రంలో ని ప్రజా వ్యతిరేక విధానాలు,అరాచక వైసిపి పాలనతో ప్రజలు పూర్తిగా విరక్తి చెందారని బాపట్ల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జ్ వేగేశన నరేంద్ర వర్మ అన్నారు.మండల పరిధిలోని ఈతేరు గ్రామానికి చెందిన సుమారు 15 కుటుంబాలు శు క్రవారం నరేంద్రవర్మ అధ్వర్యంలో తెలుగుదేశం పార్టీలో చేరారు.ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారికి నరేంద్రవర్మ పార్టీకండువా కప్పి సాదరంగా అహ్వానించారు.ఈ సందర్భంగా నరేంద్రవర్మ మాట్లాడుతూ ఈతేరు గ్రామం దాసు నగర్ కు చెందిన వైసిపి నాయకులు బత్తుల,మధు,కట్ల సురేష్ అధ్వర్యంలో సుమారు 15 కుటుంబాలు టిడిపిలోకి చేరారన్నారు. దళిత జాతి ముద్దు బిడ్డ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఇంత మంది పార్టీలో చేరడం చాలా సంతోషంగా ఉందన్నారు. బాపట్ల నియోజకవర్గంలో రోజురోజుకు తెలుగుదేశం పార్టీ బలోపేతం అవుతుందన్నారు. మనమంతా కలిసి కట్టుగా పనిచేస్తే రాబోయే రోజుల్లో భారీ మెజార్టీతో మనం ఘన విజయం సాధించే అవకాశం ఉందన్నారు.రాష్ట్రంలో వైసిపి విధానాలు నచ్చక ,అరాచక పాలనతో ప్రజలంతా విరక్తి చెందారన్నారు.టిడిపి అధికారంలోకి వస్తేనే మరలా రాష్ట్రం గాడిన పడుతుందని అందరూ భావిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు ముక్కామల సాంబశివరావు,గోలపల శ్రీనివాసరావు,పార్టీ నాయకులు,కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

# బడుగు,బలహీన వర్గాల అశా జ్యోతి అంబేద్కర్

**--కెఎల్‌యు రిజిస్ట్రార్ డాక్టర్ కె.సుబ్బారావు**



**తాడేపల్లి, ఏప్రిల్ 14, ప్రభాతవార్త :** చదువు ద్వారానే సమ సమాజ స్థాపన సాధ్యమని నమ్మిన దార్శనికుడు డాక్టర్ బీమ్‌రావ్ అంబేద్కర్ అని కెఎల్ విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ డాక్టర్ కె.సుబ్బారావు అన్నారు. శుక్రవారం వర్శిటీలోని సెంట్రల్ గ్రంధాలయ భవనం వద్ద నిర్వహించిన అంబేద్కర్ జయంతి వేడుకలకు ముఖ్యఅతిధిగా హాజరైన ఆయన విద్యార్థులనుద్దేశించి మాట్లాడారు. ఈ సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.వర్శిటీలో బిసి ఎఎస్ కళాశాల్లో అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.కార్యక్రమానికి హాజరైన కేంద్రీయ ఉద్యా విశ్వవిద్యాలయ ఆచార్యులు డాక్టర్ ఎస్.ఆర్.సుభాని, విశ్వవిద్యాలయ వైస్ చాన్సలర్ డాక్టర్ జి.పార్ధసారధివర్మ,ప్రో వైస్ డాక్టర్ ఎన్.వెంకటరామ్,రిజిస్ట్రార్ డాక్టర్ కె.సుబ్బారావు,డిప్యూటీ రిజిస్ట్రార్ డాక్టర్ బి.శేఖర్‌బాబు,ఎంహెచ్‌ఎస్‌డిన్ డాక్టర్ ఎం.కిషోర్‌బాబు,విద్యార్థి సంక్షేమ విభాగాధిపతి,డాక్టర్ సిహెచ్ హనుమంతరావు పాల్గొన్నారు.

# జగనన్నే మా భవిష్యత్తు - కార్యక్రమం ప్రారంభం



**మంగళగిరి, ఏప్రిల్ 14, ప్రభాతవార్త :** మంగళగిరి 7వ సచివాలయం పరిధిలో జగనన్నే మా భవిష్యత్తు మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమాన్ని ఆప్కో ఛైర్మన్ వైఎస్‌పి రాష్ట్ర చేనేత విభాగం అధ్యక్షులు గంజి చిరంజీవి ప్రారంభించారు. ఇంటింటికీ తిరుగు తూ జగనన్న పాలనలో ప్రజలకు జరిగిన మంచిని తెలుసుకొని,వారి మనసులో మాటను నోట్ చేసుకొని వారి యొక్క పర్మిషన్‌తో వారి ఇంటికి ఫోన్ స్టిక్కర్ అంటించి 82960 82960కి మిస్డ్ కాల్ ఇచ్చి జగనన్నకు మద్దతు తెలియజేస్తున్నారు.కార్యక్రమంలో కౌన్సిలర్ గంజి ఆనంద్,చింతకింది సాయి,సంగాబత్తు ని సాయి,ఉప్పుమహేష్,వార్డ వాలంటీర్లు,వైసీపీ నాయకులు,కార్యకర్తలు,అభిమానులు పాల్గొన్నారు.

# 100 మందికి చీరలు పంపిణీ

**అమృతలూరు, ఏప్రిల్ 14, ప్రభాతవార్త :** రంజాన్ పండుగ నేపధ్యంలో మండల పరిధిలోని 100 మంది పేద మహిళలకు తెనాలికి చెందిన జాఫర్ సాదిక్ బాషా ముస్లింమైనార్టీ వెల్ఫేర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో చీరలు పంపిణీ చేశారు. శుక్రవారం మండల కే ంద్రమైన అమృతలూరు ముస్లిం కమ్యూనిటీ హాల్‌లో మాజీ ఎంపిపి మైనేని రత్నప్రసాద్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ట్రస్ట్ ఛైర్మన్ జనాబ్ ఖలీల్ మాట్లాడుతూ ముస్లింలలో పేదలకు 4 రకాల సేవా కార్యక్రమాలు తమ ట్రస్ట్ తరపున చేస్తున్నట్లు తెలిపారు. ముస్లిం సోదరీమణులలో పేదరికానికి వివాహం కొరకు రూ.50వేలు విలువచేసే సామాగ్రి మండలంలోని 2 కుటుంబాలకు చొప్పన పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. పేద విద్యార్థులు చదువునిమిత్తం సహాయం చేస్తున్నామన్నారు. పేదలైన ముస్లిం సోదరులు మృతిచెందిన నేపధ్యంలో వారి అంత్యక్రియలకు కూడా తమ ట్రస్ట్ తరపున సహాయం చేస్తున్నట్లు తెలిపారు. ఇటువంటి సేవా కార్యక్రమాలు చేస్తున్న ట్రస్ట్ నిర్వాహకులను మైనేని రత్నప్రసాద్ అభినందించారు. ఈ కార్యక్రమంలో షేక్ అబ్దుల్ రవూఫ్, అబ్బాస్, జిలాని, నఫీజ్, ఆర్ఎంపి బాషా, రంజాన్, కరీముల్లా, మౌలాలి తదితరులు పాల్గొన్నారు.

# సేవా దృక్పదమే లక్ష్యంగా అన్నప్రసాద వితరణ

**తెనాలి, ఏప్రియల్ 14, ప్రభాత వార్త :** ఆధ్యాత్మిక చింతనతో పాటు సామాజిక బాధ్యతగా ప్రతి నెల రెండవ శుక్రవారం అన్నప్రసాద వితరణకు తగు ప్రాధాన్యం కల్పిస్తున్నామని ఆలయ కమిటీ అధ్యక్షులు గుమ్మడి రమేష్ అన్నారు. స్థానిక శివాజీచౌక్‌లోని కాళీమాత ఆలయం కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం అన్నప్రసాద వితరణ సేవలను ప్రారంభించారు. ఈ సందర్భంగా గుమ్మడి రమేష్ మాట్లాడుతూ కాళీమాత ఆలయ కమిటీ నిర్వహణలో అన్నప్రసాద సేవలకు తగు ప్రాధాన్యం కల్పించడం జరిగిందన్నారు. ఆధ్యాత్మిక సేవతో పాటు సామాజిక సేవ కూడా చేయడం తమకు లభించిన అదృష్టంగా భావిస్తున్నామన్నారు. కాళీమాత అనుగ్రహంతో మరిన్ని మంచి సేవా కార్యక్రమాలను కమిటీ ద్వారా కొనసాగిస్తామన్నారు. కార్యక్రమంలో ఆలయ కార్యదర్శి శ్రీనివాసరావు, కమిటీ సభ్యులు నిరంజన్, మెడికల్ సుబ్బారావు, టి.రామకృష్ణ, సి.హెచ్.హనుమంతు, కందేపు సీతారామయ్య, సుంకర రాజాబాబు, నక్కా వెంకటేశ్వర్లు, అంకిరెడ్డి, వెంకట్రావు, వై.శివాజీ, అడపాల నాగేశ్వరరావు, ఎన్.గోపాలరావు పాల్గొన్నారు.

# ఉస్మానియా మసీదుకు ఎమ్మెల్యే శివకుమార్ వితరణ



**తెనాలి, ఏప్రియల్ 14, ప్రభాత వార్త :** రంజాన్ పవిత్ర మాసాన్ని పురస్కరించుకుని స్థానిక రామలింగేశ్వరపేట ఖాజానగర్‌లోగల ఉస్మానియా మసీదులో శుక్రవారం ఎమ్మెల్యే శివకుమార్ ప్రత్యేక ప్రార్ధనలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మసీదు కమిటీ పెద్దలు ఎమ్మెల్యే శివకుమార్ సాదర స్వాగతం పలికారు. 15వ వార్డు కౌన్సిలర్ గుంటూరు కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్న ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే శివకుమార్ రంజాన్ కానుకగా ఉస్మానియా మసీదుకు రూ.25వేలను మద పెద్దలకు అందజేసి పవిత్ర రంజాన్ మాస శుభాకాంక్షలు తెలిపారు.

# మల్లేశ్వరారవుకు ఎన్టీఆర్ పురస్కారం



**తెనాలి, ఏప్రియల్ 14, ప్రభాత వార్త :** శకపురుషుడి శత జయంతి మహోత్సవాల్లో భాగంగా శుక్రవారం పెమ్మసాని ధియేటర్‌లో మనుషులంతా ఒక్కటే చిత్రాన్ని ప్రదర్శించారు. దర్శకరత్న దాసరి నారాయణరావు దర్శకత్వంలో సరికొత్త పంధాలో రూపొందిన చిత్రంగా ఎంతో మందిని ప్రభావితం చేసిన మనుషులంతా ఒక్కటే చిత్రాన్ని వీక్షించేందుకు అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. విరామ సమయంలో ప్రముఖ పౌరాణిక, నాటక కళాకారుడు యర్రు మల్లేశ్వరరావును ఎన్టీఆర్ పురస్కారంతో ఘనంగా సత్కరించారు. కాటం రవికుమార్, జొన్నా శ్రీను, బి.శ్రీను, బలగొని జగదీష్, గిరి ఆంజనేయులు, వినుకొండ శ్రీరామమూర్తిలు సత్కార కార్యక్రమాన్ని నిర్వహించగా పెమ్మసాని పోతురాజు డాక్టర్ అయినాల మల్లేశ్వరరావు, ఎస్.సాంబశివరావు, ఈదర శ్రీనివాసరావు, ఎన్టీఆర్ జగన్, దేవిశెట్టి భాస్కర్, గుమ్మడి ప్రసాద్, నల్లూరి శ్రీనివాస్, యం.రాఘవరావు, దాసరి నరసయ్య పాల్గొన్నారు.



బాపట్ల జిల్లా వార్త
• వేమూరు • రేపల్లె • బాపట్ల • పర్చూరు • అద్దంకి • చీరాల

# బాపట్ల జిల్లా నూతన కలెక్టర్‌గా పి.రంజిత్‌భాషా



**బాపట్ల.ఏప్రియల్10,ప్రభాతవార్త :** బాపట్ల జిల్లా నూతన కలెక్టర్‌గా పి.రంజిత్‌భాషా పదవీ బాధ్యతలు శుక్రవారం చెపట్టారు.జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని కలెక్టర్ చాంబర్‌లో మద్యాహ్నం 3 గంటల ప్రాంతంలో ఆయన బాధ్యతనలు స్వీకరించారు. కృష్ణాజిల్లా కలెక్టర్‌గా పనిచేస్తూ బదిలీపై బాపట్ల జిల్లా కలెక్టర్‌గా బాద్యతలు చెపట్టారు.నూతనంగా బదిలీ పై వచ్చిన కలెక్టర్ పి.రంజిత్ భాషాను జిల్లారెవిన్యూ అధికిఆరి లక్ష్మిశివజ్యోతి,దా ్వమా పిడి శంకర్‌నాయక్,వ్యవసాయ శాఖ జెడి అబ్దుల్ సత్తార్,పశుసంవర్ధక శాఖ జెడి హానుమంతరావు,మత్స్య శాఖ జెడి సురేష్,జిల్లా పంచాయితి అధికారిరమేష్,రెవిన్యూ డివిజన్ అధికారులు రవీంద్ర,సరోజిని,పార్ధసారధి,తహాశీల్దార్‌లు పూలమాలలతో అభినందించారు.

# బడుగు,బలహీన వర్గాల అశా జ్యోతి అంబేద్కర్

**బావట్ల.ఏప్రియల్14,ప్రభాతవార్త :** అనేక మతాలు,కులాలు,భాషలు గల భారత దేశం సుభిక్షంగా బిన్నత్వంలో ఎకత్వంగా ఉన్నారంటే భారత రాజా ్యంగ నిర్మాణ,ప్రపంచ మేధావి డాక్టర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగమే నన్నారు.భారత దేశం ఉన్నతం కాలం ఆయన పేరును మర్చిపోలేమన్నారు. భారత దేశానికి దారి చూపిన దర్శనికుడు రాజా ్యంగ నిర్మాత,ప్రపంచ మేధావి డాక్టర్ అంబేద్కర్ అని మాజి డిప్యూటీ స్పీకర్ కోనా రఘుపతి అన్నారు. అంబేద్కర్ 132వ జయంతి మహోత్సవాల సందర్భంగా నియోజకవర్గ స్థాయిలో శుక్రవారం వైసిపి అద్వర్యంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు.ద్విచక్రవాహన ర్యాలీ పట్టణంలోని చీల్‌రోడ్డు,తవ్వకాలువ,పాత బస్టాండ్,గడియార స్థంబం మీదుగా అంబేద్కర్ సెంటర్ వరకు సాగింది అక్కడ ఉన్న అంబేద్కర్ విగ్రహావద్ద కోనా రఘుపతి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అక్కడి నుంచి ర్యాలీగా రైల్వేస్టేషన్ వద్దగల అంబేద్కర్ విగ్రహం వద్దకు చేరుకుని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా కోనా రఘుపతి మాట్లాడు తూ అంబేద్కర్ ఆశయాలను అనుసరించవలసిన బాధ్యత ప్రతిఒక్కరిపై ఉందన్నారు. అంతటి మహానుబావుడిని నిరంతరం స్మరించుకుంటూనే ఉండాలన్నారు. అతని ఆశయాలు,దోరణినీని తప్పక అమలు పర్చాలన్నారు.ప్రతి ఒక్కరికి కూడు,గూడు,గుడ్డ కల్పించాలన్నాదే ఆయన అశయమన్నారు.ఆయన సిద్దాంతాలను పాటించాలన్నారు. పేద బ డుగు,బలహీన వర్గాల మద్య ఆర్దిక అసమానతలు తొలగించి అందరికి సమాన అవకాశాలు కల్పించాలని ఆయన అలోచించారన్నారు. అంబేద్కర్ ఈజం అంటే పేద వాడి పక్షాన నిలబటం,కులమతాలకు అతీతంగా నిలబడటంఅని అన్నారు. ఈ నాల్గు సంవత్సరాల పాలనలో నిజమైన అంబేద్కర్ వాది ఎవరైనా ఉన్నారంటే మన ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మాత్రమేనన్నారు. ఈ నాల్గు సంవత్సరాల కాలంలో ఎవరెన్ని ఎన్ని కుట్రలు పన్నినా,ఎన్ని మాటలు మాట్లాడినా పేద వాడి పక్షాన నిలబడిన సిఎం వైఎస్‌జగన్ అనిఅన్నారు. ఎసీ ్స,బీసీ,మైనార్టీలు నా సోదరులు అని చెప్పగల్గిన నాయకుడు జగన్ అని అన్నారు. అంబేద్కర్ అలోచనా విధానాలు కల్గిన ముఖ్యమ ంత్రి మనకుదోరకటం మన అదృష్టమన్నారు. ఆయన నడిచిన మార్గంలోనే మనమందరం నడుద్దామన్నారు. అనంతరం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఆయన ప్రారంబించారు.ఈ కార్యక్రమంలో నాయకులు,దగ్గుమల్లి జోసఫ్ కెనడి,పెరికల జోసఫ్, స్టాన్లీవిమల్ కుమార్,కాగిత సుధీర్‌బాబు,చింతర రాజశేఖర్,మాల్యాద్రి,జోగి రాజా,వడ్డిముక్కల డేవిడ్, గొర్రిముచ్చు పుష్పరాజ్యం, కార్యకర్తలు, యువత,తదితరులు పాల్గోన్నారు.

**తెదేపా ఆధ్వర్యంలో.....** అట్టడుగు వర్గాల హాక్కుల కోసం తన జీవితాన్ని అంకితం చేసిన దార్శికుడు భారత రాజ్యాంగ నిర్మాత



బిఆర్ అంబేద్కర్ అని బాపట్ల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జ్ వేగేశన నరేంద్రవర్మ అన్నారు. భారత రాజ్యాంగా అంబేద్కర్ 132వ జయంతి సందర్బంగా నియోజకవర్గంలోని ప్రతి మండలంలో,పట్టణంలో టిడిపి అధ్వర్యంలో శుక్రవారం జయంతి వేడుకలను ఘనంగా నిర్వహంచారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గోన్ననరేంద్రవర్మ తోలుత పార్టీ కార్యలయంలోని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి కార్యకర్తలు,నాయకులతో కలిసి ద్విచక్రవాహనం,కార్లర్యాలీతో జమ్ములపాలెం ఫ్లైవోవర్ వద్దగల అంబేద్కర్ విగ్రహానికి గజమాలను ప్రోక్లేయిన్ ద్వారా వేసి నివాళులు అర్పించారు. ర్యాలీగా రైల్వే స్టేషన్ వద్దగల అంబేద్కర్ విగ్రహం వద్దకు చేరుకుని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ అట్టడుగు వర్గాల హాక్కుల కోసంతనజీవితాన్ని అంకితం చేసిన దార్మనిక నాయకుడు,సంఘసంస్కర్త అంబేద్కర్ అని అన్నారు. సామాన్య ధళిత కుటుంబంలో జన్మించిన అంబేద్కర్ నాడు దేశంలో ఉన్న సామాజిక పరిస్థితులు మూలంగా వర్గ వివక్ష,సామాజిక బహిష్కరణ ఎదుర్కోని ఎన్నో కష్టాలు అనుభవించారన్నారు. చదువు ద్వారానే సమ సమాజస్థాపన సాధ్యమని నమ్మి దళితులకు విద్యను





అందించేందుకు వారికి రాజకీయ అవకాశాలు కల్పించడానికి ఎంతగానో కృషి చేశారన్నారు. దేశానికి స్వాతంత్ర్యము సిద్దించిన తరువాత మొట్టమొదటి న్యాయశాఖ మంత్రిగా న్యాయవ్యవస్థ నిర్మాణం లో కీకల పాత్ర పోషించారన్నారు.ఆయన ప్రవేశపెట్టిన ప్రగతిశీల చట్టం వలన మహిళలకు వారసత ్వం గా ఆస్తి హాక్కును అందించారన్నారు. రాజ్యాంగ ముసాయిదా కమిటీ ఛైర్మన్ గా రాజ్యాంగ నిర్మాణంలో కీకలపాత్రపోషించి పౌరులందరికి సమానత్వం సామాజిక న్యాయం అందేలా చేసి కోట్లాది మందికి స్పూర్తి_గా నిలిచిన అదర్శప్రాయులు అంబేద్కర్ అని అన్నారు. ఆయనను స్పూర్తిగా తీసుకుని మనమందరం ఆయనఅడుగు జాడల్లో నడుస్తూ వారి ఆశయ సాధనకు కృషి చేద్దామని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో పట్టణ,బాపట్ల,కర్లపాలెం,పిట్టలవానిపాలెం మండలాల నాయకులు,కార్యకర్తలుతదితరులు పాల్గొన్నారు.

# భారతదేశాన్ని ఏకతాటిపైకి తెచ్చిన ఘనత అంబేద్కర్‌దే

**- మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్**



**పొన్నూరు, ఏప్రిల్ 14,ప్రభాతవార్త:** భిన్న జాతులు, కులాలు, మతాల సమ్మేళనంగా ఉన్న భారతదేశాన్ని ఒకే తాటిపైకి తెచ్చిన ఘనత భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్‌కు దక్కుతుందని మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ అన్నారు. స్థానిక ఐలాండ్ సెంటర్‌లో జరిగిన అంబేద్కర్ జయంతి ఉత్సవాలలో ఆయన పాల్గొని మాట్లాడారు. భారతదేశం మొత్తం ఏకతాటిపైకి నడవడానికి ప్రధాన కారణం భారత రాజ్యాంగమేనన్నారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ భారతజాతికి ప్రతినిధి అని, ఆయనను ఒక కులానికో, ఒక ప్రాంతానికో, వర్గానికో ప్రతినిధిగా చూడడం సబబు కాదన్నారు. ఆనాటి సాంఘిక దురాచారాలు, కట్టుబాట్లు అధిగమించి ముందుకు సాగిననేత అంబేద్కర్ అని చెప్పారు. అంబేద్కర్ ఆలోచనలు, ఆశయాలను ముందుకు తీసుకెళ్ళాలని పిలుపు నిచ్చారు. ఎందరో మేధావులు, విశ్రాంత ఉద్యోగులు ముందుకొచ్చి పోరాడిన ఫలితంగా ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ చట్టం రూపకల్పన జరిగిందన్నారు. తొలుత అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బండ్లమూడి బాబూరావు, ఎద్దు సోంబాబు, తోటకూర నరేష్, మాదల వెంకటేశ్వరరావు, బొర్రు రామారావు, పఠాన్ ఫిరోజ్‌ఖాన్, షేక్ బాజిసాహెబ్, బుడ్డా బీరయ్య, వడ్రాణం రాంబాబు,తమనం రవి, పిన్నమనేని కోటేశ్వరరావు, షేక్ కరీముల్లా, నిమ్మకూరి ఉమామహేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు. ఐలాండ్ సెంటర్‌లో జరిగిన అంబేద్కర్ ఉత్సవాల కార్యక్రమానికి జై భీం సమూహం సభ్యుడు ఎద్దు రత్నరాజు అధ్యక్షతన జరిగాయి.

# అసమానతలు తొలగిచేందుకు కృషి చేసిన ఘనత అంబేద్కర్‌దే

**- శాసనమండలి చీప్ విఫ్ డాక్టర్ ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు**



**పొన్నూరు, ఏప్రిల్ 14,ప్రభాతవార్త:** సమాజంలోని అసమానతలను తొలగించేందుకు అహర్నిశం కృషి చేసిన ఘనత భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్‌కు దక్కుతుందని శాసనమండలి చీప్ విఫ్ డాక్టర్ ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు అన్నారు. 23వ వార్డులో రూ.55లక్షల వ్యయంతో నూతనంగా ఏర్పాటు చేసిన పార్కును, అందులో ఏర్పాటు చేసిన భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని శుక్రవారం డాక్టర్ కత్తి పద్మారావు, ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య, డాక్టర్ ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు ఆవిష్కరించారు. అనంతరం జరిగిన సభలో డాక్టర్ ఉమ్మారెడ్డి మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. అంబేద్కర్ సూచించిన మార్గం ప్రతి ఒక్కరికి అనుసరణీయం, ఆచరణీయమన్నారు. ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య మాట్లాడుతూ 23వ వార్డులో పార్కు, అంబేద్కర్ విగ్రహం ఏర్పాటుకు డాక్టర్ కత్తి పద్మారావు చేసిన కృషి శ్లాఘనీయమన్నారు. ప్రపంచంలోకెల్లా అత్యంత విలువైన రాజ్యాంగాన్ని అంబేద్కర్ మన దేశానికి అందించారన్నారు. మన దేశంలో అంబేద్కర్ సూచించిన విధానంలో పాలన సాగుతుందన్నారు. అంబేద్కర్ ఆశయ సాధనకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి కృషి చేస్తున్నారన్నారు. డాక్టర్ కత్తి పద్మారావు మాట్లాడుతూ 23వ వార్డులో అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు, అందులో ఒక పార్కు నిర్మాణం చేయడం అభినందనీయమన్నారు. అంబేద్కర్ విగ్రహాన్ని చూసినప్పుడల్లా ప్రతి ఒక్కరికీ స్ఫూర్తి కలగాలన్నదే తన ఆకాంక్ష అని చెప్పారు. ఈ పార్కును ప్రారంభించి ఇలాగే వదిలేయకుండా పార్కు అభివృద్ధికి అధికారులు ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సూచించారు. అంబేద్కర్ జీవిత చరిత్రను ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలన్నారు. అనంతరం కత్తి పద్మారావు రచించిన అంబేద్కర్ జీవిత చరిత్ర పుస్తకాలను సభలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ కమిషనర్ డాక్టర్ నలమలపు రాధ, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ యక్కటి హనుమాన్ ప్రసాద్, నాయకులు దాసరి నారాయణరావు, ఆకుల వెంకటేశ్వరరావు, షేక్ సైఫుల్లా, భవనం వంశీరెడ్డి, బొద్దులూరి రంగారావు, అక్కిదాసు జాషువా, గేరా కుమారి, మోపర్తి ప్రమీల, మిక్కిలి సత్య, అమిరినేని సాంబశివరావు, కుర్రా పాములు తదితరులున్నారు.

# ఐజి పాల్‌రాజుకు అభినందనలు



**పొన్నూరు, ఏప్రిల్ 14,ప్రభాతవార్త:** గుంటూరు రేంజ్ ఐజిగా బాధ్యతలు స్వీకరించిన పాల్‌రాజ్‌ను వైకాపా రాష్ట్ర ఓసి యూత్ విభాగం రాష్ట్ర అధ్యక్షుడు గోవిందరెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి ప్రభుత్వానికి మంచి పేరు తెచ్చే విధంగా పనిచేయాలని కోరారు. శాంతిభద్రతలకు విఘాతం కలుగకుండా, అసాంఘిక కార్యకలాపాలపై ఉక్కుపాదం మోపాలని ఐజి పాల్‌రాజుకు సూచించారు.

# పాఠశాలలో పలు సేవా కార్యక్రమాలు



**పొన్నూరు, ఏప్రిల్ 14,ప్రభాతవార్త:** మండల పరిధి చింతలపూడి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలకు సిద్ధార్ధ మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కంచర్ల సుధాకర్ తమ వంతుగా ఇనుప బీరువాను, నోటు పుస్తకాలను అందజేశారు. విద్యార్థులు చక్కగా చదువుకొని ఉన్నతులుగా ఎదగాలని ఆకాంక్షించారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్‌ను ఆదర్శంగా తీసుకొని విద్యార్థులు ముందుకు సాగాలన్నారు. విద్యార్థులకు నోటు పుస్తకాలు, జామెంట్రీ బాక్సులు, స్వీట్లు పంపిణీ చేశారు. ఎండిఎం తదుపరి చేతులు శుభ్రపరచుకొనే నిమిత్రం వాస్ బేసిన్ నిర్మాణ ఖర్చుకు రూ.5వేలు అందజేశారు. ఈ కార్యక్రమంలో కంచర్ల సత్యానందం, ప్రధానోపాధ్యాయుడు కె.నరసింహారావు, ఎంఎం ఖుద్దూస్,మల్లంపాటి వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

# వారోత్సవాలను విజయవంతం చేయాలి

**- ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య**



**పొన్నూరు, ఏప్రిల్ 14,ప్రభాతవార్త:** అగ్నిమాపకశాఖ ఆధ్వర్యంలో ఈ 20వ తేదీ వరకు నిర్వహించే అగ్నిమాపకశాఖ వారోత్సవాలను విజయవంతం చేయాలని ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య కోరారు. స్థానిక అగ్నిమాపకశాఖ కార్యాలయం వద్ద శుక్రవారం వారోత్సవాల కరపత్రాలను, గోడపత్రికలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రమాదల నివారణలో అగ్నిమాపకశాఖ కీలకంగా వ్యవహరిస్తుందన్నారు. ప్రజలంతా అగ్నిమాపక శాఖాధికారులకు సహకరించాలన్నారు. ప్రమాదాలు సంభవించినప్పుడు పూర్తి వివరాలను తెలియజేసినట్లయితే సకాలంలో మంటలను అదుపులోకి తెచ్చి ప్రాణ, ఆస్థినష్టం జరగకుండా కాపాడేందుకు వీలుంటుందని చెప్పారు. వారోత్సవాల సందర్భంగా ప్రజలకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలని అగ్నిమాపకశాఖాధికారి కొండపల్లి ప్రసాదరావుకు సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్‌యార్డు ఛైర్మన్ ఆకుల వెంకటేశ్వరరావు, ఇరిగేషన్ కార్పోరేషన్ రాష్ట్ర డైరెక్టర్ దాసరి నారాయణరావు, మైనార్టీ కమిషన్ సభ్యుడు షేక్ సైఫుల్లా, అంజుమన్ కమిటి అధ్యక్షుడు షేక్ మహమ్మద్(మాము), అంబటి వెంకటేశ్వరరావు, కొల్లేరు శ్రీనివాసరావు, భవనం వంశీరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# శంకర జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించాలి



**పొన్నూరు, ఏప్రిల్ 14,ప్రభాతవార్త:** ఈ ఏడాది సనాతన ధర్మ ప్రతిష్ఠాపకులు శ్రీశ్రీశ్రీ ఆదిశంకరాచార్యులు జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు బ్రాహ్మహణ మహాసభ ఏర్పాట్లు చేస్తున్నట్లు బ్రాహ్మణ మహాసభ అధ్యక్షుడు పివిఎస్ఎస్‌వి ప్రసాద్ తెలిపారు. స్థానిక శంకరమఠంలో జరిగిన బ్రాహ్మణ మహాసభ సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ నెల 25వ తేదీన జరగబోయే శంకరజయంతి ఉత్సవాలకు బ్రాహ్మణ మహాసభ సభ్యులు సహాయ సహకారాలను అందించాలని కోరారు. 25వ తేదీ ఉదయం మహన్యాసపూర్వక శతాధిక రుద్రాభిషేకాలు, 11గంటల నుంచి బ్రాహ్మణ సువాసినీ స్త్రీలచే సామూహిక కుంకుమార్చనలు, 12గంటలకు పుష్పార్చన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు చెప్పారు. సాయంత్రం 4గంటలకు స్వామివారి శోభాయాత్ర హర హర శంకర జయజయ శంకర నినాదాలతో, మంగళ వాయిద్యాలతో, భక్తులందరి సహకారంతో అత్యంత వైభవంగా జరిపేందుకు సమావేశం తీర్మానించినట్లు చెప్పారు. ఉత్సవాలకు సంబంధించిన ఏర్పాట్లు ఏ విధంగా చేయాలనే దానిపై సభ్యుల సలహాలు, సూచనలు స్వీకరించారు. ఈ సమావేశంలో మహాసభ సభ్యులు ఎఆర్‌కెఎస్టీ సాయి, నాగలింగం హరిహరపంత్, జానపాటి ప్రసాద్‌శాస్త్రి, రామశాస్త్రి, దేశిరాజు శ్రీనివాసరావు, దేశిరాజు బాలగంగాధరతిలక్, జగన్‌పవన్ కుమార్, నందన్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా డా.బి.ఆర్.అంబేద్కర్ జయంతి వేడుకలు

**దాచేపల్లి, ఏప్రిల్ 14, ప్రభాతవార్త:**

**తెదేపా ఆధ్వర్యంలో .....** రాజ్యాంగ నిర్మాత దాదాసాహెబ్ ఫాల్కే అవార్డు గ్రహిత డా.బి.ఆర్.అంబేద్కర్ 132వ జయంతి వేడుకలు తేదేపా ఆత్మీయ బృందం ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించడం జరిగింది. ముందుగా నారాయణపురంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో అంబేద్కర్ చిత్రపటానిక పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.కార్యాలయం నుండి ఎమ్మార్వో కార్యాలయం వద్ద నున్న అంబేద్కర విగ్రహం వరకు బైకు ర్యాలీ ప్రదర్శన నిర్వహించి



అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు పాలభిషేకం నిర్వహించారు.డా.బి.ఆర్.అంబేద్కర జయంతి సందర్భంగా కేక్‌ను కట్ చేసి భారీ బహిరంగ సభలో నేతలు మాట్లాడుతూ ప్రముఖ న్యాయవాది.ఆర్థిక శాస్త్రవేత్త రాజకీయవేత్త,సంఘ సంస్కర్తఅని అంటరాని తనం కులనిర్మూలన కోసం ఎంతో కృషిచేసిన స్వతంత్ర భారత దేశపు మొట్టమొదటి కేంద్ర న్యాయశాఖ మంత్రిగా అనేక పదవులు అధిరోహించిన మహనీయులని కొనియాడారు.ఆయన ఆశయాలను అందరూ కొనసాగించాలని కోరారు.అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యాక్రమంలో జాతీయ,రాష్ట్ర,పార్లమెంటు,నియోజకవర్గ,మండల,గ్రామస్థాయి తేదేపా మహిళలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

**వామపక్ష పార్టీ ఆధ్వర్యంలో .....** మోడిని గద్దె దింపండి దేశాన్ని కాపాడండి అనే నినాదంతో ఈనెల 14వ తేది నుండి ఏప్రిల్ 30వరకు దేశవ్యాప్తంగా ఉమ్మడి కమ్యునిష్టు పార్టీలకార్యక్రమాల్లో భాగంగా శుక్రవారం డా.బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానిక పూలమాలలు ప్రచార భేరి ప్రారంభించడం జరిగింది.ఈ కార్యాక్రమంలో వామపక్ష పార్టీ నాయకులు గురజాల నియోజకవర్గంలోని అన్ని గ్రామాలలో ప్రచార భేరి కార్యక్రమం నిర్వహించనున్నట్లు



తెలిపారు.దేశ సంపదను కార్పోరేట్లకు దోచి పెట్టడానిక దేశ ప్రజలపై నిత్యవసర సరుకుల ధరలు పెంచచి భారాలు పెంచుతున్నారని అన్నారు.మనరాష్ట్రానిక కూడా ప్రత్యేక హోదా తోపాటు అనేక విభజన హామీలు నెరవేర్చకుండా రాష్టానిక తలమానికం అయిన విశాఖ ఉక్కును అమ్మేయాలనే కుట్ర చేస్తుందని అన్నారు అనంతరం బైక్‌లప ర్యాలీగా కేశానపల్లి గ్రామంలో పర్యటించి ప్రజలకు కే ంద్రం చేస్తున్న కుట్రలను ప్రజలకు వివరించారు.ఈ కార్యాక్రమంలో సిపిఐ నాయకులు మందపాటి రమణారెడ్డి,ఎం.శ్రీనివాసరెడ్డి,బుర్రి కృష్ణారెడ్డి,టి.సత్యన్నారాయణ,వి.వెంకటరెడ్డి,కే.వెంకటరావు ,సైదా,నరసింహారావు,ఎం.సర్వయ్య,నాగరాజు,రాజశేఖర్,ఏలియా,ఎల్.శాంతి,కోటేశ్వరరావు,అన్నపురెడ్డి పిచ్చయ్య,సిపిఎం నాయకుల ఆంజనేయరాజు,ఏపూరి గోపాలరావు,నరే ంద్ర,విక్రం, రామయ్య,రైతు సంఘం నాయకులు కోలా నవజ్యోతి,భీమవరపు కోటేశ్వరరావు పాల్గొన్నారు.

# భారతీ మల్టీ సూపర్ స్పెషాలిటీ హాస్పటల్స్‌లో గౌతమ్ హార్ట్ కేర్

**నరసరావుపేట, ఏప్రిల్ 14 ప్రభాతవార్త :** భారతీ మల్టీ సూపర్ స్పెషాలిటీ హాస్పటల్స్‌లో ఈ నెల 16వతేదీ ఆదివారం గౌతమ్ హార్ట్ కేర్ ప్రారంభిస్తున్నట్లు కార్డియాలజిస్ట్ డాక్టర్ గౌతమ్ తెలిపారు. శుక్రవారం ఆయన విలేకర్లతో మాట్లాడారు. గౌతమ్ హార్ట్ కేర్ ప్రారంభోత్స వానికి ముఖ్యఅతిథులుగా ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి, ఎం.పి.లావు శ్రీకృష్ణదేవరాయలు, ప్రముఖ కార్డియాలజిస్ట్ డాక్టర్ గోకలే, డాక్టర్ కె.నాగేశ్వరరావు, పట్టణ ప్రముఖులు డాక్టర్ బి.సాంబశివారెడ్డి, డాక్టర్ సురేష్, జిల్లా కలెక్టర్ ఎల్.శివశంకర్, ఎమ్మెల్యేలు కాసు మహేష్‌రెడ్డి, బొల్లా బ్రహ్మనాయుడు, పూడా ఛైర్మన్ మిట్టపల్లి రమేష్, టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ చదలవాడ అరవిందబాబు, డాక్టర్



రామలింగారెడ్డి, డాక్టర్ మర్రి పెద్దయ్య తదితరులు హాజరౌతారని ఆయన తెలియజేశారు. హార్ట్‌కేర్ సెంటర్‌లో గుండెకు సంబంధించి అత్యాధునికమైన వైద్యసేవలను అందిస్తున్నట్లు తెలియజేశారు. వైఎస్సార్ ఆరోగ్యశ్రీ ద్వారా ఇహెచ్‌ఎస్ స్కీం ద్వారా అన్ని రకాల వైద్యసేవలు, శస్త్ర చికిత్సలు ఉచితంగా చేస్తామన్నారు. ఇసిజి, టూడి ఎకో, టిఎంటి, ఐసియుకేర్, స్టంటింగ్, వాల్స్ మార్పిడి, బైపాస్ సర్జరీ, వెంటిలేటర్ కేర్ సేవలు అందుబాటులో ఉన్నట్లు తెలిపారు. గుండెనొప్పి, ఛాతిలో బరువు, గుండె దడ, ఆయాసం, గుండె బలహీనత, చిన్నపిల్లలు, గర్భిణీ స్త్రీలలో గుండె సమస్యలకు వైద్యసేవలు అందించడం జరుగుతుందన్నారు. తమ భారతీ మల్టీ సూపర్ స్పెషాలిటీ హాస్పటల్ ఆధ్వర్యంలో హార్ట్‌కేర్ సెంటర్‌ను సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ కె.గౌతమ్ విజ్ఞప్తి చేశారు.

# మండలంలో అంబేద్కర్ జయంతి

**నకరికల్లు, ఏప్రిల్ 14 ప్రభాతవార్త :** అంబేద్కర్ 132వ జయంతిని నకరికల్లులో శుక్రవారం నిర్వహించారు. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత తహశీల్దార్ నాగేశ్వరరావు, సర్పంచ్ అంజమ్మ, పెద వెంకటేశ్వర్లు, మార్కెట్ యార్డు డైరెక్టర్ నాగేశ్వరరావు, ఎన్.నాగేశ్వరరావు, షేక్.మస్తాన్‌వలి, షేక్.సైదా, నాగూర్, సాంబశివరావు తదితరులు పాల్గొని మాట్లాడారు. అదే విధంగా బలహీన వర్గాల ఐక్యవేదిక నాయకులు వెంకటేశ్వర్లు, మల్లికార్జునరావు, తుమ్మలయ్య, గుత్తికొండ చిన్న సైదా, అల్లాభక్షు, నాగేశ్వరరావు, రాము పాల్గొన్నారు. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. బలహీన వర్గాల ఆశాజ్యోతి అంబేద్కర్ అని తెలిపారు. ఆయన ఆశయసాధనే ధ్యేయంగా ముందుకు వెళ్ళాలని పిలుపునిచ్చారు.

# సాగునీటి విడుదల కోసం ఆందోళన

**నకరికల్లు, ఏప్రిల్ 14 ప్రభాతవార్త :** సాగునీటి విడుదల కోసం నకరికల్లు అడ్డరోడ్డు వద్ద రైతుల ఆధ్వర్యంలో ఆందోళన జరుగుతుందని రైతు సంఘం నాయకులు వై.రాధాకృష్ణ, పిచ్చారావు, ఈవూరి అప్పిరెడ్డి, కోటేశ్వరరావు, కొండ నాయక్ అన్నారు. పంట పొలాలను శుక్రవారం పరిశీలించిన అనంతరం వారు మాట్లాడారు. ఈ నెల చివరి వరకు సాగునీరు అందితేనే పంటలు చేతికి



వచ్చే పరిస్థితి ఉంటుందన్నారు. సాగునీటిని విడుదల చేయాలని డిమాండ్ చేశారు. నకరికల్లు, చేజర్ల, కుంకలగుంట, దేచవరం, రూపెనగుంట్ల, కర్లకుంట, చీమలమర్రి, చల్లగుండ్ల గ్రామాలలో శుక్రవారం పర్యటించినట్లు తెలియజేశారు. రైతాంగాన్ని ఆదుకోవాలని కోరారు. రైతులందరూ ఈ దీక్షా కార్యక్రమాలలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

# అగ్నిమాపక వారోత్సవాలు

**నరసరావుపేట టౌన్, ఏప్రిల్ 14 ప్రభాతవార్త :** అగ్నిమాపకశాఖ వారోత్స వాలను విజయవంతం చేయాలని దేశ వ్యాప్తంగా నేషనల్ ఫైర్ సర్వీస్ డే ఘనంగా నిర్వహిస్తున్నామని స్టేషన్ ఫైర్ ఆఫీసర్ ఎం.వి. సుబ్బారావు తెలియజేశారు. ఈ నెల 20వతేదీ వరకు నిర్వహించే అవగాహన కార్యక్రమాలు జిల్లా ఫైర్ ఆఫీసర్ పుప్పాల శరత్‌బాబు పర్యవేక్షణలో



జరుగుతాయన్నారు. దేశ వ్యాప్తంగా విధులలో ప్రాణాలు అర్పించిన అగ్నిమాపక అమరవీరులకు నివాళులు అర్పించడం జరిగిందన్నారు. హాస్పటల్స్, అపార్ట్‌మెంట్‌లు, పరిశ్రమలు, పెట్రోల్ బంక్‌లు, గ్యాస్ గోడౌన్‌లు, రద్దీ ప్రాంతాలలో ఆర్టీసీ, రైల్వేస్టేషన్‌లలో అవగాహన కార్యక్రమాలు జరుగుతాయని ఫైర్ ఆఫీసర్ సుబ్బారావు తెలియజేశారు.

# ఎం.పి. ని కలిసిన వైకాపా బిసి సెల్ నాయకులు

**నరసరావుపేట, ఏప్రిల్ 14 ప్రభాతవార్త :** పార్లమెంట్ సభ్యులు లావు శ్రీకృష్ణదేవరాయలును శుక్రవారం వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ బిసి సెల్ నాయకులు, వివిధ కార్పోరేషన్ల డైరెక్టర్లు శుక్రవారం ఆయన కార్యాలయంలో కలిశారు. ఈ సందర్భంగా బిసి నాయకులు ఇ.ఎం.స్వామి, మాడిశెట్టి మోహన్, అచ్చి శివకోటి, ఎం.రాంబాబు, కారుమంచి మీరావలి మాట్లాడారు. మహాత్మ



జ్యోతిరావుపూలే పేరుపై బిసి భవన్ నిర్మాణం జరుగుతుందన్నారు. భవన నిర్మాణానికి ప్రతి ఒక్కరూ సహకారం అందించాలన్నారు. అదే విధంగా ఎం.పి.లావు శ్రీకృష్ణదేవరాయలు తమవంతు సహకారం అందించాలని ఈ సందర్భంగా వారు విజ్ఞప్తి చేశారు.

# పల్నాడు జిల్లా వార్త



**పెదకూరపాడు, గురజాల , మాచర్ల , చిలకలూరిపేట , నరసరావుపేట, వినుకొండ, సత్తెనపల్లి,**

# నియోజకవర్గంలో పలుచోట్ల అంబేద్కర్ 132వ జయంతి ఉత్సవాలు

**చిలకలూరిపేట,ఎప్రిల్14,ప్రభాతవార్త:** రాజ్యాంగ నిర్మాత, ప్రపంచమేధావి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 132వ జయంతి సందర్భంగా రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖా మంత్రి విడదల రజని నియోజకవర్గంలో పలుచోట్ల అంబేద్కర్ విగ్రహాలకు, చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. పట్టణంలోని నరసరావుపేట సెంటర్‌లో ఉన్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కాంస్య విగ్రహనికి రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజిని శుక్రవారం అంబేద్కర్ 132వ జయంతి సందర్భంగా పూలమాలవేసిన ఘనంగా నివాళులు అర్పించారు. అదేవిధంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో అంబేద్కర్ చిత్రపటానికి, సంజీవనగర్‌లో ఉన్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహనికి మంత్రి విడదల రజిని పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమాలలో వైసిపి నాయకులు, కార్యకర్తలు, వివిధ హోదాలలో ఉన్న నాయకులు పాల్గొన్నారు.



# రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజినికి ఘనసత్కారం

**చిలకలూరిపేట,ఎప్రిల్14,ప్రభాతవార్త:** రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజిని ఆదేశాల మేరకు నియోజకవర్గంలో సొసైటీల నూతన ఛైర్మన్‌లుగా పలువురు నియమితులయ్యారు. యడ్లపాడు సొసైటీ ఛైర్మన్‌గా బసల శివరామకృష్ణ, మురికిపూడి సొసైటీ ఛైర్మన్‌గా ఆరుమళ్ల వెంకటశివ, గణపవరం సొసైటీ



ఛైర్మన్‌గా మంగు ఎడుకొండలు, నాదెండ్ల సొసైటి ఛైర్మన్‌గా కొరుగుంట్ల వెంకటరెడ్డి, కొమరవల్లిపాడు సొసైటి ఛైర్మన్‌గా కొండవీటి ఆంజనేయులు, మర్రిపాలెం సొసైటీ ఛైర్మన్‌గా ఒరుగంటి పూర్ణయ్యలు నియమితులయ్యారు. ఈ మేరకు ప్రభుత్వ ఉత్తర్వులను వారు అందుకున్నారు. కాగా శుక్రవారం వీరందరూ రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మం త్రి విడదల రజినిని వైసిపి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందించి, శాలువాతో సత్కరించి ఆమెకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# 150మందికి రంజాన్ తోఫా పంపిణీ

**చిలకలూరిపేట,ఎప్రిల్14,ప్రభాతవార్త:** టిడిపి సీనియర్ నాయకుడు, తెలుగుయువత రాష్ట్ర కార్యదర్శి మద్దిబోయిన శివ కుమారుడు వెంకటేష్ జయంతి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. రైతు బజార్ ఎదురుగా ఉన్న మదర్‌థెరిస్సా విగ్రహానికి, వెంకటేష్ చిత్రపటానికి జిడిసిసి బ్యాంక్ మాజీ ఛైర్మన్ మానం వెంకటేశ్వర్లు, ఆడిటర్ ప్రసాద్‌లు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అరి ్పంచారు. అనంతరం ఆర్‌కె హస్పిటల్ అధినేత డాక్టర్ చాపలమడుగు రామకృష్ణ చే భారీ కేక్‌ను



కట్‌చేయించి వెంకటేష్‌కు జయంతి శుభాకాంక్షలు తెలిపారు. తదుపరి పేద ముస్లిం కుటుంబాలకు 150మందికి రూ1000 విలువచేసే రంజాన్ తోఫాను టిడిపి నాయకులు పంపిణీ చేశారు. అనంతరం వెయ్యిమందికి అన్నదానం, మజ్జిగపంపిణీ కార్యక్రమం నిర్వహించారు. మసీదులో పనిచేసే ఇమామ్‌లకు, మౌజాన్‌లకు బట్టలు, మరియు రంజాన్‌తోఫాను అందచేవారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ ప్రమాదవశాత్తు మరణించిన మద్దిబోయిన వెంకటేష్ జ్ఞాపకార్థం గత 6 సంవత్స రాలనుండి క్రమం తప్పకుండా వెంకటేష్ పేరిట పలు సేవా కార్యక్రమాలు చేపడుతున్న మద్దిబోయిన శివను, వెంకటేష్ మి త్రబృందంను,అభినంది ంచారు. ఈ సందర్భంగా మద్దిబోయిన వెంకటేష్ మిత్ర బృందం సభ్యులు మాట్లాడుతూ వెంకటేష్ జ్ఞాపకార్థం భవిష్యత్తులో మరిన్ని సేవ కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు షేక్ కరిముల్లా,షేక్ జమాల్‌భాషా, అబ్దుల్ ఖుమీర్, ఎం మల్లిబాబు తదితర నాయకులు పాల్గొన్నారు.

# డాక్టర్ వైఎస్సార్ అగ్రి టెస్టింగ్ ల్యాబ్ ప్రారంభం

**చిలకలూరిపేట, ఎప్రిల్14, ప్రభాత వార్త:** మంగళగిరి పట్టణంలో ఎర్పాటుచేసిన డాక్టర్ వైఎస్ఆర్ అగ్రి టెస్టింగ్ ల్యాబ్‌ను శుక్రవారం ఎమ్మెల్సీ మరియు గుంటూరు,కృష్ణ, ఎన్‌టిఆర్ జిల్లాల వైసిపి రీజినల్ కో ఆర్డినేటర్ మర్రి రాజశేఖర్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో స్దానిక శాసనసభ్యుడు ఆళ్ల రామకృష్ణరెడ్డి, ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు, ఆప్కో ఛైర్మన్ గంజి చిరంజీవి పాల్గొన్నారు. అనంతరం డాక్టర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.



# లూథరన్ దేవాలయానికి రూ50వేలు ఆర్ధిక సహాయం అందజేత

**నాదెండ్ల,ఎప్రిల్14,ప్రభాతవార్త:** డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 132వ జయంతిని పురస్కరించుకొని మండల కేంద్రమైన నాదెండ్ల గ్రామంలో శుక్రవారం అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకలలో జ్ఞానేశ్వర ఫౌండేషన్ అధినేత జాన్‌సైదా ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ముందుగా డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహనికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఎసిపానియా క్రీస్తు లూథరన్



దేవాలయమునకు రూ50వేలు ఆర్ధిక సహాయాన్ని చర్చి పెద్దలకు అందించారు. ఈ కార్యక్రమంలో చర్చి ఫాస్టర్ బి మోహనరావు, సంఘపెద్దలు విప్పర్ల చెంచు, పుల్లగూర ఏసులు, రాయపూడి రాజు, పున్నారావు, కుడారి విజయ్, అగస్టిన్, రాజ్‌కుమార్, కత్తి రాజు, శరత్ తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక ఆర్ధిక తత్వవేత్త బి.ఆర్ అంబేద్కర్

**యడ్లపాడు, ఏప్రిల్ 14, ప్రభాతవార్త :** విజ్ఞానం, పరిజ్ఞానం కలిగిన మేధావి, సామాజిక, అర్ధిక, తత్వవేత్త భారతరత్న, భారత రాజ్యాంగ నిర్మాత వంటి అనేక బిరుదులు కలిగిన మహోన్నత వ్యక్తి అంబేద్కర్ అని, అటువంటి మహనీయుడి విగ్రహాన్ని అవిష్కరించటం తనకు పూర్వజన్మ సుకృతంఅని, అదృష్టంగా భావిస్తున్నామని, ప్రతి పల్లెలో కనిపించే అంబేద్కర్ విగ్రహం తమ భవిష్కత్తును నిత్యం కొత్తమార్గంలో తీర్చిదిద్దుకోవాలని సూచించారు. మండల పరిధిలోని కొత్త సొలస గ్రామంలో గురువారం రాత్రి జైభీమ్ కమిటీ అధ్వర్యంలో ఏర్పాటుచేసిన బాబా



సాహెబ్ అంబేద్కర్ నూతన విగ్రహావిష్కరణ కార్యక్రమానికి దిశ డిఐజి రాజకుమారి దంపతులు, సెబ్‌సీఐ బాలయ్య దంపతులు పాల్గొని విగ్రహావిష్కరణ గావించి అనంతరం జరిగిన సభలో ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో ఎన్‌ఫోర్స్ మెంట్ సీఐ దాసరి బాలయ్య, భట్టిప్రోలు ఇండియన్‌గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకులు యడ్ల సునీల్, జైభీమ్ రాష్ట్ర కార్యదర్శి పిల్లి రాజు, కాకుమాను మాజీ జెడ్పీటీసీ సభ్యుడు శీలం రవిబాబు, సత్తెనపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ పెండెం బాబూరావు, రాష్ట్ర మాలమహానాడు రాష్ట్ర అధ్యక్షుడు అన్నవరపు కిషోర్, గోళ్ల అరుణ్‌కుమార్, ఉపాధ్యక్షుడు కొప్పుల జ్యోతిరత్నబాబు తదితరులు సమావేశంలో ప్రసంగించారు. కొత్తసొలస జైభీమ్ సభ్యులు తాడిగిరి కిషోర్, నాగార్జున, బెజ్జం నరేంద్ర, యామర్తి రామాంజనేయులు, నల్లయ్య, బి బాలస్వామి తదితరులు పర్యవేక్షించారు.

# రసవత్తరంగా ఎడ్ల పందేలు

**వినుకొండ,ఏప్రిల్14,ప్రభాతవార్త:** మండలంలోని మదమంచిపాడు వద్ద జాతీయ స్థాయి ఎడ్ల పందేలు రసవత్తరంగా సాగుతున్నారు. గురువారం నాలుగు పళ్ల విభాగంలో మొదటి బహుమతిని ప్రకాశం జిల్లా మద్దిరాల ముప్పాళ్లకు చెందిన పుచ్చకాయల శేషాద్రి, గుంటూరు జిల్లా చెబ్రోలు మండలం చెందిన రామినేని రత్తయ్య చౌదరిలకు చెందిన ఎడ్ల జతలు కైవసం చేసుకున్నాయి. రెండవ స్థానంలో గుంటూరు జిల్లా కాకుమాను మండలం



కొండబాలవారిపాలెంకు చెందిన గూడవల్లి లక్ష్మీ దీక్షితా చౌదరి ఎడ్ల జత గెలుపొందాయి. 3వ స్థానంలో పొన్నూరు మండలం చెందిన ఉప్పల లక్ష్మయ్య చౌదరి ఎడ్లు, 4 స్థానంలో సత్తెనపల్లి మండలం కైపా వెంకట రమణారెడ్డి, పాలడుగు నాగేశ్వరరావు ఎడ్లు, 6వ స్థానంలో శావల్యాపురం మండలం మతుకుమల్లికి చెందిన ముండ్రు జీవ ప్రసాద్ ఎడ్లు నిలిచాయి. విజేతలకు నిర్వాహకులు బహుమతులు, షీల్డ్‌లు అందజేశారు. కమిటీ సభ్యులు కుంటా కోటిరెడ్డి, నాగులపాటి గుర్నాధం, పోకా సుబ్బారావు, తుమ్మా వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బి.ఆర్ అంబేద్కర్ అడుగుజాడల్లో రాష్ట్ర పాలన

**వినుకొండ, ఏప్రిల్14, ప్రభాతవార్త:** భారత రాజ్యాంగ రూపశిల్పి డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా ప్రతి ఒక్కరు నవ సమాజం కోసం కృషి చేయాలని ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు అన్నారు. బీ.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా



నర్స రావుపేట రోడ్డులోని అంబేద్కర్ కాంస్య విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బొల్లా మాట్లాడుతూ అంబేద్కర్ స్ఫూర్తిగా రాష్ట్రంలో పేద, బడుగు, బలహీన వర్గాలు, ఎస్సీ, ఎస్టీల అభివృద్ధికి ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తుందన్నారు. కులాలకు, మతాలకు, పార్టీలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ పథకాలు అందజేస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో వైకాపా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

షెడ్యూల్ కులాలు, తెగలు, ఇతర బలహీన వర్గాల అభ్యున్నతికై నిర్విరామ కృషి చేసిన మహనీయులు డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ ప్రపంచ మేధావిగా కీర్తి పొందారని మాజీ శాసనసభ్యులు మక్కెన మల్లిఖార్జునరావు కొనియాడారు. బీ.ఆర్ అంబేద్కర్ 132వ జయంతి సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి, వితంరాజులపల్లిలోని అంబేద్కర్



విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మక్కెన మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాతగా, న్యాయవాదిగా, సంఘ సంస్కర్తగా బీ.ఆర్ అంబేద్కర్ ఎనలేని సేవలు చేశారని ఆయన ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమన్నారు. అంబేద్కర్ అడుగుజాడల్లో ప్రతి ఒక్కరు సమసమాజ స్థాపనకు కృషి చేయాలని చెప్పారు. కార్యక్రమంలో మాలమహానాడు నాయకులు, ప్రజా సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సేంద్రియ వ్యవసాయంపై రైతులకు అవగాహన

**గుంటూరురూరల్,ఏప్రిల్14,ప్రభాతవార్త:** సేంద్రియ వ్యవసాయంతో ఎన్నో మేలులు ఉన్నాయని సెంచూరియన్ యూనివరి ్శటి విద్యార్థులు తెలిపారు. వ్యవసాయ కోర్సులో భాగంగా రైతులకు సేంద్రియ వ్యవసాయంపై అవగాహన కల్పించారు. రసాయనిక ఎరువులు కన్నా గోపేడ, గోమూత్రం, నల్లబెల్లంతో తయారు చేసే జీవామృతం మొక్కల ఎదుగుదలకు ఎంతో దోహదపడుతుందన్నారు. జీవామృతంతో భూమిలోని సూక్ష్మజీవులు, వానపాములు వృద్ధి



చెందుతాయని తద్వారా భూసారం అధికమౌతుందని వివరించారు. కార్యక్రమంలో విద్యార్థులు కిరణ్, అజయ్, చరణ్, రూపేష్, అకితాష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రకృతి వ్యవసాయంపై రైతులకు అవగాహన

**ఈవూరు,ఏప్రిల్14,ప్రభాతవార్త:** మండలంలోని వనికుంట గ్రామంలో రైతులకు ప్రకృతి వ్యవసాయంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఒరిస్సా సెంచూరియన్ యూనివర్సిటి అగ్రికల్చర్ బీఎస్సీ విద్యార్థి ఎం. అనిత రైతులకు విత్తన శుద్ధి, ఘన జీవామృతం తదితర అంశాలను వివరించారు. వ్యవసాయాధికారుల



సూచనలు రైతులు పాటించి అధిక దిగుబడులు సాధించాలని చెప్పారు. కార్యక్రమంలో రైతులు తదితరులు పాల్గొన్నారు.

# శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే ఉపేక్షించేది లేదు

**శావల్యాపురం,ఏప్రిల్14,ప్రభాతవార్త:** గ్రామాల్లో శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే ఎంతటివారినైనా ఉపేక్షించేది లేదని కఠిన చర్యలు తీసుకుంటామని రూరల్ సీఐ ఉప్పుటూరు సుధాకర్ హెచ్చరించారు. శుక్రవారం మండల పోలీస్‌స్టేషన్ సందర్శించి ఎస్ఐ గల్లా రవికృష్ణతో కలిసి విలేకరులతో మాట్లాడారు. చట్టాన్ని



ఉల్లఘించేవారిపై ఉక్కుపాదం మోపుతామన్నారు. ప్రతి ఒక్కరు చట్టానికి అనుగుణంగా నడుచుకోవాలన్నారు.

# సిపిఐ, సిపిఎం ఆధ్వర్యంలో ర్యాలీ

**నరసరావుపేట, ఏప్రిల్ 14 ప్రభాతవార్త :** సిపిఐ, సిపిఎం ఆధ్వర్యంలో ర్యాలీ కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. కార్యక్రమానికి నాయకులు కాసా రాంబాబు, వైదన వెంకట్, ఉప్పలపాటి రంగయ్య, హర్ష, నాగేశ్వరరావు, రమణయ్య, శిలార్, డి.శివకుమారి, ఆంజనేయులు, రబ్బాని, బోసు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ నెల 14 నుండి 30 వరకు జిల్లాలోని అన్ని గ్రామాలలో మోడీని గద్దె దింపండి...దేశాన్ని కాపాడండి



అనే ప్రచార భేరీ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. దళితులు, మైనార్టీలపై దాడులు పెరిగాయని తెలిపారు. ఏడాదికి కోటి ఉద్యోగాలు ఇస్తామని చెప్పి యువకులను బిజెపి మోసం చేసిందన్నారు. పెట్రోల్, డీజిల్, వంట గ్యాస్ ధరలు భారీగా పెరిగాయని తెలిపారు. దేశ సంపద మొత్తం ఆదాని, అంబాని చేతిలో బిజెపి పెడుతుందని ఈ సందర్భంగా వారు విమర్శించారు.

# వ్యవసాయ ప్రాథమిక పరపతి సంఘాల అధ్యక్షుల నియామకం

**యడ్లపాడు, ఏప్రిల్ 14, ప్రభాతవార్త :** మండల పరిధిలోని యడ్లపాడు, మర్రిపాలెం ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాలకు నూతన అధ్యక్షులుగా నియామక పత్రాలను విడుల చేయటం జరిగింది. ఇందులో భాగంగా మర్రిపాలెం వ్యవసాయ పరపతి సంఘం అధ్యక్షులుగా ఒరుగంటి పూర్ణయ్య, సభ్యులుగా ఓలేటి ఉదయ్ కిరణ్, షేక్ మస్తాన్ వలి, యడ్లపాడు పిఎసిఎస్ అధ్యక్షులుగా బశల





శివరామకృష్ణ, సభ్యులుగా కొండేటి అంకయ్య, రావూరి నిర్మలాలను నియమిస్తూ అగ్రికల్చరల్ అండ్ కార్పోరేషన్ డిపార్ట్‌మెంట్ నుండి సంబంధిత నియామక పత్రాలు విడుదలకావటం జరిగింది. ఈ సందర్భంగా అయన సొసైటీలకు ఎంపికైన వారికి పలువురు అభినందనలు తెలిపారు.

# ఘనంగా అంబేద్కర్ జయంతి

## - రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాల నివాళి

**నరసరావుపేట, ఏప్రిల్ 14 ప్రభాతవార్త :** జిల్లా కేంద్రమైన నరసరావుపేటలో శుక్రవారం అంబేద్కర్ 132వ జయంతిని ఘనంగా నిర్వహించారు.

**వైకాపా ఆధ్వర్యంలో...**

వైకాపా ఆధ్వర్యంలో నిర్వహించిన అంబేద్కర్ జయంతి కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ఎల్.శివశంకర్, జేసి శ్యామ్‌ప్రసాద్, పూడా ఛైర్మన్ మిట్టపల్లి రమేష్, పార్టీ నాయకులు పంగులూరి విజయ్‌కుమార్, మల్లెల అశోక్, కందుల ఎజ్రా, ఎస్.ఏ.హనీఫ్, సుజాతపాల్ తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంబేద్కర్ ఆదర్శమూర్తి అని నేటి యువత ఆయనను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ప్రతి పౌరుడు నైతిక విలువలు పాటించాలన్నారు. హక్కులతో పాటు బాధ్యతలు గుర్తెరగాలన్నారు. కుల, వర్ణ, వివక్షతలను రూపుమాపాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రాజ్యాంగ స్ఫూర్తి నింపే విధంగా అనేక కార్యక్రమాలను అమలు చేస్తుందని తెలిపారు. బిసిలకు, ఎస్సీలకు ప్రవేశపెట్టిన అనేక సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎల్.శివశంకర్ ఈ సందర్భంగా సూచించారు.

**టిడిపి ఆధ్వర్యంలో...**

తెలుగుదేశంపార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతిని నిర్వహించారు. స్థానిక పార్టీ కార్యాలయం నుండి అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీని నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పార్టీ కార్యాలయంలోనూ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ అరవింద్‌బాబు మాట్లాడుతూ అంబేద్కర్ అందించిన రాజ్యాంగం అన్ని రాష్ట్రాలలో అమలవుతుందని, ఏపిలో మాత్రం అమలు కావడం లేదన్నారు. ఏప్రిల్ 14ను ఐక్యరాజ్యసమితి ప్రపంచ విజ్ఞాన దినోత్సవంగా ప్రకటించిందన్నారు. ఆయన ఆశయసాధన కోసం ముందుకు వెళ్తామని డాక్టర్ అరవింద్‌బాబు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కడియాల రమేష్, సునీల్, కొట్టా కిరణ్, వెంకటేశ్వర్లు, ఉదయశ్రీ పాల్గొన్నారు.

**ఎమ్మార్పీయస్ ఆధ్వర్యంలో...**

ఎమ్మార్పీయస్ జిల్లా అధ్యక్షులు మీరయ్య ఆధ్వర్యంలో అంబేద్కర్‌కు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మీరయ్య మాట్లాడుతూ కొన్ని కోట్ల జీవితాలలో అంబేద్కర్ స్ఫూర్తిని నింపారని తెలిపారు. తొలి న్యాయశాఖామంత్రిగా ఆయన అందించిన సేవలు విలువైనవని తెలిపారు. కేవలం విద్య వలన మాత్రమే జీవితాలు మారగలవని అంబేద్కర్ చాటి చెప్పారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు రమణారావు, రమేష్, ప్రేమ్‌కుమార్, రవి పాల్గొన్నారు.

**బాపూజీ మున్సిపల్ ప్రాథమిక పాఠశాలలో...**

స్థానిక కంభంపాలెం బాపూజీ మున్సిపల్ ప్రాథమిక పాఠశాలలో అంబేద్కర్ జయంతిని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రధానోపాధ్యాయులు దాసరి నాగయ్య అధ్యక్షత వహించారు. జిల్లా పౌరసరఫరాల అధికారి మోహన్‌బాబు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. అంబేద్కర్ జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని ఎదగాలని విద్యార్థులకు తెలియజేశారు. కేక్ కట్‌చేసి పిల్లలకు మిఠాయిలను పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత తహశీల్దార్ జి.లెవికల్యాణ్, సుకుమార్, దేవదానం, చంద్రకళ, విజయ్, సుబ్బమ్మ, సంపత్‌కుమార్, కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

**టిడిపి పార్లమెంట్ కార్యాలయంలో...**

టిడిపి పార్లమెంట్ కార్యాలయంలో అంబేద్కర్ జయంతిని నిర్వహించారు. కొట్టా కిరణ్ కార్యక్రమానికి అధ్యక్షత వహించారు. భారత రాజ్యాంగాన్ని అందరూ కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నాయకులు కనుమూరి లక్ష్మి, దాసరి ఉదయశ్రీ, షరీఫ్, రఫీ తదితరులు పాల్గొన్నారు.

**ఎస్పీ కార్యాలయంలో...**

స్వాతంత్ర్య సమరయోధులు, రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ జయంతిని నిర్వహించుకోవడం సంతోషమని, ఆయన చూపిన స్ఫూర్తిని ముందుకు తీసుకెళ్ళాలని జిల్లా ఎస్పీ వై.రవిశంకర్‌రెడ్డి అన్నారు. ఎస్పీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన అనంతరం ఆయన మాట్లాడారు. అంబేద్కర్‌కు భారతరత్న అవార్డును ప్రకటించడం హర్షణీయమన్నారు. భారత రాజ్యాంగం ప్రపంచంలోనే అత్యుత్తమ రాజ్యాంగమని ఎస్పీ



వై.రవిశంకర్‌రెడ్డి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిఎస్పీ సి.హెచ్.విజయభాస్కర్, పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

**ఆర్టీసీ గ్యారేజీలో...**

ఆర్టీసీ గ్యారేజీలో జిల్లా ప్రజా రవాణా అధికారి ఎన్.వి.శ్రీనివాసరావు, డిపో మేనేజర్ బి.వీరాస్వామి, పిడుగురాళ్ళ, చిలకలూరిపేట మేనేజర్లు ముక్తేశ్వరరావు, రాంబాబు, అధికారులు శ్రీనివాసరావు, సిబ్బంది పాల్గొని మాట్లాడారు. అంబేద్కర్ ఇచ్చిన స్ఫూర్తిని ముందుకు తీసుకెళ్ళాలని వారు పిలుపునిచ్చారు.

**భీమ్ భారత్ పార్టీ ఆధ్వర్యంలో...**

భీమ్ భారత్‌పార్టీ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతిని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా అధ్యక్షులు ఉస్తెల బుల్లెబ్బాయి అధ్యక్షత వహించారు. నాయకులు మందా బాబు, జానీబాషా, గంటా రామయ్య, ఏసుపాదం, ప్రభాకర్, కృష్ణాంజనేయులు, కుమారి తదితరులు పాల్గొన్నారు. అంబేద్కర్‌కు నివాళులర్పించిన అనంతరం వారు మాట్లాడారు. రాజ్యాంగాన్ని నిర్మించడం ద్వారా అంబేద్కర్ దేశంలోని లక్షలాది మంది బలహీన వర్గాల వారికి ఎంతో మేలు చేశారని ఈ సందర్భంగా తెలియజేశారు.

**జనసేన పార్టీ ఆధ్వర్యంలో...**

జనసేన పార్టీ ఆధ్వర్యంలో అంబేద్కర్‌కు నివాళులర్పించారు. కార్యక్రమానికి పార్టీ నాయకులు సయ్యద్ జిలానీ, అద్దేపల్లి ఆనంద్, షేక్.అద్రూఫ్, గుప్తా శ్రీకాంత్ తదితరులు నాయకత్వం వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జనసేన పార్టీ అధినేత పవన్‌కళ్యాణ్ అంబేద్కర్ ఆశయాలను సాధించేందుకు ముందుకు వెళ్తున్నారని తెలిపారు. సమసమాజ స్థాపనకు జనసేన పార్టీ కృషి చేస్తుందని వారు తెలియజేశారు.

# రాజ్యాంగాన్ని అందించిన మహనీయుడు అంబేద్కర్

**రెంటచింతల, ఏప్రిల్ 14 ప్రభాతవార్త:** బాల్యంలో వివక్షతను ఎదుర్కొని పట్టువదలని దీక్షతో ఉన్నత విద్యనభ్యసించి దేశానికి రాజ్యాంగాన్ని అందించిన మహనీయుడు అంబేద్కర్ ఉమ్మడి గుంటూరు జిల్లా పరిషత్ వైస్ ఛైర్మన్ శౌంఠిరెడ్డి నర్సిరెడ్డి అన్నారు. మండలంలోని పాలువాయి గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని శుక్రవారం అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని నర్సిరెడ్డి ఆవిష్కరించి మాట్లాడారు. అంబేద్కర్



ఆశయాలను యువత అందిపుచ్చుకోవాలన్నారు. బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మందలపు విజయలక్ష్మి తనయుడు హనిమిరెడ్డి, వైసీపీ సీనియర్ నేత ఎర్రెద్దు శ్రీనివాసరెడ్డి, సీపీఐఎంఎల్ నేత కోటేశ్వరరావు, వైస్ సర్పంచ్ గొడుగు సైదులు, వట్టి రామిరెడ్డి, రాఘవరెడ్డి, జైభీమ్ అభ్యుదయ కమిటి అధ్యక్షుడు దాసరి బుజ్జిబాబు, ప్రధాన కార్యదర్శి భీమవరపు లక్ష్మణ్, కోశాధికారి నేనావత్ బాబు నాయక్, శివలింగేశ్వరరావు, భగవాన్ దాస్, చిన లోకయ్య తదితరులు పాల్గొన్నారు.

# అన్ని వర్గాల అభ్యున్నతి వైకాపాతోనే సాధ్యం

**రెంటచింతల, ఏప్రిల్ 14 ప్రభాతవార్త:** అన్ని వర్గాల అభ్యున్నతి వైకాపాతోనే సాధ్యమని ఎంపీపీ దాసరి చౌడేశ్వరి అన్నారు. శుక్రవారం మండలంలోని గోలిలో నిర్వహించిన మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. అన్ని సామాజిక వర్గాలకు సముచిత ప్రాధాన్యం కల్పించిన ఘనత వైకాపాకే



దక్కుతుంద న్నారు. బడుగు, బలహీన వర్గాలకు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పెద్ద పీట వేశారన్నారు. వారికి ఉన్నత పదవులనిచ్చి దేశానికే ఆదర్శంగా నిలిచారన్నారు. ఇంతకు ముందెన్నడూ లేని విధంగా రాష్ట్రం అభివృద్ధిలో పరుగులు పెడుతుందని, దీనికి కారణంగా ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అని కొనియాడారు. ప్రస్తుత సంక్షేమ పథకాలతోపాటు మరిన్ని సంక్షేమ పథకాలు అమలు కావాలంటే వైకాపాతోనే సాధ్యమన్నారు. ఇందుకోసం రానున్న ఎన్నికల్లో వైకాపాను అత్యధిక మెజార్టీతో గెలిపించుకొని జగన్‌మోహన్‌రెడ్డిని మరలా ముఖ్యమంత్రిని చేసుకోవాలని అన్నారు. గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరించారు.

# భారతదేశ దశ, దిశను నిర్దేశించిన వ్యక్తి అంబేద్కర్

**యడ్లపాడు, ఏప్రిల్ 14, ప్రభాతవార్త :** ఐక్యరాజ్యసమితి ద్వారా ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందారని, కులం అనే మానసిక రుగ్మతను రూపుమాపాలని సమన్యాయం కోసం పోరాడి ప్రజాస్వామ్యం వర్ధిల్లాలని రాజ్యాంగం ద్వారా నిర్దేశించి తన రచనల



ద్వారా అణగారిన వర్గాలను మేల్కొల్పిన విజ్ఞాన దురంధరుడు, మార్గనిర్దేశకుడు , దార్శనికుడు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అని ఎంపీపీ పిడతల ఝాన్సీసాగర్, తహశీల్దార్ ఎన్ నాగమల్లేశ్వరరావు, గ్రంధాలయాధికారి సిహెచ్ అంజమ్మ కొనియాడారు. అంబేద్కర్ 132వ జయంతి వేడుకలు ఎంపిడిఓ కార్యాలయం, తహశీల్దార్ కార్యాలయం, గ్రంధాలయంలో ఘనంగా శుక్రవారం నిర్వహించారు. అంబేద్కర్ చిత్రపటాలకు, విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా జయంతి వేడుకలు నిర్వహించారు. మండలంలోని అన్ని పంచాయితీ కార్యాలయాలలో అంబేద్కర్ జయంతి పురస్కరించుకొని గ్రామ సభలు నిర్వహించి, గ్రామాలలో నిర్వహించవల్సిన అభివృద్ధి కార్యక్రమాలపై చర్చించారు. అయా కార్యక్రమాలలో స్థానిక అధికారులు నాయకులు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేద్దాం

## ఘనంగా అంబేద్కర్ జయంతి

**మాచర్ల, ఏప్రిల్ 14 ప్రభాతవార్త:** బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి పాటుపడిన వ్యక్తి రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అని, ఆయన ఆశయ సాధనకు కృషి చేద్దామని టీడీపీ నేతలు అన్నారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా శుక్రవారం పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువత అంబేద్కర్ చూపిన మార్గంలో నడవాలన్నారు. వెనుకబడిన వర్గాల అభివృద్ధికి పాటుపడిన మహనీయుడు అంబేద్కర్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో టీడీపీ పట్టణ అధ్యక్షుడు కొమెర దుర్గారావు, మున్నా రాంబాబు, వజ్రంనాయక్, బాబుఖాన్, పుల్లారావు, వాసు, సైదారావు, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.






రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జీవితం ప్రపంచానికి ఆదర్శమని కాంగ్రెస్ పార్టీ మాచర్ల నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ యరమల రామచంద్రారెడ్డి కొనియాడారు. పట్టణంలోని పార్టీ కార్యాలయంలో శుక్రవారం అంబేద్కర్ జయంతిని నిర్వహించారు. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. డాక్టర్ రామచంద్రారెడ్డి మాట్లాడుతూ అంబేద్కర్ ప్రపంచ మేధావి అని ప్రశంసించారు. దళితుల హక్కుల కోసం అంబేద్కర్ చేసిన పోరాటాన్ని యువత ఆదర్శంగా తీసుకోవాలన్నార. ఈ కార్యక్రమంలో జీవీ సత్యనారాయణ, ప్రతాప్‌బాబు, నాగరాజు, కోటేశ్వరరావు, శ్రీనివాసరావు, షకీరలి, సామ్యానాయక్ తదితరులు పాల్గొన్నారు.

బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అని పట్టణ సీఐ బాలకృష్ణ కొనియాడారు. దళిత బహుజన సంక్షేమ సేవా సంఘం, దళిత బహుజన బీమ్ సేన ఆధ్వర్యాన శుక్రవారం మాచర్ల పట్టణంలో నిర్వహించిన అంబేద్కర్ జయంతిలో ఆయన పాల్గొన్నారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అంబేద్కర్ ఆశయాలను ఆదర్శంగా తీసుకొని సమసమాజ స్థాపనకు కృషి చేయాలన్నారు. బాల్యంలో అంటరానితనానికి గురైనప్పటికీ పట్టు వదలకుండా ఉన్నత చదువులు చదివి దేశానికి రాజ్యాంగాన్ని రచించారని గుర్తు చేశారు. అంబేద్కర్ ప్రపంచ మేధావి కావడాన్ని ఏ శక్తి అడ్డులేకపోయిందని అన్నారు. ఈ కార్యక్రమంలో కుక్కమూడి ప్రసాద్, పేరిపోగు జార్జి, బొడ్డుపల్లి ఈశ్వరయ్య, గురజాల అప్పారావు, చిన రంగయ్య, పొన్నాల ప్రవీణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని పట్టణంలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యాన ర్యాలీ జరిపారు. ఈ ర్యాలీ తహసీల్దార్ కార్యాలయం నుంచి అంబేద్కర్ సెంటర్ వరకు సాగింది. అక్కడ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అంబేద్కర్, మందా కృష్ణ మాదిగ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అలాగే జనసేన పార్టీ కార్యాలయంలో కూడా అంబేద్కర్ జయంతిని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నక్షత్రపు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీని గద్దె దించుదాం.. దేశాన్ని కాపాడుకుందాం

**మాచర్ల, ఏప్రిల్ 14 ప్రభాతవార్త:** ప్రజా వ్యతిరేక, నిరంకుశ బీజేపీని గద్దె దించుదాం.. దేశాన్ని కాపాడుకుందామని సీపీఐ, సీపీఎం నేతలు మేకపోతుల శ్రీనివాసరెడ్డి, ఆంజనేయులు నాయక్‌లు పిలుపునిచ్చారు. శుక్రవారం మాచర్ల పట్టణంలో నిర్వహించిన ప్రచారభేరిలో వారు పాల్గొని మాట్లాడారు. అబద్ధపు హామీలతో గద్దెనెక్కిన ప్రధాని మోదీ పాలనలో మధ్య తరగతి ప్రజలు జీవించడం కష్టతరంగా మారిందన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను కార్పోరేట్ శక్తులైన




అనిల్, అదానిలకు దోచి పెట్టడమే లక్ష్యంగా మోదీ పాలన సాగుతోందని ఆరోపించారు. రాష్ట్రానికి ప్రత్యేక హోదా, విభజన హామీలు ఏమయ్యాయో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. మోదీ పాలనకు చరమగీతం పాడే రోజులు దగ్గరపడ్డాయన్నారు. ఈనెల 30వ తేదీ వరకు ప్రచార భేరి కార్యక్రమం నిర్వహిస్తామని, వేలాదిగా పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బండ్ల మహేష్, లక్ష్మయ్య, మిద్దెపోగు బాబురావు, మంజుల లక్ష్మయ్య, చిన రామయోగి, రాజు, రంగస్వామి తదితరులు పాల్గొన్నారు.

# నియోజకవర్గంలో ఘనంగా అంబేద్కర్ 132వ జయంతి వేడుకలు

**చిలకలూరిపేట,ఏప్రిల్14,ప్రభాతవార్త:** భారత రాజ్యాంగ నిర్మాత, భారతదేశంలో బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతకి కృషిచేసిన ప్రపంచ మేధావి డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ 132 వ జయంతిని పట్టణంలో నియోజకవర్గంలో పలు రాజకీయపార్టీలు, సేవాసంస్థలు, సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం నరసరావుపేట సెంటర్‌లో ఉన్న అంబేద్కర్ విగ్రహం విగ్రహనికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షుడు కొండా వీరయ్య, ఉపాధ్యక్షులు శానం శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి జె యేస్సయ్య, పట్టణఎస్సీ సెల్ అధ్యక్షుడు అడపా రాజు, ప్రధాన కార్యదర్శి గట్టుపల్లి మాణిక్యారావు, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి షేక్ కరిముల్లా, రాష్ట్ర రైతు సంఘం నాయకులు గుర్రం నాగపూర్ణచంద్రరావు, పట్టణ ప్రధాన కార్యదర్శి పఠాన్ సమద్‌ఖాన్, టిడిపి రాష్ట్ర ఎస్సీ సెల్ ఆర్గనైజింగ్ సెక్రటరి జరుగుమల్లి చిన్నయ్య, నరసరావుపేట పార్లమెంటరీ జిల్లా ఉపాధ్యక్షులు షేక్ అబ్దుల్ ఖుమీర్, తుపాకుల అప్పారావు, పోపూరి లక్ష్మి, మద్దుమాల రవి, ఐటిడిపి అధ్యక్షుడు పిల్లి కోటి, వడ్డాని సుబ్బారావు, కారుమంచి రవీంద్ర, కొండపాటి రమేష్, పల్లి లెనిన్, ఈపూరి లక్ష్మయ్య, తాతయ్య, బడుగు జాకబ్‌రాజు, రాయి సుబ్బారావు, మైలా గణేష్, వడియాల పుల్లారావు, కారుమంచి వివేకానంద, మచ్చ వెంకటేశ్వర్లు, రోశయ్య, మంద శివకోటి, అల్లాడి కోటిలింగం, చిన్నా, తాడిమల్ల మాణిక్యం, దత్తు రత్నం, మరియు వివిధ హోదాలలో ఉన్న నాయకులు, టిడిపి కౌన్సిలర్లు, ఎస్సీ సెల్ నాయకులు తదితరులు పాల్గొని నివాళులు అర్పించారు. శాసనమండలి సభ్యులు, వైసిపి గుంటూరు, కృష్ణ,ఎన్‌టిఆర్ జిల్లాల రీజినల్ కో ఆర్డినేటర్ మర్రి రాజశేఖర్ నివాసం వద్ద శుక్రవారం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 132వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా అంబేద్కర్ చిత్రపటానికి ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్ పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ పార్టీ నాయకులు, వైసిపి రాష్ట్ర సంయుక్త కార్యదర్శి గేరా లింకన్, పల్నాడుజిల్లా క్రిస్టియన్ మైనారిటి సెల్ ఉపాధ్యక్షులు సాతులూరి కోటి, వేజర్ల కోటేశ్వరరావు, గ్రంధి ఆంజనేయులు, నిడమానూరి హనుమంతరావు, దార్ల అరుణ, రావూరి దాసు, పేర్ల శరత్‌చంద్, ఇమ్మడి జానకీపతి తదితర పార్టీ నాయకులు పాల్గొని నివాళులు అర్పించారు. బీసి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నరసరావుపేట సెంటర్‌లోగల అంబేద్కర్ విగ్రహానికి నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బీసి సంక్షేమసంఘం నియోజకవర్గ అధ్యక్షుడు కాకుమాను రమేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ బెల్లంకొండ రూపేష్‌కుమార్ గౌడ్, దామర్ల మనోహర్, గుంటూరు ఆంజనేయులు, గణపవరం గ్రామ అధ్యక్షుడు అవ్వారు సుమన్, పట్టణ ప్రధాన కార్యదర్శి జంజనం వెంకట్రావు, అదేవిధంగా బిజెపి నాయకులు అన్నం శ్రీనివాసరావు, పొత్తూరి బ్రహ్మానందం, అన్నపురెడ్డి లక్ష్మణ్ తదితరులు పాల్గొని నివాళులు అర్పించారు. లోక్‌సత్తాపార్టీ ఆధ్వర్యంలో వెంగళరెడ్డి నగర్‌లో ఉన్న అంబేద్కర్ విగ్రహనికి లోక్‌సత్తా రాష్ట్ర నాయకుడు మాదాసు భానుప్రసాద్, తెలగతోటి రత్నకుమార్, పార్టీ నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పిచారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయంలో అంబేద్కర్ చిత్రపటానికి పార్టీ నియోజకవర్గఇన్‌చార్జి ఎం రాధాకృష్ణ, గోవిందు శంకర్ శ్రీనివాసన్, మద్దుమాల ప్రసన్నాంజనేయులు తదితర నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. బిజెపి ఆధ్వర్యంలో నరసరావుపేట సెంటర్‌లో ఉన్న అంబేద్కర్ విగ్రహనికి బిజెపి నియోజకవర్గ కన్వీనర్ తాటిపర్తి జయరామిరెడ్డి, దడబడ పుల్లయ్య, దండా వెంకట శ్రీనివాసకుమార్, మాలెంపాటి శ్రీనివాసరావు, కస్తూరి వెంకటేశ్వర్లు, శ్యామోహన్‌రావు, సీతారామాంజనేయులు, లక్ష్మణ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొని అంబేద్కర్ విగ్రహనికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. జనసేన పార్టీ ఆధ్వర్యంలో జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి తోట రాజారమేష్, పఠాన్ ఖాదర్‌భాషా, గల్లా వెంకట్రావు, అచ్చుకోల బ్రహ్మస్వాములు, షేక్ మునీర్‌హసన్, స్టీల్ అంజి, పెద్దింటి అనిల్, పసుపులేటి సాయి, వెంకటేష్, సూర్య, కరిముల్లా, సాయిబుజ్జి, కన్నా, కోటేశ్వరమ తదితరులు నరసరావుపేట సెంటర్‌లో ఉన్న అంబేద్కర్ విగ్రహనికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. జాతీయ బీసి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నియోజకవర్గ అధ్యక్షుడు మాదాసు పృధ్వీరాజ్ సాయి, కొండ్రముట్ల నాగేశ్వరరావు తదితర నాయకులు శారదా హైస్కూల్ వద్దనున్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహనికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. నాదెండ్ల మండలంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు బండారుపల్లి సత్యనారాయణ ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయంలో అంబేద్కర్ వి గ్రహనికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కమ్మ శ్రీనివాసరావు, సర్పంచ్ ముసుకు శోభారాణి, కోటయ్యస్వామి, దళిత సంఘ నాయకులు పాల్గొన్నారు. ఎపి గిరిజన సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో సుగాలి కాలనీలో ఉన్న లైబ్రరీ వద్ద అంబేద్కర్ విగ్రహనికి ఎపి గిరిజన సంఘాల రాష్ట్ర ఐక్యవేదిక అధ్యక్షుడు బి శీనునాయక్, ప్రధాన కార్యదర్శి కుంభా నాగేశ్వరరావు, బి చిన్ననాయక్, పి శ్రీనివాసరావు తదితరులు పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఎంఆర్‌పిఎస్ ఆధ్వర్యంలో అంబేద్కర్ 132వ జయంతి పురస్కరించుకొని ముందుగా పట్టణంలో బైక్ ర్యాలి నిర్వహించారు. అనంతరం తహసిల్దార్ కార్యాలయం, గాంధీపార్క్ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. పల్నాడుజిల్లా ఎంఆర్‌పిఎస్ కన్వీనర్ అద్దంకి బాబు, కొండెపోగు క్రాంతిమాదిగ, ప్రత్తిపాటి కోటిమాదిగ, బిరుదు కిరణ్‌కుమార్ మాదిగ, మందకృష్ణమాదిగ, మేదర







విజయసాగర్‌మాదిగ, తమ్ములూరి మాదిగ ఎంఆర్‌పిఎస్ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. వీఆర్‌ఎల ఆధ్వర్యంలో తహసిల్దార్ కార్యాలయం వద్దనున్న అంబేద్కర్ విగ్రహనికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారి డిమాండ్‌లతో కూడిన వినతిపత్రాన్ని అంబేద్కర్ విగ్రహనికి అందించారు. ఈ కార్యక్రమంలో టి ఆనంద్‌కుమార్, పి ఆనందరావు, కె సురేష్, బి ఎలేషా, డి అంజి, సిహెచ్ పోతురాజు, బి కోటేశ్వరరావు, ఎస్‌కె హుస్సేన్, సైదులు, అదర్సన్, పాల్గొన్నారు.

# వాడ వాడలా ఘనంగా అంబేద్కర్ జయంతి ఉత్సవాలు

**పొన్నూరు, ఏప్రిల్ 14,ప్రభాతవార్త:** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 132వ జయంతి ఉత్సవాలను వాడవాడలా, ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాల్లో, పాఠశాలల్లో, పంచాయితీలలో, వివిధ ఆర్గనైజేషన్ల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ చూసించిన మార్గాన్ని, ఆయన ఎదుర్కొన్న ఒడిదుడుకులు, ఆయనలోని పట్టుదల తదితర అంశాలను పలువురు వివరించారు పట్టణంలోని ఐలాండ్ సెంటర్‌లోని అంబేద్కర్ విగ్రహం వద్ద జై భీమ్ సమూహం సభ్యులు ఏర్పాట్లు చేశారు. జై భీమ్ సమూహం సభ్యుడు ఎద్దు రత్నరాజు అధ్యక్షతన కార్యక్రమాలు జరిగాయి. రవి ఫీ స్వీట్ హోమ్ అధినేత షేక్ బాజి సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మనందిరికీ ఓటు హక్కు రావడానికి అంబేద్కర్ రచించిన రాజ్యాంగమే కారణమన్నారు. ఈ కార్యక్రమంలో వైకాపా జిల్లా అధికార ప్రతినిధి గేరా సుబ్బయ్య, తదితరులున్నారు.

**ముస్లీం యూత్ ఆధ్వర్యంలో......** ముస్లీం యూత్ ఆధ్వర్యంలో షేక్ నాజర్ నేతృత్వంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అంబేద్కర్ సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మొల్లా కరీమ్, జంగా రాజేష్, సయ్యద్ సంధాని, అబ్దుల్ ఖయ్యూం, తదితరులు పాల్గొన్నారు.

**తహశీల్దార్ కార్యాలయంలో....** తహశీల్దార్ కార్యాలయంలో జరిగిన అంబేద్కర్ జయంతి వేడుకల్లో తహశీల్దార్ ఎస్.శ్రీకాంత్ కేదార్‌నాధ్ పాల్గొన్నారు. అంబేద్కర్ ఆశయ సాధనకు తన వంతుగా కృషి చేస్తున్నట్లు చెప్పారు. అంబేద్కర్ ఆశయాలను ప్రతి ఒక్కరూ పాటించాలన్నారు. తొలుత అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ రామకృష్ణ, ఆనందరావు, వికలాంగుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు మురుగుల సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

**ఎంపిడిఓ కార్యాలయంలో.....**

ఎంపిడిఓ కార్యాలయంలో జరిగిన అంబేద్కర్ జయంతి వేడుకల్లో ఎంపిపి భవనం పద్మలీల ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. మహిళలు ఈ రోజు రాజకీయంగా ఎదుగుతున్నారంటే అంబేద్కర్ రచించిన రాజ్యాంగమే కారణమన్నారు. తొలుత అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ భవనం మారుతీ శేషమాంబ, పంచాయితీ కార్యదర్శులు పాల్గొన్నారు.

**కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో.....** ఇంటింటా విజ్ఞాన జ్యోతులు వెలిగించి మహనీయుడు డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి జక్కా శ్రీనివాసరావు అన్నారు. నిడుబ్రోలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఏమినేని బ్రహ్మం, సాంబశివరావు,





షేక్ బుడే, మాబు సుబాని పాల్గొన్నారు.

**బిజెపి ఆధ్వర్యంలో.....** బిజెపి పార్టీ కార్యాలయంలో జరిగిన వేడుకల్లో నాయకులు పాల్గొని అంబేద్కర్ రచించిన రాజ్యాంగం, ఆయన ఈ దేశానికి చేసిన సేవలను కొనియాడారు. తొలుత అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కలపాల శ్రీనివాసరావు, మొగిలిపువ్వు సాంబశివరావు, గోవాడ వెంకటకృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

# మండలంలో ఘనంగా అంబేద్కర్ జయంతి

**కొల్లూరు, ఏప్రిల్ 14, ప్రభాతవార్త:** డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను మండలంలోని వివిధ గ్రామాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిలుమూరులోని అంబేద్కర్ విగ్రహానికి తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి కనగాల మధుసూధనప్రసాద్ పూలమాలలువేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో దుల్లిపూడి కృష్ణ, రాజశేఖర్, కంభం రమేష్, అబ్రహం, కొల్లూరు మండల నాయకులు, కార్యకర్తలు, చిలుమూరు గ్రామ ఎస్‌సినాయకులు,యువకులు పాల్గొన్నారు.

మండలంలోని సంజీవనగర్, చిలుమూరుగ్రామాల్లో బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి మైనేని మురళీకృష్ణ పూలమాలలువేసి నివాళులర్పించారు. కేక్ కట్ చేసి మిఠాయిలు పంచిపెట్టారు. అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలని యువతకు సూచించారు. ఈ కార్యక్రమంలో బాపట్లపార్లమెంట్ ఎస్‌సి సెల్ కార్యనిర్వహకార్యాదర్శి బుర్రి జగన్, యడ్ల శ్రీనివాస్, మున్నంగి విజయ్, మెరకనపల్లి ప్రభాకర్‌రావు, కొమ్ము తులామన్, కంచర్ల పున్నారావు, కంభం రమేష్, అబ్రహం, దళిత రాజ్యంయూత్, అంబేద్కర్‌యూత్, టిడిపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 132వ జయంతిని గ్రేస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కొల్లూరు, దోనేపూడి, లంకగ్రామాల్లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహాలకు, చిత్రపటాలకు గ్రేస్ ఫౌండేషన్ అధినేత షాలెం రాజు పూలమాలలువేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో యన్నం సురేష్, క్రావ నాని, ఎల్లమాటి దాసు, పి కిరణ్‌కుమార్, ఎస్ సురేష్‌బాబు, పచ్చిగళ్ళ అనిల్, మున్నంగి ఐజాక్, పచ్చిగల రమేష్, కె రామారావు, రావుల రమేష్, చుందూరు జాషువా తదితరులు పాల్గొన్నారు.





## వైభవంగా శ్రీ రుక్మిణి సమేత శ్రీకృష్ణ కళ్యాణ మహోత్సవం

**విజయపురిసౌత్, ఏప్రిల్ 14 ప్రభాతవార్త :** విజయపురిసౌత్ శ్రీకృష్ణ జలాశయం వద్దనున్న కృష్ణవేణి పుష్కర ఘాట్ సమీపంలో వేంచేసియున్న శ్రీ రుక్మిణి సమేత శ్రీకృష్ణ దేవాలయంలో శుక్రవారం కళ్యాణ మహోత్సవం వైభవంగా నిర్వహించారు. ఉదయాన్నే వేద పండితుల మంత్రోచ్చారణలు, భాజా భజంత్రీల మధ్య శ్రీ రుక్మిణి సమేత శ్రీకృష్ణ కళ్యాణాన్ని జరిపారు. ముందుగా నిత్య హోమం, బలిహరణ ఎదురుకోల కార్యక్రమాలను నిర్వహించారు. సాయంత్రం వేళ సామూహిక విష్ణు సహస్రనామ స్తోత్ర పారాయణం, గ్రామోత్సవం నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఆలయ ధర్మకర్త ముప్వ వెంకటేశ్వరరావు శ్రీకృష్ణ భక్త బృందంచే భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. వివిధ ప్రాంతాల నుండి భక్తులు అధిక సంఖ్యలో వచ్చి ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

## ఘనంగా అయ్యప్పస్వామి జయంతి

**దుర్గి, ఏప్రిల్ 14, ప్రభాతవార్త :** హరిహరపుత్ర శ్రీఅయ్యప్పస్వామి జయంతి వేడుకలు శుక్రవారం దుర్గిలో ఘనంగా జరిగాయి. ఉదయం నుంచే భక్తులు అయ్యప్పస్వామి దేవాలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పలువురు దంపతులు స్వామివారికి వివిధ రకాల అభిషేకాలు నిర్వహించారు. సాయంత్రం స్వామివారి ఊరేగింపు కనులపండువగా సాగింది. మహా అన్నదానం నిర్వహించారు.

## మహిళ మెడలో బంగారు గొలుసు చోరీ

**దుర్గి, ఏప్రిల్ 14, ప్రభాతవార్త :** నిద్రిస్తున్న మహిళ మెడలోని బంగారు గొలుసు చోరీకి గురైంది. ఓబులేశునిపల్లెకు చెందిన కొక్కిరెక్కల పున్నయ్య కుటుంబ సభ్యులు కొంతమంది ఇంటిముందు నిద్రించగా ఆ ఇంట్లోని మరో మహిళ ఇంటిలోపల నిద్రిస్తుండగా గురువారం అర్ధరాత్రి గుర్తు తెలియని వ్యక్తి మహిళ మెడలోని నాంతాడు కత్తిరించుకొని వెళ్లిపోయాడు. ఈ విషయాన్ని కుటుంబ సభ్యులు దుర్గి పోలీసులకు సమాచారం ఇచ్చారు. సంఘటనా స్థలాన్ని పోలీసులు పరిశీలించి చోరీ వివరాలను కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు.

## లోక నాయకునికి ఘనంగా జన్మదిన శుభాకాంక్షలు

**విజయపురిసౌత్, ఏప్రిల్ 14 ప్రభాతవార్త :** విజయపురిసౌత్ స్థానిక అంబేద్కర్ సెంటర్ నందు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి, కేక్ కటింగ్‌ను నిర్వహించారు. అనంతరం మాలమహానాడు జనరల్ సెక్రటరీ గుఱ్ఱం సాగర్‌బాబు ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహాన్ని పాలతో ఘనంగా పాలాభిషేకం చేస్తూ 132వ జన్మదినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ డాక్టర్ వేణుగోపాల్ మాట్లాడుతూ భారత రాజ్యాంగ పితామహుడిగా సూచించబడతారన్నారు. రాజ్యాంగ సభ సభ్యులందరిలో అత్యంత ప్రసిద్ధి చెందాడు. దళితుల హక్కుల కోసం పోరాడిన సామాజిక ఉద్యమాల్లోనూ అంబేద్కర్ కీలక పాత్ర పోషించారు. భీమ్‌రావ్ రామ్ జీ అంబేద్కర్ 1891 ఏప్రిల్ 14న సెంట్రల్ ప్రావిన్స్‌లోని (ప్రస్తుత మధ్యప్రదేశ్) మోవ్ ఆర్మీ కంటోన్మెంట్‌లో దళిత కుటుంబంలో జన్మించారు. అతని కుటుంబం యొక్క తక్కువ కుల స్థితి ఫలితంగా అతని ప్రారంభ జీవితం వివక్ష, వేర్పాటు, అంతరానితనంతో గుర్తించబడిందని, భారత రాజ్యాంగ నిర్మాత, రాజకీయ నాయకుడు, స్వతంత్ర భారత తొలి న్యాయశాఖామంత్రి, స్వాతంత్రోద్యమ దళిత నాయకుడు, వృత్తి రీత్యా న్యాయవాది అతను వెనుకబడిన తరగతుల కోసం ప్రత్యేక ఎన్నికల కోసం తీవ్రంగా వాదించాడు. వారిని ఒక బలమైన రాజకీయ ఆసక్తి సమూహంగా మార్చడానికి చాలా కృషి చేసేవాడు. భారతరత్న డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ భారతదేశానికి లభించిన గొప్ప ఆస్థి అని, ఆయన ద్వారానే భారతదేశానికి గొప్ప ప్రజాస్వామ్యం అందిందన్నారు. భారత రాజ్యాంగం ప్రధాన రూపశిల్పి డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్. దేశంలోని బడుగు బలహీన వర్గాలకు ఆయన గొంతుగా మారారు. ఆయన పుట్టిన తేదిని అంబేద్కర్ జయంతి, 'వాటర్ డే ఆఫ్ ఇండియా' అని కూడా తెలుపుతూ పబ్లిక్ హాలిడే రూపంలో జరుపుకుంటారని, అతనికి మరణానంతరం 1991లో భారతరత్న లభించిందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో లక్ష్మయ్య, సల్మాన్ రాజు, పిల్లి పద్మారావు, చింతమల్ల నాగమణి, నర్సింహమూర్తి, రాం ప్రసాద్, మాలమహానాడు జనరల్ సెక్రటరీ గుర్రం సాగర్‌బాబు, జ్యోతినారాయణ, చంద్రశేఖర్, చినబాబు, నాగేంద్రబాబు, పద్మారావు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

**దుర్గి, ఏప్రిల్ 14, ప్రభాతవార్త :** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 136వ జయంతి వేడుకలు దుర్గి మండలంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ప్రజా సంఘాల నాయకులు, అంబేద్కర్ అభిమానులు అంబేద్కర్ చిత్రపటాలకు, వి గ్రహాలకు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. భారతజాతికి అంబేద్కర్ అందించిన సేవలను కొనియాడారు. అంబేద్కర్, పూలె, జగ్జీవన్‌రాం ఆశయ సాధన కమిటి కోలగొట్ల యువసేన ఆధ్వర్యంలో దుర్గి నుంచి ముటుకూరు వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. దుర్గి గ్రంథాలయ సెంటర్ నందు డిబిఎఫ్, చర్మకార, వివిధ సంఘాల ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించగా, జిల్లాపరిషత్ హైస్కూల్‌లో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎమ్మార్పీయస్ ఆధ్వర్యంలో జరిగిన జయంతి వేడుకల అనంతరం జెయంజె వృద్ధాశ్రమంలోని వృద్ధులకు పండ్లు, రొట్టెలు పంపిణీ జరిగింది. కార్యక్రమంలో డిబిఎఫ్ నాయకులు వడ్డె మధుసూదన్‌రావు, చర్మకారుల సంఘం నాయకులు పులిమెల నాగేశ్వరరావు, ఎమ్మార్పీయస్ నాయకులు పేరుపోగు రామయ్య, కాంగ్రెస్ నాయకులు చిమటా వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.


## వేసవిలో అగ్ని ప్రమాదాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

### --ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్

**తెనాలి, ఏఫ్రియల్ 14, ప్రభాత వార్త :** వేసవి ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకుని అగ్ని ప్రమాదాలకు అవకాశం లేకుండా తగు జాగ్రత్తలు పాటిస్తూ అప్రమత్తంగా ఉండాలని ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ అన్నారు. శుక్రవారం స్థానిక కొత్తపేటలోని అగ్నిమాపక కేంద్రంలో అగ్నిమాపక వారోత్సవాలను ఎమ్మెల్యే శివకుమార్ లాంఛనంగా ప్రారంభించారు. విధి నిర్వహణలో జీవితాలను ఫణంగా పెట్టి అమరులైన అగ్నిమాపక సిబ్బంది సంస్మరణార్థం భారత ప్రభుత్వం ప్రతి సంవత్సరం ఏఫ్రియల్ 14నుండి 20వ తేది వరకు అగ్నిమాపక వారోత్సవాలను నిర్వహిస్తుందని కార్యక్రమ ప్రధాన ఉద్దేశ్యాన్ని ఎమ్మెల్యే శివకుమార్ వివరించారు. ఈ సందర్భంగా అగ్నిమాపక వారోత్సవాల గోడ పత్రికను ఎమ్మెల్యే శివకుమార్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అగ్నిమాపక జిల్లా సహాయ అధికారి కె.కృష్ణారెడ్డి, పలువురు సిబ్బంది పాల్గొన్నారు.

## గడప గడపకూ సంక్షేమం

**కొల్లిపర,ఏప్రిల్ 14 ప్రభాతవార్త:** పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్‌రెడ్డి పాలన సాగిస్తున్నారని ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ అన్నారు.శుక్రవారం మండల కేంద్రం కొల్లిపరలో నిర్వహించిన మా నమ్మకం నువ్వే జగనన్న కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.ఎమ్మెల్యే శివకుమార్ సచివాలయం కన్వినర్లు,గృహ సారధులు,వలంటీర్లు,ప్రజా ప్రతినిధులతో కలసి ప్రతి ఇంటికీ వెళ్ళి ప్రభుత్వం అందించిన సంక్షేమాన్ని తెలియజేసారు.మా నమ్మకం నువ్వే జగనన్న అనే స్టిక్కరును ప్రతి ఇంటికీ అంటించి సంక్షేమ బుక్ లెట్‌ను అందజేసి ప్రభుత్వం పనితీరును అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా శివకుమార్ మాట్లాడుతూ



ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి సంక్షేమ పాలనపై ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నట్లు చెప్పారు. వైఎస్.జగన్మోహన్‌రెడ్డి మళ్లీ సిఎం కావాలంటూ ప్రజలు తమ మనసులో మాట చెబుతున్నారన్నారు.కులం..మతం..పార్టీ జెండా చూడకుండా సంక్షేమ పథకాలు అందిస్తున్నామన్నారు.గడప గడప కార్యక్రమంలో వైసీపీ ప్రభుత్వం పట్ల ప్రజల నుంచి మంచి ఆదరణ కనిపించిందన్నారు.ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ప్రజల పక్షాన ఉన్నారని,వారి సంక్షేమం కోసం అహర్నిశలు పాటుపడుతున్నారని చెప్పారు.అటువంటి ముఖ్యమంత్రికి మనమంతా అండగా నిలవాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో సర్పంచ్ పిల్లి రాధిక,ఎంపీపీ భీమవరపు పద్మావతి,వైసీపీ మండల కన్వినర్ ఆరిగ చంద్రశేఖర్‌రెడ్డి,జేఏసి మండల కన్వినర్ అవుతు శేఖర్‌రెడ్డి,నాయకులు అవుతు పోతిరెడ్డి,భీమవరపు శివకోటిరెడ్డి,మండల ఉపాధ్యక్షులు బొల్లిముంత పోతురాజు,అద్దంకి బోసుబాబు,మాజీ ఎంపీటీసీ భీమవరపు సంజీవరెడ్డి,అవుతు నగేష్‌రెడ్డి,వంగా సుధాకరరెడ్డి,కళ్ళం వీరారెడ్డి,నెర్ల కుటుంబరెడ్డి,అన్నవరపు రమేష్,గుదిబండి కృష్ణకిషోర్‌రెడ్డి,ఈమని హరికోటిరెడ్డి, చిలుమూరు షాన్సి,ఉన్నం నాని,వివిధ గ్రామాల సర్పంచ్‌లు,ఎంపీటీసీ సభ్యులు పాల్గొన్నారు.

## ప్రపంచ మేధావి అంబేద్కర్ అడుగుజాడల్లో యువత నడవాలి

**కొల్లిపర,ఏప్రిల్ 14 ప్రభాతవార్త:** ప్రపంచ మేధావి అంబేత్కర్ అడుగుజాడల్లో యువత నడవాలని ఎమ్మెల్యే శివకుమార్ పేర్కొన్నారు.మండల కేంద్రం కొల్లిపరలో అంబేత్కర్ విగ్రహానికి ఎమ్మెల్యే శివకుమార్,దళిత నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఇదే విధంగా వల్లభాపురంలో అంబేత్కర్ జయంతిని ఘనంగా నిర్వహించారు.ఆయా కార్యక్రమాలలో సర్పంచ్ పిల్లి రాధిక,వల్లభాపురం ఉప సర్పంచ్ అవుతు పోతిరెడ్డి,నాయకులు కళ్ళం వీరారెడ్డి,నెర్ల కుటుంబరెడ్డి,జొన్నల శివారెడ్డి,పిల్లి గంగాధరరావు,ఉన్నం నాని,మంద్రు రాజు,బత్తుల రవి,నాలాది బుజ్జి,కంచర్ల దానియేలు తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఆశయాలు కొనసాగిస్తాం

**తెనాలి, ఏఫ్రియల్ 14, ప్రభాత వార్త :** రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆశయాలను ముందుకు తీసుకువెళుతున్నారని అంబేద్కర్ ఆశయాలను పూర్తి స్థాయిలో కొనసాగిస్తామని తాడికొండ నియోజకవర్గ సమన్వయ కర్త కత్తెర సురేష్‌కుమార్ అన్నారు. తాడికొండ ఎస్సీ కాలనీల, జయభారత్ కాలనీ, స్టేషన్ సెంటర్లలో అంబేద్కర్ 132వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆయా సెంటర్లలోని అంబేద్కర్ విగ్రహాలకు కత్తెర సురేష్‌కుమార్ పూలదండలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తున్న ప్రభుత్వం అంబేద్కర్ ఆశయాలను సిద్ధాంతాలను కొనసాగిస్తుందన్నారు. అంబేద్కర్ మాట, బాట, స్ఫూర్తిదాయకమన్నారు. కార్యక్రమంలో జడ్పిటిసి గుడిమెట్ల జ్యోతి, మాజీ ఎంపిపిలు బండ్ల పున్నారావు, కొమ్మినేని రామచంద్రరావు, వైసిపి నాయకులు తాళ్ళ శివనాగరాజు, మాదాసు ఏసురత్నం, ఉయ్యూరు వెంకటరెడ్డి, పోకల నరసింహారావు, ఉండవల్లి నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

**స్థానిక చినరావూరులోని 13వ వార్డులో**

అంబేద్కర్ విగ్రహం సెంటర్‌లో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ యూనివర్శల్ యూత్ అధ్యక్షులు న్యాయవాది పిల్లి ప్రేమ్‌రాజ్ ఆధ్వర్యంలో అంబేద్కర్ 132వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి శ్రీరామచంద్రుడు ముఖ్య అతిథిగా పాల్గొని ఆ సెంటర్‌లోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం నిర్వహించిన సభలో వక్తలు అంబేద్కర్ భారత రాజ్యాంగ రచన ద్వారా అణగారిన వర్గాలకు కల్పించిన అవకాశాల్లో విద్యా వికాసానికి ప్రత్యేక ప్రాధాన్యతను ఇచ్చారని, విద్యావంతుల సమాజంలోని చైతన్యం ఉంటుందనే లక్ష్యసాధన దిశగా ముందుకు సాగడమే అంబేద్కర్‌కు అందించే ఘన నివాళి అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ కుర్రా సుజాత, పిల్లి వీరయ్య, సీనియర్ న్యాయవాదులు పిల్లి విద్యాసాగర్, దాసరి శ్రీధర్, పిల్లి సుధాకర్, సతీష్‌చంద్ర, మధుకర్, మల్లేష్, చంద్రశేఖర్, దేవరపల్లి కిషోర్, యశ్వంత్, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

**వేమూరు మండల గ్రామాలల్లో .....** అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ యువజన సంఘాలు వివిధ రాజకీయ పార్టీ నాయకులు అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. వేమూరులో జరిగిన కార్యక్రమంలో వైఎస్ఆర్‌సిపి బాపట్ల యువజన విభాగం అధ్యక్షులు మేరుగ చందన్‌నాగ్ పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయనతో పాటు మార్కెట్ యార్డు ఛైర్మన్ బొల్లిముంత ఏడుకొండలు, జడ్పిటిసి గాజుల హేమలత తదితరులు ఉన్నారు. వేమూరు అంబేద్కర్ యువజన సంఘాల ఆధ్వర్యంలో అన్ని గ్రామాల్లో అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించి భారీ ర్యాలీ నిర్వహించారు. చదలవాడ సచివాలయంలో జరిగిన కార్యక్రమాల్లో ఎంపీడీవో సునీత, జడ్పిటిసి హేమలత, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు. అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.

భారత రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ అంబేద్కర్ జీవితం తెరిచిన పుస్తకమని నాటి సమాజంలో ఎన్నో అవాంతరాలను అడ్డంకులను అధిగమించుకుంటూ ఉన్నత విద్యను అభ్యశించి అణగారిన వర్గాలన్ని కూడా విద్య ద్వారా ఉన్నతంగా ఎదగాలని మహదాశయంతో రాజ్యాంగ రూపశిల్పిగా బడుగు, బలహీన వర్గాలకు ఎన్నో అవకాశాలు కల్పించారని వక్తలు తమ ప్రసంగాల్లో పేర్కొన్నారు. స్థానిక టిడిపి కార్యాలయంలో శుక్రవారం డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 132వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. తొలుత ఆయన చిత్రపటం చెంత పువ్వులుంచి నాయకులు ఘనంగా నివాళి అర్పించారు. అంబేద్కర్ జీవిత ఆశయాలను మరింత ముందుకు తీసుకువెళ్ళాల్సిన ఆవశ్యకతను వక్తలు తమ ప్రసంగాల్లో విపులీకరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ సెల్ అధికార ప్రతినిధి కంచర్ల ఏడుకొండలు, రాష్ట్ర ఐటిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి మల్లవరపు విజయ్, మండల తెలుగు మహిళా అధ్యక్షురాలు కిలారి అనిత, జిల్లా పార్టీ కార్యదర్శి కంచర్ల అమృతరాజు, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు కోపల్లె శ్రీను, పట్టణ పార్టీ అధ్యక్షుడు తాడిబోయిన హరిప్రసాద్, ప్రధాన కార్యదర్శి కనక రాంబాబు, ఖుద్దూస్, నలుకుర్తి విజయ తదితరులు పాల్గొన్నారు.

**కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో**

స్థానిక ముత్తెంశెట్టిపాలెం అంబేద్కర్ బొమ్మ సెంటర్‌లో శుక్రవారం రాజ్యాంగ రూపశిల్పి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 132వ జయంతి వేడుకలను ఎస్సీ సెల్ నాయకులు దారా రామకృష్ణ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ డాక్టర్ చందు సాంబశివుడు కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలదండలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అంబేద్కర్ ఆశయాలను ముందుకు తీసుకువెళ్ళడంలో కాంగ్రెస్ పార్టీ కృతనిశ్చయంతో పని చేసిందని, భవిష్యత్‌లో కూడా కాంగ్రెస్ పార్టీ ద్వారానే అంబేద్కర్ ఆశయాలు వెలుగుచూస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు పొన్నూరు నాగసూర్యశశిధర్, పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఎస్సీ సెల్ యువత పాల్గొన్నారు.

**రైల్వే స్టేషన్ సెంటర్‌లో**

సమాజ విజ్ఞాన వికాసం కోసం పరిశ్రమించిన మేధావి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ తమ జీవిత కాలంలో అనేక ఒడిదుడుకులను అధిగమిస్తూ ఉన్నత విద్యలో మహోన్నతంగా రాణించారని అదే పందాలో అణగారిన వర్గాల కుటుంబాల నుండి విద్యా వికాసం వెల్లివిరియాలని తమ జీవిత కాలం కృషి చేశారని ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్‌కు ఘన నివాళి అర్పించారు. భారతరత్న బాబాసాహెబ్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 132వ జయంతి వేడుకలు శుక్రవారం ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీ ఐక్యవేదిక సేవా ట్రస్టు డాక్టర్ బిఆర్ అంబేద్కర్ వెల్ఫేర్ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో రైల్వే స్టేషన్ సెంటర్‌లో ఘనంగా నిర్వహించారు. ఐక్యవేదిక వ్యవస్థాపకులు అక్కిదాసు కిరణ్‌కుమార్ సారథ్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే శివకుమార్ ముఖ్య అతిథిగా పాల్గొని ఆ సెంటర్‌లోని బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలదండలు వేసి నివాళి అర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో వక్తలు తమ ప్రసంగాల్లో బిఆర్ అంబేద్కర్ జీవనశైలిని, సమాజం పట్ల ఆయన ఏర్పర్చుకున్న భావజాలాన్ని, స్వాతంత్రోద్యమంలో అంబేద్కర్ చూపిన తెగువను వివరిస్తూ అంబేద్కర్‌కు ఘనంగా నివాళి అర్పించారు. మున్సిపల్ ఛైర్‌పర్సన్ సయ్యద్ ఖాలేదా నసీమ్, తహాశీల్దార్ రవిబాబు, ఐక్యవేదిక రూరల్ అధ్యక్షులు కుర్రా జస్వంత్‌కృష్ణ, పేరం సంజీవరెడ్డి, తదితరులు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో టి.వి.రమణ, వైస్ ఛైర్మన్ మాలేపాటి హరిప్రసాద్, కౌన్సిలర్లు దుబాయ్‌బాబు, అనీల్, ఇస్మాయిల్, మొఘల్ అహ్మద్, జొన్నాదుల వెంకటేశ్వరరావు, దేవరకొండ శంకరరావు, మన్నవ ప్రభాకర్, కఠెవరపు దేవయ్య, గుంటూరు కృష్ణ, ఉన్నవ సాల్మన్, రవిచంద్ర, నరేష్ పాల్గొన్నారు.

**14వ వార్డులోని మదర్‌థెరిస్సా నగర్‌లో .......** దళితజాతి అభ్యున్నతి కోసం పాటుపడిన మహనీయుడు బిఆర్ అంబేద్కర్ అని ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాల్సిన అవసరం







ఎంతైనా ఉందని పలువురు వక్తలు పేర్కొన్నారు. 14వ వార్డులోని మదర్‌థెరిస్సా నగర్‌లో వార్డు కౌన్సిలర్ దాసరి వీరవసంతరావు ఆధ్వర్యంలో రాజ్యాంగ నిర్మాత బిఆర్ అంబేద్కర్ 132వ జయంతి వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు దాసరి శ్రీధర్, పెనుమాక మోహనరావు, బోరుగడ్డ సురేష్, నీలా ప్రసన్నకుమార్, అమర్తలూరి రవీంద్ర, దమ్ము నాగేశ్వరరావు, అశోక్, కనపర్తి నాగేశ్వరరావు, జాలాది దయ, పాముల సత్యం, స్టాలిన్ పాల్గొన్నారు.


**వామపక్ష పార్టీ ఆధ్వర్యంలో ........** భారత రాజ్యాంగ నిర్మాత బిఆర్ అంబేద్కర్ రాజ్యాంగ స్ఫూర్తికి కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తూట్లు పొడిచే విధంగా వ్యవహరిస్తుందని కేంద్ర పాలకుల రాజ్యాంగ వ్యతిరేక విధానాలను నిరశస్తూ వామపక్ష పార్టీలు ఉద్యమస్ఫూర్తితో ఈనెల 30వ తేది వరకు ప్రచార బేరీ కొనసాగించనున్నట్లు వామపక్ష పార్టీ నాయకులు వెల్లడించారు. బిఆర్ అంబేద్కర్ జయంతిని శుక్రవారం రైల్వే స్టేషన్ సెంటర్‌లోని అంబేద్కర్ బొమ్మ సెంటర్‌లో నిర్వహించిన వామపక్ష పార్టీల నాయకులు కేంద్ర ప్రభుత్వ వ్యతిరేక విధానాలపై పోరుబాట కొనసాగిస్తూ పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి మద్దినేని కిరణ్‌బాబు, నియోజకవర్గ కార్యదర్శి చెరుకుమల్లి సింగారావు, సిపిఎం నాయకులు ములకా శివసాంబిరెడ్డి, ఎస్టీయు నాయకులు కనపర్తి బెన్‌హర్, ఎఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు పాశం వెంకటేష్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

**ప్రభుత్వ కార్యాలయాల్లో .......** భారత రాజ్యాంగ స్ఫూర్తి ప్రధాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 132వ జయంతిని పురస్కరించుకని పట్టణంలోని పలు ప్రభుత్వ కార్యాలయాల్లో ఆయాశాఖల ఉన్నతాధికారులు సిబ్బంది అంబేద్కర్ చిత్రపటం చెంత పువ్వులుంచి ఘనంగా నివాళి అర్పించారు. తెనాలి డివిజనల్ పంచాయితీ అధికారి కార్యాలయంలో డివిజనల్ పంచాయితీ అధికారి శ్రీనివాస్‌నాయక్ అంబేద్కర్‌కు నివాళి అర్పించి ఆయన ఆశయాలను వివరించారు. అన్ని గ్రామ పంచాయితీ కార్యాలయాల్లోను బిఆర్ అంబేద్కర్ సూచనల మేరకు వారి ఆశయాలను ముందుకు తీసుకువెళ్ళాల్సిన అవసరాన్ని వివరించారు. అదే విధంగా మున్సిపల్ కార్యాలయంలో అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యాలయ సిబ్బందితో పాటుగా ఛైర్‌పర్సన్ సయ్యద్ ఖాలేదా నసీమ్, వైస్ ఛైర్మన్ మాలేపాటి హరిప్రసాద్, పలువురు కౌన్సిలర్లు, కార్యాలయ ఉన్నతాధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. అదే విధంగా మండల రెవెన్యూ కార్యాలయంలో తహాశీల్దార్ రవిబాబు ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# సామాజిక మార్పుకు పునాది వేసిన అంబేద్కర్

**సత్తెనపల్లి, ఏప్రిల్ 14 ప్రభాతవార్త :**

న్యాయవాదిగా, ఆర్థికవేత్తగా, రాజకీయ వేత్తగా, రాజ్యాంగ నిర్మాతగా అన్నిటికి మించి సామాజిక సంస్కర్తగా ఆయన అందించిన సేవలు చిరస్మరణీయమని రాష్ట్ర జలవనరులశాఖామంత్రి అంబటి రాంబాబు అన్నారు. శుక్రవారం బాబాసాహెబ్ 132వ జయంతి వేడుకల్లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ముందుగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ కార్యాలయంలో అంబేద్కర్ చిత్రపటానికి, అనంతరం తాలూకా సెంటర్‌లో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయా సందర్భాల్లో మంత్రి అంబటి రాంబాబు మాట్లాడుతూ అంటరానితనంపై అలుపెరగని పోరు చేశారన్నారు. దళితులు, గిరిజనులు, మహిళలు, కార్మికుల హక్కుల కోసం అవిశ్రాంత





కృషి మహనీయుడని వివరించారు. రాజకీయాలకు అతీతంగా అంబేద్కర్ చేసిన సేవలను అందరూ స్మరించుకోవాల్సిందేనన్నారు. ఈ ప్రభుత్వం సామాజిక సమానత్వాన్ని అందిస్తుందన్నారు. అట్టడుగు వర్గాలకు రాజ్యాధికారానికి దూరంగా ఉన్నవారికి చట్టబద్ధమైన, నియామక పదవుల్లోనూ రాజ్యాధికారాన్ని యువ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అందిస్తున్నారని మంత్రి వివరించారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**ఎన్టీఆర్ భవన్‌లో ......**

పట్టణంలోని ఎన్టీఆర్ భవన్‌లో డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ జయంతి వేడుకలను ఎస్.సి.నాయకులు ఎల్.రవి ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ మున్సిపల్ ఛైర్మన్ ఎల్లినేడి రామస్వామి, చౌటా శ్రీనివాసరావు, కటకం రామకృష్ణ, సాంబయ్య, బత్తుల చంద్రశేఖర్, గన్నమనేని శ్రీనివాస్, పోట్ల ఆంజనయులు, పచ్చ సుధీర్, మార్కెట్ రాజు తదితరులు పాల్గొని అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన దేశానికి చేసిన సేవలను కొనియాడారు.

**పట్టణంలో అంబేద్కర్ జయంతి వేడుకలు...**

పట్టణంలో దళిత నాయకులు ఎల్.రవి ఆధ్వర్యంలో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో మాజీమంత్రి కన్నా లక్ష్మీనారాయణ పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన అంబేద్కర్ రచించిన రాజ్యాంగం గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ ఛైర్మన్ ఎల్లినేడి రామస్వామి, పట్టణ అధ్యక్షులు, మున్సిపల్ కౌన్సిలర్ రామకృష్ణ, ఆళ్ళ సాంబయ్య, మొక్కపాటి రామచంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

**తాలూకా సెంటర్‌లో...**

తాలూకా సెంటర్‌లో జరిగిన కార్యక్రమంలో బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి సిపిఐ పల్నాడు జిల్లా కార్యవర్గ సభ్యులు నరిశేటి వేణుగోపాల్, సిపిఐ సత్తెనపల్లి నియోజకవర్గ కార్యదర్శి పి.ఇర్మియా, ఏఐటియుసి సత్తెనపల్లి అధ్యక్షులు కంభాల శ్రీనివాస్, కట్టా శంకర్ తదితరులు పాల్గొని పూలమాలలు వేసి నివాళులర్పించారు.

**అంబేద్కర్‌కు నివాళులర్పించిన యువనేత డాక్టర్ కోడెల శివరామ్..**

బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి రాజ్యాంగం ద్వారా సమాన హక్కులు కల్పించిన మేధావి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఎంతో మందికి ఆదర్శనీయులని అటువంటి మహానుభావుడి ఆశయాల ఆచరణ టిడిపితోనే సాధ్యమవుతుందని యువనేత డాక్టర్ కోడెల శివరామ్ అన్నారు. అంబేద్కర్ 132వ జయంతి ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం పట్టణంలోని తాలూకా సెంటర్‌లో జరిగిన కార్యక్రమంలో ఆయన పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో...** కాంగ్రెస్‌పార్టీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్‌ఛార్జి చుక్కా చంద్రపాల్, బొక్క చిన్న గురువులు, ఆర్కే మూర్తి, చాంద్‌బాషా, కొత్త లక్ష్మయ్య, జెట్టి శేఖర్, మంగళపూరి శంకర్, కోట ఆనందు తదితరులు పాల్గొని అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**వైకాపా ఆధ్వర్యంలో...**

వైకాపా ఆధ్వర్యంలో మండల కేంద్రమైన రాజుపాలెంలో డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 132వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆ పార్టీ నాయకులు ముందుగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు అంబేద్కర్ రచించిన రాజ్యాంగం గురించి వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం రాజ్యాంగ స్ఫూర్తి నింపే విధంగా అనేక కార్యక్రమాలను అమలు చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**టిడిపి ఆధ్వర్యంలో...**

తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 132వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా పార్టీ నాయకులు డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం అంబేద్కర్ అందించిన రాజ్యాంగం అన్ని రాష్ట్రాలలో అమలవుతుందని, ఏపిలో మాత్రం అమలు కావడం లేదన్నారు. ఏప్రిల్ 14ను ఐక్యరాజ్యసమితి ప్రపంచ విజ్ఞాన దినోత్సవంగా ప్రకటించిందన్నారు.

**జనసేన పార్టీ ఆధ్వర్యంలో...**

జనసేన పార్టీ ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 132వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. నాయకులు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. జనసేన పార్టీ అధినేత పవన్‌కళ్యాణ్ అంబేద్కర్ ఆశయాలను సాధించేందుకు ముందుకు వెళ్తున్నారని నాయకులు తెలిపారు.

## త్వరలో అడ్డరోడ్డు నుంచి కొల్లిపర వరకు రూ.10 కోట్లతో రోడ్డు విస్తరణ పనులు

**కొల్లిపర,ఏప్రిల్ 14 ప్రభాతవార్త:** దావులూరు అడ్డరోడ్డు నుంచి కొల్లిపర వరకు రూ.10 కోట్లతో సెంటర్ లైటింగ్‌తో పాటు రోడ్డు విస్తరణ చేసి డివైడర్‌ను కూడా త్వరలో ఏర్పాటు చేయబోతున్నట్లు ఎంపిడిఓ పి.శ్రీనివాసులు చెప్పారు.శుక్రవారం కొల్లిపర గ్రామ పంచాయతీ వద్ద సర్పంచ్ పిల్లి రాధిక అధ్యక్షతన ప్రజా ప్రతినిధులు,అధికారులు






గ్రామసభ నిర్వహించారు.ఈ సందర్భంగా శ్రీనివాసులు మాట్లాడుతూ ఎమ్మెల్యే శివకుమార్ కోరిక మేరకు ముఖ్యమంత్రి ఈ నిధులను కొల్లిపర కు మంజూరు చేయటం జరిగిందని జిఓ విడుదల చేసిన వెంటనే పనులు ప్రారంభించటం జరుగుతుందన్నారు.ఈ సందర్భంలో కొందరు గ్రామస్తులు పలు సమస్యలను అధికారుల ముందుంచారు.గ్రామంలో మురుగునీరు సమస్య ఉందని.. వాటర్ ట్యాంకు ద్వారా అందిస్తున్న మంచినీరు సక్రమంగా అందటంలేదని అధికారులకు విన్నవించారు.వెంటనే శ్రీనివాసులు స్పందిస్తూ సమస్యను పరిష్కరిస్తామన్నారు.రూ.5 కోట్లతో కొల్లిపరలో మినీ మార్కెట్ ఏర్పాటు చేయటానికి ముఖ్యమంత్రి నిధులు మంజూరు చేయటం జరిగిందన్నారు.గ్రామంలో మురుగునీరు పోవటానికి డ్రైనేజీ ఏర్పాటుకు గ్రామ పంచాయతీ ద్వారా నిధులు ఇప్పటికే మంజూరు చేసినట్లు చెప్పారు.కార్యక్రమంలో ఏడిఏ వెంకట్రావు,హౌసింగ్ ఏఈ సుబ్బారావు,ఏపిఎం ప్రియదర్శిని,పంచాయతీ కార్యదర్శులు భార్గవ్,మాధురి,ఉషా తదితరులు పాల్గొన్నారు.

## శ్రీషిర్డి సాయిబాబా మందిరంలో ఎమ్మెల్సీ రామచంద్రారెడ్డి పూజలు

**కొల్లిపర,ఏప్రిల్ 14 ప్రభాతవార్త:**
పశ్చిమ రాయలసీయ టీచర్స్ ఎమ్మెల్సీ రామచంద్రారెడ్డి మండల కేంద్రం



కొల్లిపర శ్రీషిర్డి సాయిబాబా మందిరంలో శుక్రవారం ప్రత్యేక పూజలు చేసారు.రామచంద్రారెడ్డిని కమిటీ సభ్యులు ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో ఎంపిపి భీమవరపు పద్మావతి, ప్రవేట్ స్కూల్ జిల్లా



అద్యక్షుడు బొంతు పోతిరెడ్డి,బాబా మందిరం కమిటీ సభ్యులు కళ్ళం వీరారెడ్డి,నెర్ల కుటుంబరెడ్డి,నాయకులు వంగా బూషిరెడ్డి,అన్నపరెడ్డి నాగిరెడ్డి,భీమవరపు సంజీవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రాజధాని వైఎస్సార్సీలో ముదురుతున్న వర్గపోరు

## అంబేద్కర్ జయంతి వేర్వేరు కార్యక్రమాలతో మరోసారి బయటపడ్డ విభేదాలు

**సచివాలయం, ఏప్రిల్14, ప్రభాతవార్త:** రాజధాని అమరావతి నియోజకవర్గమైన తాడికొండ నియోజకవర్గంలో శుక్రవారం జరిగిన అంబేద్కర్ జయంతి కార్యక్రమాలతో అధికార వైఎస్సార్ సీపీలో అంతర్గత విభేదాలు మరోసారి బహిర్గతమయ్యాయి. తాడికొండ నియోజవర్గం వ్యవహారం అధికార వైసీపీకి మరోసారి తలనొప్పిగా మారింది. తొలి నుంచే తాడికొండ నియోజకవర్గంలో గ్రూపుల గోల ఉంది. ముఖ్యంగా వైఎస్సార్ సీపీ అధికారంలోకి వచ్చాక ఆ పార్టీలో వర్గపోరు మరింత ముదిరింది. పార్టీ ఆవిర్భావం నుంచి కష్ట పడ్డ వారిని ఎమ్మెల్యే శ్రీదేవి దూరంపెట్టిందని అదిష్టానానికి ఫిర్యాదులు వెల్లువెత్తాయి. అదిష్టానం కూడా పలుమార్లు చూసీ చూసీ.. సీనియర్ నేత, మాజీ మంత్రి డొక్కా మాణిక్యవరప్రసాద్‌ను అదనపు సమన్వయకర్తగా నియమించారు. ఎమ్మెల్యే శ్రీదేవి వర్గం నిరసనలు తెలపడం వలనో.. డొక్కాపై కూడా అదిష్టానానికి పలు ఫిర్యాదులు వెలడం వలనో నెలల వ్యవధిలోనే కత్తెర సురేష్ కుమార్‌ను అదనపు సమన్వయకర్తగా, డొక్కాను గుంటూరు జిల్లా అధ్యక్షుడిగా నియమిస్తున్నట్టు.. వైఎస్సార్ సీపీ అదిష్టానం మరో ప్రకటన చేసింది. ఇదే సమయంలో ఎమ్మెల్యే శ్రీదేవి క్రాస్ ఓటింగ్ చేసిందనే ఆరోపణలతో అదిష్టానం ఆమెను పార్టీ నుంచి సస్పెండ్ చేయడం, డొక్కా మాణిక్యవరప్రసాద్‌కు ఎమ్మెల్సీ పదవీ కాలం ముగిసినా ఆయనకు ప్రభుత్వం తరపున ఎటువంటి పదవి ఇవ్వకపోవడంతో నియోజకవర్గంలో కత్తెర సురేష్ హవాకు దాదాపుగా లైన్ క్లియర్ ఆయింది. దీంతో కత్తెర సురేష్‌కుమార్ నియోజకవర్గంలో పూర్తి స్థాయి పట్టు సాధించడంతో పాటు కార్యకర్తలను, నాయకులను ఒకే తాటిపై నడిపిస్తారని అదిష్టానం ఆశించింది. కానీ నియోజకవర్గంలో ఆయనకు వ్యతిరేకంగా మరో వర్గం పోటాపోటీ కార్యక్రమాలు చేస్తుండడం అదిష్టానానికి తలనొప్పిగా మారింది. కత్తెర సురేష్ వ్యవహార శైలిపై అదిష్టానానికి, పార్టీ ముఖ్యనేతలకు ఇప్పటికే పలుమార్లు ఫిర్యాదులు చేశామని వైఎస్సార్ సీపీలోని మరో వర్గం నేతలు బహిరంగంగానే విమర్శిస్తున్నారు. ఆయనతో కలిసి పనిచేయడానికి తాము సిద్ధంగా ఉన్నామని.. కానీ కార్యక్రమాల సమాచారం, పార్టీ వ్యవహారాల సమాచారం సమన్వయకర్త కార్యాలయం నుంచి తమకు రావడం లేదని ఆరోపిస్తున్నారు. నియోజకవర్గంలో గడపగడపకు మన ప్రభుత్వం నిర్వహిస్తుంటే సమన్వయకర్త పక్కన నాయకులు, కార్యకర్తలు లేక వెలవెలబోతుందంటున్నారు. ఇదిలా ఉంటే తుళ్లూరు మండల పరిధిలో ఇళ్ల స్థలాల రీ వెరిఫికేషన్ అంటూ దాదాపు 800 మంది లబ్ధిదారులను తొలగించేశారు. ఈ అంశం రాజధానిలో ప్రస్తుతం చర్చానీయాంశంగా మారింది. దీనిపై వైఎస్సార్ సీపీ గుంటూరు జిల్లా కార్యదర్శి నాయుడు నాగేశ్వరరావు(తుళ్లూరు మండల వైఎస్సార్ సీపీ నేత) మాట్లాడుతూ తుళ్లూరు మండల పరిధిలో 800 మంది లబ్ధిదారులను అధికారులు తొలగిస్తే నియోజకవర్గంలో ప్రజల తరపున ప్రశ్నించే నేత కరువయ్యాడన్నారు. 800 మంది కూడా వైఎస్సార్ సీపీ సానుభూతిపరులే అని.. రానున్న రోజుల్లో వారి ఇళ్ల వద్దకు వెళ్లి ఓట్లు అడిగే పరిస్థితి ఉంటుందా అన్నారు. టీడీపీ హయాంలో టీడీపీ కార్యకర్తలకు టిడ్కో ఇళ్ల పేరుతో లబ్ధి జరిగిందని.. వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో వైఎస్సార్ సీపీ సానుభూతిపరుల పేర్లను తొలగిస్తున్నా చూస్తూ ఉండడం తప్ప ఏం చేయలేని పరిస్థితి దాపురించిందన్నారు. ఈ విషయాలన్నింటిని అదిష్టానం దృష్టిలో పెడతామని తెలిపారు. ఏదేమైనా రాజధాని సీటు వైఎస్సార్ సీపీ మరోసారి కొట్టాలంటే నియోజకవర్గంలోని నేతలందరూ ఒకేతాటిపై ఉంటే తప్ప టీడీపీని ఢీకొనే పరిస్థితి లేదు.



కత్తెర సురేష్‌కు వ్యతిరేకంగా అంబేద్కర్ జయంతి కార్యక్రమం నిర్వహిస్తున్న వైఎస్సార్ సీనీ నేతలు

# సత్వర న్యాయమే సామాజిక న్యాయం

## హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ కె.మన్మధరావు



గుంటూరు బార్ అసోసియేషన్ కార్యాలయంలో అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న న్యాయమూర్తి జస్టిస్ కె.మన్మధరావు

**గుంటూరు లీగల్, ఏప్రిల్ 14, ప్రభాతవార్త :** కక్షిదారులకు సత్వర న్యాయం అందించడం ద్వారా సామాజిక న్యాయం సాధ్యపడుతుందని, ఇందుకు న్యాయమూర్తులు ఎప్పుడు సంసిద్ధులై ఉంటారని తదనుగుణంగా న్యాయవాదులు కూడా సహకారం అందించాలని రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ కె.మన్మధరావు పేర్కొన్నారు. భారత రాజ్యాంగం నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 132వ జయంతి వేడుకలు గుంటూరు బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. బార్ నూతన భవన సముదాయంలో జరిగిన ఈ వేడుకలకు బార్ అధ్యక్షుడు కె.వి.కె.సురేష్ అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో ముఖ్యఅతిధిగా పాల్గొన్నా జస్టిస్ కె.మన మ్ధరావు మాట్లాడుతూ తమ సమస్యలపై కోర్టుకు వచ్చిన కక్షిదారులు వాయిదాల పద్ధతి నేపథ్యంతో ఎంతో నష్టపోతున్నారని, త్వరితగతిన న్యాయం జరగకపోవడం కూడా అన్యాయమే అన్నారు. న్యాయవాద వృత్తిని గురించి మాట్లాడుతూ, వివిధ వృత్తుల్లోని వారు ఆయా వృత్తులను ప్రేమిస్తేనే ఉన్నతస్థానం సాధ్యపడుతుందని, కందుకూరులో ఒక గ్రామీణ ప్రాంత కోర్టునుండి హైకోర్టు వరకు జరిగిన తన వ్యక్తిగత వృతి_ ప్రస్థానాన్ని వివరించారు. అంబేద్కర్ కూడా తాను చేసని పనులను ఎంతో ప్రేమించేవారని, తద్వారానే భారత రాజ్యాంగ రచన సాధ్యపడిందని ప్రశంసించారు. అంబేద్కర్ తన జీవితంలో జరిగిన ప్రతి అవమానాన్ని సవాలుగా స్వీకరించి ఎన్నో అసమానతలను అధిగమించారని తెలిపారు. జీవితంలో అత్యున్నత స్థానం చేరుకునేందుకు ప్రతి ఒక్కరు వారికి గల అవకాశాలను శోధించాలని, ఏ అవకాశం కూడా వేరుగా మన దగ్గరకు రాదన్న విషయం గుర్తుంచుకోవాలన్నారు. జిల్లా ఇన్‌చార్జ్ ప్రధాన న్యాయమూర్తి వి.ఎ.ఎల్.సత్యవతి, జిల్లా ఎస్సీ, ఎస్టీ కోర్టు న్యాయమూర్తి జి.రామగోపాల్, బార్ మాజీ అధ్యక్షుడు జి.శాంతకుమార్, నట్టున సత్యనారాయణరావు, బార్ ఉపాధ్యక్షులు దాసరి ఉమా మహేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి ఆర్.ఎన్.వంశీకృష్ణ, సంయుక్త కార్యదర్శి నైనా షేక్, జి.శ్యామ్ రత్నరాజ్, గాలి అశోక్, ఆనంద్, ఎం.స్వాతి, మాదాల ఆదిలక్ష్మి, జి.విజయకుమార్, పారి బాబురావు, పి.రాజేష్ లింగం, రాయపూడి శ్రీనివాసరావు, జి.లక్ష్మీ పరుచూరి కుమారి నంద, తాడిపర్తి ఉమాకాంత్, పులివర్తి శ్రీనివాస్, అనమాల బ్రహ్మేశ్వరరావు తదితరులు ప్రసంగించారు.

# మహనీయుల విగ్రహాలు ఆవిష్కరించడం పూర్వజన్మసుకృతం

## – తిరుపతి ఎంపి మద్దెలగురుమూర్తి

**శ్రీకాళహస్తితొట్టంబేడు, ఏప్రిల్ 14 ప్రభాతవార్త** అహింసావాది, జాతిపిత మహాత్మాగాంధీ, భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బిఆర్.అంబేద్కర్ విగ్రహాలను ఆవిష్కరించడం తన పూర్వజన్మసుకృతమని తిరుపతి పార్లమెంటు సభ్యులు మద్దెలగురుమూర్తి అన్నారు. భారతరత్న రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 132వ జయంతి సందర్భంగా తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి నియోజకవర్గం తొట్టంబేడు మండలపరిషత్ కార్యాలయం ఆవరణలో సుమారు రూ.4లక్షలు వెచ్చించి మండలాధ్యక్షురాలు ఉన్నంనిర్మలవాసుదేవనాయుడు, వైకాపా సీనియర్‌నేత ఉన్నంవాసుదేవనాయుడులు నూతనంగా ఏర్పాటుచేసిన మహనీయులు మహాత్మాగాంధీ, డాక్టర్ బిఆర్.అంబేద్కర్ విగ్రహాల ఆవిష్కరణ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిధిగా హాజరయ్యారు. ఈసందర్భంగా కార్యక్రమానికి శాసనసభ్యుడు బియ్యపుమధుసూధన్‌రెడ్డి తనయ బియ్యపుపవిత్రారెడ్డి, శ్రీకాళహస్తి రెవెన్యూ డివిజనల్ అధికారి కెఎస్.రామారావులు విశిష్ట అతిధులుగా హాజరయ్యారు. ముందుగా విగ్రహాలను ఆవిష్కరించి విగ్రహ ఏర్పాటుకు కృషిచేసిన ఎంపిపి ఉన్నంనిర్మలవాసుదేవనాయుడు, వైకాపా సీనియర్ నాయకుడు ఉన్నంవాసుదేవనాయుడులను ఎంపి అభినందించారు. అనంతరం ఏర్పాటుచేసిన సభలో ఎంపి మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్.అంబేద్కర్ విగ్రహాన్ని, జాతిపిత, అహింసావాది మహాత్మాగాంధీ విగ్రహాలను ఎంతో అద్భుతంగా ఉన్నాయని ప్రతి నిత్యం వారిని మనం స్మరించుకోవాలని ఎంపి తెలిపారు. శ్రీకాళహస్తి రెవెన్యూ డివిజనల్ అధికారి కెఎస్.రామారావు మాట్లాడుతూ స్వాతంత్ర ఉద్యమంలో వారి త్యాగాల ఫలమే నేడు మనం అనుభవిస్తున్న స్వాతంత్రం అన్నారు. ఆర్థిక పురోగతిమీదే జాతి నిర్మాణం ఉంటుందని ఆర్డీవో అభిప్రాయపడ్డారు. బడుగు, బలహీన వర్గాలు ఆర్థికపురోగతి చెందినపుడే నిజమైన స్వాతంత్ర్యం వస్తుందన్నారు. స్వాతంత్ర్యం వచ్చి 77 సంవత్సరాలు గడుస్తున్నా నాటి మహాత్ముల కలలను నెరవేర్చడంలో వెనకంజలో ఉన్నామన్నారు. నేటి ప్రభుత్వం ఎంతోమందికి వాలంటరీ వ్యవస్థ ద్వారా ఉపాధి కల్పించడం అభినందనీయం అన్నారు. ఆర్థిక పురోగతిమీదే జాతి నిర్మాణం ఉంటుందన్నారు. బియ్యపుపవిత్రారెడ్డి మాట్లాడుతూ ప్రపంచ మేధావి డాక్టర్ బిఆర్.అంబేద్కర్ ప్రపంచలోనే అతిపెద్ద లిఖిత రాజ్యాంగాన్ని దేశానికి అందించిన మహనీయుడని కొనియాడారు. ఆయన మనకోసం త్యాగమే నేటి సమాజ మనుగడకు దిక్సూచిగా నిలిచిందని అందుకే ప్రతి ఒక్కరు అంబేద్కర్ గురించి తెలుసుకుని ఆయన ఆశయసాధనకు ప్రతి ఒక్కరు కృషిచేయాలన్నారు. వైకాపా సీనియర్ నాయకులు ఉన్నంవాసుదేవనాయుడు మాట్లాడుతూ ఏళ్ళ తరబడి నిలచిపోయిన విగ్రహావిష్కరణ కార్యక్రమాలు తమ ద్వారా చేయడం ఎంతో ఆనందంగా ఉందన్నారు.



మహాత్మాగాంధీ, అంబేద్కర్ విగ్రహాల ఆవిష్కరణలో పాల్గొన్న తిరుపతి ఎంపి గురుమూర్తి తదితరులు

కార్యక్రమంలో మండల వైస్ ఎంపిపి కన్నలిమల్లిక, పి.గరటారెడ్డి, కోఆప్షన్ సభ్యులు కెజె.ప్రేమ్‌కుమార్, ఉట్లపద్మ, గాలిరవీంద్రనాయుడు, చిట్టత్తూరు శైలజ, జి.గురుమూర్తి, జి.గురుస్వామినాయుడు, జి.సుబ్రమణ్యం, జె.కాంతమ్మ, బొల్లిపల్లి చెంచులక్ష్మి, కాశివేములయ్య, పులిశ్రీకాంత్, ఎంపిడిఓ వి.తరుణాక్షరెడ్డి, తహశీల్దార్ ఇ.సుధీర్‌రెడ్డి, పంచాయతీరాజ్ డిఇఇ కె.ప్రభాకర్‌రెడ్డి, వైకాపా నాయకులు మునిరత్నం, సర్పంచ్ సుబ్బయ్య, శోభన్‌నాయుడు, ఎంపిడిఓ కార్యాలయ సూపరింటెండెంట్ మధుసూధన్, సీనియర్ అసిస్టెంట్ జనార్ధన్, జూనియర్ అసిస్టెంట్ మునిరత్నం పలువురు నాయకులు పాల్గొన్నారు.

# నారా లోకేష్ ఎన్‌టిఆర్ మనవడిగా టిడిపికి కీర్తి తెస్తాడు

## మున్సిపల్‌చైర్మన్ జె.సి ప్రభాకర్‌రెడ్డి

**తాడిపత్రిఅర్బన్, ఏప్రిల్ 14 ప్రభాతవార్త** తాడిపత్రి పట్టణంలోని జె.సి నివాసంలో శుక్రవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో మున్సిపల్‌చైర్మన్ జె.సి ప్రభాకర్‌రెడ్డి బావోద్వేగానికి గురయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువగళం పాదయాత్ర చేస్తున్న నారా లోకేష్‌ను స్మరించుకుంటూ రాబోయే కాలంలో నారా లోకేష్ ఎన్‌టి రామారావు మనవడిగా తెలుగుదేశంపార్టీని ఎంతో కీర్తి తెస్తారని అతని వెంట ప్రజలు వున్నారన్నారు. అతనితో కలిసి మూడు రోజులు పాదయాత్ర చేశానని అతని కాళ్లకు బొబ్బలు వచ్చినా నారా లోకేష్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాగోగుల కోసం అతడు పడే కష్టాన్ని స్మరించుకుంటూ జె.సి ప్రభాకర్‌రెడ్డి కన్నీటిపర్యంతమయ్యారు. నారా లోకేష్‌కు మేమంతా అండగా వుంటామని అతని కష్టానికి నాయకులు, కార్యకర్తలు ఎంతో కృషి చేసి మళ్లీ తెలుగుదేశం పార్టీని అధికారంలోకి తేవాలని ఇప్పుడు నుండే అందరూ నారా లోకేష్ పాదయాత్రకు మద్దతుగా ప్రజలు తరలిరావాలని ఎవరూ భయపడాల్సిన అవసరం లేదని ఎంత కష్టమైనా మళ్లీ తెలుగుదేశం ప్రభుత్వాన్ని అధికారంలోకి తెస్తామని నా కార్యకర్తలే నాకు బలం నా కార్యకర్తలే నా దేవుళ్లు పోలీసు వృత్తిలో వుంటూ ఇసుక మాఫియాను ఎంకరేజ్ చేస్తున్న ఎవరిని వదిలిపెట్టనన్నారు. నా కార్యకర్తల జోలికి వస్తే అక్కడ జె.సి ప్రభాకర్‌రెడ్డి వుంటాడని శిలాస్ అనే వ్యక్తి నా కుటుంబసభ్యుడని అతని జోలికి వస్తే ఎవరిని వదిలిపెట్టనన్నారు. ప్రభుత్వ అండదండలు వున్నాయని విర్రవీగితే ప్రభుత్వం శాశ్వతం కాదన్నారు. తాడిపత్రి నియోజకవర్గం ప్రజలు ఎంతో గొప్పవారన్నారు. నా కార్యకర్తల వల్లే జె.సి ప్రభాకర్‌రెడ్డి ఇక్కడ వున్నాడని తెలియచేశారు. తాడిపత్రి నియోజకవర్గం ప్రజలకు కృతజ్ఞతలు తెలియచేశారు. కాలక్రమంలో ఎప్పుడు ఎవరికి విజయ అవకాశాలు వస్తాయో ఎవరికి తెలియదన్నారు. అధికారం వుంది కదా అని బెదిరిస్తే వ్యతిరేక శక్తులు అవుతాయని మొత్తం తెలుసుకోవాలన్నారు. పోలీసులు కూడా ప్రభుత్వ న్యూ మోడల్ ప్రకారం మీరు ప్రవర్తించండి హద్దు మీరితే పోలీసు వ్యవస్థకే చెడ్డ పేరు వస్తుందని ఇసుక మాఫియాను ప్రోత్సహించవద్దని జె.సి తెలిపారు. అలా అని నా ఇంటిలో పనిచేసే ఏ వ్యక్తిని కూడా చిన్నచూపు చూడనని వారి జోలికి వస్తే ఎవరిని వదిలి పెట్టేది లేదన్నారు. నా కార్యకర్తలే నాకు దేవుళ్లు యువగళం పాదయాత్ర మును ్మందు ఇంకా ముందుకు వెళ్లాలని నారా లోకేష్ కష్టాలను తెలుసుకున్న వ ్యక్తిగా బాధగా వుందన్నారు. నా కుమారుడు మూడు రోజులు పాదయాత్ర చేయగానే ఎంతో కష్టమన్నారు. ఇలాంటి సమయంలో ఎన్నో కిలోమీటర్లు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కోసం యువగళం అంటే యువకులు అని ఆలోచించే విధంగా నారా లోకేష్ పాదయాత్ర చేస్తున్నారన్నారు. యువతరం అంతా నారా లోకేష్‌కు మద్దతుగా నిలవాలని జె.సి ప్రభాకర్‌రెడ్డి పిలుపునిచ్చారు



# గంజాయితో యువకుడి బైక్ స్వాధీనం

**ప్రత్తిపాడు, ఏప్రిల్ 14, ప్రభాతవార్త:** ప్రత్తిపాడు స్పెషల్ ఎంఫోర్స్మెంట్ బ్యూరో స్టేషన్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ పి.అశోక్ ఆధ్వర్యంలో నిర్వహించిన వాహన తనిఖీలలో భాగంగా కాకినాడ జిల్లా జాయింట్ డైరెక్టర్ పి.శ్రీనివాస్ ఆదేశాల ప్రకారం శుక్రవారం సాయంకాలం ఆ ప్రాంతంలో జరిగిన ఈ తనిఖీలో హోండా యాక్టివా బండిపై మూడు కిలోలు గంజాయితో ఒక వ్యక్తిని అరెస్టు చేసి అదుపులోకి తీసుకున్నారు.

గంజాయి తరలిస్తున్న వ్యక్తి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్తపేటకు చెందిన దేగల సంజీవ్ కుమార్ అనే యువకుడు విశాఖ మన్యం లంబసింగి నుండి మూడు కిలోలు గంజాయిని తరలిస్తుండగా ప్రత్తిపాడు జాతీయ రహదారి కొండమలుపు శ్మశాన వాటిక ఎదురుగా పట్టుకున్నట్లు సిఐ పి.అశోక్ తెలిపారు.

# కళాకారులకు వైకే నాగేశ్వరరావు ఆత్మీయ పురస్కారాలు

**గుంటూరు కల్చరల్, ఏప్రిల్ 14, ప్రభాతవార్త :** స్థానిక బృందావన్ గార్డెన్ ్సలోని శ్రీవేంకటేశ్వరస్వామి దేవాలయ ప్రాంగణం బాలాజీ కల్యాణమండపం వేదికగా శుక్రవారం ఉదయం వైష్ణవి ఫిలిమ్స్ సౌజన్యంతో కళావిపంచి కెఆర్‌కె ఈవెంట్స్ వైకే నాటక కళాపరిషత్ ఆధ్వర్యంలో వైకే నాగేశ్వరరావు 2వ వర్ధంతి సందర్భంగా ఆత్మీయ పురస్కారాలు అందజేశ్యారు. .ప్రముఖ నటుడు, దర ్శకుడు కావూరి సత్యనారాయణ అతిథులకు స్వాగతం పలుకుతూ పురస్కార గ్రహీతల పరిచయం చేశారు. సభాధ్యక్షుడు మ్యాస్ట్రో డాక్టర్ గజల్ శ్రీనివాస్ మాట్లాడుతూ వైకే నాగేశ్వరరావు ఒక లెజెండ్ అని అన్నారు. కళాకారులకు తనవంతు ఏదో ఇంకా చేయాలనే మంచి మనస్సు కలిగిన మారాజు అన్నారు. వారి ఆశయాలను అనుసరిస్తూ వారి బాటలో నడుస్తున్న వారి సహచరులు బొప్పన నరసింహారావు శంకర్, మల్లికార్జునరావు లు ఆయనకు ఆత్మబంధువులన్నారు. అనంతరం పురస్కార గ్రహీతలు రామరాజు లక్ష్మీ శ్రీనివాస్, సిఎస్‌మూర్తి, అడవి శంకరరావులకు మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రశేఖరరెడ్డి, మ్యాస్ట్రో గజల్ శ్రీనివాస్ అతిథులు ఎండి రఫీ, వేదయ్య చేతుల మీదుగా పురస్కారాలను అందించి ఘనంగా సత్కరించారు. తొలుత అన్నమయ్య కీర్తనలు మరియు భక్తిగీతాలను ఆలాపించిన పదకోకిల పద్మశ్రీని సత్కరించారు. రామరాజు లక్ష్మీశ్రీనివాస్ అన్నమక్య కీర్తనలను, భక్తి గీతాలను వీణపై శ్రావ్యంగా పలికించారు. కార్యక్రమాలను తొలుత ఆలయ పాలకమండలి అధ్యక్షుడు సిహెచ్ మస్తానయ ్య తదితరులు జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభించారు. కళావిపంచి గౌరవాధ్యక్షుడు రామరాజు శ్రీనివాస్ సౌజన్యంతో భోజనం ఏర్పాటు చేశారు. కాట్రగడ్డ రామకృష్ణ ప్రసాద్, జి.మల్లికార్జునరావు, డి.తిరుమలేశ్వరరావు, శంకర్ కార్యక్రమాలను పర్యవేక్షించారు.



కళాకారులను సత్కరిస్తున్న చిత్రం

# సైకోపాలన పోయి సైకిల్ పాలన రావాలి

## హనుమంతుని దర్శించుకున్న చంద్రబాబు

**హనుమాన్‌జంక్షన్(కృష్ణా), ఏప్రిల్14, ప్రభాతవార్త :** రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో నాశనం చేస్తున్న సైకోపాలన పోయి సైకిల్ పాలన రావాలని టిడిపి అధినేత నారా చం ద్రబాబునాయుడు పిలుపునిచ్చారు. శుక్రవారం సాయంత్రం గుడివాడ నుండి రోడ్డుమార్గాన నూజివీడు వెళుతున్న ఆయనకు హనుమాన్‌జంక్షన్‌లో టిడిపి శ్రేణులు గజమాలలతో స్వాగతం పలికారు. ఈసందర్భంగా జంక్షన్‌లోని అభయాంజనేయస్వామిని దర్శించుకున్న చంద్రబాబు స్వామివారికి ప్రత్యేక పూజలు చేసారు. అనంతరం నాలుగురోడ్ల కూడలిలో ప్రజలనుద్దేశించి కొద్దిసేపు ప్రసంగించారు. రాష్ట్రంలో అభివృద్ధి అనేది లేకుండా పోయిందని భావితరాలకోసం, రాష్ట్రభవిష్యత్ కోసం తాను కష్టపడుతున్నానని వివరించారు. రాష్ట్రంలో సైకోపాలన పోయేందుకు ప్రజలందరూ ముందుకు రావాలని పిలుపునిచ్చారు. రానున్న ఎన్నికల్లో సైకోలకు బుద్ధిచెప్పాలని కోరారు. సమయాభావం వల్ల ప్రసంగాన్ని ముగించి ముందు సాగారు. జంక్షన్‌లో చంద్రబాబు రోడ్‌షో నిర్వహించారు. రోడ్‌షోకు ప్రజల నుండి విశేషస్పందన లభించింది. గన్నవరం టిడిపి కార్యాలయంపై దాడి సందర్భంగా టిడిపి నాయకులపై పెట్టిన పోలీసు కేసులలో నిందితురాలయిన తెలుగుమహిళ రాష్ట్రకార్యదర్శి మూల్పూరి సాయికళ్యాణిని ఇటివల పోలీసులు అరెస్ట్ చేయగా కళ్యాణి ఇంటికి వెళ్ళిన చంద్రబాబు కళ్యాణి తల్లిదండ్రులను పరామర్శించి పార్టీ అండగా ఉంటుందని ధైర్యం చెప్పారు. చంద్రబాబు వెంట మాజీమంత్రులు కొల్లు రవీంద్ర, దేవినేని ఉమా, మాగంటి బాబు, నాయకులు గద్దె రామ్మోహన్, చింతమనేని ప్రభాకర్, గద్దె అనురాధ, స్థానిక నాయకులు పాల్గొన్నారు. అనంతరం చంద్రబాబు నూజివీడు తరలి వెళ్ళారు. చంద్రబాబు రాక సందర్భంగా జంక్షన్‌లో రోడ్లన్ని పసుపుమయంగా మారాయి.



# సీతానగరం బోటుయార్డు స్థలాన్ని పరిశీలించిన జనసేన నేతలు



బోటుయార్డు స్థలాన్ని పరిశీలిస్తున్న జనసేన రాష్ట్ర చేనేత వికాస విభాగం చైర్మన్ చిల్లపల్లి తదితరులు

**తాడేపల్లి (గుంటూరుజిల్లా), ఏప్రిల్ 14, ప్రభాతవార్త :** సీతానగరం పిడబ్ల్యూడి బోటు యార్డు స్థలాన్ని జనసేన పార్టీ రాష్ట్ర చేనేత వికాస విభాగం చైర్మన్, మంగళగిరి నియోజకవర్గ ఇన్‌చార్జ్ చిల్లపల్లి శ్రీనివాసరావు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీతానగరం బోటు యార్డును వైసీపీ కార్యాలయానికి కేటాయించడం దారుణమన్నారు. కోట్ల రూపాయలు విలువచేసే భూమి లీజు పేరుతో వైసీపీ నాయకులు దోచుకుంటున్నారు. జనసేన పార్టీ రెండు నెలల క్రితమే ఈ విషయం వెలుగులోనికి తీసుకొచ్చిందన్నారు. బోటు యార్డు పరిశీలించి ఆరోజునే జనసన పార్టీ ఖండించిందన్నారు. దేశంలోనే అత్యంత ఆస్తిపరుడైన సీఎం జగనో ్మహనరెడ్డి అన్ని ఆస్తులు ఉంచుకొని కూడా సొంత స్థలం కొనుక్కొని పార్టీ ఆఫీసు నిర్మించుకోలేక పోతున్నారా అని ప్రశ్నించారు. బోటుయార్డుకు పునర్‌వైభవాన్ని తీసుకొస్తామని కేంద్ర ప్రభుత్వం హామీ ఇవ్వడం జరిగిందన్నారు. లేకపోతే ఇక్కడ పేద ప్రజలకు, విద్యార్థులకు ఉపయోగపడే లాగా యూనివరి ్సటీలు, హాస్పటల్ ఏర్పాటుచేస్తే బాగుంటుందన్నారు. మా అధినేత పవన్‌కళ్యాణ్ మంగళగిరిలో భూమి కొనుగోలు చేసి కేంద్ర కార్యాలయం నిర్మించారు. ఇప్పటికైనా వైసీపీ కార్యాలయం నిర్మించే ఆలోచనలు వెనక్కి తీసుకొని, ప్రజల ప్రయోజనార్థం ఉపయోగించాలని సూచించారు.

# 21న ప్రేక్షకుల ముందుకు విరూపాక్ష చిత్రం

## సినీనటిసంయుక్త



**తిరుమల, ఏప్రిల్ 14ప్రభాతవార్తప్రతినిధి:** సాయిధరమ్ తేజ్ ,సంయుక్త జంటగా కార్తీక్‌దండు దర్శకత్వంలో తెరకెక్కించిన "విరూపాక్ష"చిత్రం ఈనెల 21న శుక్రవారం ప్రేక్షకుల ముందుకు రానుందని సినీనటి సంయుక్త తెలిపారు. చిత్రం విడుదలకు ముందే తిరుమలకు చేరుకుని కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామిని దర్శించుకుని ఆశీస్సులందుకోవడం సంతోషంగా ఉందని అన్నారు. టిటిడి అధికారులు సామాన్యభక్తులకోసం దర్శనం వేళల్లో మార్పులుచేయడం బావుందన్నారు. శుక్రవారం ఉదయం ఆలయంలోనికి చేరుకున్న సినీనటి సంయుక్త శ్రీవారిని దర్శించుకుని ఆశీస్సులందుకున్నారు. టిటిడి అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

# అంబేద్కర్ ఆశయాలు నెరవేరుస్తున్న ప్రభుత్వం : మంత్రి బొత్స



**విజయనగరం, ఏప్రిల్ 14 (ప్రభాత వార్త) :** భారతరత్న డా.బి.ఆర్.అంబేద్కర్ ఆశయాల మేరకు సమసమాజ స్థాపనే ధ్యేయంగా ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి నేతృత్వంలో రాష్ట్ర ప్రభుత్వం కార్యక్రమాలు చేపడుతోందని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ అన్నారు. ఆ మహనీయుని ఆశయ సిద్ధికోసం పునరంకితమవుతామని చెప్పారు. భారతరత్న డా.బి.ఆర్.అంబేద్కర్ 132వ జయంతి సందర్భంగా శుక్రవారం నగరంలోని పూర్వపు బాలాజీ జంక్షన్ వద్ద పాత విగ్రహం స్థానంలో కొత్తగా నగర పాలకసంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన డా.అంబేద్కర్ కాంస్య విగ్రహాన్ని మంత్రి బొత్స సత్యనారాయణ డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామితో కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశంలోని అన్ని మతాలు, కులాలు, జాతుల వారికి సమాన హక్కులు వుండాలని పేర్కొంటూ వాటిని రాజ్యాంగంలో పొందుపరచి తద్వారా సమసమాజ స్థాపనకు కృషిచేసిన గొప్పవ్యక్తి డా.అంబేద్కర్ అని పేర్కొన్నారు. ఉప సభాపతి కోలగట్ల వీరభద్రస్వామి మాట్లాడుతూ భారతీయులంతా నేడు సగర్వంగా డా.అంబేద్కర్ జయంతిని జరుపుకుంటున్నారంటే అందుకు కారణం ఆయన తన రాజ్యాంగం ద్వారా కల్పించిన హక్కులేనని పేర్కొన్నారు. అంబేద్కర్ ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ తమవంతుగా కృషిచేయాల్సి ఉందన్నారు. నగరంలో కూడళ్ల సుందరీకరణలో భాగంగా బాలాజీ కూడలిని డా.అంబేద్కర్ కూడలిగా నామకరణం చేసి అభివృద్ధి చేస్తున్నామని, దీనిలో భాగంగా కాంస్య విగ్రహం ఏర్పాటు చేశామన్నారు. త్వరలోనే మహిళా పార్కును కూడా ప్రారంభిస్తామన్నారు.

ఈ కార్యక్రమంలో బొబ్బిలి ఎమ్మెల్యే శంబంగి చినప్పల నాయుడు, జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి, జిల్లా పోలీసు సూపరింటెండెంట్ దీపిక, నగర మేయర్ వి.విజయలక్ష్మి, డిప్యూటీ, మేయర్‌లు కోలగట్ల శ్రావణి, రేవతి, కమిషనర్ శ్రీరాములు నాయుడు, ఆర్‌డిఓ ఎం.వి.సూర్యకళ తదితరులు పాల్గొన్నారు.

# జనసేన పార్టీ ఆధ్వర్యంలో నాగార్జునసాగర్ కుడి కాలువకు వెంటనే నీటిని విడుదల చేయాలని నిరసన దీక్ష

**సత్తెనపల్లి, ఏప్రిల్ 14 ప్రభాతవార్త :** నాగార్జునసాగర్ కుడి కాలువకు వెంటనే నీటిని విడుదల చేయాలని కోరుతూ శుక్రవారం పట్టణంలో నిరసన దీక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా పార్టీ అధ్యక్షులు గాదె వెంకటేశ్వరరావు మాట్లాడుతూ తమ పార్టీ ఆధ్వర్యంలో శాంతియుతంగా నిరాహారదీక్ష చేస్తున్నామన్నారు. పోలీసులను అడ్డు పెట్టుకొని దీక్షను అడ్డుకోవడం సరికాదన్నారు.



రెండు రోజుల్లో నీటిని విడుదల చేయకపోతే జలవనరులశాఖ మంత్రి అంబటి రాంబాబు ఇంటిని ముట్టడిస్తామన్నారు. అంబటికి నోరేసుకొని వాగటం తప్ప ఏం చేతకాదన్నారు. అక్రమ సంపాదన తప్ప రైతుల గురించి ఆలోచన లేదని, రాష్ట్రంలో అందరూ చేతగాని మంత్రులే పరిపాలన చేస్తున్నారన్నారు. ఇసుకను ఎలా దోచుకోవాలో, కొండలను ఎలా త్రవ్వుకోవాలో ఆలోచన తప్ప ప్రజల సమస్యలపై చిత్తశుద్ధి లేదన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు అడపా మాణిక్యాలరావు, జిల్లా సంయుక్త కార్యదర్శి శిరిగిరి శ్రీనివాసరావు, జిల్లా కార్యదర్శి ఎర్రంశెట్టి రామకృష్ణ, తిరుమలశెట్టి సాంబశివరావు, తిరుమలశెట్టి మల్లేశ్వరి, రాడ్లు శ్రీనివాసరావు, దమ్మాలపాడు ఎంపిటిసి రామారావు, శిరిగిరి మణికంఠ, రాజ్యలక్ష్మి, గ్రంధి సదాశివరావు, రుద్రారం గ్రామ అధ్యక్షులు సుబ్బారావు, పోతంశెట్టి శ్రీనివాసరావు, ఐలం ఆదినారాయణ, సత్తెనపల్లి, పెదకూరపాడు, తాడికొండ, నరసరావుపేట నియోజకవర్గాల నుంచి జనసేన పార్టీ కార్యకర్తలు, వీర మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# చిన్నమక్కెనలో గడపగడపకు మన ప్రభుత్వం

**పెదకూరపాడు, ఏప్రిల్ 14 ప్రభాతవార్త :** మండల పరిధిలోని చినమక్కెన గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఎమ్మెల్యే నంబూరు శంకరరావు ప్రతి గడపకు వెళ్ళి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమం గురించి వివరించారు. అనాది కాలం నుంచి చిన్నమక్కెన గ్రామానికి రోడ్డు లేదని ప్రజలు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తమ దృష్టికి వచ్చిన వెంటనే రోడ్డు ఏర్పాటు చేశామని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు పాల్గొన్నారు.



# ఆక్సిజన్ ప్లాంట్, త్రీఫేస్ ట్రాన్స్‌ఫార్మర్, జనరేటర్ ప్రారంభం

**సత్తెనపల్లి, ఏప్రిల్ 14 ప్రభాతవార్త :** పట్టణంలోని ప్రభుత్వ వైద్యశాలలో ఏర్పాటు చేసిన ఆక్సిజన్ ప్లాంట్, త్రీఫేస్ ట్రాన్స్ ఫార్మర్, జనరేటర్ ప్రారంభోత్సవాన్ని ఎం.పి.లావు శ్రీకృష్ణదేవరాయలు రాష్ట్ర జలవనరులశాఖామంత్రి అంబటి రాంబాబు, జిల్లా కలెక్టర్ ఎల్.శివశంకర్‌తో కలిసి శుక్రవారం ప్రారంభించారు.



ఈ సందర్భంగా ఎం.పి.లావు శ్రీకృష్ణదేవరాయలు మాట్లాడుతూ ప్రతి గవర్నమెంట్ హాస్పటల్లో మౌలిక సదుపాయాలు అభివృద్ధి చేసుకోవాల్సిన ఆవశ్యకత ఎంతో ఉందన్నారు. గడిచిన కాలాన్ని గమనిస్తే రాష్ట్ర ప్రభుత్వం విద్య, వైద్యానికి అధిక ప్రాధాన్యతను ఇస్తుందన్నారు. మెడికల్ కాలేజీలు నిర్మించడం, మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయడం, సిబ్బందిని నియమించడం జరుగుతుందన్నారు. సత్తెనపల్లి ఏరియా హాస్పటల్లో శిశు డెలివరీలు గతం కంటే రెట్టింపు అయ్యాయన్నారు. అలాగే ప్రభుత్వ ఆసుపత్రుల్లో జనరిక్ మెడిసిన్ ఎక్కువగా అందేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌ను కోరారు.

# ఉచిత వైద్య శిబిరానికి అనూహ్య స్పందన

**అమరావతి, ఏప్రిల్ 14 ప్రభాతవార్త :** మండల పరిధిలోని అత్తులూరు గ్రామంలో వట్టికుంట చారిటబుల్ ట్రస్ట్, వడ్లమూడి హాస్పిటల్ వారి సమన్వయంతో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరానికి అనూహ్య స్పందన లభించింది. వేసవి వేడిని తట్టుకొని కూడా ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని వైద్య శిబిరంలో సుమారు 200 మంది వైద్య పరీక్షలు చేయించుకున్నారు. అవసరమైన ప్రతి ఒక్కరికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. బిపి, షుగర్, ఈసీజీ లాంటి టెస్టులు ఉచితంగా చేసి మందులు అందించారు.



# వైకాపా నాయకుడు జగన్నాధంకు ఎమ్మెల్యే నివాళి

**క్రోసూరు, ఏప్రిల్ 14 ప్రభాతవార్త :** మండల కేంద్రమైన కోసూరుకు చెందిన వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ నాయకులు క్షత్రి జగన్నాధం శుక్రవారం అనారోగ్యంతో మృతిచెందారు. విషయం తెలుసుకున్న పెదకూరపాడు ఎమ్మెల్యే నంబూరు శంకరరావు వారి స్వగృహానికి వెళ్ళి జగన్నాధం మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన జగన్నాధం మృతిపట్ల సంతాపాన్ని, వారి కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

# బహుముఖ ప్రజ్ఞాశాలి డాక్టర్ అంబేద్కర్

**గుంటూరు, ఏప్రిల్ 14, ప్రభాతవార్త ప్రతినిధి:** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ అంబేద్కర్ జయంతిని జనసేన పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం సిటీలో ఘనంగా నిర్వహించారు.. సిటీలోని రాజీవ్ గాంధీ నగర్, బొంగరాలబీడు, పాత గుంటూరు, నల్లచెరువు, బొమ్మల సెంటర్, చాకలిగుంటలో అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.. ఈసందర్భంగా జనసేన రాష్ట్ర కార్యదర్శి వడ్రాణం



మార్కండేయులు, గుంటూరు సిటీ పార్టీ అధ్యక్షుడు నేరేళ్ల సురేష్ మాట్లాడారు. సామాజిక అసమానతల నిర్మూలనకు అంబేద్కర్ ఎంతగానో కృషిచేశారని పేర్కొన్నారు. దేశ తొలి న్యాయశాఖ మంత్రిగా అంబేద్కర్ ఫైనాన్స్ కమిషన్ ఆఫ్ ఇండియాను స్థాపించారని అన్నారు. ఆలయన ఆలోచనల ఆధారంగానే రిజర్వు బ్యాంకు ఆఫ్ ఇండియాను ఏర్పాటు చేయటంలో అంబేద్కర్ కీలకపాత్ర పోషించారన్నారు. కార్యక్రమంలో పార్టీ కృష్ణా, గుంటూరు జిల్లాల రీజనల్ కోఆర్డినేటర్ బోని పార్వతినాయుడు, పార్టీ జిల్లా అధికార ప్రతినిధి ఆళ్ల హరి, జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పు వెంకటరత్తయ్య, గుంటూరు సిటీ జనసేన ఉపాధ్యక్షుడు చింత రేణుకారాజు, మహిళా నాయకురాలు పాకనాటి రమాదేవి తదితరులు ప్రసంగించారు. అనంతరం 17వ డివిజన్‌లో అధ్యక్షుడు వుస్తాల ఏడుకొండలు శివమణి లక్ష్మణ ఆధ్వర్యంలో పేదలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో గుంటూరు పట్టణ జనసేన ప్రధాన కార్యదర్శి యడ్ల నాగమల్లేశ్వరరావు, 8వ డివిజన్ అధ్యక్షుడు జడ సురేష్, బందెల నవీన్, పట్టణ కార్యదర్శులు బండారురవీంద్ర, పావులూరి కోటేశ్వరరావు, కలగంటి త్రిపురాకుమార్, సంయుక్త కార్యదర్శి మహంకాళి శ్రీనివాసరావు, కారుమంచి కోటేశ్వరరావు, రాజేష్, మాదాసు శేఖర్,జనసైనికులు, జనసేన వీరమహిళలు పాల్గొన్నారు

# నియోజకవర్గంలో ఘనంగా అంబేద్కర్ 132వ జయంతి వేడుకలు

**రాజుపాలెం, ఏప్రిల్ 14 ప్రభాతవార్త :** మండల కేంద్రమైన రాజుపాలెంలో భారత రాజ్యాంగ నిర్మాత, బహుముఖ ప్రజ్ఞాశాలి, భారతరత్న డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 132వ జయంతిని ఘనంగా నిర్వహించారు. మహనీయుని విగ్రహానికి తెదేపా నాయకులతో కలిసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ దేశానికి చేసిన సేవలు బడుగు, బలహీన వర్గాల వారికి రాజ్యాంగంలో విశిష్ట స్థానం పొందుపరిచి వారి అభ్యుదయానికి కృషి చేసిన మహనీయుడని కొనియాడారు. భారత రాజ్యాంగ ముసాయిదా కమిటీ అధ్యక్షునిగా భారత రాజ్యాంగాన్ని రచించి దేశానికి అంకితమిచ్చారని, తద్వారా అన్ని వర్గాల వారికి సమ న్యాయం జరిగిందన్నారు. రాజ్యాంగ స్ఫూర్తితో అంబేద్కర్ అడుగుజాడల్లో ప్రతి ఒక్కరూ నడవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పల్లపాటి పెద్దిరాజు, సీనియర్ నాయకులు కొండ్రుకుంట రంగారావు, సులగా వెంకట అప్పయ్య, గంగవరపు రామలక్ష్మణ్, లంకా వీరయ్య, శనగపూల నరసింహారావు, తమటం వీరయ్య, బత్తుల వెంకటస్వామి, సర్వేపల్లి సీతా రామాంజనేయులు, తెలుగుయువత అధికార ప్రతినిధి అల్లాభక్షు, సకినాల వలిరాజు, పగడాల శ్రీనివాసరావు, కడదం వెంకటరావు, సకినాల ధర్మారావు, జంగం రాజా, మొర్రిబోయిన వెంకటప్పయ్య, దుద్దు అప్పారావు, వాస వెంకటేశ్వర్లు, చలాఫ్లు శ్రీను, చిలకా పూర్ణ, గణేష్, వెంకటరావు, నల్లబోతుల వాసు, మండల తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

**లగడపాడులో ......** ఆనాడు అంబేద్కర్ రచించిన రాజ్యాంగ ప్రతిఫలమే నేడు లగడపాడు గ్రామంలో ఎస్సీ రిజర్వేషన్ ద్వారా సర్పంచ్ వేమవరపు నాగేశ్వరరావు ఎన్నికయ్యారని, బిసి ఎంపిటిసిల ఎన్నిక జరిగిందని ఎమ్మెల్యే నంబూరు శంకరరావు అన్నారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం అభిమానుల మధ్య కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా శంకరరావు మాట్లాడుతూ అంబేద్కర్ రాజ్యాన్ని రచిస్తే జగన్ ఆచరిస్తున్నారని అన్నారు. ఆనాడు డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ రచించిన రాజ్యాంగ త్యాగఫలమే నేడు బడుగు బలహీన వర్గాలు, ముస్లిం మైనార్టీలు కులమతాలకతీతంగా, పార్టీలకతీతంగా పదవులు, ఉద్యోగాలు పొందుతున్నారన్నారు. అటువంటి మహనీయుడిని గుర్తు చేసుకోవడం, స్మరించుకోవడం ఆనందదాయకమన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి మీరయ్య, మండల కన్వీనర్ షరీఫ్, సచివాలయ కమిటీ కన్వీనర్, సర్పంచ్ మాగులూరి అనీల్, క్రోసూరు వ్యవసాయ మార్కెట్ ఛైర్మన్ సాంబిరెడ్డి, వైకాపా నియోజకవర్గ నాయకులు బత్తుల కోటి, వేమవరపు నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

**క్రోసూరులో ....** మండలం కేంద్రమైన క్రోసూరులో డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 132 వ జయంతిని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో పెదకూరపాడు నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు డాక్టర్ కొమ్మాలపాటి శ్రీధర్ పాల్గొని అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ముందుగా కేక్ కట్ చేసి పంచిపెట్టారు. ఈ సందర్భంగా కొమ్మాలపాటి శ్రీధర్ మాట్లాడుతూ అంబేద్కర్ ఆదర్శమూర్తి అని నేటి యువత ఆయనను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ప్రతి పౌరుడు నైతిక విలువలు పాటించాలన్నారు. హక్కులతో పాటు బాధ్యతలు గుర్తెరగాలన్నారు. కుల, వర్ణ, వివక్షతలను రూపుమాపాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రాజ్యాంగ స్ఫూర్తి నింపే విధంగా అనేక కార్యక్రమాలను అమలు చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ ఛైర్మన్ కాంద్రు కాశయ్య, యోపూరి నాగేశ్వరరావు, తోట వెంకట్రావు, సీనియర్ నాయకులు మన్నెం శ్రీనివాసరావు, కొమ్మినేని సతీష్, ముస్తఫా, దుద్దుల యవహాన్, చిల్కా శ్రీను, చిల్కా విజయపాల్, బుల్లా షేక్ సలాం, బండారు మైసూర్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

**వాగు ఒడ్డున బుడగ జంగాల కాలనీలో ........** మండల కేంద్రమైన అచ్చంపేటలోని వాగు ఒడ్డున బుడగ జంగాల కాలనీలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 132వ జయంతిని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి డిబిఆర్ మండల కన్వీనర్ సందెపోగు అశోక్ అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో ఎస్.ఐ. కుడుముల రవీంద్ర పాల్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ముందుగా కేక్ కట్ చేసి మిఠాయిలను పంచిపెట్టారు. అలాగే అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కాలనీవాసులకు ఆహారం ప్యాకెట్లను పంపిణీ చేశారు. ఎస్.ఐ. మాట్లాడుతూ దళిత బహుజన రీసోర్స్ సెంటర్ ఆధ్వర్యంలో బుడగ జంగాల కాలనీలో అంబేద్కర్ జయంతి జరుపుకోవడం చాలా ఆనందంగా ఉందన్నారు. రాజ్యాంగ రూపశిల్పి నిరుపేద కుటుంబంలో జన్మించి పేదరికాన్ని అనుభవించి స్వయంకృషితో ఉన్నత స్థితికి ఎదిగిన స్వయం కృషివలుడు అంబేద్కర్ అని కొనియాడారు. అంబేద్కర్ స్వాతంత్ర్యం సిద్ధాంచాక పరిపాలనా సౌలభ్యం కొరకు ప్రజా స్వామ్య పరిరక్షణ ధ్యేయంగా బడుగు,బలహీన వర్గాల ఉన్నతే లక్ష్యంగా రాజ్యాంగంలో రిజర్వేషన్లు కల్పించి అభ్యుదయ భావవక్తీకరణతో ప్రపంచంలోనే అత్యద్భుతంగా రాజ్యాంగాన్ని రచించిన రాజ్యాంగ రూపశిల్పి డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో మంచాల బొబ్బిలి, కానిస్టేబుల్ సత్తిరాజు, గోపి, రాజ్, పస్తం వెంకయ్య, ఆగులూరి తిరుపతయ్య తదితరులు పాల్గొన్నారు.

**లెనిన్‌నగర్ జెడ్పీ హెచ్‌ఎస్ హైస్కూల్ ,,,,,,,** కొండమోదు కేఎన్‌ఆర్ విద్యాసంస్థల నందు భారతరత్న డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ జయంతి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పిడుగురాళ్ళ లెనిన్‌నగర్ జెడ్పీ హెచ్‌ఎస్ హైస్కూల్ ఉపాధ్యాయులు సి.హెచ్.గంగాధర్‌రావు హాజరై అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ అట్టడుగు వర్గాల నుండి వచ్చినప్పటికీ విద్య ద్వారా ప్రపంచ స్థాయికి ఎదిగారని, అలాగే భారతదేశంలోని అనగారిన బడుగు, బలహీన వర్గాలకు అందరికీ రాజ్యాంగంలో సముచిత స్థానం ఉండేలా ఓటు హక్కు కల్పించిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్లు కోనేటి నరసింహారావు, బాడిస మస్తాన్‌రావు, అధ్యాపకులు సాధినేని నరసింహారావు, దేవంగి సురేష్, జె.వీరాంజనేయులు, సి.హెచ్.శ్రీనివాసరావు, బి.మల్లేశ్వరి, ఎస్.కె.రజియ, విద్యార్ధినీ విద్యార్థులు పాల్గొన్నారు.

**అంచులవారిపాలెంలో........** మండలంలోని అంచులవారిపాలెం గ్రామంలో రాజ్యాంగ రూప శిల్పి, భారతదేశ మొట్టమొదటి








న్యాయశాఖామంత్రి, అర్థికవేత్త, సామాజికవేత్త, సంఘ సంస్కర్త అయినటువంటి భారతరత్న డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ జయంతి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అంచుల రామాంజనేయులు పాల్గొని అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశంలో అంటరానితనాన్ని అస్పృశ్యతని పారద్రోలి కుల వ్యవస్థను రూపుమాపి అగ్రవర్ణ, పేద, ధనిక, వర్ణ వివక్షతకు తావు లేకుండా భారత రాజ్యాంగంలో అందరికీ సమాన హక్కులు కల్పించారన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి హరి సూరమ్మ నాగేశ్వరరావు, గ్రామ సచివాలయ కన్వీనర్ వేపూరి స్వామి, శంకర్‌రావు, సెక్రటరీ ముక్తార్, విఆర్‌ఓ పుల్లయ్య, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# అంబేద్కర్ స్ఫూర్తి, ఆశయబాటలో తెదేపా

**గుంటూరు, ఏప్రిల్ 14, ప్రభాతవార్త ప్రతినిధి:** భారత రాజ్యాంగ రూపశిల్పి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ స్ఫూర్తితో, ఆయన ఆశయ బాటలో తెదేపా పయనం సాగిస్తుందని గుంటూరు తూర్పు నియోజకవర్గ తెదేపా ఇన్‌చార్జి మహమ్మద్ నశీర్ పేర్కొన్నారు. శుక్రవారం అంబేద్కర్ జయంతి సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమలలు వేసి ఘనంగా నివాళర్పించారు. ఇక్కడి తూర్పు తెదేపా కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో నశీర్ మాట్లాడారు. డాక్టర్ అంబేద్కర్ బాల్యంలో విద్య అభ్యసించే సమయంలోఎన్నో అవమానాలను అధిగమించి విద్యతో ఏదైనా సాధించవచ్చు అనే గొప్ప ఆశయంతో అంటరానితనం నిర్మూలనే ధ్యేయంగా



ఉన్నత చదువులు చదివి ప్రజా నాయకుడిగా ఎదిగి భారత రాజ్యాంగ సృష్టికర్తగా యావత్ భారత దేశానికి సేవలందించారని అన్నారు. ఆయన ఆశయాలను నేటి సమాజంలోని యువత స్ఫూర్తిగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. కాగా అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని విస్మరిస్తూ నేడు రాష్టంలో వైఎస్ జగన్ పాలన చేస్తున్నారని అన్నారు.. నిజమైన అంబేద్కర్ ఆశయ బాటను తెదేపా ఎపుడూ కొనసాగిస్తుందని, నూటికి నూరుశాతం రాజ్యంగ విలువలతో పరిపాన అందించే తెదేపా ప్రభుత్వాన్ని నేడు ప్రజలు కోరుకుంటున్నారని అన్నారు. రానున్న కాలంలో చంద్రబాబునాయుడును సిఎంను చేసి అంబేద్కర్ రాజ్యాంగాన్ని పరిరక్షించుకునే దిశగా ప్రతిఒక్కరూ పూనుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమలో తెదేపా నగర ప్రధాన కార్యదర్శి సౌపాటి రత్నం, రాష్ట్ర ఎస్సీ నాయకులు గుడిమెట్ల దయారత్నం, నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యఇక్షుడు లింగంగుంట్ల ఆదాం, ఎర్రగుంట్ల ఆనంద్, భాస్కర్ , చిట్టెం సింధు, జ్యోతుల జస్వంత్ బండ్లమూడి మధు, కార్పొరేటర్ ఎల్లావుల అశోక్, ముప్పవరపు భారతి, గోళ్ల ప్రభాకర్, పఠాన్ జమీర్, పర్చూరు రాము, బత్తిన శంకర్, కెఎం హుస్సేన్, షేక్ రఫీ, రెహమాన్ బేగ్, నాయక్ రసూల్, మురళి, బాలాజీ తదతరులు పాల్గొన్నారు

# ఏఎన్‌యులో ఘనంగా అంబేద్కర్ జయంతి

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం (గుంటూరుజిల్లా), ఏప్రిల్ 14, ప్రభాతవార్త :** పరిస్థితిలోని సెంటర్ ఫర్ డాక్టర్ అంబేద్కర్ ఆధ్వర్యంలో అంబేద్కర్ 132వ జయంతి కార్యక్రమం శుక్రవారం జరిగింది.అంబేద్కర్ విగ్రహానికి రెక్టార్ ప్రొఫెసర్ పి.వరప్రసాద్‌మూర్తి అంబేద్కర్ చైర్ ప్రొఫెసర్ వై.అశోక్‌కుమార్ అసిస్టెంట్ ప్రొ డాక్టర్ కనపర్తి అబ్రహాం లింకన్,ప్రొఫెసర్ ఎస్ మురళీమోహన్,దూరవిద్య పరీక్షల కోఆర్డినేటర్ డాక్టర్ కె.సోమశేఖర్ మ్యాథమెటిక్స్ విభాగాధిపతి ఆచార్య బి.సత్యనారాయణ,అదనపు పరీక్షల నిర్వహణ అధికారి రెడ్డి ప్రకాష్‌రావు,డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కంకణాల సుబ్బారావు తదితరులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా రెక్టార్ మాట్లాడుతూ ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన మేధావి అందరి మన్ననలు పొందిన బాబా సాహెబ్ అంబేద్కర్ సేవలు విలువైనవన్నారు.ఆయన చూపిన మార్గంలో పయనించాలని సమానత్వంకోసం పోరాడారని కొనియాడారు.ఆయన అడుగుజాడల్లో నేటి యువత నడిచి అంబేద్కర్ కలలు కన్న సమ సమాజ స్థాపనలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎన్.ప్రసన్నకుమార్,అతిధి అధ్యాపకులు డాక్టర్ ఎం.వసంతరావు,డాక్టర్ దేవరపల్లి రాజశేఖర్,డాక్టర్ పి.రాజ్‌కుమార్,డాక్టర్ ఎం.సుధీర్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# విజయవాడలో స్క్యూ బ్రిడ్జి పై నుంచి లారీ బోల్తా- బాలుడి మృతి

**విజయవాడ,ఏప్రిల్14,ప్రభాతవార్తప్రతినిధి:** విజయవాడ బెంచీ సర్కిల్‌కు సమీపంలో శుక్రవారం రాత్రి తొమ్మిదిగంటల ప్రాంతంలో స్క్యూ బ్రిడ్జి పై నుంచి మామిడి కాయల లోడు లారీ అదుపు తప్పి బోల్తా పడింది.ఈ ఘటనలో వంతెన కింద ఉన్న మూడేళ్ళ బాలుడు మామిడి కాయల కిందపడి తీవ్రంగా గాయపడ్డాడు..అతన్ని సమీప ప్రజలు అతి ప్రయాసపై తప్పించి కొన ఊపిరితో ఉన్న బాలుడిపి ప్రభుత్వాస్పత్రికి తరలించారు.అయిత బాలుడికి ప్రాణం అపాయం లేదని ఆస్పత్రి వర్గాలు తెలిపాయి.అయితే చికిత్స అందుతున్న సమయంలో బాలుడు మృతి చెందినట్లు తాజా సమాచారం..ఈ ఘటనలో లారీ డ్రైవరు,క్లినర్ స్వల్పగాయాలతో బయటపడ్డారు.బాలుడి మృతితో అతని బంధువులు విజయవాడ ప్రభుత్వాస్పత్రి వద్ద ఆందోళన చేస్తున్నారు.బాలుడుకి ఇంటి ముందు స్నానం చేయించి.తల్లి టవల్ కోసం లోపలికి వెళ్ళింది,ఆమె బయటకు వచ్చే సమయానికి లారీ కిందకు పడింది.బాలుడిపై మామిడిగాయలు ఒక్కసారి పడటంతో వాటి కిందపడి బాలుడు బయటకు రాలేని పరిస్దితి అతన్ని బయటకు తీసే సమయానికి కొన ఊపిరితో ఉన్నాడు,అతన్ని ఆస్పత్రికి తరలించారు.అక్కడ మృతి చెందాడు.

# చిన్నారుల్లో శారీరక వైకల్యాలను గుర్తించి, పరిష్కరించాలి : సిఎం వైఎస్ జగన్

**విజయవాడ.ఏప్రిల్14,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర ప్రభుత్వం చిన్నారుల సంక్షేమానికి,వారి ఆరోగ్యభద్రతకు అత్యంత ప్రాధాన్యతను ఇస్తుందని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి తెలిపారు.పుట్టకతోనే చెవిటి.మూగవంటి సమస్యలతో ఇబ్బంది పడుతున్న పిల్లలకు వినికిడి శక్తిని పెంపొందించేందుకు ప్రత్యేక శ్రద్దను తీసుకుంటుందన్నారు.పిల్లల్లో శారీరక వైకల్య సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటుందన్నారు.ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని పథకాలను అమలులోకి తీసుకుని వస్తోందన్నారు.అవినీతికి తావులేకుండా ప్రతి పథకం పారదర్శకంగా అమలు కావాలని పునరుద్ఘాటించారు. వినికిడి సమస్యలున్న వారి కోసం కాక్లియర్ ఇంప్లాంటు ఆపరేషన్లు చేయాలని అధికారులకు సీఎం జగన్ కీలకాదేశాలు జారీ చేసారు.బాధితుల్లో లోపాలను ముందుగా గుర్తించి వారికి వీలైనంత త్వరగా ఆపరేషన్లు చేయాలన్నారు..కాక్లియర్ ఇంప్లాంట్, డెఫ్ ఫ్రీ ఆంధ్రప్రదేశ్ ప్రాజెక్టుపై ప్రగతిని.ఇతర వైద్యఆరోగ్య అంశాలపై అధికారులనుంచి సీఎం జగన్ నిత్యసమాచార నివేదికల్లో భాగంగా కార్యచరణ ప్రగతి గురించి తెలుసుకున్నారు.పలు మార్గదర్శకాలు చేసారు. రాష్ట్రాన్ని చెవిటి,మూగ వైకల్య రహిత రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్‌ని తీర్చిదిద్దాలని అధికారులకు ఇప్పటికే సీఎం జగన్ పలు సమీక్షా సమావేశాల్లో ఆదేశించారు.కోవిడ్ కారణంగా నిలిచిపోయిన కంటి వెలుగు ఆపరేషన్లు పూర్తి చేయాలన్నారు.గామీణ ప్రాంతాల్లో సుఖ:ప్రసవాలు జరిగేందుకు వీలుగా గర్భిణీ స్త్రీలు ప్రసవిస్తే ఆరోగ్య ఆసరా పరిధిలో ఇప్పటికే ప్రభుత్వం తల్లికి రూ.అయిదువేలు,సిజేరియన్ అయితే రూ.మూడువేలు ఇవ్వాలని నిర్ణయించింది.గ్రామీణ ప్రాంతాల్లో 11వేల వరకు విలేజీ క్లినిక్కులకు శాశ్వత భవనాలను రూ.నాలుగువేల కోట్లతో ప్రభుత్వం ఏర్పాటు చేయడంతో పాటు,సుమారు 200ల ప్రాథమిక ఆరోగ్యకేంద్రాలకు భవన సదుపాయాలతో పాటు,ఆధునీక వైద్యసేవలను కొత్తగా అందుబాటులోకి తీసుకుని వచ్చే ప్రయత్నం చేస్తుంది. ఈ కార్యక్రమాలను చిత్తశుద్ధితో అమలు చేయాలని సీఎం జగన్ అన్నారు.పట్టణ ప్రాంతాల్లోను ప్రజలకు వైద్యసేవలు అందుబాటులో ఉండే విధంగా రాష్ట్ర వ్యాప్తంగా 560 పట్టణ ఆరోగ్యకేంద్రాలను ఏర్పాటు చేసేందుకు సిద్ధమైంది. వీటిలో ఇప్పటికే పీపీపీ పద్ధతిలో పనిచేస్తున్న 259 కేంద్రాల గడువు ఈ ఏడాదితో ముగియనున్న దశలో ప్రభుత్వమే వీటి నిర్వాహణా బాధ్యతలను చేపట్టింది.ప్రతి వార్డుకు రెండు కిలో మీటర్ల దూరంలో అర్భన్ హెల్త్ క్లినిక్కు ఉంటుంది.ఇక్కడకు ప్రజలు వైద్య అవసరాల నిమిత్తం 15 నిమిషాల్లో నడిచి వేళ్ళే విధంగా ఏర్పాట్లు చేసింది. 110 మున్సిపాలిటీల్లో ఇప్పటికే అర్బన్ హెల్త్ కేంద్రాలు ఏర్పాటుకు అనువుగా మ్యాపింగ్ చేసారు.పట్టణాల్లో 215 ఆరోగ్య కేంద్రాలకు మాత్రమే సొంత భవనాలున్నాయి.355 ఆస్పత్రుల్లో సొంత భవనాల నిర్మాణానికి ప్రభుత్వం ఇప్పటికే స్థలాలను గుర్తించింది.వీటిలో నిర్మాణ పనులను ఈ ఏడాది చివరికల్లా ప్రారంభించాలన్న ముఖ్యమంత్రి జగన్ ఆదేశాలకు అనుగుణంగా వైద్యఆరోగ్యశాఖ చర్యలను చేపట్టింది.గతంలో పట్టణ ప్రాథమిక ఆరోగ్యకేంద్రాల్లో డాక్టరు,నర్సు మాత్రమే అందుబాటులో వున్నారు.సీఎం జగన్ ఆదేశాలకు అనుగుణంగా ప్రభుత్వ తాజాగా తీసుకున్న నిర్ణయాన్ని అనుసరించి ప్రతి కేంద్రంలో ఇద్దరు డాక్టర్లు, ముగ్గురు స్టాప్ నర్సులు సేవలందిస్తారు.అదే విధంగా ప్రస్తుతం ప్రతి వైద్యకేంద్రంలోను ఒక ఫార్మసిస్టు, ల్యాబ్ టెక్నీషియన్‌అందుబాటులో ఉంటారు.గతంలో ఈ కేంద్రాల్లో ఉదయం తొమ్మిది నుంచి సాయంత్రం అయిదుగంటల వరకు మాత్రమే వైద్యసేవలను అందించే వారు.అయితే ప్రభుత్వం ఈ వేళలను మార్చింది.ఈ ఆరోగ్యకేంద్రాలు ఉదయం 8గంటలనుంచి రాత్రి 8గంటల వరకు అందుబాటులో ఉంటాయి.ఈ వైద్యకేంద్రాల్లో కొన్నింటిని 24గంటల పాటు వైద్యసేవలను అందించే దిశలో తీర్చిదిద్దుతున్నారు.

ఈ కేంద్రాల్లో అందుబాటులో ఉంటే ల్యాబ్‌ల్లో 60 రకాల వైద్య పరీక్షలు అందుబాటులో ఉంటాయి. మధుమేహ వ్యాధిగ్రస్తులకు రక్తపరీక్షలను ఇక్కడ అందుబాటులో ఉంచుతారు.కంటి వెలుగు తరహాలో చెవిటి,మూగ వైకల్యం నివారించడానికి చర్యలు చేపట్టారు.అమెరికా,బ్రిటన్, ఆస్ట్రేలియా దేశాల్లో అమలు చేస్తున్న విధానాలపై అధికారులతో చర్చించారు.

# త్వరలో ఆర్టీసిలో పిఆర్‌సి అమలుకు చర్యలు

## సంస్థ ఛైర్మన్ బాజిరెడ్డి గోవర్ధన్

**హైదరాబాద్ (చిక్కడపల్లి), ఏప్రిల్ 14, ప్రభాతవార్త:** త్వరలో ఆర్టీసిలో పిఆర్‌సి అమలుకు చర్యలు తీసుకుంటానని ఆ సంస్థ ఛైర్మన్, ఎమ్మెల్యే జాబిరెడ్డి గోవర్ధన్ స్పష్టం చేశారు. శుక్రవారం బాగ్‌లింగంపల్లి ఆర్టీసి కళాభవన్‌లో భారతరత్న డాక్టర్ బిఆర్.అంబేద్కర్ జయంతి కార్యక్రమంలో ఆర్టీసి ఎస్సీ, ఎస్టీ అసోసియేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కె.కృష్ణ, గడ్డం శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగింది. ముఖ్యఅతిథిగా బాజిరెడ్డి గోవర్ధన్ హాజరై అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించి ప్రసం గించారు. ఆర్టీసి ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానని, పిఆర్‌సితో ఇతర విషయాలలో సిఎం కెసిఆర్ అనుకూలంగా ఉన్నా రని, ఉద్యోగులు, సిబ్బంది సంస్థ పురోభివృద్ధికి కూడా పాటు పడాలని అన్నారు. ఆర్టీసిలో ఉద్యోగభద్రత విషయంలో సంస్థ అన్నిరకాలుగా చర్యలు చేపడు తుందని అన్నారు. ఆర్టీసిలో రిజర్వేషన్ అమలు కొనసాగు తుందన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ డైరెక్టర్ (విజిలెన్స్ అండ్ సెక్యూ రిటీ) సంగ్రామ్‌సింగ్ జి.పాటిల్, చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ డాక్టర్ జి.రవీందర్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్( ఆపరేషన్స్) పి.వి.మునిశేఖర్, ఎగ్జిక్యూ టివ్ డైరెక్టర్( హైదరాబాద్ జోన్) జి.యాదగిరి, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్( పి అండ్ ఏఎం) సి.వినోద్‌కుమార్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్(హెచ్‌జెడ్) ఎ.పురు షోత్తమ్, రంగా రెడ్డి రీజియన్ ప్రాంతీయ మేనేజర్ శ్రీధర్, ఆర్టీసి ఎస్సీ,ఎస్టీ ఉద్యోగుల సంఘం నేతలు దుబ్బాక యాదయ్య, పద్మారావు పాల్గొన్నారు.

# కెకెఆర్‌పై చెలరేగి దుమ్మురేపిన ఆరెంజ్ ఆర్మీ



## నైట్‌రైడర్స్‌పై 23 పరుగుల తేడాతో సన్‌రైజర్స్ గెలుపు

**కోల్‌కత్తా:** ఐపిఎల్ 2023లో సన్‌రైజర్స్ హైదరాబాద్ జూలు విదిల్చింది. 19వ మ్యాచ్‌గా ఈడెన్‌గార్డెన్స్‌లో జరిగిన హోరాహోరీ మ్యాచ్‌లో కోల్‌కత్తా నైట్‌రైడర్స్‌ను సొంతగడ్డపైనే చిత్తుచేసింది. మ్యాచ్‌లో మొదట బ్యాటింగ్‌చేసిన ఆరెంజ్ ఆర్మీ హ్యారీబ్రూక్ 55 బొంతుల్లో 100 పరుగులుచేసి నాటౌట్‌గా నిలిచాడు. 12 ఫోర్లు, మూడు సిక్స్‌లతో అజేయ సెంచరీ బాదడంతో నాలుగు వికెట్ల నష్టానికి ఆరెంజ్ ఆర్మీ 228పరుగులుచేసింది. అనంతరం లక్ష్యఛేదనలో కోల్‌కత్తా టీమ్ చివరికి ఏడు వికెట్ల నష్టానికి 205 పరుగులకే పరిమితం అయింది. 23 పరుగుల తేడాతో మార్‌క్రమ్‌జట్టు గెలిచింది. సీజన్‌లో నాలుగోమ్యాచ్ ఆడిన హైదరాబాద్‌కు రెండో విజయం కాగా కోల్‌కత్తాకు ఇది రెండో ఓటమి. మ్యాచ్‌లో హ్యారీబ్రూక్ సెంచరీ బాదడంతో టాస్ ఓడి మొదట బ్యాటింగ్‌చేసిన సన్‌రైజర్స్ టీమ్ నాలుగు వికెట్లనష్టానికి 228 పరుగులుచేసింది. హ్యారీబ్రూక్‌కు తోడుగా కెప్టెన్ ఆడెన్ మార్‌క్రమ్ 50 పరుగులుచేసాడు. 26 బంతుల్లో రెండు ఫోర్లు, ఐదు సిక్స్‌లుతో రాణించాడు. అభిషేక్‌శర్మ 17 బంతుల్లో మూడు ఫోర్లతో రెండుసిక్స్‌లు బాది 32 పరుగులుచేసాడు. హెన్రిచ్ క్లాసెన్ 16 పరుగులుచేసి నాటౌట్‌గా నిలిచాడు. కోల్‌కత్తా నైట్‌రైడర్స్ బౌలర్లలో రస్సెల్‌మూడు వికెట్లు తీస్తే వరుణ్‌చక్రవర్తి ఒక వికెట్‌తీసాడు. అంతకు ముందుమ్యాచ్‌లో చివరి ఓవర్‌లో ఐదుసిక్స్‌లు బాది కోల్‌కత్తానైట్‌రైడర్స్‌కు విజయం తెచ్చిన రింకూసింగ్ ఆట సరిపోలేదు. కెప్టెన్ నితీష్‌రాణా 41 బంతుల్లో 75 పరుగులుచేసి ఐదుఫోర్లు, ఆరు సిక్సర్లు బాది టాప్‌స్కోరరుగా నిలిచాడు. చివరిలో విజయం కోసం రింకూసింగ్ 31 బంతుల్లో 58 పరుగులుచేసి నాటౌట్‌గా నిలిచాడు. నాలుగుఫోర్లు నాలుగు సిక్సరలతో చివరివరకూ పోరాడినా ఫలితం దక్కలేదు. సన్‌రైజర్స్ బౌలర్లలో మయాంక్ మార్కండే మార్కో జాన్సెన్‌లు చెరో రెండు వికెట్లుసాధించారు.

## రికీపాంటింగ్‌తో జూనియర్‌పాంటింగ్ హల్‌చల్




**న్యూఢిల్లీ:** ఐపిఎల్ 16వ సీజన్‌లో రికీపాంటింగ్ ఢిల్లీకేపిటల్స్ హెడ్‌కోచ్‌గా పనిచేస్తుపన్నాడు. ఈ సీజన్‌లో ఢిల్లీకేపిటల్స్ ఆడిన నాలుగు మ్యాచ్ ల్లోను ఓటమి పాలయి పాయింట్లపట్టికలో చివరి స్థానంలోఉంది. డేవిడ్ వార్నర్, అక్షర్‌పటేల్ మినహా ఇతరులు రాణించకపోవడంతో ఢిల్లీవరుస ఓటములు చవిచూస్తోంది. దీనికితోడు రిషబ్‌పంత్ కూడా ప్రమాదం కారణంగా దూరం కావడంతో ఆతడు లేని లోటు తెలుస్తోంది. ఢిల్లీకేపిటల్స్ హెడ్‌కోచ్ పాంటింగ్ ఆర్సీబీ స్టార్ విరాట్‌కోహ్లీ ఒక ప్రమోషన్ కార్యక్రమం సందర్భంగా ఎదురు పడ్డారు. చాలారోజుల తర్వాత ఇద్దరు కలవడంతో పిచ్చాపాటి మాట్లాడుకున్నారు. వీరి మీటింగ్‌లో ఒక కుర్రాడు స్పెషల్ అట్రాక్షన్‌గా నిలిచాడు. పాంటింగ్ వెనకాల నిలుచుని అదేపనిగా కోహ్లీని చూస్తున్నాడు. కాసేపటి తర్వాత కోహ్లీకి ఆకకుర్రాడిని పరిచయం చేసాడు. అచ్చం నీలాగే ఉన్నాడు. కొత్తవాళ్లతో మాట్లాడా లంటే బెరుకు అనుకుంటా అని కోహ్లీనవ్వుతూ అన్నాడు. పాంటింగ్‌అదేమీ కాదు ఒకసారి నువ్వు నచ్చావనుకో ఇక జన్మలో నిన్ను వదలడు అని అన్నాడు. తర్వాత ఇద్దరూ అక్కడినుంచి వెళ్లిపోయారు. రికీపాంటింగ్‌కుమారుడు జూనియర్ పాంటింగ్ అలియాస్ ప్లేచర్ విలియమ్ పాంటింగ్. ఐపిఎల్‌చూసేందుకు తండ్రితోపాటు వచ్చిన ప్లేచర్‌మ్యాచ్‌లను ఎంజాయ్‌చేస్తున్నాడు. పాంటింగ్‌లాగే ప్లేచర్‌కు కూడా క్రికెట్ అంటేపిచ్చి. ఢిల్లీకేపిటల్స్ షేర్‌చేసిన ఈ విడియో ఇపుడు నెట్‌లో వైరల్ అవుతోంది.



## 23న ఆర్సీబీ గోగ్రీన్ మ్యాచ్

**ముంబయి:** ఐపిఎల్ 2023 సీజన్‌లో ఆర్సీబీ బెంగళూరుజట్టు కొత్త ప్రయోగంచేస్తోంది. ఆర్సీబీ శనివారం మధ్యాహ్నం ఢిల్లీకేపిటల్స్‌తో ఆడుతోంది. ఈమ్యాచ్ రెండుజట్లకు ఎంతో కీలకం. తన పరాజయాల పరంపరకు అడ్డుకట్టవేయడానికి ఆర్సీబీ ఈమ్యాచ్‌లోనైనా గెలిచి ఈసీజన్‌లో బోణీ కొట్టాలని ఢిల్లీకేపిటల్స్ పట్టుదలతో ఉంది. రాయల్‌ఛాలెంజర్స్ బెంగళూరు జట్టు ఫ్రాంచైజీ తన జెర్సీని మార్చివేస్తోంది. లేత ఆకుపచ్చ రంగుతోకూడిన జెర్సీని ధరించబోతోంది. ఈ కొత్త జెర్సీతో ఈనెల 23వ తేదీ మ్యాచ్ ఆడనున్నట్లు ఫ్రాంచైజీ ప్రకటించింది. బెంగళూరు హోం పిచ్‌పై రాజస్థాన్ రాయల్స్‌ను ఢీకొట్టనున్నది. గోగ్రీన్ జెర్సీగా ప్రకటించింది రాయల్‌ఛాలెంజర్స్. పచ్చదనం పరిరక్షించాలన్న సందేశం ఇవ్వడానికి జెర్సీని లేత ఆకుపచ్చరంగులోకి మార్చుకుంది. ప్రతి ఏటా కూడా ఆర్సీబీ జట్టు ఒక మ్యాచ్‌ను ఇలా గ్రీన్ జెర్సీతో ఆడటం ఆనవాయితీగా వస్తోంది. గత సీజన్‌లో ఇదే జెర్సీతో సన్‌రైజర్స్ హైదరాబాద్‌ఱు ఎదుర్కొంది. ఆమ్యాచ్‌లో ఆర్సీబీ 67 పరుగుల తేడాతో గెలిచింది. 2011నుంచి గ్రీన్‌జెర్సీని ధరించడం ఆనవాతీగా మార్చుకుంది. పెద్దగా అదృష్టం కలిసి రాలేదు. ఇప్పటివరకూ డజను మ్యాచ్‌ల్లోఆర్సీబీ ప్లేయర్లుగ్రీన్‌జెర్సీతో గ్రౌండ్‌లోకి దిగారు. రెండు మ్యాచ్‌ల్లో మాత్రమే విజయం సాధించారు.



### ఐపిఎల్ తరహాలో సౌదీ

## భారీ క్రికెట్ లీగ్‌కు కసరత్తు

### బిసిసిఐ సహకారం కోసం సంప్రదింపులు

**దుబాయి:** ప్రపంచంలోనే అతిపెద్దక్రికెట్ లీగ్ అనగానే ఐపిఎల్ అని చెపుతారు. ఇపుడు అంతకుమించిన ప్రతిష్టాత్మకంగా సౌదీ అరేబియా లీగ్ నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తోంది. ఇందుకోసం ఐపిఎల్ ఫ్రాంచైజీలతో పాటు బిసిసిఐ సాయంకూడా తీసుకుంటున్నది. ఇప్పటికే ఫార్ములా వన్, సౌదీ ఆరేబియన్ గ్రాండ్‌ప్రిక్స్, లివగోల్ఫ్ తదితర క్రీడా ఈవెంట్లు నిర్వహిస్తున్న సౌదీ ఇపుడు క్రికెట్‌మీద దృష్టిసారిస్తోంది. ఇప్పటికే నూతన క్రికెట్‌లీగ్ గురించి ప్రణాళికలు ఐపిఎల్ యజమానులకు సౌదీ వివరించింది. అమలులో ఉన్న బిసిసిఐ నిబంధనలప్రకారం క్రికెటర్లు ఎవరూ ఇతర దేశాలు నిర్వహించే టి20 లీగ్‌ల్లో ఆడటానికి వీలులేదు. కానీ తమ లీగ్‌లో భారతక్రికెటర్లు ఆడేందుకువీలుగా నింధనలు సడలించాలని బిసిసిఐని సౌదీ కోరుతోంది. ఒకవేళ సౌదీ అబ్యర్థనకు బిసిసిఐ స్పందిస్తే ఈలీగ్‌లో భారత క్రికెటర్లకు బంపర్ ఆఫర్లు లభిస్తాయి. సౌదీ భారత్‌ల మధ్య ఇప్పటికే మంచి సంబంధాలున్నాయి. క్రికెట్ ద్వారా మనదేశంతో సంబంధాలను మరింత బలోపేతచేసుకోవాలని సౌదీ భావిస్తోంది. ప్రపంచంలోకెల్లా అత్యధిక జనాభా ఉన్న భారత్‌నుంచి పెద్దమొత్తంలో పర్యాటకులను ఆకర్షించాలనేదికూడ సౌదీ వ్యూహంగా ఉంది. 2030 నాటికి ప్రనపంచంలోనే నంబర్‌వన్ టూరిస్టు డెస్టినేషన్‌గా సౌదీ మారాలన్న లక్ష్యంతో కృషిచేస్తోంది. దిఏజ్‌పత్రిక కథనంలో సౌదీ ఏడాదిగా క్రికెట్ లీగ్‌కోసం చర్చలుజరుపుతున్నట్లు వెల్లడించింది. ఫుట్‌బాల్, ఎఫ్‌వన్‌లలో భారీగా నిధులు వెచ్చించిన సౌదీ క్రికెట్‌లోనూ పెద్దమొత్తంలోపెట్టుబడి పెట్టాలని చూస్తోందని ఐసిసి ఛైర్మన్ గ్రెగ్ బార్క్లే వెల్లడించారు. సౌదీ లక్ష్యం నెరవేరితే ఆదేశానికి భారీ నిధులు రావడంతోపాటు భారత్‌తో సంబంధాలు బలపడతాయి. పర్యాటకులకుసైతం ఆకర్షణీయంగా మారుతుంది. ప్రస్తుతం గల్ఫ్‌లో మ్యాచ్‌ల నిర్వహణకు యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్‌లోనే నిర్వహిస్తున్నారు. గ్లోబల్‌క్రికెటింగ్ డెస్టినేషన్‌గా తాము రూపొందాలని ఇపుడు సౌదీ భావిస్తోంది. ఆదేశంలో క్రికెటర్లు తక్కువ ఉండటంతో ఎక్కువమంది విదేశీ ఆటగాళ్లతో లీగ్‌ను మొదలుపెడుతోంది.

## షమీతో ప్రీతిజింటా నవ్వుల్‌పువ్వుల్!



**మొహాలి:** పంజాబ్‌కింగ్స్ సహయజమాని ప్రీతి జింటా తమకు గతంలో తమ జట్టులో ప్రాతినిధ్యం వహించిన మహ్మద్‌షమీతో క్రికెట్ మైదానంలోనే ముచ్చట్లు పెట్టడం వైరల్ అయింది. గుజరాత్ టైటాన్స్‌తో పోటీపడి చివరి బంతికి ఓటమి పాలయిన పంజాబ్‌కింగ్స్ ఈసారి కూడా విజేత కాలేదు. మ్యాచ్ ముగిసిన తర్వాత గుజరాత్ టైటాన్స్ బౌలర్ మహ్మద్ షమీతో ముచ్చటించడం ఆసక్తిగా మారింది. ఇద్దరూ చాలాసేపు మాట్లాడుకుంటూ పిచ్చాపాటి కబుర్లు చెప్పుకుంటూ నవ్వుకున్నారు వీరిద్దరు నవ్వుతున్న ఫోటోలను కెమెరామెన్ క్లిక్‌మనిపించాడు. గుజరాత్ టైటాన్స్ ఈఫోటోను షేర్‌చేస్తూ పాత స్నేహితుడిని కలిసిన ఆనందం అనుకుంటా అంటూ క్యాప్షన్ ఇచ్చింది. ఇక షమీ పరంగాచూస్తే 2019 నుంచి 2021వరకూ పంజాబ్‌కింగ్స్‌లో ఉన్నాడు. తర్వాత పంజాబ్‌కింగ్స్‌కు కీలక బౌలర్‌గా వ్యవహరించాడు. గత సీజన్‌నుంచి కొత్తజట్టుగా వచ్చిన గుజరాత్ టైటాన్స్‌కు ఎంపికయి ఐపిఎల్ ఈసీజన్‌లో జిటి తరపున ప్రాతినిద్యం వహిస్తున్నాడు.

# ఐటి రంగ లాభాలకు టిసిఎస్, ఇన్ఫోసిస్ కీలకం

**ముంబై, ఏప్రిల్ 14:** టిసిఎస్, ఇన్ఫోసిస్ రెండూ ఐటి మార్కెట్లో దిగ్గజాలే. అయితే ప్రస్తుతం అంతర్జాతీయంగా ఈ రంగంలో పరిణామాలు రోజు రోజుకూ దిగజారుతున్నాయి. ఆర్థిక వ్యవస్థలో అనిశ్చితులు ఇందుకు కారణాలుగా ఉన్నాయి. తాజాగా ఈ రెండు కంపెనీలు తమ నాలుగవ త్రైమాసిక ఫలితాలను మార్కెట్లోకి విడుదల చేశాయి. భారత ఐటి సేవల రంగం విలువ 245 బిలియన్ డాలర్లుగా ఉంది. ఇందులో ప్రత్యర్థులైన టిసిఎస్, ఇన్ఫోసిస్ భారీ వ్యాపారాన్ని కలిగి ఉన్నాయి. ఈ వారం రెండు కంపెనీలు తమ నాలుగో త్రైమాసిక ఫలితాలను విడుదల చేశాయి. ఈ రెండు కంపెనీలు మార్కెట్ల అంచనాలను అందుకోలేకపోయాయి. ఈ క్రమంలో టిసిఎస్ రూ.11,530 కోట్ల లాభాల అంచనాలకుగాను రూ.11,392 కోట్లను ఆర్జించింది. ఇన్ఫోసిస్ రూ.6,613 కోట్లను ఆర్జిస్తుందని అంచనా వేయగా చివరికి రూ.6,128 కోట్ల లాభాన్ని ప్రకటించింది. ఆదాయ ఆర్జన విషయానికి వస్తే టిసిఎస్ 16.9 శాతం వృద్ధితో రూ.59,160కోట్లను నమోదుచేసింది.



ఇదే క్రమంలో ఇన్ఫోసిస్ రెవెన్యూ 16శాతం పెరిగి రూ.37,441 కోట్లను ఆర్జించింది. టిసిఎస్ టాప్‌లైన్, బాటమ్‌లో రెండంకెల వృద్ధిని నమోదు చేయగలిగింది. ఈ క్రమంలో ఇన్ఫోసిస్ జనవరి నుంచి మార్చి మధ్య కాలంలో 10 బిలియన్ డాలర్లతో బలమైన ఆర్డర్ బుక్ కలిగి ఉండగా, ఇన్ఫోసిస్ 2.1 బిలియన్ డాలర్ల ఆర్డర్ బుక్ కలిగి ఉంది. ఇక డివిడెండ్ విషయానికి వస్తే టిసిఎస్ ఒక్కో షేరుకు రూ.24 చెల్లిస్తున్నట్లు ప్రకటించింది. అయితే ఇన్ఫోసిస్ ఒక్కో షేరుకు రూ.17.50 డివిడెండ్ చెల్లించాలని నిర్ణయించింది. ప్రస్తుతం ఐటి మేజర్ టిసిఎస్ 6.15 లక్షల మంది ఉద్యోగులను కలిగి ఉండగా, ఈ క్రమంలో 40వేల మంది ఫ్రెషర్లను నియమించుకున్నట్లు వెల్లడించింది. ఇదే సమయంలో ఇన్ఫోసిస్ 3.43 లక్షల మందిని కలిగి ఉంది. ప్రస్తుతం మార్కెట్లో టిసిఎస్ షేర్లు రూ.3,192 వద్ద ఉండగా, ఇన్ఫోసిస్ షేర్లు రూ.1,383.40 వద్ద ఉన్నాయి.

## ఆఫీస్ స్పేస్‌లో ఇండియన్ కంపెనీలు ముందంజ

**ముంబై, ఏప్రిల్ 14:** కార్యాలయాల కోసం స్థలాన్ని లీజుకు తీసుకున్న కంపెనీల్లో భారతీయ సంస్థలే ముందంజ ఉన్నాయని సిబిఆర్ఇ ఇండియా నివేదిక వెల్లడించింది. దేశవ్యాప్తంగా తొమ్మిది ప్రధాన నగరాల్లో 2023 జనవరి- మార్చిలో స్థల లీజింగ్‌లో అమెరికా కంపెనీలను ఇక్కడి సంస్థలు వెనక్కి నెట్టాయని తెలిపింది. దాదాపు డిసెంబర్ త్రైమాసికం మాదిరిగానే జనవరి- మార్చిలో మొత్తం డిమాండ్‌లో భారతీయ సంస్థల వాటా ఏకంగా 50 శాతం ఉంది. 2022లో తొలిసారిగా అమెరికన్ కంపెనీలను మించి భారతీయ సంస్థలు ఎక్కువ స్థలాన్ని లీజుకు తీసుకున్నాయి. అంతకుముందు ఏడాదితో పోలిస్తే 2023 మార్చి త్రైమాసికంలో స్థల ఆఫీస్ స్పేస్ లీజింగ్ 9శాతం పెరిగి 1.26 కోట్ల చదరపు అడుగులుగా నమోదైంది. స్థల ఆఫీస్ స్థల లీజింగ్‌లో బెంగళూరు, ఢిల్లీ ఎన్‌సిఆర్, చెన్నైల వాటా 62శాతం ఉంది. హైదరాబాద్ స్థిరంగా 14 లక్షల చదరపు అడుగుల డిమాండ్‌ను చూసింది. ఢిల్లీ ఎన్‌సిఆర్ స్వల్పంగా పెరిగి 24 లక్షలు, ముంబై రెండింతలై 16 లక్షలు, చెన్నై స్వల్పంగా అధికమై 20 లక్షలు, పుణె కొద్దిగా పెరిగి 12 లక్షల చదరపు అడుగులు నమోదైంది. బెంగళూరు స్వల్పంగా తగ్గి 35 లక్షల చదరపు అడుగులుగా ఉంది. 2022లో స్థల ఆఫీస్ లీజింగ్ 40శాతం అధికమై 5.66కోట్ల చదరపు అడుగులుగా ఉంది. ఇందులో దేశీయ కంపెనీల వాటా 2.77 కోట్ల చదరపు అడుగులు కాగా, అమెరికా కంపెనీలు 2 కోట్ల చదరపు అడుగుల స్థలాన్ని తీసుకున్నాయి. అంతకు ముందు త్రైమాసికాల్లో సాంకేతిక రంగ కంపెనీలే ముందు వరుసలో ఉండేవి. అందుకు భిన్నంగా జనవరి-మార్చి బిఎఫ్‌ఎస్ఐ, ఫ్లెక్సిబుల్ స్పేస్ కంపెనీలు చెరి 22 శాతం వాటాతో తొలిస్థానాన్ని సొంతం చేసుకున్నాయి. టెక్నాలజీ కంపెనీలు 20శాతం, ఇంజినీరింగ్, తయారీ 11, పరిశోధన, కన్సల్టింగ్, అనలిటిక్స్ కంపెనీలు 10శాతం వాటాకు పరిమితమయ్యాయి. మధ్య, భారీ స్థాయి డీల్స్‌లో బిఎఫ్‌ఎస్ఐ కంపెనీల గ్లోబల్ కేపబిలిటీ సెంటర్స్, భారతీయబ్యాంకులు, ఫ్లెక్స్ కంపెనీలు ముందంజలో ఉన్నాయి. బిఎఫ్‌ఎస్ఐ కంపెనీల వాటా డిసెంబర్ త్రైమాసికంలో 20శాతం ఉంటే, మార్చిలో ఇది 44 శాతానికి పెరిగింది.



## టాటా కార్ల ధరలు పెంపు

**ముంబై, ఏప్రిల్ 14:** అంతర్జాతీయంగా ద్రవ్యోల్బణం కారణంగా ముడి సరుకుల రేట్లు భారీగా పెరిగాయి. ప్రస్తుతం ఈ ప్రభావం వాహన తయారీ రంగాన్ని కూడా తాకింది. దీంతో దేశీయ కార్ల తయారీ సంస్థ టాటా మోటార్స్ సంచలన నిర్ణయం తీసుకుంది. టాటా మోటార్స్ మే 1, 2023 నుంచి తమ ప్యాసింజర్ వాహనాల ధరలను పెంచుతున్నట్లు వెల్లడించింది. నియంత్రణ మార్పులు, పెరిగిన ఖర్చులను దీనికి కారణంగా కంపెనీ చెబుతోంది. వాటిలో కొంత భాగాన్ని వినియోగదారులకు బదలీ చేసేందుకు రేట్ల పెంపును ఆశ్రయించింది.



దీంతో కొత్త ఆర్థిక సంవత్సరం కార్లు కొనాలనుకునే వారికి కొత్త షాక్ తప్పదని చెప్పుకోవాలి. వేరియంట్, మోడల్ ఆధారంగా టాటా మోటార్స్ ప్యాసింజర్ వాహనాల ధరల్లో సగటు పెరుగుదల 0.6శాతంగా ఉంటుందని తెలిపింది. ఈ స్వల్ప పెరుగుదల తయారీలో పెరుగుతున్న ఖర్చులు, దాని వినియోగదారులకు అధిక నాణ్యత గల వాహనాలను అందించడానికి టాటాల నిబద్ధత మధ్య సమతుల్యతను కొనసాగించే ప్రయత్నమని కంపెనీ వెల్లడించింది. ప్రస్తుత తరుణంలో వాహ నాల ధరలను పెంచాలని నిర్ణయించిన కార్ల తయారీ సంస్థ కేవలం టాటా మోటార్స్ ఒక్కటి మాత్రమే కాదు, ఇతర పోటీ దారులపైన మారుతీ సుజుకీ, హ్యుందాయ్, హోండా వంటి ఇతర ప్రధాన కార్ల తయారీదారులు కూడా దేశంలో తమ కార్ల ధరలను పెంచాలని నిర్ణయించాయి. కారు మోడల్‌ను బట్టి 2వేల రూపాయల నుంచి 15వేల రూపాయల వరకు ధరలను పెంచుతున్నట్లు ప్రకటించాయి.

# వాణిజ్యం

## పెరిగిన దేశ వాణిజ్య లోటు..

**ముంబై, ఏప్రిల్ 14:** గత మూడు నెలలతో పోలిస్తే, మార్చిలో వాణిజ్య లోటు విపరీతంగా పెరిగినట్లు గణాంకాలు వెలువడ్డాయి. దిగుమ తుల కంటే పెద్ద మొత్తంలో ఎగుమతులు పడిపోవడంతో ఈ పరిస్థితి ఏర్పడినట్లు పరి శ్రమల శాఖ వెల్లడించింది. ఫిబ్రవరిలో 17.43 బిలియన్లుగా ఉన్న లోటు మార్చినాటికి 19.73 బిలియన్లకు పెరిగినట్లు తెలిపింది. యేడాది ప్రాతిపదికన మార్చిలో ఎగుమతులు 13.9 శాతం తగ్గి 38.38 బిలియన్ డాలర్లకు పరిమి తమయ్యాయి. అయితే ఇప్పటికీ ఎగుమతులు 9నెలల గరిష్టస్థాయికి పెరగడం విశేషం. ఇక దిగుమతుల విషయానికి వస్తే, సంవత్సరానికి 7.9శాతం క్షీణించి 58.11 బిలియన్‌లకు చేరుకున్నాయి. ఇవి కూడా 3 నెలల గరిష్టానికి పెరగడం విశేషం. ఒక్కమాటలో చెప్పాలంటే, మార్చిలో ఎగుమతులు 13.3 శాతం పెరగ్గా అంతేస్థాయిలో దిగుమతుల్లోనూ వృద్ధి కనిపిం చింది. 2023 పూర్తి ఆర్థిక సంవత్సరానికి గాను సరుకుల ఎగుమతులు 6.03 శాతం పెరిగి 447.5 బిలియన్ డాలర్లకు చేరుకు న్నాయి. కాగా ఇదే అత్యధిక రికార్డు. దిగుమతు ల విషయానికి వస్తే, 16.5 శాతం పెరిగి 714.24 బిలియన్ డాలర్లకు వృద్ధి చెందాయి. సేవా రంగంలో రికార్డు స్థాయిలో 26.79 శాతం పెరుగుదల నమోదైంది. మొత్తం వాణిజ్య లోటును గమనిస్తే, అంతకుముందు



యేడాదిలో కనిపించిన 83.5 బిలియన్ డాలర్ల నుంచి 2023లో 122 బిలియన్లకు చేరింది. దేశీయ సరుకుల ఎగుమతులు 2023లో 6శాతం పెరిగినా, రెండో అర్థ సంవత్సరంలో మాత్రం అంతర్జాతీయ మందగమనం, వస్తువులధరల్లో బాహ్య డిమాం డ్ తగ్గడం, చమురేతర ఎగుమతులు 0.5శాతం స్వల్పక్షీణత ఏర్పడినట్లు ఇక్రాకు చెందిన ప్రధాన ఆర్థికవేత్త అదితి నాయర్ వెల్లడించారు. 2024లో ఈ ఆందోళ నలు తీవ్రతరం కానున్నట్లు అభిప్రాయ పడ్డారు. రానున్న రోజుల్లో ఎగుమతులు తీవ్ర ఒత్తిడికిలోను కావచ్చని చెప్పారు. ఫలితంగా తయారీ రంగం పనితీరుపై ఈ ప్రభావం పడి జిడిపి వృద్ధిని కిందకు లాగుతుందన్నారు. ఇండియా విదేశాలపై అధికంగా ఆధారపడుతున్న పెట్రోలియం ఉత్పత్తుల ఎగుమతులు 5.4 బిలియన్ డాలర్లకు చేరాయి. గతేడాదితో పోలిస్తే 44.6శాతం ఈ విభాగంలో వృద్ధి నమోదైంది. దిగుమతులు కూడా 23.8 శాతం వరకు గణనీయంగా తగ్గాయి.

## అమెజాన్‌లో 27వేల మందికి ఉద్వాసన


**ముంబై, ఏప్రిల్ 14:** ఉద్యోగుల తొలగింపుపై ఇ-కామర్స్ దిగ్గజం అమెజాన్ సిఇఒ ఆండీ జాస్సీ కీలక వ్యాఖ్యలు చేశారు. సంస్థలో 27వేల మందిని తొలగించడం అనేది చాలా కఠినమైన నిర్ణయం, కానీ తప్పలేదని తెలిపారు. ఖర్చులను నియంత్రించుకునే చర్యల్లో భాగంగా ఈ నిర్ణయం తీసుకున్నామని చెప్పారు. ఈ మేరకు సంస్థ అధికారిక వెబ్‌సైట్‌లో ఒక లేఖను పోస్ట్ చేశారు. కంపెనీ ఎదుర్కొన్న సవాళ్లను వివరిస్తూ వాటాదారులకు సిఇఒ వార్షిక లేఖ రాశారు. ఖర్చు తగ్గించే ప్రయత్నాలు కంపెనీ వృద్ధికి సహాయపడతాయనే విశ్వాసాన్ని వ్యక్తంచేశారు. ఉద్యోగులను తొలగించే నిర్ణయం కష్టమైనదే కానీ దీర్ఘకాలంలోకంపెనీకి ప్రయోజనం చేకూరుస్తుందని ఆయన పేర్కొన్నారు. కంపెనీ సంక్షేమంపై లోతుగా సమీక్షిస్తూ, ఒక్కో బిజినెస్‌ను స్టడీ చేసిన అనంతరం తీసుకున్న నిర్ణయం రానున్న రోజుల్లో కంపెనీకి మంచి జరుగుతుందని నమ్ముతున్నామని పేర్కొన్నారు.



అలాగే ఖర్చులను తగ్గించేందుకు అమెజాన్ కంపెనీకి చెందిన ఫిజికల్ స్టోర్స్‌ను మూసివేశామన్నారు. అమెజాన్ ఫ్యాబ్రిక్, అమెజాన్ కేర్ ఎఫర్ట్స్‌ను కూడా మూసివేస్తున్నట్లు చెప్పారు. తొలగించిన ఉద్యోగులకు తెగతెంపుల చెల్లింపు, తాత్కాలిక ఆరోగ్య బీమా ప్రయోజనాలతోపాటు బయట ఉపాధిని కనుగొనడంలో సహాయం అందిస్తుంది. మే నెల నుంచి సిబ్బంది వారానికి కనీసం మూడు రోజులు ఆఫీసు నుంచి పని చేస్తారని కూడా ఆండీ జాస్సీ పేర్కొన్నారు.

## బ్రిటన్ ప్రధాని భార్యకు ఇన్ఫోసిస్ నుంచి రాబడులు

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 14:** దేశీయ ఐటి దిగ్గజ కంపెనీల్లో ఒకటిగా ఉన్న ఇన్ఫోసిస్ తన నాలుగో త్రైమాసిక ఫలితాలను ప్రకటించిన విషయం విదితమే. ఈ క్రమంలో కంపెనీ తన ఆదాయాల గురించిన రిపోర్టును ప్రకటించింది. త్రైమాసికంలో రూ.6,134 కోట్ల బలమైన లాభాలను నమోదు చేసింది. అయినప్పటికీ కంపెనీ మార్కెట్ అంచనాలను అందుకోవడంలో విఫలమైంది. ఈ క్రమంలో కంపెనీ షేర్‌హోల్డర్లకు గుడ్‌న్యూస్ చెప్పింది. ఒక్కో షేరుపై రూ.17.50 డివిడెండ్ చెల్లించాలని నిర్ణయించినట్లు ప్రకటించింది. అయితే కంపెనీ తీసుకున్న నిర్ణయం బ్రిటన్ ప్రధాని రిషి సునక్ భార్య అక్షత మూర్తికి భారీగా ఆదాయాన్ని తెచ్చిపెట్టనుంది. కంపెనీ సహ వ్యవస్థాపకుడు నారాయణ మూర్తి కుమార్తె అక్షత ఇన్ఫోసిస్ సంస్థలో 3.89 కోట్ల షేర్లను కలిగి ఉన్నారు. కంపెనీ డివిడెండ్ చెల్లింపుకు జూన్ 2, 2023ను రికార్డు తేదీగా నిర్ణయించింది. దీంతో కంపెనీ నుంచి అక్షత రూ.68.17 కోట్లను ఆదాయంగా పొందనున్నారు.



గతేడాది అక్టోబర్‌లో ప్రకటించిన ఒక్కో షేరుపై రూ.16.50 మధ్యంతర డివిడెండ్‌తో కలిపి మొత్తం రూ.132.4 కోట్లను ఆమె డివిడెండ్ ఆదాయంగా పొందనున్నారు. గత ఆర్థిక సంవత్సరంలో ఇన్ఫోసిస్ మొత్తంగా ఒక్కో షేరుకు 31 రూపాయలని డివిడెండ్ల రూపంలో చెల్లించింది. ఇది అక్షతకు భారీ ఆదాయన్ని తెచ్చిపెట్టింది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No : APTEL / 2004 / 13725, Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14